
సంగ్రామం

NISHANTHA SANGRAMAM
(Serialised in Udayam Weekly)

By
SATHAVAHANA
Flot No-2; II nd Floor
Latha Appartments, Vidya Nagar.
Hyderabad-500 044
RESI : Phone-867300

First Edition :
MARCH 1990

Cover Degine :
MADAN

శాత-

Printers :
'Durga Bhavani'
Vijayawada - 3

Pubilished By :
J. P. Pblications
Gandhinagar, Vijayawada-520 003

UNIQUE LIBRARY

# నిశాంత సంగ్రామం

**"BEYOND A CERTAIN POINT
THERE IS NO RETURN
THIS POINT HAS TO BE
REACHED"**

**—FRANZ KAFKA**

ఉదయంలో రక్తరేఖ..!

హృదయంలో ఖడ్గధార...!!

అంతరంగం చుట్టూ అల్లుకున్న రక్తనాళాలన్నీ ఒక్కొక్కటి ఒక్కో కరవాలమై ప్రాణవాయువుకు మరణశిక్షను విధిస్తున్నాయి. శిరశ్ఛేదం గావిస్తున్నాయి...!!!

అదొక అనంత అంధకార సంగ్రామం!
అదొక అహంకార అసుర క్షేత్రం!
అది మానవతా శిరస్సున ముళ్ళ కిరీటం!
అది అంధయుగానికి వజ్రోత్సవం!
అది అంధకారానికి రజతోత్సవం!!!

అవును! ఆ గదిలో దీపం వెలిగి ఆ రోజుకు సరిగా ఇరవై అయిదు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఆ గదిలో ఏపుగా, దట్టంగా, భయంకరంగా పెరిగిన్న చీకటి వయస్సు ఇరవై అయిదేళ్ళు.

ఆ గదిలో ఒక మూలన చెక్కమంచమ్మీద వెల్లకిలా పడుకుని చీకట్లోకి చూస్తూ సుదీర్ఘంగా ఆలోచిస్తోంది ఒక స్త్రీ. ఆమె వయసు ఆ రోజుకు సరిగ్గా యాభై సంవత్సరాలు.

నాటికి ఇరవై అయిదు సంవత్సరాల క్రితం ఆమె తనను తాను ఆ గదిలో బంధించుకుంది. ఆ రోజునుంచి ఆ గదిలో దీపం వెలగ లేదు.

చీకటి...!
చీకటి...!!
చీకటి...!!!
కటిక చీకటి!!!!

ఇరవై అయిదు సంవత్సరాలుగా నిరవధికంగా, నిరంతరంగా, ధారాపాతంగా కురిసీ కురిసీ, ఘనీభవించీ, ఘనీభవించీ చీకటి అలసిపోయింది, విసిగిపోయింది.

కానీ ఆమె మాత్రం అలసిపోలేదు. విసిగిపోలేదు. చీకటికి సైతం అర్థంకాని ఒక దుర్భేద్యమయిన రహస్యంగా ఆమె మిగిలిపోయి వుంది. ఎప్పుడు పూర్తవుతుందో తెలియని అంధకార అజ్ఞాతవాసంలో మునిగిపోయి వుందామె.

ఆమెదొక భయంకర దీక్ష!
ఆమెదొక నిశీధి యాగం!

అది ప్రాయశ్చిత్తం కాదు. అది మానవ ఊహకు సైతం అందని ప్రతీకార వాంఛ.

ఆమె ప్రతీకారం తీరే రోజు ఎప్పుడొస్తుందో ఆమెకే తెలియదు. ఆమె చుట్టూ అనంతంగా విస్తరించి వున్న చీకటికీ తెలియదు.

అసలు ఈ విశాల ప్రపంచంలో అలాంటి చీకటి గది ఒకటి వుంటుందంటే ఏ ఒక్కరూ విశ్వసించరు.

ఆమె నివసిస్తున్న ఆ చీకటిగది చరిత్ర మానవ ఇతిహాసంలోనే మాయని మచ్చ. ఆ గది గురించి తెలుసుకున్న రోజు, ఆ గదిలో చీకటికి సుదీర్ఘకాలంగా జీవిస్తున్న ఆమె కథ తెలుసుకున్నరోజు మానవప్రపంచం

D.S UNIQUE LIBRARY
NALLAKUNTA, HYDERABAD



దిగ్భ్రాంతిలోంచి తేరుకోదు. ఆమె ఒక్కసారి, కేవలం ఒకే ఒక్కసారి ఆ చీకటిలోంచి బయటకు వస్తే ఆమెను చూసి ఈ లోకం కొయ్యబారిపోతుంది. కాని బయటకు వచ్చే రోజు ఎప్పుడొస్తుందో ఆమెకు ఏ మాత్రం తెలియదు.

ఆ గదిలో గోడకు ఒక పాతకాలంనాటి గడియారం, ఒక మూలన ఒక శిథిలమై పోయివున్న వీణ, ఆ పక్కనే ఏనాటివో గజ్జెలు గోడకు తగిలించి వున్నాయి.

ఆ గదిలో వున్న కాలం, ఆ గదిలోని అంధకారం ఆ స్త్రీ పట్టుదల ముందు, దీక్షముందు ఏనాడో ఓడిపోయాయి. కాలం, అంధకారం రెండూ అనితర సాధ్యమయిన ఆమె దీక్షను చూస్తూ ఆమెను ఆరాధించసాగాయి. అయినా ఆమె శాపానికి విమోచనం లభించలేదు

ఆలోచిస్తూ పడుకుని వున్న ఆ స్త్రీ ఏదో గుర్తుకొచ్చినదానిలా హఠాత్తుగా లేచి నిలబడి శిథిలమైపోయివున్న వీణ దగ్గరకు నడిచి రెండు చేతులతో ఆప్యాయంగా దాన్ని తడిమి చూసుకుంది. ఆ తరువాత ఆమె చేతులు గోడకు తగిలించివున్న గజ్జెలను స్పృశించాయి.

అప్పుడు ఒక్క క్షణంలో ఆమె శరీరంలో అణువణువూ ఒక్కో విద్యుత్ క్షేత్రంలా ప్రకాశించింది. కానీ అంతలోనే ఎన్నెన్నో విషాద పర్వతాలు ఆ వెలుగును అణగదొక్కివేశాయి.

ఆమెకు మనసారా, తనివితీరా రోదించాలని వుంది. కానీ కన్నీటి బిందువులు ఆమెకు కోటియోజనాల దూరంలో వున్నాయి.

ఆమె కావాలనే దుఃఖాన్ని సుదూర తీరాలకు తరిమివేసింది అశ్రుబిందువు కూడా లభించని ఆ అనంత అంధకార సహారాలో గతమంతా గుర్తుకొచ్చి ఆమె హృదయం బరువెక్కింది.

ఆమె కొద్ది నిమిషాలు మౌనం పాటిస్తున్నదానిలా అక్కడే నిలబడి తరువాత బరువుగా అడుగులు వేసుకుంటూ తన మంచం దగ్గరకు వచ్చి కూర్చుని ఒక పెద్ద నిట్టూర్పు విడిచింది.

మరికొద్ది నిముషాలు గడిచిన తరువాత ఆమె తన మంచంకింద వున్న ట్రంకు పెట్టెలోంచి ఒక డైరీ అందుకుని ఒళ్ళో పెట్టుకుంది.

సంవత్సరాలుగా చీకటిలో గడపటంవల్ల ఆమె కళ్ళు చీకట్లో అన్నీ చూడగలుగుతున్నాయి ఆమె ఆ చీకట్లోనే ఆ డైరీలో చకచకా రెండు వాక్యాలు రాసింది ఆ సమయంలో ఆ నోటివెంట ఒక సన్నటి మూలుగు బయటికొచ్చింది. ఆవేదన తన స్వరాన్ని తానే బలంగా నొక్కుకుంటే వచ్చే ఆర్తనాదం అది.

ఆమె ఆ డైరీని తిరిగి ఆ ట్రంకు పెట్టెలో పెట్టబోతుండగా ఆ గదికి దూరంగా ఆమెకు చిరపరిచితమయిన అడుగుల శబ్దం వినిపించింది.

"నిశాంత... నిశాంత వస్తోంది" ఆ స్త్రీ తనలో తాను నెమ్మదిగా గొణుక్కుంది.

అటువెంటనే ఆ అడుగుల సవ్వడి మరింత చేరువైంది.

"అమ్మా...అమ్మా"

ఆ గది కిటికీమీద నెమ్మదిగా తడుతూ గది అవతలి నుంచి నిశాంత స్వరం వినిపించింది

నిశాంత ఆ స్త్రీ కూతురు ఆమె వయసు పాతిక సంవత్సరాలు వుంటుంది. ఆ రోజు నిశాంత వివాహం జరగబోతోంది

"అమ్మా!"

ఆప్యాయతా, ఆవేదనా రెండూ మిళితమయిన స్వరంతో పిలిచింది నిశాంత. ఆ పిలుపులో ఎన్నెన్నో అర్థాలు, ఆ పిలుపులో ఎన్నెన్నో ప్రశ్నలు, ఆ పిలుపులో ఎన్నెన్నో అవగాహనలు.

ఆ స్త్రీ మంచమ్మీదనుంచి లేచి నిలబడి కిటికీ దగ్గరకొచ్చి కిటికీ రెక్కను కొద్దిగా తెరిచింది.

"నిశాంతా!"

ఆ స్త్రీ మమతా భరితంగా పిలిచింది. అవతలనుంచి ఆమెకు వెంటనే సమాధానం లభించలేదు.

"నిశాంతా ఏడుస్తున్నావా? తల్లీ" గంభీర స్వరంతో అడిగిందా స్త్రీ.

"లేదమ్మా. లేదు" నెమ్మదిగా అంది నిశాంత. కానీ ఆమె



ఎంతగా అదుపు చేసుకున్నా ఆమె స్వరం కొద్దిగా తెగిన వీణతీగలా కంపించింది

నిశాంతా — నువ్వు అగ్నిగుండంలో కాలిపో ఫర్వాలేదు. కానీ అశ్రు బిందువుల కింద మాత్రం ఎన్నటికీ తడిచిపోకు. నువ్వే నా ఆయుధానివి నువ్వే నా ఆశయ ఖడ్గానివి ఆయుధం అగ్నిలో కాలితే ఇంకా పదునెక్కుతుంది కానీ అదే ఆయుధం కన్నీటితో తడిస్తే తుప్పు పట్టిపోతుంది నిశాంతా." ఆమె ఇంకా ఏదో చెప్పబోయింది. కానీ నిశాంత మధ్యలోనే అందుకుంది.

"లేదమ్మా లేదు. నేను రోదించటం లేదు నీ ఆవేదనను...నీలోని ప్రతీకార జ్వాలను, నీ ఆగ్రహాన్ని నాలో నింపుకుని ఇవ్వాళ యుద్ధ క్షేత్రంలోనికి తొలి అడుగు పెడుతున్నాను. నన్ను ఆశీర్వదించి పంపు" నిశాంత స్థిరమైన స్వరంతో అంది.

"సమస్త స్త్రీజాతి తరఫునా నీకు విజయం లభించాలని ఆశీర్వదిస్తున్నాను.

"వెళుతున్నానమ్మా! మరో రెండు గంటల్లో ఈ లోకం కొయ్యబారిపోయే పని చేసి తిరిగొస్తాను. ఈ పురుష దురహంకార సమాజంమీద నా తొలి అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాను."

అంటూనే నిశాంత శరవేగంగా నడుచుకుంటూ అక్కడనుంచి వెళ్ళిపోయింది.

ఆ స్త్రీ మాత్రం ఏదో ఆలోచిస్తూ చీకట్లో శిలాప్రతిమలా అలాగే నిలబడిపోయింది.

* * * *

కళానికేతన్...!

హైదరాబాదు నగరంలో కెల్లా అతి పెద్ద ఫంక్షన్ హాలు అది. నగరంలోని ప్రముఖుల వివాహాలు, పెద్ద పెద్ద సన్మాన సభలూ, సమావేశాలు ఆ హాల్లోనే జరుగుతాయి.

ఆ రోజు సాయంత్రం ఏడు గంటలకు ఆ హాల్లో నిశాంత వివాహం జరగబోతోంది.

నిశాంత పెద్ద అందగత్తెగాదు, పైగా నల్లగా వుంటుంది కా మంచి లాయర్‌గా ఆమెకు అప్పుడప్పుడే గుర్తింపు వస్తోంది.

ఆమెను చేసుకోబోతున్న వరుడిపేరు ప్రశాంతకుమార్. ఎంబిబిఎస్ డాక్టర్. విశాఖపట్టణంలో ప్రాక్టీస్ చేస్తున్నాడు.

ఆమె లాయర్, చేసుకోబోతున్నది ఆదర్శవివాహం గనుక నగరం లోని ప్రముఖ న్యాయవాదులు, జడ్జీ, ప్రభుత్వ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, మంత్రులు, ఇతర పుర ప్రముఖులు ఎందరో హాజరయ్యారు తన పెళ్ళికి వాళ్ళందరూ హాజరయ్యేలా, అందుకు కావలసిన ఏర్పాట్లు ముందే చేసింది నిశాంత అందుకోసం ఆమె నిర్విరామంగా శ్రమించింది.

హైకోర్టులో న్యాయమూర్తిగా మంచి పేరుప్రఖ్యాతులున్న జస్టిస్ జగన్నాథరావును తన పెళ్ళి పౌరోహిత్యం చేయటంకోసం ఒప్పించింది.

అతిథి అభ్యాగతులతో ప్రముఖులతో మేరేజ్‌హాలు కళకళ లాడుతోంది. అందరూ ప్రముఖులు హాజరవుతున్న వివాహం కాబట్టి కొందరు దినపత్రికా సంపాదకులు, ప్రెస్ రిపోర్టర్లుకూడా ఆ పెళ్ళికి హాజరయ్యారు.

నిశాంత పెళ్ళికుమార్తె దుస్తుల్లో కళ కళ లాడుతోంది. పెళ్ళి కుమారుడు ప్రశాంత్‌కుమార్ లేత ఆకు పచ్చరంగు సూటులో దర్పంగా, అందంగా ఉన్నాడు.

అయితే అది చలికాలపు సాయంత్రం కావడంతో వాతావరణం బాగా చల్లగా ఉంది. రోజుకన్నా ఆ రోజు ఎందుకో చలి బాగా ఎక్కువగా వుంది. అయినా చలిని ఏమాత్రం లెక్కచెయ్యకుండా హాల్లోని వాళ్ళందరూ మంచి హుషారుగా కూర్చుని వున్నారు.

సరిగ్గా ఏడున్నర గంటలు కావస్తుండగా వధూవరులు, పౌరోహిత్యం వహించవలసిన జస్టిస్ జగన్నాథరావు, మరికొందరు, పెద్దలు వేదికను అలంకరించారు.

ముందుగా జస్టిస్ జగన్నాథరావు లేచి ఆహూతులను ఉద్దేశించి కొద్ది నిముషాలు ప్రసంగించాడు. ముఖ్యంగా ఆదర్శవివాహం చేసుకుంటున్నందుకు నిశాంతను అభినందించాడు తరువాత తన చేతుల మీదుగా



వధూవరులకు పూలదండలు అందించాడు. వధూవరులిద్దరూ దండలు మార్చుకున్నారు.

"నిశాంత, ప్రశాంత్‌కుమార్ ఈ నిముషంనుంచీ ఆదర్శదంపతులయ్యారు. మీరందరూ కూడా లేచి దంపతులను ఆశీర్వదించి అభినందించవలసిందిగా కోరుతున్నాను"

అంటూ ప్రకటించి తన స్థానంలో కూర్చున్నాడు జస్టిస్ జగన్నాథరావు.

ఆయన మాటలు విన్న వెంటనే హాల్లో కూర్చుని వున్న పెద్దలు ప్రముఖులందరూ హుషారుగా ఒక్కసారిగా లేచి నిలుచుని అభినందన పూర్వకంగా కరతాళ ధ్వనులు చేయసాగారు.

వీడియోగ్రాఫర్లు ఆ దృశ్యాలన్నింటినీ వీడియోల్లో బంధిస్తున్నారు. ఫోటోగ్రాఫర్లు చకచకా ఫోటోలు తీస్తున్నారు.

ఆనందం ఉప్పెనలా అలా అలా ఉప్పొంగుతున్న ఆ సమయంలో నిశాంత హఠాత్తుగా తన వరుడితోసహా లేచి నిలబడి స్పీకర్ ముందుకొచ్చి నిలబడింది.

ఆగండి!

ఆ మరుక్షణం ఆమె స్వరం పిడుగుపాటులా ఆ హాల్లో ప్రతిధ్వనించింది. ఏం జరిగిందో ఎవరికి బోధపడలేదు. నిశాంత ఎందుకంత బిగ్గరగా అరిచిందో కూడా ఎవరికీ బోధపడలేదు.

హాల్లో కరతాళధ్వనులు ఒకేసారి ఆగిపోయాయి. వెంటనే అక్కడ భయానకమైన నిశ్శబ్దం వ్యాపించింది.

అందరి కళ్ళూ నిశాంత మీదనే కేంద్రీకృతమై వున్నాయి ఆమె వదనం అగ్నికణంలా భగ భగ మండుతోంది. ఆమె నయనాలు జ్వాలలను ఎగజిమ్ముతున్నాయి.

"ఆగండి...ఆగండి...ఓ ప్రముఖులారా...ఆగండి...ఓ పురుష దురహంకార ప్రతినిధులారా...ఆగండి...అందరూ మీరందరూ ఎంత చదువుకున్నా, ఎంత పెద్దవారైనా, ఎంతటి ప్రముఖులైనా, ఎంత అధికార హోదాలు కలవారైనా మీరందరూ మగవాళ్ళే. ఇక్కడ ఆదర్శం అనేది

ఒక అశ్లీల పదం. ఇక్కడ వివాహం అనేది ఒక క్రూరమయిన మాయాజూదం. యుగ యుగాలుగా స్త్రీ జాతిని ఘోరంగా, అమానుషంగా అణగదొక్కుతున్న పురుషాహంకార సమాజమ్మీద ఈ రోజుతో నేను సంగ్రామాన్ని ప్రకటిస్తున్నాను. ఈ పురుష స్వామిక వ్యవస్థ కలలో సైతం ఊహించలేని ఒక అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాను.

అదేమిటో తెలుసా?

చెబుతాను జాగ్రత్తగా వినండి. కళ్ళు విశాలంగా తెరుచుకుని చూడండి. మీరందరూ ఊహిస్తున్నట్లు ఇంతకుముందు నేను వివాహం చేసుకున్నది ప్రశాంత్‌కుమార్ అనే మగవాణ్ని కాదు. కేవలం ప్రశాంత అనే యువతిని క్షణానికో ముఖాన్ని తగిలించుకుని స్త్రీ జాతిని వంచిస్తున్న మీ పురుష జాతిని మేము ఒక్కసారి మాత్రమే మారువేషంతో వంచించాం. కాదు...కాదు...నాది వంచనకాదు కేవలం వేషధారణ.

ఇంకా నమ్మకం కుదరలేదా? మీ గుండెలు, మీ నవనాడులు ఒక్కసారిగా కుంగిపోయే ఈ నిజాన్ని కళ్ళారా చూడండి!!"

అంటూనే నిశాంత, ప్రశాంత తలమీద వున్న విగ్గును లాగి పారేసింది. సూటూ, బూటూ కూడా తీసివేసింది. అప్పుడే సమున్నతమైన వక్షోభాగంతో పంజాబీ డ్రెస్సులో అందరి ముందూ నిలబడి వుంది ప్రశాంత.

ఇద్దరు యువతుల వివాహం!

అదీ అందరు ప్రముఖుల మధ్య ఇద్దరు యువతుల వివాహం.

ఆ దృశ్యాన్ని చూసి ఆ హాల్లోని వారందరూ కొయ్యబారిపోయారు. అంతకుముందు రెండు నిముషాల క్రితం చలితో వణికిపోతున్న ఆ హాలు వేడిసెగలతో, పొగలతో ఉష్ణమండలంలా మారిపోయింది.

* * * *

మానవజాతి చరిత్రలో కనీవినీ ఎరుగని సంఘటన అది. అందులో రక్తపాతం లేదు. ప్రాణాపాయం లేదు. ఆత్మాహుతి అంతకన్నా కాదు.

నిజం చెప్పాలంటే చరిత్రలో మానవజాతి భ్రమ భ్రాంతమైపోయే



సంఘటనలు ఎన్నెన్నో జరిగాయి. అయినా అలాంటి సందర్భాల్లో సైతం మనుషులు అంతగా విచలితులు కాలేదు.

కానీ ఆరోజు ఆ దృశ్యం చూసి ఒకేసారి వెయ్యి పిడుగులు పడిన దానికన్నా అధికంగా కొయ్యబారిపోయారు ఆ మేరేజ్‌హాల్లో ఉన్న పెద్దలూ పిన్నలూ అందరూ...!

ఒక యువతిని, మరో యువతి పెళ్ళి చేసుకోవటం..అదీ అంతమంది న్యాయవాదుల, పోలీసు అధికారుల, ఇతర ఉన్నతోన్నత పెద్దల సమక్షంలో ఆ వివాహం జరగటం...!!

ఆ దృశ్యం ఒక మహా విద్యుత్ సర్పంలా ఆ మేరేజ్ హాల్లో ఉన్న వారందరి మస్తిష్కాలను ఒకేసారి కాటేసింది. ఆ షాక్‌లోంచి తేరుకోవటానికి, అసలేం జరిగిందీ జీర్ణంచేసుకోవటానికి కనీసం అర్థగంట పట్టింది.

మనసులు, మస్తిష్కాలూ కొద్దిగా చల్లబడ్డాయి.

జరిగిన దృశ్యానికి అర్థాన్ని కళ్ళు శరవేగంతో మస్తిష్కానికి ప్రసారం చేశాయి. అందరికీ అప్పుడు స్ఫురించింది.

జరిగింది ఒక సాధారణమైన సంఘటన కాదు.

ఇలాంటి సంఘటనలే వరుసగా మరికొన్ని జరిగి యావత్ మానవ జాతి మనుగడే తలకిందులైపోతుంది. ఎన్నెన్నో వైపరీత్యాలకు చెక్కు చెదరని ప్రకృతి సైతం ఇలాంటి సంఘటనలతో తన సమతుల్యాన్ని కోల్పోతుంది.

అంతే అప్పటివరకు షాక్‌లోంచి పుట్టిన నిశ్శబ్దంలో మునిగిపోయి ఉన్న ఆ హాల్లో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ఆగ్రహం ఉప్పెనలా పుట్టుకొచ్చింది. స్వరాలు తీవ్రతరమయ్యాయి.

"డర్టీ బిచెస్..."

"నాస్టీ లేడీస్..."

"లెస్బియన్స్..."

"బ్లడీ క్రిమినల్స్"

"ఇప్పుడు ఇది చేశారు. రేపు మరోటి చేస్తారు. అసలు ఆడ వాళ్ళంటేనే పాపాల పుట్టలు. ఇలాంటి వాళ్ళను క్షమించకూడదు"

"ఇలాంటి వాళ్ళే మరికొందరుంటే ఈ సమాజమే చెడిపోతుంది. వీళ్ళను వెలి వేయండి"

"లైంగిక విపరీతం ఇది"

"సెక్స్ పిచ్చి ఇది"

"కాదు...కాదు సెక్స్ పిచ్చికాదు...సెక్స్‌వల్ పర్వర్షన్"

"ఛీ...ఛీ...అసభ్యం..."

"ఛీ...ఛీ...అశ్లీలం..."

"కామంతో మదమెక్కి కళ్ళు మూసుకుపోయాయి"

"చదివిన చదువంతా ఏమైపోయిందో!"

"అసలు ఆడవాళ్ళకు సెక్స్ పిచ్చి ఎక్కువ. ఇక అలాంటి ఆడ వాళ్ళు పుట్టుకొస్తే అంతా మహాభయానక కామినీ పిశాచాలై పోతారు"

"వెలివేయండి"

"బహిష్కరించండి"

"తన్నండి...కొట్టండి...చంపండి...ఉరితీయండి"

ఎవరి యిష్టం వచ్చినట్టు వాళ్ళు అరుస్తున్నారు. కొందరయితే తమ తమ పెద్దరికాలను, సామాజిక హోదాలను మర్చిపోయి బండ బూతులు తిడుతున్నారు.

అంతకు అర్ధగంట ముందు మహామహా పెద్దలతో గంభీరంగా, హుందాగా కనిపించిన ఆ మేరేజ్ హాలు అప్పుడు చేపల మార్కెట్ కన్నా ఘోరంగా మారిపోయింది.

అందరూ గందరగోళంగా అరుస్తున్నా జస్టిస్ జగన్నాథరావు మాత్రం మౌనంగా నిలబడి యేదో ఆలోచిస్తున్నాడు. ఎందరో నేరస్థుల నేరాలను కూలంకషంగా శోధించి, చర్చించి, తగిన న్యాయాన్యాయాలు అందించటంతోనే తల పండిపోయిన ఆయనకు సైతం జరిగిన ఆ సంఘ టనకు పూర్తి నిర్వచనం, పూర్తి అర్థం ఏమిటో బోధపడడంలేదు.



కానీ...కానీ...దూరంగా ఒక పెద్ద తుఫాను అడుగుల శబ్దాలు ఆయనకు వినిపిస్తున్నాయి

ఎవరో మెరుపుల కొరడాలు ఝుళిపిస్తున్న దృశ్యం లీలగా కనిపిస్తోంది.

హాహాకారాల, ఆర్తనాదాల శిరోభాగాల మీద యెవరిదో ధ్వజం నెమ్మది నెమ్మదిగా ఊపిరి పీల్చుకుంటూ ఎగిరే ప్రయత్నం చేస్తోంది.

అది మామూలు ధ్వజం కాదు.

యుద్ధ ధ్వజం...ఆ హాల్లో అందరూ అన్ని రకాలుగా అరస్తున్నా, బూతులు తిట్లు కురిపిస్తున్న ఆ శబ్దాలను ఛేదించుకుంటూ ఎవరిదో సమర శంఖారావం వినిపించసాగింది.

అనుభవాలతో తలపండిపోయిన జస్టిస్ జగన్నాథరావు హటాత్తుగా తలతిప్పి నిశాంత, ప్రశాంతవైపు చూశాడు. సరిగ్గా అప్పుడే నిశాంత కూడా ఆయన వైపు చూసింది. ఆమె కళ్ళల్లోకి ఒకే ఒక్క క్షణకాలం మాత్రమే చూడగలిగాడు జస్టిస్ జగన్నాథరావు.

ఆమె కళ్ళు అగ్ని సరసుల్లా వున్నాయి.

జస్టిస్ జగన్నాథరావు నిశాంత కనురెప్పల కింద నిద్రలేస్తున్న అగ్నిపర్వతాలను స్పష్టంగా చూశాడు. ఆమె హృదయ స్పందనలో మిళితమై ఉన్న సైనిక పదఘట్టనను ఆయన స్పష్టంగా విన్నాడు.

అటువెంటనే ఆయన సాలోచనగా తలపంకిస్తూ వాళ్ళిద్దరివైపు అడుగులు వేయబోయాడు అంతలో ఎవరో బిగ్గరగా అరిచారు.

"అరెస్ట్ దెమ్..."

"వాళ్ళను అరెస్టు చేయండి"

"లాకప్‌లో పెట్టి రోజుకు వందసార్లు మానభంగం చేయండి... అప్పుడుగాని తెలీదు వీళ్ళ కామ పిచ్చి, సెక్స్ మదం"

"అవును...అవును...వాళ్ళను అరెస్టు చేయండి" మళ్ళీ అందరూ గందరగోళంగా అరస్తున్నారు. అప్పటికే ఉగ్రరూపం దాల్చివున్న ఒక పోలీస్ అధికారి చకచకా ముందుకొచ్చి పెద్ద పెద్ద అంగలు వేసు

కుంటూ నిశాంత, ప్రశాంతలు నిలుచుని వున్న వేదికమీదకు చేరుకుని వాళ్ళిద్దరినీ ఛీత్కరించుకుంటూ చూశాడు.

"ఇప్పుడు వీళ్ళందరి మనసులు, స్వరాలు దూషిస్తున్న మాటలను కంప్లెయింట్స్‌గా భావిస్తూ మీ యిద్దరినీ అరెస్టు చేస్తున్నాను నౌ యూ ఆర్ అండర్ అరెస్ట్" కోపంగా అన్నాడా పోలీస్ అధికారి.

నిశాంత ఒకక్షణం కూల్‌గా చూసింది అతడివైపు తరువాత గంభీరంగా అడిగింది.

"ఏం నేరం చేశామని—ఏ సెక్షన్ ప్రకారం మీరు మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారో చెబుతారా?"

నిశాంత సూటిగా వేసిన ప్రశ్నతో హాల్లో మరోసారి కలకలం చెలరేగింది.

"సెక్షన్ 377..." తీక్షణమైన స్వరంతో అన్నాడు పోలీస్ అధికారి.

"Yes section 377.... Unnatural offence"

జనంలోంచి ఒక న్యాయవాది అరిచాడు

Who ever, voluntarily hascarnalinter cource against the order of the nature with any man, woman or animal shall be punished with imprisonment for life, or with imprisionment of either description for a term which may extent to ten years, and shall also be liable to fine"

న్యాయవాది ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ను పూర్తిగా వ్యంగ్యం నిండిన స్వరంతో వినిపించాడు.

"నో—నో—ఇలాంటి వాళ్ళకు జీవితశిక్ష వేసి జైళ్ళల్లో పడేస్తే అక్కడ జైలు గోడలతో, ఇనుప కడ్డీలతో సంభోగానికి దిగుతారు. వెన కటికో కామిని కామం పట్టలేక, కామం తీర్చేవారు లేక కుక్కతో సంభోగం చేయించుకుందట. అది యిలాంటి బాపతు కేసే అయి వుంటుంది"


UNIQUE LIBRARY
SALLAKUNTA. HYDERABAD

జనంలోంచి ఒక పెద్దమనిషి అరిచాడు అతడి మాటలు వింటూనే జస్టిస్ జగన్నాథరావుతోపాటు అక్కడ పత్రికా సంపాదకులు ఫ్రాత్రేయులు భిన్నులైపోయారు

"ఓ కె అరెస్ట్ చేయండి"

నిశాంత, ప్రశాంత ఇద్దరూ ఒకేసారి తమ చేతులు ముందుకు చాపారు. పోలీస్ అధికారి వాళ్ళకు బేడీలు తగిలించబోతుండగా జస్టిస్ జగన్నాథరావు వాళ్ళ దగ్గరకు వచ్చాడు.

"అమ్మా! నిశాంతా! దీని వెనుకవున్న నీ ఉద్దేశం ఏమిటో చెబుతావా? నేనేమయినా సహాయం చేయగలనేమో చూస్తాను"

గంభీర స్వరంతో అడిగాడు జగన్నాథరావు.

"సరే—! మీరు స్వయంగా అంతా చూశారు అంతా విన్నారు. స్త్రీ జాతిమీద మగజాతికి ఎంత గౌరవం వుందో! అలాగే మగజాతిమీద స్త్రీ జాతికి ఎంత విశ్వాసం వుందో నిరూపించే సభ యిది. ఈ సభకు అంతులేని ప్రాముఖ్యత వుంది అందుకు మీరే సాక్షులు నాటి మహాభారతంలో ద్రౌపది వస్త్రాపహరణం జరిగిన కురుసభకన్నా ఘోరమయినది నేటి భారతంలోని ఈ సభ కేవలం ఒకే ఒక్క స్త్రీకి వస్త్రాపహరణం జరిగితే ఫర్వాలేదు, భరించవచ్చు స్త్రీ జాతికి చెందిన విలువలకు వస్త్రాపహరణ జరిగితే సమస్త స్త్రీ జాతికి వస్త్రాపహరణం జరిగినట్టే నాడు దుర్యోధనుడు ఒక్కడే కానీ యిప్పుడు గజానికో గాంధారీ సుతుడున్న నేటి అధునిక భారతంలో మీకు మీరే విధమయిన సహాయం చేయగలరు?"

ఆమె నోటివెంట వెలువడిన ఒక్కో మాట ఒక్కో బుల్లెట్‌కన్నా తీవ్రంగా వుంది.

"అది సరేనమ్మా—ముందు నేనేమయినా సహాయం చేయగలనేమోనని..."

జస్టిస్ జగన్నాథరావు మరోసారి అన్నాడు

"సారీ సార్! ఐ యామ్ సో సారీ..నా దృష్టిలో స్త్రీని స్త్రీయే కాపాడుకోగలదు. కాపాడుకోవాలి. ఏ పురుషుడూ ఆమెను రక్షించలేడు.

మేము చెప్పవలసినదంతా కోర్టులోనే చెబుతాం. ఇక మా స్వరాన్ని మీరు కోర్టులో మాత్రమే వింటారు"

నిశాంత స్పష్టం చేసింది. అప్పటికే పోలీస్ అధికారి నిశాంత, ప్రశాంత ఇద్దరి చేతులకు బేడీలు తగిలించాడు.

జస్టిస్ జగన్నాథరావు విభ్రాంతితో అలానే చూస్తున్నాడు. నిశాంత, ప్రశాంత ఇద్దరూ శరవేగంగా అడుగులు వేసుకుంటూ వేదిక దిగి హాలు బయటకు నడిచారు

చాలామంది పెద్దలు మరోసారి తిట్ల వర్షం కురిపించారు బూతులూ ప్రవహించాయి. అందరూ కలసి మొత్తం స్త్రీ జాతినే చెడతిట్టారు.

కానీ! అంతటి గందరగోళంలో సైతం జస్టిస్ జగన్నాథరావు సమరశంఖారావాన్ని, సైనిక పదఘట్టనను శ్రద్ధగా, జాగ్రత్తగా వింటున్నాడు. ఆ సమర శంఖారావం వింటున్నకొద్దీ యింకా యింకా దగ్గరగా వినిపిస్తోంది.

నిశాంత, ప్రశాంత ఎక్కిన పోలీస్ జీప్ బయలుదేరేంతవరకు అక్కడే నిలబడి విసుగు పుట్టేవరకు తిట్టి, యింకా తిట్టుకుంటూ ఎవరింటికు వాళ్ళు బయలుదేరారు పెళ్ళికొచ్చిన పెద్దలు. వాళ్ళలో ఆడవాళ్ళు మగవాళ్ళు అన్ని వయసుల వాళ్ళూ వున్నారు.

అయితే అదే మేరేజ్ హాల్లో ఒక మారుమూల తలనిండుగా ముసుగు వేసుకుని కూర్చున్న ఒక వృద్ధురాలు నిశ్శబ్దంగా బయటకు రావడం, అంతే నిశ్శబ్దంగా ఆమె తన ఫారిన్ కారులో పోలీస్ జీపును వెన్నంటి వెళ్ళటాన్ని ఎవరూ గమనించలేదు.

ఆమె ఒక కోటీశ్వరురాలు.

ఆమె ఒకనాడు ఒక మహా సంస్థానానికి మహారాణి. కాశ్మీర్ రాజకుమారి. ఆమె పేరు రాజకుమారి ఇందుమతీ దేవి.

* * * *

స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఎస్. పి. నాగకుమారి ఆఫీసది. మహిళల్లో నాగకుమారి వంటి సాహసవంతులు అరుదుగా వుంటారు. మహిళల్లోనే కాదు మగ పోలీస్ అధికారుల్లో సైతం అంతటి తెగువ, నైపుణ్యం, సాహసం ఉన్నవాళ్ళు అతి తక్కువగా వుంటారు.



ఎంతటి ప్రమాదకరమైన ఆపరేషన్ అయినా అతి సునాయాసంగా విజయవంతం చేసేస్తుంది నాగకుమారి ఒకసారి ఆమె వ్యూహాన్ని రచిస్తే దాన్ని ఛేదించటం ఎంతటి అసాధ్యమైన విషయం. చివరి క్షణం వరకే కాదు పూర్తిగా విజయం సాధించిన తరువాత కూడా తన వ్యూహ రచనలోని రహస్యాలను తన మనసుకు తప్ప మరెవరికీ తెలియనివ్వక పోవటం నాగకుమారి ప్రత్యేకత సాటి పోలీస్ అధికారులకు ఆమెను చూస్తే అందుకే గౌరవం. దేశద్రోహులకు ఆమె సింహస్వప్నం.

ఎస్. పి నాగకుమారి ప్రతిభా, సామర్థ్యాలను గురించి ప్రభుత్వం ఆమెకు అతి కీలకమైన మాదక ద్రవ్యాల విభాగం, దాంతోపాటు ఆమె సాహసవంతురాలైన మహిళ అయినందువల్ల మహిళా సంరక్షణా విభాగాన్ని కూడా ఆమెకే అప్పగించింది ప్రభుత్వం ఆమెకింద యిద్దరు మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు, ఇద్దరు మగ సబ్ ఇన్స్పెక్టర్లు, అరడజను లేడీ కానిస్టేబుల్స్, మరో పదిమంది మగ కానిస్టేబుల్స్ పనిచేస్తున్నారు.

నిశాంత, ప్రశాంత వివాహం జరుగుతున్న సమయంలో ఎస్. పి. నాగకుమారి మరో అసాధారణమైన కేసు గురించి విచారిస్తూ తన ఛాంబర్లో ఒంటరిగా కూర్చుని వుంది.

ఆమె చూపులన్నీ ఆమె ఎదురుగా టేబుల్‌మీద ఫోన్‌మీదే కేంద్రీకృతమై వున్నాయి.

ఎందుకో తెలియదు, ఎన్నడూలేని విధంగా ఆమె శరీరం పదేపదే ఒక వింత భయంతో గగుర్పొడుస్తోంది.

భయంకరమైన కుట్ర యేదో అతి రహస్యంగా జరిగిపోతోందని ఆమె అంతరాత్మ పదే పదే హెచ్చరిస్తోంది. అందుకే ఎవరూ తనను డిస్టర్బ్ చేయవద్దని హెచ్చరిస్తూ ఆమె ఛాంబర్ ముందు ఎర్రలైటు దేదీప్యమానంగా వెలుగుతోంది.

ఆమె ఛాంబర్‌కు పక్కనే వున్న మరో విశాలమైన హాల్లో కూర్చుని వున్నారు కొందరు కానిస్టేబుల్స్, సబ్ ఇన్స్పెక్టర్ కోమలి.

నాగకుమారి తను బయటకు రావటంలేదు. వాళ్ళను లోనికి పిలవటంలేదు. అందుకే వాళ్ళకు చాలా బోర్‌గా వుంది. కాలం బొత్తిగా నడవనంటోంది. పైగా చలికాలం కావటంవల్ల ఎంత ప్రయత్నించినా హుషారు పుట్టుకు రావటంలేదు. కొందరు కానిస్టేబుల్స్ అయితే అప్పుడే ముడుచుకుని కూర్చుండిపోయారు.

అంత చలిలోనూ ఒక్క హెడ్ కానిస్టేబుల్ శరభయ్య మాత్రం హుషారుగా కూర్చొని ఏదో కూనిరాగం తీస్తున్నాడు.

శరభయ్య వయసు నలభై పైనే వుంటుంది. అయినా ముప్పై ఏళ్ళ యువకుడిలా ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుంటాడు. అతడు చనువుగా మాట్లాడుతుంటే పెద్ద పెద్ద పోలీస్ అధికారులు కూడా ఏమీ అనకపోగా అతడి మాటలను బాగా ఎంజాయ్ చేస్తుంటారు. అందుకు కారణం ముందుగా అతడి ఆకారం శరభయ్య బుర్ర మీసాలతో, పెద్ద బొజ్జతో అచ్చంగా బొజ్జ గణపయ్యలా వుంటాడు. తరువాత అతడికి పత్రికలూ, పుస్తకాలూ చదివే పిచ్చి బాగానేవుంది. అందుకని అతడు అడగకుండా కొటేషన్‌లు, జోకులు వినిపించేస్తుంటాడు. ఆ కారణంగా అతణ్ణి కొందరు జోకర్ శరభయ్య అంటే, మరికొందరు కొటేషన్ చక్రవర్తి శరభయ్య అంటారు.

అప్పటివరకు దల్‌గా కూర్చుని వున్న సబ్ ఇన్స్‌పెక్టర్ కోమలి శరభయ్య వైపు చూసి తనూ హుషారుగా కుర్చీలో సర్దుకుని కూర్చుంది.

"శరభయ్యా! బతుకు మరీ దల్‌గా వుంది. ఏదీ ఒక మాంచి కొటేషన్ చెప్పు" కోమలి అడిగింది.

శరభయ్య కోమలివైపు ఒక క్షణం తేరిపార చూశాడు. తరువాత అతడి పెదవులు, అతడి బుర్ర మీసాలు నెమ్మదిగా కదిలాయి.

"కత్తిమీద కలువపువ్వును గుచ్చినట్టు మీరు మరీ యింత సుకుమారంగా పుట్టి, కోమలి అని పేరు పెట్టుకుని యిలాంటి క్రూరమయిన వృత్తిలోకి రావటమే పెద్ద కొటేషన్ మేడమ్" శరభయ్య నవ్వుతూ అన్నాడు.



"జీవితమ్మీద కొటేషన్ చెప్పమంటే నువ్వు నామీద కొటేషన్ చెబుతుంటావేమయ్యా శరభయ్యా!"

"అయితే ఒక కొటేషన్ చెబుతాను వినుకోండి మేడమ్!"

"త్వరగా చెప్పు!"

"జీవితం అనేది ఒక మూర్ఖుడు చెప్పిన అర్థంలేని కథ మేడమ్!" టక్కున చెప్పాడు శరభయ్య.

కోమలి వెంటనే ఇంప్రెస్ అయిపోయింది.

"అంటే నేను కత్తిమీద కలువ పువ్వుననేనా యిలాంటి కొటేషన్ చెప్పావు. భలే అతికినట్టు చెప్పావయ్యా శరభయ్యా!"

"అవును మేడమ్! ఏది చెప్పినా సందర్భ శుద్ధి వుండాలి. రసభంగం అసలే కాకూడదు. అన్నాడండి..."

"ఎవడు?"

"వాడు...వా..."

అని శరభయ్య బుర్ర గోక్కుంటూ వుండగా ఎస్. పి నాగకుమారి ఛాంబర్ తలుపులు పెద్ద శబ్దం చేసుకుంటూ తెరుచుకున్నాయి. హాల్లో కూర్చున్న వారందరూ ఛాంబర్ ముందుకు పరుగు తీశారు. అక్కడ ఎస్. పి. నాగకుమారి ఉగ్రరూపం దాల్చి నిలబడి వుంది. ఆమె అలా ఎందుకుందో? జరిగిందేమిటో వాళ్ళెవరికీ బోధపడడంలేదు.

"ఏం జరిగింది మేడం?"

నెమ్మదిగా గొంతు పెగుల్చుకుంటూ అడిగింది కోమలి.

"డేంజరస్...న్యూస్...హైలీ డేంజరస్ న్యూస్...నా అంచనా తప్పుకాకపోతే ఒక మహా భయంకరమయిన కుట్ర జరుగుతోంది"

ఆవేశంగా ఊగిపోతుంది నాగకుమారి. ఆమె యింకా ఏదో అనబోయేలోగా హాల్లో వున్న టెలిఫోన్ మోగింది.

కోమలి గబగబా వెళ్ళి ఫోన్ అందుకుని ఒక్క నిమిషం సేపు నిశ్శబ్దంగా విని, ఫోన్ క్రెడిల్ చేసుకుండానే నాగకుమారి వైపు తిరిగి "మేడమ్ ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్" అంది.

"అదేదో నువ్వు చూడు ముందు నేను ఉస్మానియా జనరల్
హాస్పిటల్‌కు వెళ్ళాలి. అక్కడ నేను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో
వుంటాను" అంటూనే శరవేగంతో ఆఫీసులోంచి బయటకు వెళ్ళి డ్రైవ
ర్‌ని కూడా పిలవకుండా జీపును తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయింది
నాగకుమారి.

సరిగ్గా పదిహేను నిమిషాల్లో హాస్పిటల్‌కు చేరుకుని ఇంటెన్సివ్
కేర్ యూనిట్‌లోకి అడుగుపెట్టిన ఆమె ఎదురుగా కనిపించిన దృశ్యం
చూసి గుండెలు చిక్కబట్టుకుని నిలబడిపోయింది.

ఆ గదిలో బెడ్‌మీద ఒక ఇరవై ఏళ్ళ యువతి పడుకుని వుంది.
అమె చుట్టూ నలుగురు డాక్టర్లు నిలబడి ఎలక్ట్రిక్ షాక్స్ గురవుతున్నట్టు
ఎగిరెగిరి పడుతున్న అమె శరీరాన్ని గట్టిగా పట్టుకుంటున్నారు.

ఆ యువతి నోరు విశాలంగా తెరుచుకుని వుంది. అంతమంది
డాక్టర్లు సైతం భయంతో కంపించిపోయే విధంగా ఆమె నోట్లోంచి రక్తం
ఫౌంటెన్‌లా ఎగిసి పక్కనే వున్న తెల్లటి గోడమీద పడుతోంది.

అలా ఒక్క అరనిమిషం కూడా జరిగింది. గోడ, ఆ యువతి
పడుకుని ఉన్న బెడ్డు మొత్తం రక్తంతో తడిసిపోయింది. తరువాత ఆ
యువతి శరీరం నిర్జీవంగా మిగిలిపోయింది.

"ఏమిటి? ఏమిటిది డాక్టర్?"

అందోళన, భయం నిండిన స్వరంతో అడిగింది ఎస్.పి నాగ
కుమారి.

"మేడమ్ ఇటురండి చెబుతాను"

అంటూ ఇంటెన్సివ్ కేర్ చీఫ్ నాగకుమారిని పక్కనే ఉన్న మరో
గదిలోకి తీసుకొని వెళ్ళాడు. అనుభవజ్ఞుడైన ఆ చీఫ్ శరీరం భయంతో
ఇంకా కంపిస్తూనే వుంది.

"మేడమ్... హెరాయిన్ కన్నా కొన్ని వందల రెట్లు ప్రమాదకర
మైన మత్తు పదార్థాన్ని సమోసాలో పెట్టి ఈమెకు పెట్టారు. విషం కన్నా
ప్రమాదకరమయిన మత్తు పదార్థం ఇది"

"వాట్..."



"మేడమ్...ఏదో భయంకరమయిన కుట్ర జరుగుతోంది. కేవలం
ఈ ఒక్క యువతికి వ్యతిరేకంగా జరిగిన కుట్ర కాదది ఉమెన్స్ కాలే
జీలో చదువుతున్న యువతులందరి మీదా చాలా చాకచక్యంగా ఈ మత్తు
పదార్థాన్ని ప్రయోగిస్తున్నారు.

అయితే ఈ యువతి విషయంలో మరేదో మిస్టరీ జరిగింది.
అందుకు నిదర్శనంగా ఆమె వేసుకున్న జీన్స్ పేంట్ జేబులో ఈ మినీ
ఆడియో కేసెట్..."

అంటూనే తన కోటు జేబులోంచి చిన్న కేసెట్ తీసి టేప్ రికా
ర్డర్‌లో పెట్టి ప్లే చేశాడు చీఫ్.

ఒక్క నిమిషం గరగరమని భయంకరమయిన శబ్దం వినిపిం
చింది. తరువాత ఒక వికృతమయిన నవ్వు వినిపించింది. తరువాత ఒక
వికృతమయిన స్వరం. అది మనిషి స్వరంలా లేదు. ఒక రాక్షసుడి
గొంతులా ఉంది.

"ఈ నేలమీదనుంచి స్త్రీజాతిని సమూలంగా తుడిచిపెట్టే మత్తు
మందును సృష్టించాను. పాపాల పుట్టగా అవతరించిన స్త్రీ జాతి సమస్తం
రక్తం కక్కుకుని చావాలి. ఆ రక్తంలో నేను రోజూ స్నానం చేయాలి.
ఇదే నా ప్రతిజ్ఞ. నాకు విధేయులైన మీ అందరి ప్రతిజ్ఞ..."

మళ్ళీ వికృతమయిన నవ్వు. కేసెట్ గర గర శబ్దం చేస్తూ ఆగి
పోయింది.

"మేడమ్...కుట్ర...మహా భయానకమయిన కుట్ర నెమ్మదిగా
విస్తరిస్తోంది"

గజగజ వణికిపోతూ అన్నాడు చీఫ్.

"నో"

ఆ గది దద్దరిల్లిపోయేలా అరిచి బయటకు పరుగు తీసింది ఎస్.పి
నాగకుమారి.

*   *   *   *

"సంతోషం అందమైన సీతాకోక చిలక. దాన్ని పట్టుకోవాలని

ప్రయత్నిస్తే దొరకదు. ప్రశాంతంగా ఒకచోట కూర్చుంటే అదే వచ్చి మీద వాలుతుంది."

శరభయ్య సంతోషం గురించిన టాపిక్ రాగానే నాటకీయమయిన స్వరంతో ఒక కొటేషన్ విసిరాడు.

యస్.పి. నాగకుమారి వెళ్ళిన తరువాత అందరూ కూర్చుని కబుర్లలో పడ్డారు. నైట్ డ్యూటీకోసం వచ్చిన యస్.ఐ దామోదర్ కోమలి వాళ్ళతో కలవకుండా అదే హాల్లో ఒక మూలన కూర్చుని అప్పుడే కునికిపాట్లు మొదలెట్టాడు.

ఏ కారణం చేతనో దామోదర్ ఎప్పుడూ ఏమీ పట్టని వాడిలా ఒక మూలన వుండిపోతాడు. అందుకే ఆ డిపార్ట్‌మెంట్‌లో వాళ్ళు అతన్ని అంతగా పట్టించుకోరు. కాని ఎస్.పి. నాగకుమారి మాత్రం తన డిపార్టుమెంట్లో అందరి గురించి శ్రద్ధగా పట్టించుకుంటుంది. గొప్ప వ్యక్తిత్వం ఆమెది. వయసు నలభై దాటుతున్నా ఆమె పెళ్ళిచేసుకోకుండా తన జీవితాన్ని ఉద్యోగ ధర్మానికే అంకితం చేసింది. ఆమె ఏదో ఒక గొప్ప ఆశయ సాధనకోసం జీవిస్తున్న మనిషిలా కనిపిస్తుంది.

అప్పుడు వాళ్ళమధ్య ఎస్.పి. నాగకుమారి వ్యక్తిత్వాన్ని గురించిన ప్రస్తావన వచ్చింది.

"పరులను జయించినవాడు విజేత. కానీ తనను తాను జయించినవాడు మహా విజేత."

వెంటనే వ్యక్తిత్వం గురించి ఒక కొటేషన్ విసిరాడు శరభయ్య.

"మన ఎస్.పి. గారు రెండో కోవకి చెందుతారు. ఆమె మహా విజేత..." శరభయ్య తన సంభాషణను పొడిగిస్తూ అన్నాడు.

కోమలి ఇంకేదో అడగబోతుంది. అంతలో ఆఫీసు కాంపౌండ్‌లో జీప్ ఆగిన శబ్దం వినిపించింది. నాగకుమారి వచ్చి వుంటుందని వాళ్ళందరూ తమ తమ కుర్చీల్లోంచి లేచి నిలుచునేలోగానే సుడిగాలిలా లోపలకు దూసుకొచ్చింది నాగకుమారి.

ఆమె వేసుకున్న పోలీస్ యూనిఫామ్ మొత్తం చెమటతో తడిసి



ముద్దయిపోయి వుంది. ఆమె ముఖం ఆందోళనతో వాడిపోయి వుంది. కానీ ఆమె కళ్ళుమాత్రం నిప్పుకణికల్లా భగభగ మండుతున్నాయి.

ఆమెను అలాంటి రూపంలో వాళ్ళు ఎప్పుడూ చూసి ఎరుగరు. ఏం జరిగిందో అప్పటికీ వాళ్ళకు బోధపడలేదు.

నాగకుమారి ఒకసారి అందరివైపు తేరిపార చూసి అంతే వేగంతో తన ఛాంబర్‌లోనికి నడిచింది. ఆమె రమ్మని పిలువకపోయినా అందరూ ఆమె వెనుకనే ఆమె ఛాంబర్‌లోనికి నడిచారు. దామోదర్‌కు అప్పటికి నిద్రమత్తు వదిలిపోయింది.

ఎస్.పి నాగకుమారి తన సీట్లో కూర్చునే ప్రయత్నం కూడా చేయకుండా టేబుల్ పక్కన నిలబడి టెలిఫోన్ తన దగ్గరకు లాక్కుని చకచకా ఒక నంబర్ డయల్ చేయసాగింది.

ఆమె వేళ్ళ కదలికలనుబట్టి అది పోలీస్ కమిషనర్ రెసిడెన్స్ నంబరని గుర్తించింది కోమలి. అంతలో అటువైపు కమిషనర్ లైన్లోకి వచ్చినట్టున్నాడు. నాగకుమారి ఎటెన్షన్‌లో నిలబడింది. ఆ మరుక్షణం కోమలి, దామోదర్, మిగతా కానిస్టేబుల్స్ అందరూ ఎటెన్షన్‌లో నిలబడ్డారు. నాగకుమారి చెప్పబోయేదాన్ని జాగ్రత్తగా వినటంకోసం వాళ్ళందరూ ఊపిరి బిగపట్టుకుని ఎదురు చూడసాగారు.

"సర్ నేను నాగకుమారిని సర్"

"ఓ! మిస్..నాగకుమారీ..ఏమిటీ ఇంత రాత్రివేళ...ఏదైనా అర్జంట్ మెసేజా..."

"అవును...అవును...సర్"

"మీ గొంతు ఎందుకలా కంపిస్తోంది. మీకేమీ కాలేదు కదా?"

"నాకేమీ కాలేదు సర్! ఒకవేళ నాకు ఏదైనా జరిగినా నేను అంతగా పట్టించుకోను కంపించను కూడా సర్."

"అయితే...మరేమిటీ న్యూస్!"

"స్త్రీ జాతికి వ్యతిరేకంగా పెద్ద కుట్ర జరుగుతోంది సార్. అది మహా భయంకరమయిన కుట్ర విషగ్రస్తమయిన కుట్ర. స్త్రీల శరీరాల్లోని రక్తాన్ని విరిచి దాన్ని కాలకూట విషంగా మార్చే కుట్ర."

"మిస్ నాగకుమారీ...ఏమిటీ ఆవేశం? ఏమిటీ తొందరపాటు. మీరు ఎంతసేపటికీ కుట్ర...కుట్ర...అనీ టైమ్ వేస్ట్ చేస్తున్నారే తప్ప అసలేం జరిగిందో చెప్పటం లేదు. ఒక యస్.పి ర్యాంక్ పోలీస్ ఆఫీసర్ ఇలా అయిపోవటం మంచిది కాదు. ఒక నేరస్థుడు తను చేసే నేరాన్ని ఎంత కూల్‌గా చేస్తాడో, పోలీస్ ఆఫీసర్ కూడా ఆ నేరాన్ని గురించి, ఆ నేరస్తుణ్ణి గురించి అంతే కూల్‌గా ఆలోచించాలి."

"ఇది కూల్‌గా ఆలోచిస్తూ కూర్చునే కేస్ కాదు సర్! అవతల ఒక మహా కుట్ర శరవేగంగా విస్తరిస్తోంది!!"

"అసలేం జరిగిందో చెబుతారా! లేకపోతే...!!" అవతలనుంచి కమిషనర్ విసుక్కుంటున్నాడు. తన ఆవేశాన్ని, తన ఆవేదనను, తన లోని ఉద్వేగాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా తనేదో ఒక అనవసరపు విషయాన్ని చెబుతున్నానని భావిస్తున్న కమిషనర్ ధోరణిని చూస్తుంటే నాగకుమారి బి.పి. క్షణక్షణానికీ పెరిగిపోతోంది. నేరాలు చేసే నేరస్థుల కన్నా నేరస్థులు నేరాలు చేస్తున్నారని తెలిసి కూడా సుష్టుగా భోంచేసి ముసుగుదన్ని నిద్రపోయే పోలీస్ అధికారులు పెద్ద నేరస్థులు. పోలీస్ ఆఫీసర్ అనేది కేవలం జీతం కోసం పని చేసే ఉద్యోగం కాదు. తన తోటి మనుషులందరి పట్లా అదొక పెద్ద బాధ్యత. అదొక ధర్మం. అదొక న్యాయం.

అదొక మానవతా నిలయం!

నిద్రపోయే వాళ్ళు పోలీస్ ఆఫీసర్లుగా వుండటానికి అనర్హులు. నిద్రపోయే వాళ్ళు డాక్టర్లుగా వుండటానికి అనర్హులు నిద్రపోయే వాళ్ళు రాజకీయ, దేశనాయకులుగా వుండటానికి అనర్హులు. ఒక మహా క్రూరుడయిన హంతకుడు ఎదురుగా తడిగుడ్డవేసి కూల్‌గా గొంతు కోసేస్తుంటే దాన్ని చూస్తూ కూల్‌గా వుండిపోవటం? కూల్‌గా ఆలోచించటం? పెద్ద నేరం...! నిప్పు పూర్తిగా బూడిదగా మారిపోయేంతవరకు నిద్రపోదు. పోలీస్ ఆఫీసర్‌గా ఆఖరిశ్వాస విడిచే వరకు నిద్రపోడు, ధర్మం నిద్రపోకూడదు, న్యాయం నిద్రపోకూడదు.

అని చెబుదామనుకుంది నాగకుమారి. కానీ అవతల వున్నవాడు



తనకన్నా పెద్ద అధికారి పైగా తనకు బాస్! తను ఏ ఆపరేషన్ టేకప్ చేసినా ముందుగా అతడికి చెప్పి చేయాలి. అందుకే నాగకుమారి తన ఆవేశాన్ని అతి కష్టంమీద అదుపు చేసుకుంది.

"సరే! అంతా వివరంగా చెబుతాను సార్. ఉమెన్స్ కాలేజీలో బి.ఎ. ఫైనలియర్ చదువుతున్న సువర్ణ అనే అమ్మాయి స్పృహతప్పి పోయింది. ఆమెను వెంటనే ఉస్మానియా ఇంటెన్సివ్ కేర్‌లో చేర్చారు. నలుగురు డాక్టర్లు ఆమెను పరీక్షించి ఆమె ఏదో విషపదార్థం తీసుకుందని అదంతా కక్కించారు. దాన్ని పరీక్షిస్తే హెరాయిన్, మార్జువానా, గంజాయికన్నా కొన్ని వేల రెట్లు ప్రమాదకరమైన మత్తుపదార్థాన్ని సమోసాలో పెట్టి ఆమె చేత ఎవరో తినిపించారు. ఆ మత్తుపదార్థంలో మత్తు ఎంత వుందో అంతకుమించి విషం వుంది. ఆ విషం విషంలా కనిపించదు. కేవలం మత్తు రూపంలో రక్తనాళాల్లోకి ప్రవహించి రక్తకణాలన్నింటినీ విరిచివేస్తుంది. తక్కువ మోతాదులో ఈ మత్తు పదార్థం తీసుకున్న వాళ్ళు చిత్ర విచిత్రంగా మరణిస్తారు. ఎక్కువ మోతాదులో తీసుకున్న వాళ్ళు కొద్ది గంటల్లో రక్తం కక్కుకుని చచ్చిపోతారు. ఉమెన్స్ కాలేజీ ఫైనల్ బి.ఏ. స్టూడెంట్ సువర్ణ ఓ రోజురాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో అదే విధంగా రక్తం కక్కుకుని చనిపోయింది సర్!"

"ఓ ఐసీ... ఈ మాత్రం దానికే మీరు అంత కంగారుపడుతున్నారు. ఒక మనిషి చనిపోయినంత మాత్రాన అది భయంకరమయిన కుట్ర ఎలా అవుతుంది? ఆ అమ్మాయి ఏ చవకబారు సినిమాలో చూసి ఎవరినో ప్రేమించి అదికాస్తా బెడిసికొట్టి ఆత్మహత్యా ప్రయత్నం చేసిందని ఎందుకు భావించ కూడదు? అసలా యువతి నెలతప్పిందేమో డాక్టర్లు పరీక్షించారా?"

కమిషనర్ స్వరంలో విసుగు, ఎగతాళి, ఎద్దేవా, అంతకు మించి నిర్లక్ష్యం. భగ్గుసమండింది నాగకుమారి హృదయం. తనను ఎవరో నిలువునా సజీవ దహనం చేస్తున్న భావన. అయినా ఆమెను తనను తాను అదుపు చేసుకుంది. జరుగుతున్నదేమిటో కోమల చూచాయగా ఊహించ గలిగింది.

"ఆ అమ్మాయి నెల తప్పలేదు సార్! ఎవరికో మతితప్పింది. మానవత్వం నశించింది. ఎవరూ ఇంతవరకు గమనించని విషయం ఒకటి మీకు చెబుతున్నాను సార్. ఈ మధ్య కాలంలో ఈ నగరంలోకాక మొత్తం ఈ రాష్ట్రంలో ఎందరో యువతులు, స్త్రీలు అకారణంగా చనిపోయారు. ముఖ్యంగా ఈ నగరంలో సువర్ణ చదువుకున్న ఉమెన్స్ కాలేజీలో అంతుచిక్కని జబ్బుతో పదిమంది యువతులు చనిపోయారు. మరో పదిమంది రోడ్ క్రాస్ చేస్తూ బస్సులకింద లారీలకింద పడి చనిపోయారు. చాలామంది గృహిణులు, పిల్లల తల్లులు కూడా అంతుచిక్కని జబ్బుతో మంచంపట్టి చనిపోయారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్లో ఈ నెలలోనే మొత్తం పదిమంది యువతులు చనిపోయారు. అయితే వాళ్ళు సువర్ణలా రక్తం కక్కుకోలేదు కానీ జబ్బు లక్షణాలన్నీ అవే. వాళ్ళందరినీ జాగ్రత్తగా పరిశీలించిన తరువాతే హాస్పిటల్ చీఫ్ ఈ విషయం నాతో చెప్పారు. అంతేకాక చనిపోయిన సువర్ణ దగ్గర ఒక మినీ ఆడియో కేసెట్ దొరికింది. అందులో స్త్రీజాతిని సర్వనాశనం చేస్తానంటూ ఒక రాక్షసుడి భయంకర ప్రతిజ్ఞ వుంది. వీటన్నింటినీ క్రోడీకరించుకుని ఆలోచిస్తే ఇదొక భయానకమయిన కుట్ర అని తెలిసిపోతుంది సర్. అందుకే నేను ఇంతగా ఆందోళన పడుతున్నాను సర్!"

"ఏమిటో మీరు చెబుతున్నది వింటుంటే జానపద కథ వింటున్నట్లుగా వుంది. అయినా ఈ కుట్ర ఎవరు చేస్తున్నారని మీ అనుమానం?"

"ఇలాంటి కుట్ర చాలా సంవత్సరాలనుంచి చాలా కట్టుదిట్టంగా ఒకే ఒక వ్యక్తి చేస్తున్నాడు. అతణ్ని ఇలాగే వదిలేస్తే... ఆ శాడిస్టు ఆ రక్తపిశాచి సమస్త స్త్రీ జాతి రక్తాన్ని విషంగా మార్చి ఆనందిస్తాడు. వాడికి స్త్రీలంటే ద్వేషం తను ఒక స్త్రీ గర్భంలోంచే జన్మించానని తెలిసి కూడా ఆ నర పశువుకి స్త్రీలంటే పగ, కసి వాడు.. వాడు.. రోజుకో అమాయకమయిన స్త్రీని వధించి ఆమె రక్తం తాగి జీవిస్తున్నాడు."

"మిస్ నాగకుమారీ! ఏమిటీ కాలేజీ స్టూడెంట్‌లా ఈ నినాదాలు.



ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు? ఎవరిని మీరు అంత దారుణంగా తిడుతున్నారు. ఎవరు? ఎవరా వ్యక్తి చెప్పండి?"

"సిద్ధేంద్ర యోగి!"

తన ఒక్కో మాటను స్పష్టంగా నొక్కి పలికింది. నాగకుమారి.

"వ్వాట్? మీరు స్పృహలో వుండే మాట్లాడుతున్నారా? దైవస్వరూపుడయిన ఒక వ్యక్తి గురించి మీరు ఇలా కామెంట్ చేస్తున్నారని తెలిస్తే ప్రజలందరూ మొత్తం మన డిపార్ట్‌మెంట్ మీదే తిరుగుబాటు చేస్తారు."

"అతను దైవ స్వరూపుడు కాదు సర్...వాడు సైతానుకు వారసుడు వాడొక డెవిల్. వాడొక డ్రాకులా!"

"మిస్ నాగకుమారి! హోల్డు యువర్ టంగ్."

"సారీ సర్!"

"ఏమిటి సారీ! ఇప్పటికే పోలీసులంటే ప్రజలకు అయిష్టం. మనం దేవుళ్ళచేత దొంగతనాలు చేయించి దొంగలను దేవుళ్ళుగా మార్చివేస్తున్నామని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పుడు ప్రజలందరూ దేవుడిగా పూజిస్తున్న సిద్ధేంద్ర యోగివారి మీద ఇలాంటి అభాండం వేస్తే ప్రజలు ఊరుకోరు. సమస్త జన సమూహం సిద్ధేంద్ర యోగివారి పక్షాన వున్నారు. మన పక్షాన ఎవరూ లేరు. ఈ విషయం మీరు మర్చిపోకండి. ఇంతటితో మీ ప్రయత్నాన్ని ఆపి ఇంటికెళ్ళి రెస్టు తీసుకోండి."

"సర్...సరే... నేను చెబుతున్నది నిజం సర్! ఆ సిద్ధేంద్ర యోగి దైవస్వరూపుడిలా నటిస్తూ స్త్రీలచేత చేయరాని పనులు చేయిస్తున్నాడు. ముఖ్యంగా భావి యువతరం పైకిరాకుండా ఉమెన్స్ కాలేజీల దగ్గర కేంటీన్‌లు పెట్టించి సమోసాల్లో ఆ మత్తుపదార్థాన్ని పెట్టి యువతులను పాపం పుణ్యం ఎరుగని అమాయకులయిన ఆడపిల్లలను బలి తీసుకుంటున్నాడు. నా అంచనా తప్పు కాకపోతే, అతడు ఈ విధమైన కుట్ర ఒక్క మన రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా చేస్తున్నాడు. వాడు...వాడు!"

"ఇక ఆపండి మిస్ నాగకుమారీ! వాడు...వాడు... చేస్తున్నాడూ చేస్తున్నాడూ అని ఒకటే వాపోతున్నారు. అందుకు మీ దగ్గర ఒక్క ఆధారమయినా వుందా? చెప్పండి."

కమిషనర్ నోటివెంట ఆధారం అనే మాట రాగానే నాగకుమారి ఒక్క నిముషం మౌనంగా నిలబడిపోయింది.

"మాట్లాడరేం?...తగిన సాక్ష్యాధారాలు లేనిదే ఒక సామాన్యుణ్ని సైతం ఇబ్బంది పెట్టటానికి అంగీకరించదు మన శిక్షావిధానం. మన న్యాయస్థానం, మన చట్టం అలాంటిది ప్రజలందరూ పూజించే ఒక దైవస్వరూపుడికి వ్యతిరేకంగా, ఒక మహానుభావుడు, కారణ జన్ముడికి వ్యతిరేకంగా మీరిలా మాట్లాడటం అందునా ఒక బాధ్యతాయుతమయిన పదవిలో వున్న పోలీస్ ఆఫీసరైవుండి అలా అసభ్యంగా కామెంట్ చేయడం మంచిదికాదు ఇట్స్ వెరీ బేడ్... వెరీ వెరీ బేడ్! ఒక్క ఆధారం కూడా లేకుండా ఇంకెప్పుడూ అతడి గురించి నాముందు మాట్లాడకండి."

"ఆర్డర్ సార్! కానీ నేను...నేను ఆధారం సంపాదిస్తాను సర్! ప్రాణాలు ధారపోసైనా ఆధారం సంపాదించి వాడు స్త్రీ జాతిని సర్వనాశనం చేయటానికి కంకణం కట్టుకున్న నీచుడు, సైతాన్ అని నిరూపిస్తాను. ఇది నా శపథం, ఇదే నా జీవితాశయం సార్. ఇప్పటికే స్త్రీజాతి ఈ వ్యవస్థలో పురుష దురహంకారానికి అడుగడుగునా బలైపోతూ, అన్యాయంగా, అమానుషంగా నరకయాతనలు పడుతుంది. దీనికితోడు సిద్ధేంద్ర యోగిలాంటి స్త్రీద్వేషులయిన నరరూప, కాదు మగ రూప రాక్షసులు పుట్టుకొస్తే ఇక ఈ నేలమీద స్త్రీ నిలబడటానికి రెండడుగుల స్థలం కూడా లభించదు సార్...రెండడుగుల స్థలం కూడా స్త్రీకి దక్కదు."

"మళ్ళీ మీరు నినాదాలు మొదలెట్టారు. మీరు స్త్రీ ఆఫీసరైనంత మాత్రాన సమస్త స్త్రీజాతిని అలా వెనకేసుకుని రావటం సముచితం కాదు. నేరాలు చేయడంలో స్త్రీ మగవాడికన్నా తక్కువేమీ కాదు."

"సారీ సర్! మీ మాటకు ఎదురు చెబుతున్నందుకు ఐ యామ్ సో సారీ! కానీ ఏ స్త్రీ తప్పు చేసినా వాటన్నిటికీ పురుషుడే కారకుడు. అతడి



మూర్ఖత్వమో, అతని క్రూరత్వమో, అతని దుష్ట స్వభావమో స్త్రీ చేత తప్పు చేయిస్తుంది."

"సరే...సరే! మీరు స్త్రీ జాతిని పొగడటం ఒక్క నిముషం ఆపి మరో అతి ముఖ్యమయిన విషయం వినండి. ఈరోజు సాయంత్రం ప్రకృతిధర్మానికి వ్యతిరేకంగా ఒక లేడీ లాయర్, మరో లేడీ డాక్టర్ని పెళ్ళి చేసుకుందట. ఎంత విచిత్రం.

ఇలాంటి నీచమయిన పనులు స్త్రీలు మాత్రమే చేయగలరు. మీరు చెప్పినదంతా విన్నతర్వాత మీరు చెబుతున్న కుట్రకీ ఈ ఇద్దరు ఆడవాళ్ళకీ ఏదైనా సంబంధం వుందేమో ఆరా తియ్యండి ఎందుకంటే ఆ మోస్తరు స్త్రీలు ఎలాంటి కుట్రలయినా చేయగలరు. అంచేత మీరు ఆ సిద్ధేంద్రయోగి విషయం మర్చిపోయి ఈ ఇద్దరు అమానుషమైన యువతులను గురించి పరిశోధించండి."

కమిషనర్ మాటలు వింటూ మ్రాన్పడిపోయింది నాగకుమారి. ఆమె ఇంకా ఏదో చెప్పబోయేలోగానే అవతల ఫోన్ డిస్కనెక్టు అయిపోయింది ఆమెకు ఒక్కసారిగా ఎక్కడలేని నిస్త్రాణ ఆవహించగా నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళి తన కుర్చీలో కూలబడిపోయింది.

"ఇద్దరు యువతులు పెళ్ళి చేసుకున్నారా?" కుర్చీలో కూర్చున్న తరువాత స్వగతంలో నెమ్మదిగా అంది.

"అవును మేడమ్! మీరు ఉస్మానియా హాస్పిటల్లో బయలుదేరుతున్నప్పుడు నాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. అది మీకు చెప్పబోయేలోగానే మీరు ఆందోళనగా వెళ్ళిపోయారు."

కోమల చెప్పింది.

"ఎవరా యువతులు?"

"నిశాంత అనే లాయర్, ప్రశాంత అనే డాక్టర్ని పెళ్ళి చేసుకుంది. అదీ హైకోర్టు జస్టిస్ పౌరోహిత్యం వహించగా ఆ పెళ్ళి జరిగింది. అయితే ప్రశాంత ఆ సమయంలో ప్రశాంతకుమార్గా మగవేషంలో వుంది."

"ఎందుకిలా జరిగింది? ఏమిటీ వాళ్ళ ఉద్దేశ్యం?"

"ఈ పురుష దురహంకార సమాజమ్మీద తిరుగుబాటు చేస్తూ ఒక విచిత్రమైన సంగ్రామాన్ని ప్రకటించారు ఆ ఇద్దరు యువతులు. వాళ్ళిద్దరి ప్రకటనా విని ఆ వివాహం చూసి పెద్దలు పిన్నలందరూ షాక్ అయి పోయారు. వాళ్ళిద్దరినీ భయంకరంగా తిట్టిపోశారు, అందరి కోరికమీదా వాళ్ళిద్దర్నీ అరెస్టుకూడా చేశారు. అయితే రాజకుమారి ఇంద్రవతీదేవి లకరూపాయలు జామీను మీద వాళ్ళకు బెయిల్ ఇస్తున్నారట. ఈ సెన్సేషనల్ కేసు విచారణ బహుశా రేపటినుంచే కోర్టులో ప్రారంభమవు తుందట."

కోమల వివరించింది ✓

"మైగాడ్! ఇటు పురుష దురహంకార వ్యవస్థమీద యువతుల యుద్ధం, అటు స్త్రీ జాతిమీద తీరని ద్వేషంతో ఆ సిద్ధేంద్ర యోగి కుట్ర ఏమిటో అంతా గందరగోళంగా వుంది. ముందు ఆ సైతాన్ వారసుడికి వ్యతిరేకంగా ఆధారం సంపాదించాలి." ✓

ఆధారం అన్న కమిషనర్ మాట గుర్తుకురాగానే నాగకుమారి మళ్ళీ ఎలర్టు అయిపోయింది. ఆమె కళ్ళు భగభగ మండిపోసాగాయి

"కోమలీ! తెల్లవారేలోగా ఎలా అయినా ఆధారం సంపాదించాలి. మీరందరూ వెంటనే బయలుదేరి వెళ్ళండి. ఆపరేషన్ ఎలా ప్రారంభిం చాలో చెబుతాను రండి" ✓

నాగకుమారి ఆ మాట అనగానే అందరూ ఆమె టేబుల్ చుట్టూ వలయంగా నిలుచున్నారు.

అయిదు నిముషాల్లో చేయవలసిన పని మొత్తం ఆమె అందరికి వివరించింది. తరువాత అందరూ ఆమెకు సెల్యూట్ చేసి ఆమె ఛాంబర్ లోంచి బయటకు వచ్చారు.

"కమాన్ క్విక్...గెట్ రెడీ!"

బయటకు రాగానే అంది కోమలి.

"ఇప్పుడే బాత్‌రూమ్‌కెళ్ళి ఒక్క నిముషంలో వస్తాను!"



అప్పటివరకూ మౌనంగా నిలుచునివున్న దామోదర్ చకచకా నడుచుకుంటూ బాత్‌రూములోనికెళ్ళాడు.

అతడు యూరిన్ పాస్ చేయకుండా బాత్‌రూములో ఒక మూలకు వెళ్ళి నిలుచుని జేబులోంచి చిన్న మినీ వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ బయటకు తీసి కేవలం కొన్ని సెకండ్స్‌లో ఒక మెసేజ్ పంపించాడు ✓ తరువాత ఏమీ ఎరుగని వాడిలా బయటకు వచ్చి అందరితో కలిసి బయలుదేరాడు.

సాయుధులయిన వాళ్ళందరూ ఎక్కిన జీపు శరవేగంతో ఉమెన్స్ కాలేజీవైపు దూసుకెళ్ళింది ✓

వాళ్ళందరూ వెళ్ళిపోయిన అరగంట తర్వాత నాగకుమారి లేచి నిలబడి తన ఛాంబర్ పక్కనేవున్న మరో గదిలోకి వెళ్ళి డ్రస్ మార్చు కుంది తరువాత ఆఫీసు నుంచి బయటకు వచ్చి ఒక ప్రైవేట్ టాక్సీలో ఎక్కడికో బయలుదేరింది. ఆమె ఎక్కడికి వెళుతుందో ఆమెకు తప్ప మరెవరికీ తెలియదు. మరెవరూ వూహించనుకూడా లేరు ✓

*　*　*　*

సమయం రాత్రి రెండుగంటలు కావస్తుంది. నగరమంతా నిద్ర మత్తులో మునిగిపోయి వున్నా నాగకుమారి మాత్రం నిద్రను వెలివేసి ఒక ఫైలు చాలా శ్రద్ధగా చదువుతోంది

ఆమె ఛాంబర్‌లో ఆమె శ్వాస తీసుకుంటున్న శబ్దంతప్ప మరే శబ్దమూ వినిపించడంలేదు. ఒక విచిత్రమయిన నిశ్శబ్దం, అది చావుకీ బతుక్కీ మధ్య వుండే నిశ్శబ్దం కన్నా గాఢమయిన నిశ్శబ్దం.

అంతలో క్లిక్‌మన్న శబ్దం చేస్తూ ఛాంబర్ తలుపు తెరుచుకుంది. నాగకుమారి ఉలికిపాటుతో తలతిప్పి చూసింది.

ముందుగా కోమలి, తరువాత దామోదర్, ఆ తరువాత నలుగురు కానిస్టేబుల్స్, శరభయ్య ఒకరొకరుగా ఆమె ఛాంబర్‌లోకి ప్రవేశించారు.

వాళ్ళందరి ముఖాలూ, యూనిఫారాలు పూర్తిగా నలిగిపోయి నల్లగా మసిబారిపోయి వున్నాయి. వాళ్ళ అవతారాలు చూసి నాగకుమారి కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

ఆమె అందరి కళ్ళలోకి పరిశీలనగా చూసింది. ఆమె చూపుల్లో చూపులు కలపలేక అందరూ ముఖాలు కిందకు దించేసుకున్నారు.

కానిస్టేబుల్స్ అందరి ముఖాల్లోనూ తీవ్రమైన అలసట, నిద్ర లేమి కనిపిస్తుంటే దామోదర్ ముఖంలో ఏదో అర్థంకాని భావం, ఏదో అంతుపట్టని రహస్యం దాగి వున్నట్లనిపించింది.

కోమలి ముఖంలో అలసటలేదు, నిద్రలేమి అంతకన్నా లేదు. ఆమె కళ్ళు పరాజయంతో ఇంకా క్రోధాగ్ని తూనే వున్నాయి. ఆమె హృద యం ఆధారం కోసం, తనకు అప్పగించిన బాధ్యత విజయవంతంగా నిర్వర్తించటం కోసం యుద్ధం చేస్తూనే వుంది.

ఒక పట్టాన పరాజయాన్ని అంగీకరించదు కోమలి. నాగకుమారికి ఆమె మనస్తత్వం తెలుసు. కానీ వాళ్ళు వెళ్ళిన పని మాత్రం కాలేదని వాళ్ళను చూడగానే ఆమెకు అర్థమైపోయింది. కానీ... వాళ్ళు అలా మసి బారిపోవలసిన అవసరం ఎందుకొచ్చిందో.

"సారీ మేడం! మేము సక్సెస్ కాలేకపోయాం" నాగకుమారి ఏదో అడగబోయేలోగానే బరువుగా వినిపించింది కోమలి స్వరం.

"అసలేం జరిగింది?"

"మీరు చెప్పినవిధంగా మేము ముందుగా ఉమెన్స్ కాలేజీకి వెళ్ళాం. అక్కడ కేంటీన్‌లో ఏ విధమైన ఆధారాలు లభించలేదు. అక్కడనుంచి కేంటీన్ యజమాని ఇంటిని సెర్చ్ చేద్దామని వెళ్ళాం. కానీ మేము వెళ్ళే సరికి కేంటీన్ యజమాని ఇల్లు అగ్నిజ్వాలల మధ్య దగ్ధమైపోతోంది. ఆ మంటలు ఆ ఇంటి పక్క ఇళ్ళకు కూడా వ్యాపించాయి. ఆ నిమిషంలో మేము ఆధారాలు సంపాదించే విషయాన్ని పక్కనపెట్టి ఆ అర్ధరాత్రి అగ్నిజ్వాలల మధ్య చిక్కుకున్న పిల్లలను వృద్ధులను కాపాడే ప్రయత్నంలో మునిగిపోయాం. కొందరిని కాపాడగలిగాం. కానీ దాదాపు పది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆరుగురు పెద్దలు, ఇద్దరు వృద్ధులు, నలుగురు స్త్రీలు అప్పటికే అగ్నికి ఆహుతైపోయారు! వాళ్ళను మేం కాపాడలేకపోయాం."

కోమలి కోమలమైన స్వరం ఆఖరివాక్యం పలుకుతున్నప్పుడు



పూర్తిగా పూడుకుపోయింది. అంతా విని నాగకుమారి ఒక పెద్ద నిట్టూర్పు విడిచింది.

"కోమలీ! వందమంది మనుషులు మంచి వాళ్ళయితే ఈ దేశానికి జరిగే మంచికన్నా కేవలం ఒకే ఒక్క మనిషి చెడ్డవాడైతే ఈ దేశానికి జరిగే హాని చాలా చాలా ఎక్కువ. కేవలం ఒకే ఒక దుర్మార్గుడు ఆడుతున్న రుధిర ద్యూతంలో ఇంకా ఎంతమంది అమాయకులు బలై పోవలసి ఉందో. అయినా కోమలీ నువ్వలా కుంగిపోకు. ఎందుకంటే మనం చేయగలిగి ఉండి కూడా చేతులు ముడుచుకుని కూర్చుంటే బాధపడాలి. మనకు తెలియకుండా జరిగిపోతే మనం మాత్రం ఏం చేస్తాం!"

మళ్ళీ నిట్టూరిస్తూ అంది నాగకుమారి.

"కానీ మేడమ్ మాకు అక్కడ ఒక్క ఆధారం కూడా దొరకలేదు. కానీ ఒక అతి ముఖ్యమైన సమాచారం మాత్రం లభించింది. నా అంచనా తప్పు కాకపోతే..."

"ఆగు...ఆగు...కోమలీ..."

కోమలి చెప్పబోతున్న మాటలను మధ్యలోనే అడ్డుకుంటూ దాదాపు అరుస్తూ లేచి నిలబడింది నాగకుమారి. అందరూ ఒకేసారి ఆమెవైపు ఆశ్చర్యంగా చూశారు. వాళ్ళ చూపులను నాగకుమారి ఏమాత్రం పట్టించుకోలేదు.

"మిస్ కోమలీ! అతి ముఖ్యమయిన సమాచారాలు ఎప్పుడూ నోటితో చెప్పకూడదు. కాగితమ్మీద రాసి భద్రపరచాలి. అందుకని ఆ సమాచారం ఏమిటో ఇదిగో ఈ ఫైల్లో ఉన్న కాగితమ్మీద రాయి."

అంటూ ఫైల్ కోమలి చేతి కందించింది నాగకుమారి. కోమలి వెంటనే ఫైల్ తెరిచి చూసింది. అప్పటికే ఆ ఫైల్లో వున్న తెల్లకాగిత మ్మీద కొన్ని వాక్యాలు రాసి వున్నాయి.

"మీరు అక్కడకు చేరుకునే లోగానే ఆధారాలన్నీ అగ్నికి ఆహుతి అయిపోయాయి అంటే మనలోనే ఎవరో దొంగ వున్నాడని అర్థం"

ఒకే ఒక్క సెకనులో ఆ రెండు వాక్యాలు చదివి చకచకా తన
అందిన సమాచారాన్ని దాని కింద రాసేసింది కోమలి. తరువాత ఫై
మూసేసి నాగకుమారికి అందించింది

"ఇక మీరు వెళ్ళి రెస్ట్ తీసుకోండి" ఫైల్ తన చేతుల్లోకి తీ
కుంటూ అంది నాగకుమారి.

వెంటనే అందరూ ఆమె ఛాంబర్‌లోంచి బయటకు వచ్చారు. త
వాత మసిబారిపోయిన యూనిఫారాలను మార్చుకుని ఇళ్ళకు బయ
దేరారు.

దామోదర్ మోటర్ సైకిల్‌మీద వెళ్ళిపోయాడు. మిగతా క
స్టేబుల్స్ సైకిళ్ళమీద వెళ్ళిపోయారు. ఒక్క శరభయ్య మాత్రం కోమ
వెంట జీపులో వెళ్తామని ఆగాడు అతడి ఇల్లు కోమలి ఇంటికి దగ్గరలో
వుంది. కోమలి ఏదో ఆలోచిస్తూ రెండు నిమిషాలు హాల్లోనే కూర్చు
పోయింది. ఆమెకు ఆ సమయంలో నిద్రరావడంలేదు ఇంటికి వెళ్ళి
రాదు. తను కూడా అక్కడే వుండి తెల్లవార్లూ నాగకుమారితో కలి
పని చేయాలని వుంది కానీ అందరినీ ఇళ్ళకు వెళ్ళిపోమని నాగకుమ
ఆర్డర్.

ఆమె నిరుత్సాహంగా జీపు దగ్గరకొచ్చి జీపు స్టార్ట్ చేసింది.

"మేడమ్! జీవితమనే విందు తర్వాత మృత్యువనే పానీయ
సేవించక తప్పదు" జీప్ ఎక్కి కూర్చుంటూ అన్నాడు శరభయ్య.

ఒక్కక్షణం అతడి ముఖంలోకి వింతగా చూసింది కోమలి.

"శరభయ్యా! హఠాత్తుగా ఇప్పుడు అలాంటి కొటేషన్ ఎంద
చెప్పావు?" అడిగింది కోమలి.

"మీరు అగ్నికి ఆహుతై చనిపోయిన వారి గురించి ఆలోచి
బాధపడుతున్నారని చింతాక్రాంతమయి వున్న మీ ముఖం చూస్తేనే తె
పోతుంది మేడమ్. అందుకే ఆ కొటేషన్ మీరు అడగకుండానే చెప్పా
అన్నాడు శరభయ్య.

"కానీ ఈసారి ఎందుకో నీ కొటేషన్ సందర్భానికి అతకలేదు
మాటల్లోనే చెప్పాలంటే సందర్భశుద్ధి నశించి రసభంగం కూడా జరిగిం



జీపును ఆఫీస్ కాంపౌండ్‌లోంచి మెయిన్ రోడ్డుమీదకు ఎక్కిస్తూ అంది
కోమలి

"అదెలా మేడమ్?"

"ఎలా అంటే ఆ అగ్నిలో ఆహుతి అయిన వారు ఎక్కువ
మంది పిల్లలు. వాళ్ళింకా జీవితమనే విందును పూర్తిగా ఎంజాయ్
చేయలేదు. అందుకని నీ కొటేషన్ సందర్భానికి అతకలేదు. అదీగాక
నేనిప్పుడు ఆలోచిస్తున్నది ఆ విషయాన్ని గురించి కాదు"

"మరే విషయం మేడమ్?"

"నేను మేడమ్‌కు రాసి ఇచ్చానుకదా ఒక సమాచారం-"

"ఓ అదా! అది టాప్‌సీక్రెట్ కదా?"

"అవును టాప్‌సీక్రెట్. నువ్వంటే నాకు చాలా ఇష్టంగనుక నువ్వు
చెప్పే కొటేషన్స్ ఎన్నో జీవిత సత్యాలు వుంటాయి. ఆ సీక్రెట్ నీకు
చెప్పేస్తాను."

"సీక్రెట్ అంటే రహస్యం. మీకు తెలిసిన రహస్య సమాచారం
నాకు చెప్పే ముందు రహస్యాన్ని గురించి కూడా ఒక కొటేషన్ చెబుతాను
వినండి"

"చెప్పు"

"రహస్యాన్ని నీ అధీనంలో వుంచుకున్నంతవరకు అది నీ అధీ
నంలో వుంటుంది. బయటపడితే దాని అధీనంలో నీవుండాలి"

"బావుంది— అయినా ఆ రహస్యం నేను నీకు చెబుతాను.
ఎందుకంటే రేపు ఆ రహస్యాన్ని ఛేదించటానికి నీ సహకారం కూడా
కావాలి."

"అయితే చెప్పండి"

"ఆధ్యాత్మిక యాత్రకోసం విదేశాలకు వెళ్ళిన సిద్ధేంద్ర యోగి
రేపు సాయంత్రం ప్రత్యేకమయిన విమానంలో నగరానికి వస్తున్నాడు.
అతడు వస్తున్న విమానంలో పెద్ద ఎత్తున మాదక ద్రవ్యాలు వున్నాయని
నాకు సమాచారం అందింది."

5)

అది వినగానే నిర్ఘాంతపోయి చూశాడు శరభయ్య. "వాటిని రేపు మనం ఎలా అయినా కనిపెట్టి పట్టుకోగలిగితే ఒక రక్తపిశాచి బారినుంచి స్త్రీ జాతిని కాపాడిన వాళ్ళమవుతాం" తన మాటను కొనసాగిస్తూ అంది కోమలి.

"ఎవరు కాల్చినా ప్రతి తుపాకీ గుండు ఒక స్త్రీ హృదయాన్ని గాయం చేస్తుంది అన్నది ఒక కొటేషన్. కానీ మీరు అందరి గాయాలను ఒక్కరే అనుభవిస్తున్న గొప్ప మహిళ. మిమ్మల్ని, మన ఎస్ పి నాగకుమారి గారిని చూస్తుంటే నాకెంతో గర్వంగా వుంటుంది. నాకూ నలుగురు కుమార్తెలు వున్నారు. నా దారిద్ర్యం కారణంగా వాళ్ళకు పై చదువులు చెప్పించలేకపోయాను ఇప్పుడు వాళ్ళకు పెళ్ళిళ్ళు చేయలేక తింటాకే బొటాబొటిగా సంపాదించుకునే నేను కట్నం డబ్బు సమకూర్చకోలేక నానా యాతనలు పడుతున్నాను ఈ వ్యవస్థలో ఆడపిల్లల జీవితం ఎంత దుర్భరమో, ఆడపిల్లల తండ్రుల జీవితాలు అంతకు మించి దుర్భరంగా మారిపోయాయ్ మేడమ్!"

శరభయ్య స్వరంలో అంతులేని విషాదం కోమలిని కదిలించివేసింది. ఆమె చాలాసేపు మౌనంగా వుండిపోయింది.

"శరభయ్యా...నిశాంత, ప్రశాంత కేసు విచారణ రేపేకదా ప్రారంభమవుతుంది?"

"అవును మేడమ...వాళ్ళిద్దరూ అలా తెగించి వివాహం చేసుకోవటం వెనుక ఏదో నిగూఢ రహస్యం వున్నట్టు అనిపిస్తుంది"

"ఉండేమో...కోర్టులో కేసు తేలేవరకు వేచి చూద్దాం. కానీ ఒకటి మాత్రం నిజం...వాళ్ళిద్దరి పెళ్ళివెనుకా మొద్దుబారిపోయిన ఈ దేశపు పురుష దురహంకార వ్యవస్థను ఒక్క కుదుపు కుదపాలనే మహోన్నతమయిన ఆశయమయినా వుండి వుండాలి. లేదా ఈ దేశపు జాతిజీవనాన్ని తలకిందులు చేసే సర్వనాశనం లోనికి పడదోయాలన్న కుట్ర అయినా ఉండి వుండాలి" అనిచెప్పి ఒకవైపు జాగ్రత్తగా జీపు డ్రైవ్ చేస్తూనే మరోవైపు లోతైన ఆలోచనలో కూరుకుపోయింది కోమలి.

* * * *



తెల్లవారుఝాము అయిదుగంటల వరకు అలాగే కంటిమీద కునుకు పడనివ్వకుండ ఆఫీసులోనే కూర్చుండిపోయింది ఎస్. పి. నాగకుమారి.

సరిగ్గా అయిదుగంటలు అయ్యాక ఫోన్ తన ముందుకు లాక్కుని చకచకా ఒక నెంబర్ డైల్ చేసింది. కేవలం ఆ నెంబర్ డైల్ చేయడం కోసమే ఆమె తెల్లవార్లూ ఆఫీసులోనే గడిపింది. అప్పటికే ఆమె చాలాసార్లు ప్రయత్నించింది. కానీ ఎవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎయిర్ ఫోర్స్ కస్టమ్స్ చీఫ్ ఇంటినెంబర్ అది

అప్పుడు మాత్రం అవతల ఎవరో ఫోను ఎత్తారు. నాగకుమారి హాయిగా ఊపిరి పీల్చుకుని నిటారుగా కూర్చుంది.

"హలో!"

అవతలనుంచి ఎవరిదో స్త్రీ గొంతు వినిపించింది. బహుశా ఆమె కస్టమ్స్ చీఫ్ భార్య అయి వుంటుందని భావించింది నాగకుమారి.

"నేను ఎస్ పి నాగకుమారిని. అర్జంటుగా కస్టమ్స్ చీఫ్‌గారితో మాట్లాడాలి" చెప్పింది ఆమె. కస్టమ్స్ చీఫ్ బెంగాలీ. అతడికి ఇంగ్లీష్, బెంగాలీ తప్ప మరో భాషరాదు.

"ఆయనింకా నిద్రలేవలేదు. అయినా అర్జంటు అంటున్నారు కనుక లేపుతాను ఒక్క నిమిషం లైనులో వుండండి" కస్టమ్స్ చీఫ్ భార్య ఇంగ్లీష్‌లోనే చెప్పింది. ఒక్క నిమిషం తరువాత చీఫ్ లైనులోకి వచ్చాడు.

"గుడ్ మార్నింగ్ సర్!"

"హలో మిస్ నాగకుమారీ...వెరీ వెరీ గుడ్‌మార్నింగ్! చెప్పండి యింత ఉదయాన్నే ఏమిటీ విశేషం?" స్వచ్ఛమయిన అమెరికన్ స్లాంగ్‌లో పలికాడు ఆయన.

"రేపు సాయంత్రం సిద్ధేంద్ర యోగి వస్తున్న ప్రత్యేకమయిన విమానంలో భారీఎత్తున నార్కొటిక్స్ వస్తున్నాయని మా అనుమానం. ఆ విమానాన్ని సెర్చ్ చేయటంలో మీరు మాకు సహకరించాలి"

"ఐ యామ్ సో సారీ నాగకుమారి. ఈ విషయంలో నేను నిస్స

హోయుణ్ని. దేవుడిగా యిటు ప్రభుత్వం, అటు ప్రజలు ఆరాధిస్తున్న సిద్ధేంద్రయోగి విమానాన్ని సెర్చ్ చేయటం మనవల్ల అయ్యేపని కాదు. సెర్చ్ వారెంట్ కూడా మనకు దొరకదు. మనకెందుకు లేనిపోని ప్రయాస. ఐయామ్ సారీ!" కస్టమ్స్ చీఫ్ నిర్మొహమాటంగా చెప్పేశాడు.

వెంటనే నాగకుమారి అతడ్ని అనేక విధాలుగా బతిమాలింది. జరుగుతున్న కుట్ర గురించి వివరంగా చెప్పింది. అయినా ఆయన సహాయ నిరాకరణోద్యమాన్ని దాటి రాలేకపోయాడు.

"అయితే సరే నేను ఒక ట్రిక్ ప్లే చేస్తాను. దాంతో సెర్చ్ వారెంట్ లేకుండా కూడా అతడ్ని సెర్చ్‌చేసే అవకాశం మనకు లభిస్తుంది. కనీసం దీనికి మీ సహకారాన్ని అందించండి ప్లీజ్!"

"ఏమిటా ట్రిక్!"

"అది నేనిప్పుడే చెప్పలేను. విమానం లేండ్ అయ్యేముందు చెబుతాను. కానీ దానివల్ల మీకుగానీ, మాకుగానీ ఏ విధమయిన అపవాదూ రాదని మాత్రం ఇప్పుడే మీకు హామీ యిస్తున్నాను"

"అయితే ఓ కె."

చివరకు అంగీకరించాడు చీఫ్.

నాగకుమారి తృప్తిగా శ్వాస పీల్చుకుంటూ ఫోను పెట్టేసింది.

హఠాత్తుగా ఆమె కళ్ళముందు సిద్ధేంద్రయోగి ముఖం ప్రత్యక్షమయింది. ఆమె పళ్ళు పటపట కొరికింది. ఆమె పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

ఆ మరుక్షణం నాగకుమారి నయనాలు పాతాళ నాగరాజ కుమారి క్షుద్రనేత్రాల్లా ఎర్రగా మండిపోసాగాయి.

* * * *

కోర్టు హాలు జనంతో కిక్కిరిసిపోయి వుంది. ఆశ్చర్యం యేమిటంటే అక్కడ అంతమంది జనం ఉన్నప్పటికీ కోర్టు హాల్లో సూది పడితే వినిపించేంత నిశ్శబ్దం వ్యాపించింది.

అందుకు కారణం నిశాంత, ప్రశాంత కేస్.



ఒక యువతి, పురుషస్వామిక సమాజాన్ని సవాల్ చేస్తూ మరో యువతిని పెళ్ళి చేసుకోవటం, పెళ్ళి చేసుకున్న యువతులు ఒకామె లాయరయితే, మరో యువతి డాక్టరు కావటం! అప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది నిశాంత, ప్రశాంత వివాహవార్తను దినపత్రికలన్నీ పెద్ద ఎత్తున ప్రచురించాయి. వాళ్ళిద్దరి పెళ్ళివార్త ఒక ఆంధ్ర రాష్ట్రంలోనే కాక జాతీయ స్థాయిలో కూడా ఎనలేని ప్రాధాన్యతని సంతరించుకుంది.

అయితే ఆ పెళ్ళి పట్ల ఎవరికీ సానుభూతి లేదు. గౌరవం అంతకన్నా లేదు. కేవలం ఆ యిద్దరు యువతులకు కోర్టు ఎంతటి కఠినశిక్ష విధిస్తుందో చూద్దామని, విందామని ఎప్పుడూ కోర్టుకి రానివాళ్ళు కూడా వచ్చారు. ఆ కేసు తీర్పుకోసం దేశ వ్యాప్తంగా అందరూ యెదురు చూస్తున్నారు.

ఆ కేసుపట్ల జనం అంతగా ఆకర్షితులవటానికి మరో కారణం కూడా వుంది. ఏ జస్టిస్ జగన్నాథరావైతే నిశాంత, ప్రశాంత పెళ్ళికి పౌరోహిత్యం వహించాడో ఆయనే యిప్పుడు కోర్టులో ఆ కేసు తీర్పు చెప్పవలసి వుంది.

రాజకుమారీ ఇందుమతీ దేవి అదే హాల్లో ముస్లిమ్ స్త్రీలా బురఖా వేసుకుని కూర్చుని వుంది. అరెస్టయిన నిశాంత, ప్రశాంతను లక్ష రూపాయలు జామీనుమీద బెయిల్ యిప్పించింది ఆమే.

అదే హాల్లో అందరికన్నా ముందు వరుసలో తెల్లటి లాల్చీ, పైజామా వేసుకున్న ఒక యువకుడు కూర్చుని వున్నాడు. అతడే జయకాంత్. అతడొక ప్రత్యేకమయిన ఆశయంతో అక్కడికొచ్చాడు. అందుకే అతడు నిశాంత, ప్రశాంతల ప్రతి కదలికనూ శ్రద్ధగా గమనిస్తున్నాడు.

నిశాంత తనకేసు తనే వాదించుకుంటూ వుండగా అవతలి పక్షాన కేసు సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావుకు అప్పగించారు. జస్టిస్ జగన్నాథరావు వచ్చి న్యాయ పీఠమ్మీద ఆసీనుడుకాగానే ఆర్గ్యుమెంట్ ప్రారంభమయింది.

"యువరానర్! భగవంతుడు స్త్రీ, పురుషులను ఏ సృష్టి ధర్మం కోసం సృష్టించాడో, ఆ మహోన్నతమయిన సృష్టి ధర్మాన్ని నిశాంత, ప్రశాంత అనే ఈ యిద్దరు యువతులు దారుణంగా ధ్వంసం చేశారు. భారత సంస్కృతి ప్రకారం ఆదరణీయమయిన స్త్రీజాతి సమస్తం తలవంచుకునే హేయమయిన చర్యకు వీళ్ళు పాల్పడ్డారు. ఇది మానవజాతి మనుగడకే గొడ్డలిపెట్టు వంటిది. కామంతో కళ్ళు మూసుకుపోయిన ఈ ఇద్దరు యువతులు..."

"అబ్జెక్షన్ యువరానర్...!"

రెచ్చిపోయి ఆర్గ్యుమెంట్ చెబుతున్న పి.పి. పాండురంగారావును ఎదుర్కొంటూ ముందుకు దూసుకొచ్చింది నిశాంత

"భగవంతుడు, స్త్రీ పురుషులు, ప్రకృతి ధర్మం, భారత సంస్కృతి, కామంతో కళ్ళు మూసుకుపోవటం అంటూ పెద్ద మాటలు ప్రయోగించారు గౌరవనీయులైన ప్రాసిక్యూటర్ పాండురంగారావు గారు. ఆయన ఆవేశంతో పవిత్రమైన స్త్రీజాతి సమస్తం తలవంచుకునే చర్యకు మేము పాల్పడ్డామన్నారు యువరానర్ నేను ఆ పలికిన ప్రతి మాటను, ప్రతి పదాన్నీ ఖండిస్తున్నాను. పి పి గారు పలికిన పదాలు కేవలం వినసొంపుగా వున్నాయే తప్ప వాటి వెనుక ఏ విధమైన అర్థవంతమైన వాస్తవమూ లేదు ఏ కోర్టు హాల్లో అయితే స్త్రీ గౌరవం, పవిత్రతలా అనే పదాలు ప్రయోగించారో అదే హాల్లో నేను స్త్రీ జాతి యుగయుగాలుగా అనుభవిస్తున్న ఆవేదనకు తగిన సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపెట్టే అనుమతినివ్వవలసిందిగా కోరుతున్నాను" నిశాంత గంభీరమైన స్వరంతో పలికింది.

పాండురంగారావు నిశాంతవైపు విచిత్రంగా చూసి తరువాత తన చూపులను జస్టిస్ మీద కేంద్రీకరించాడు.

"పర్మిషన్ గ్రాంటెడ్!"

జస్టిస్ జగన్నాథరావు సాలోచనగా నిశాంతవైపు చూస్తూ అన్నాడు. అంతలో నిశాంత కోర్టు హాల్లో ఒక మూలన నిలుచుని వున్న ముగ్గురు యువతులవైపు చూస్తూ ఏదో సైగ చేసింది.



ఆ ముగ్గురు యువతులు వెంటనే నల్లటి పర్దాల మధ్య కప్పబడి వున్న మూడు వస్తువులను తెచ్చి జడ్జి టేబుల్ మీద పెట్టారు. ఆ చర్యకు జస్టిస్‌తో సహా కోర్టు హాల్లో ఉన్న వారందరూ ఆశ్చర్యచకితులయ్యారు. కేవలం మూడు వస్తువులు సమస్త స్త్రీజాతి వేదనకు సాక్ష్యంగా నిలబడగలవు?

నిశాంతకు ఏదో పిచ్చిపట్టింది. అందరికంటే ముందు పాండురంగారావు స్వగతంలో ఎగతాళిగా అనుకున్నాడు.

"ఆ మూడు వస్తువులను ఒకటొకటిగా పరదాలు తొలగించి చూడవలసిందిగా అభ్యర్థిస్తున్నాను యువరానర్!" నిశాంత స్వరం కోర్టు హాల్లో ఆవరించి వున్న నిశ్శబ్దంలో ఖంగున ప్రతిధ్వనించింది

ఏముంది ఆ పరదాల మధ్య?

అందరూ ఊపిరి బిగబట్టి ఎదురు చూస్తుండగా జస్టిస్ జగన్నాథరావు తన ధర్మాసనం మీదనుంచి లేచి నిలబడి ఒక వస్తువుమీద వున్న నల్లటి పర్దా తొలగించాడు.

ఆ పదార్థాలకింద ఒక పెద్ద గాజు జాడీ వుంది దాన్నిండా నీళ్ళు ఉన్నాయి. ఆ నీళ్ళ జాడీని చూసి అందరూ విస్తుపోయారు.

"ఇదేమిటి నీళ్ళు?"

కాస్త విసుగ్గా అడిగాడు జస్టిస్.

"అవి నీళ్ళుకావు యువరానర్ కన్నీళ్ళు. ఈ పురుష దురహంకార దారుణ, మారణ, దానవ వ్యవస్థలో స్త్రీ కారుస్తున్న కన్నీళ్ళు. ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్ యువరానర్. అవి ఎందరో స్త్రీలు కార్చిన కన్నీళ్ళు కావు. కేవలం ఒకే ఒక్క స్త్రీ జాతి బాధానేత్రాలు కురిపించిన కన్నీళ్ళు. ఈ దేశంలో ప్రతి ఇంట్లో అలాంటి కన్నీళ్ళ జాడీలు ఎన్నెన్నో దొరుకుతాయి. ఈ ఒక్క జాడీని పరిశోధనకు పంపించండి చాలు. యుగయుగాలుగా స్త్రీ జాతి అనుభవిస్తున్న పరాభవాలు, అవమానాలు, అణచివేతలు క్రూరమయిన హింసలన్నీ బయటపడతాయి. ఆ విషాద వేదనల వేదాన్ని ఈ కన్నీళ్ళే వినిపిస్తాయి. ఒక్క స్త్రీ నయనం కార్చిన ఒక్క కన్నీటి బొట్టు పరిశోధిస్తే చాలు, సమస్త స్త్రీ బాధలు

తెలుస్తాయి కారణం ఈ దేశంలో స్త్రీలందరూ ఒకే విధమైన హింసలను అనుభవిస్తున్నారు. అందుకు నిదర్శనం ఈ కన్నీటి జాడీ"

నిశాంత చెప్పిన ఆర్గ్యుమెంట్ విని షాక్ అయిపోయి నిలుచుండి పోయాడు జస్టిస్. కోర్టు హాల్లో ఉన్న జనం కూడా అదే పరిస్థితిలో వున్నారు. అప్పటివరకు న్యాయస్థానాల చరిత్రలో అలాంటి ఆధారాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగానీ, అలాంటి ఆర్గ్యుమెంట్ చేసిన వాళ్ళగానీ ఎవరూ లేరు. అది మానవచరిత్ర ఎరుగని వింత.

ఆ తరువాత జస్టిస్ జగన్నాథరావు రెండో వస్తువుమీద నల్లటి వస్త్రాన్ని తొలగించాడు.

అదొక పెద్ద పళ్ళెరం. అందులో ఒక పెద్ద నల్లటి రాయి. దాని చుట్టూ కొన్ని పిచ్చి మొక్కలూ ఉన్నాయి.

కోర్టు హాల్లో మరోసారి ఆశ్చర్యం కమ్ముకుంది.

"ఇదేమిటి కఠిన శిల?" అడిగాడు జస్టిస్.

"అది కఠిన శిల కాదు యువరానర్! అది స్త్రీ హృదయం. ఎంతో సౌందర్యభరితమయిన, ఎంతెంతో అందమయిన, ఎంతో కరుణతోనూ, దయతోనూ, వాత్సల్యంతోనూ నిండి ఉండే స్త్రీ హృదయాన్ని ఈ పురుష దురహంకార సమాజం ఇలా బండరాయిగా మార్చివేసింది. దాని చుట్టూ పిచ్చిమొక్కలు మొలకెత్తి స్త్రీ హృదయ ప్రాంగణం మొత్తం శిథిలమయి పోయింది. తన హృదయాన్ని తనే మోసుకుంటూ, ఈడ్చుకుంటూ ఏడ్చు కుంటూ, నిరంతరం కన్నీరు కురిపిస్తూ దిక్కుతోచని అంధకారంలో దీనంగా విలపిస్తూ తిరుగుతున్న ఏకైక జీవి స్త్రీ యువరానర్...స్త్రీ... మీరు ఈ రాయిని కూడా పరిశోధనకు పంపించండి. ఈ శిలలోని ప్రతి అణువు స్త్రీ జాతి బాధల గాథలను గానం చేస్తుంది."

నిశాంత తన ఆర్గ్యుమెంట్ ఒక్కక్షణం ఆపి ఊపిరి పీల్చుకునే ప్రయత్నం చేసింది.

అప్పుడు జస్టిస్ కంపిస్తున్న చేతులతో మూడో వస్తువు మీద వున్న వస్త్రాన్ని కూడా తొలగించాడు.

అంతే ఆ మరుక్షణం ఆ పళ్లెంలో ఉన్న నల్లటి బూడిద ఫ్యాన్



గాలికి రివ్వున పైకి లేచింది సుడిగాలిలా. రెండు మూడు నిముషాల్లో కోర్టు హాలు మొత్తం నల్లటి బూడిదతో నిండిపోయింది.

"ఏమిటి? ఏమిటీ బూడిద?"

ఆగ్రహంతో అడిగాడు జస్టిస్.

"అది బూడిదకాదు యువరానర్ స్త్రీ మెదడు. స్త్రీ మస్తిష్కంలో "ఆలోచన" అన్నది అడుగుపెట్టనివ్వకుండా వివేకం, చైతన్యం లోనికి ప్రవేశించకుండా అలా ప్రవేశిస్తే తమ ఆధిపత్యానికి భంగం వాటిల్లు తుందని, తమ సింహాసనం తలకిందులైపోతుందని ఈ పురుష సమాజం స్త్రీజాతి మెదడును ఆ విధంగా కాల్చి భస్మీపటలం చేసేసింది. ఇది ఆ బూడిదే యువరానర్. దీన్ని కూడా పరిశోధనకు పంపించండి"

కోర్టు హాల్లో భయంకరమయిన నిశ్శబ్దం వ్యాపించి వుంది. అంతలో అప్పటివరకు అదే హాల్లో ఒక మూలన నిలబడి ఉన్న ఒక యువకుడు నిశ్శబ్దంగా ముందుకు కదులుతూ తన జీన్స్ ప్యాంట్ జేబులోనికి చేయి దూర్చాడు.

నల్లటి కోడెనాగులా ముడుచుకుని ఉన్న రివాల్వర్ అతడి చేతికి చల్లగా తగిలింది. ఆ తరువాత ఏం జరిగిందో ఎవరికీ తెలియదు. ఆ కోర్టు హాలు దద్దరిల్లిపోయేలా ఒక స్త్రీ హృదయవిదారకమయిన ఆర్త నాదం వినిపించింది.

జస్టిస్‌తోసహా కోర్టులో వున్న జనం అందరూ భయంతో కంపించి పోయారు.

* * * *

దిగ్భ్రాంతినుంచి తేరుకుని అందరూ ఆర్తనాదం వినిపించిన దిశగా చూశారు. న్యాయమూర్తి జగన్నాథరావు న్యాయపీఠం మీదనుంచి కిందకు దిగి వచ్చాడు.

అప్పుడు అక్కడ కనిపించిన దృశ్యం ప్రతి ఒక్కరినీ మరోసారి కొయ్యబారిపోయేలా చేసింది.

ప్రేక్షకుల మధ్యలో బురఖా వేసుకుని కూర్చుని ఉన్న స్త్రీ రక్తపు

మడుగులో గిలగిలా కొట్టుకుంటోంది. ఒక స్త్రీ కంపిస్తున్న చేతులతో ఆమె ముఖమ్మీదనుంచి బురఖా తొలగించింది.

"రాజకుమారి ఇందుమతీదేవి"

అందరి నోళ్ళవెంట ఆ పేరు ఒకేసారి వినిపించింది. ఆ మరు క్షణం కోర్టు హాలు హాహాకారాలతో నిండిపోయింది. రాజకుమారి ఇందుమతీదేవిని ఎవరో కాల్చి చంపేశారు.

రాజకుమారి ఇందుమతీదేవి అసలు ఆ సమయంలో అలా రహస్యంగా బురఖా వేసుకొని అక్కడకు ఎందుకొచ్చింది.

అంతకుముందు రోజు ఆమె స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి లక్షరూపాయల జామీను మీద నిశాంతను, ప్రశాంతను విడిపించిన వార్త అన్ని పత్రికల్లోను ప్రముఖంగా అచ్చయింది.

ఆ వార్త చదివి అందరూ ఆశ్చర్యపోయారు. దానికి కారణం ప్రజల్లో ఆమెకున్న గొప్ప పేరు. కోటీశ్వరురాలయిన ఇందుమతీదేవి ఎన్నెన్నో దానధర్మాలు చేసి గొప్ప కరుణామూర్తిగా ధాతృత్వానికి మరో రూపంగా వాసికెక్కింది. ఆమె ఎన్నో అనాధాశ్రమాలు స్థాపించింది. ముఖ్యంగా బాధితులయిన స్త్రీల కోసం ఆమె ప్రత్యేకంగా అనేక రక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీనులైన స్త్రీ అంటే ఆమెకెందుకో అంతులేని మమకారం.

ఇందుమతీదేవి వంటి మహోన్నతమైన స్త్రీ నిశాంత, ప్రశాంత వంటి యువతులకు జామీను ఇవ్వటమేమిటి? అన్నది జవాబు దొరకని పెద్ద ప్రశ్న. నిశాంత, ప్రశాంత ప్రకృతి ధర్మాన్ని కాలదన్ని సృష్టి నియమాన్ని భ్రష్టు పట్టించి వివాహం చేసుకుని స్త్రీజాతి గౌరవాన్ని దిగజార్చివేశారని అప్పటికే చాలామంది ప్రజల నిశ్చితాభిప్రాయం. అలాంటి వాళ్ళందరినీ ఇందుమతీదేవి చర్య ఒక మహా సందిగ్ధావస్థలో పడ దోసింది.

అప్పుడు ఆ సమయంలో ఇందుమతీదేవి రక్తపుమడుగులో పడి వుండటం మరో పెద్ద ఆశ్చర్యంగా పరిణమించింది. రాజకుమారి ఇందుమతీదేవి అప్పటికే అరవైఏళ్ళ వృద్ధురాలు. తన జీవితకాలమంతా గొప్ప



పనులుచేసిన మహిళ. అలాంటి ఆమెకు శత్రువులు ఎవరై ఉంటారు? ఏకంగా ఆమెను బుల్లెట్‌తో నేలకూల్చేంత పగ ఎవరికుంది ఉంటుంది?

ఆ సంఘటన జరిగిన కొద్దినిముషాల్లో పోలీసులు కోర్టుహాలును చుట్టుముట్టివేశారు. ఒక అంబులెన్స్‌నిండా డాక్టర్లు దిగి నేలమీద రక్తపు మడుగులో ఉన్న ఇందుమతీదేవిని ఆఘమేఘాలమీద ఆసుపత్రికి తరలించారు. ఆ దృశ్యం నిశాంత, ప్రశాంత ఇద్దరినీ కన్నీటి పర్యంతం చేసింది.

పోలీసులు కోర్టులోవున్న ప్రతి ఒక్కరినీ జాగ్రత్తగా సోదా చేశారు. అయినా ఎవరి దగ్గరా ఏ విధమయిన మారణాయుధాలూ లభించ లేదు. ఇందుమతీదేవిని షూట్‌చేసిన యువకుడు అప్పటికే కోర్టు హాల్లోంచి బయటకు జారుకున్నాడు.

జస్టిస్ జగన్నాధరావు తిరిగి న్యాయపీఠాన్ని అధిష్ఠించాడు. అప్పటివరకూ కన్నీటి సముద్రంలో మునిగిపోయి వున్న నిశాంత హఠాత్తుగా మేల్కొన్న అగ్నిపర్వతంలా లేచి నిలుచుంది. ఆమె అపరకాళిలా ఆవేశంతోనూ, ఆగ్రహంతోనూ ఊగిపోతోంది.

"ఇప్పుడు చూశారా...యువరానర్! ఈ దేశంలో స్త్రీకి ఎంత రక్షణ ఉందో మీరు చూశారా యువరానర్..."

నిశాంత స్వరం కోర్టు హాల్లో పిడుగుపాటులా ప్రతిధ్వనించింది. ఆమె స్వరంలోని వేగానికి, ఉద్వేగానికి కోర్టుహాలు దద్దరిల్లింది.

జస్టిస్ జగన్నాధరావుతో సహా అందరూ ఆమెవైపే కళ్ళప్పగించి చూస్తున్నారు.

"యువరానర్... ఇరవయ్యో శతాబ్దపు ఈ అంతిమభాగంలో విజ్ఞాన శాస్త్రాలు సర్వతోముఖంగా అభివృద్ధి చెందిన ఈ కంప్యూటర్ ఏజ్‌లో సైతం మనదేశంలో ప్రతి నిమిషానికి ఒక స్త్రీ దగ్ధమైపోతుంది. గడియారంలో సెకన్ల ముల్లు ఒక నిముషంనుంచి మరో నిముషం మీదకు నడిచే దూరంలో కాలి భస్మీపటలమై లేదా దారుణంగా చంపబడి, లేదా తుపాకీ తూటాలకు గురై లేదా మాటల ఈటెలతో, అవమానాల కత్తులతో, పరాభవాల ఖడ్గాలతో ముక్కలు ముక్కలుగా నరకబడిన స్త్రీ శరీ

రాన్ని చూస్తుంది. క్షణం, క్షణం స్త్రీల ఆర్తనాదాలమీదుగా స్త్రీ మృత దేహాల మీదుగా నడపలేక ఈ కాలం మూగబోయింది. కాలం తన కళ్ళు పొడిచేసుకుంది.

యువరానర్! ఈ దేశంలో మగవాళ్ళు తాగుబోతులు, తిరుగుబోతులు, కుళ్ళుబోతులు, అనుమానస్తులుగా అందరూ స్త్రీలను తమ ముంజేతిమీద మల్లెచెండు గానో, తమ బ్రాంది సేవలో ఉపయోగపడే ఉల్లిపాయ పకోడీగానో, లేదా వేగిన మిరపకాయగానో భావిస్తున్నారు. అత్యంత అమానుషకరమైన విషయం ఏమిటంటే... యావత్ప్రపంచంలోని అన్ని జాతుల్లోనూ భయానకమయిన నిరాదరణకు, అణచివేతకూ గురవుతున్నది స్త్రీలే.

స్త్రీలను దండించం, స్త్రీలను కాల్చుకు తినడం, స్త్రీ శరీరాన్ని హృదయాన్ని, మేధస్సునూ ప్రతిక్షణం గాయపర్చడం మగవారి జన్మహక్కు. అత్యంత ఆధునికమయిన సమాజంలో మనం జీవించవలసి రావటం సిగ్గుచేటు...

సాక్షాత్తుగా ఈశ్వరుణ్నే అర్ధనారీశ్వరుడిగా కల్పన చేసిన దేశం మనది. అర్ధనారీశ్వరుడు అంటే సగం పురుషుడు, సగం స్త్రీగా రూపు దిద్దుకున్న ఈశ్వరుడు. ఆ రెండుభాగాలకలయికే విశ్వరచన మూలం అని నమ్మిన దేశం మనది. అయితే ఈశ్వరుడిలోని ఒక అర్ధభాగం అసహాయతకూ, దీనావస్థకూ కేంద్రంగా మారిపోయింది. ముందు అర్ధభాగం దానిమీద అక్రమమయిన అధికారాన్ని చలాయిస్తూ దాన్ని ముక్కలుముక్కలుగా తెగనరికివేస్తూ నడిబజారుల్లో నిర్దాక్షిణ్యంగా వేలం వేస్తోంది.

శివశక్తివంటి ధార్మికత ఈ దేశంలోనే పుట్టింది. లక్ష్మీదేవి ధనానికీ, సరస్వతీదేవి వాణికీ ప్రతిరూపాలయిన దేవతలుగా పూజలందుకున్న పవిత్రభూమి మనది. కానీ మన భావజాలం ఎలావున్నా జరుగుతున్నది మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వుంది. ధనం కోసం తను పూజించే లక్ష్మీదేవిముందు కేవలం ధనంకోసమే స్త్రీని నిలువుగా దగ్ధం చేస్తున్నాడో మగవాడు. చదువుల తల్లి సరస్వతి దగ్గర అన్నివిద్యలూ నేర్చుకుని,



తను నేర్చుకున్న సమస్త విద్యలనూ మారణాయుధాలుగా మార్చి స్త్రీని చిత్రహింసలకు గురిచేస్తున్నాడు మగవాడు.

లేకుంటే...లేకుంటే...యీ నిండు న్యాయస్థానంలో ధర్మమూర్తి ధర్మాసనాన్ని అధిష్టించి వున్నవేళ, ధర్మదేవత మరిమరీ ముఖ్యంగా స్త్రీ మూర్తి అయిన ధర్మదేవత సమక్షంలో ఇందుమతీదేవివంటి కరుణామూర్తిని, వృద్ధురాల్ని నిలువునా నేలకూల్చగలవాడు ఖచ్చితంగా మగవాడే యువరానర్...ముమ్మాటికీ అంతటి దుష్టత్వం కేవలం మగవాడిలో మాత్రమే వుంటుంది ఇప్పుడు అర్థమైందా యువరానర్ స్త్రీ హృదయం శిలగా ఎందుకు మారిపోయిందో? స్త్రీ మస్తిష్కం ఎందుకు బూడిదగా మారిపోయిందో ఇప్పటికయినా బోధపడిందా యువరానర్... ఇక స్త్రీ కన్నీళ్ళా... ఈ దేశంలో ప్రతి ఇల్లూ స్త్రీ కన్నీటితో నిండుగా ఉన్న గాజు సీసాలాగే కనిపిస్తుంది నాకు...అందుకే నేను వాటిని మీ ముందుకు తీసుకుని వచ్చాను. ఇప్పటికైనా మీ ఆగ్రహం చల్లారిపోయిందా యువరానర్!!"

అంతవరకూ చెప్పి ఊపిరి పీల్చుకోవటానికా అన్నట్లు నిశాంత ఒక్క క్షణం ఆగింది. కోర్టుహాల్లో సూది పడితే వినిపించేంత నిశ్శబ్దం వ్యాపించి వుంది. అప్పటివరకు నిశాంత వాదన విన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావు పెదవులమీద ఎగతాళితో కూడుకున్న ఒక చిరునవ్వు వెలిసింది. నిశాంత వాదనను ఖండించడానికి ఆయన తన కుర్చీలోంచి లేచి నిలబడబోయాడు కానీ అంతలో జస్టిస్ జగన్నాథరావు స్వరం కోర్టు హాల్లో ఖంగున మోగింది.

"లేదు...నీ వాదనతో అంగీకరించటంలేదు. కన్నీటి సీసాలు, రాళ్ళు బూడిదరాసులూ ప్రదర్శించి సెంటిమెంటల్ డైలాగ్‌లు వల్లించడానికి ఇది రంగస్థలంకాదు. ఇక్కడ నాటకం జరగటంలేదు ఇది న్యాయస్థానం. న్యాయాన్ని న్యాయంగా ఖచ్చితమయిన ఆధారాలతో నిలబెట్టవలసిన న్యాయస్థానం. నువ్వు ప్రవేశపెట్టిన ఆధారాలతో నీ వాదనకు ఏ విధమయిన బలమూ చేకూరదు" జస్టిస్ జగన్నాథరావు స్పష్టంగా చెప్పాడు.

"యువరానర్... నేను ప్రవేశపెట్టింది నేరుగా ఆధారాలు కాక పోవచ్చు కానీ కోటానుకోట్ల ఆధారాలకు అవి ప్రతిరూపాలు — సింబల్స్"

నిశాంత గంభీరస్వరంతో పలికింది

"కోర్టుకో ప్రతిరూపాలూ, సింబల్స్ చెల్లవు. యిది రంగస్థలం కాదు, న్యాయస్థానం అని నేను మరోసారి స్పష్టం చేస్తున్నాను...."

న్యాయమూర్తి స్వరం కాస్త కటువుగా వినిపించింది.

"నన్ను క్షమించాలి యువరానర్...కోర్టులు సింబల్స్. ప్రతిరూపాలు చెల్లకపోతే మీ పక్కనే ఆ ధర్మదేవత విగ్రహం ఎందుకుంది? అది ధర్మానికి ప్రతిరూపం, న్యాయానికి సింబల్ కాదా? మీ ధర్మాసనం మీద ఆ భగవద్గీత ఎందుకుంది? అది నిజమైన అంతఃకరణకు సింబల్ కాదా? యువరానర్! ఈ న్యాయస్థానంలో ఉన్న వస్తువులు, చిత్రపటాలు, చివరకు మీరు వేసుకున్న దుస్తులు అన్నీ న్యాయవ్యవస్థకు సింబల్స్. ప్రతిరూపాలే! అందుకే నేను ఎన్నెన్నో బాధల గాథలకు సింబల్స్‌ను మీ ముందు ప్రవేశపెట్టాను యువరానర్."

అంటూ నిశాంత నేరుగా జస్టిస్ జగన్నాథరావువైపు చూసింది. అప్పటికే ఆయన ఒక పెద్ద సందిగ్ధావస్థలో చిక్కుబడిపోయి వున్నాడు. సింబల్స్‌ను తను తిరస్కరించిన వెంటనే నిశాంత అలాంటి ఆర్గ్యుమెంట్ చేయగలదని ఆయన ఊహించలేదు. ఆయనే కాదు నిశాంత వాదనని విని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావుతోపాటు కోర్టు హాల్లో వున్న వారందరూ సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోయి వున్నారు

జస్టిస్ జగన్నాథరావు నిశాంత వాదనకు తిరిగి ఏ సమాధానం చెప్పాలో తెలియక మౌనంగా తలవంచుకుని కూర్చుని ఉండిపోయాడు.

న్యాయమూర్తినే నోరెత్తకుండా చేయగలిగిన నిశాంతను చూస్తుంటే అందరికీ ఆశ్చర్యంగానూ వుంది. ఇంతటి ప్రతిభావంతురాలు అలా మరో యువతిని పెళ్ళి చేసుకోవటం ఏమిటీ అని వింతగానూ వుంది అందరికీ.



ఈ కేసు న్యాయస్థానాల చరిత్రలోనే ఒక మిస్టరీలా వుందని అందరూ అభిప్రాయపడసాగారు.

అయితే నిజానికి నిశాంత, ప్రశాంత కేసు ముందుముందు న్యాయస్థానాల పునాదులనే కదిలించివేస్తుందని మాత్రం జస్టిస్ జగన్నాథరావుతో సహా ఏ ఒక్కరూ ఊహించలేకపోయారు.

జస్టిస్ సందిగ్ధావస్థను గమనించి నిశాంత తనే మళ్ళీ ముందుకొచ్చింది.

"యువరానర్! నేను ప్రవేశపెట్టిన ఆధారాలతో మీరు పూర్తిగా సంతృప్తి చెందలేదు కాబట్టి సింబల్స్‌ను కాక నిజమయిన ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడానికి నాకు మీరు రెండు రకాలుగా సహకరించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. మీరు గనుక ఈ సమయంలో నాతో సహకరించకపోతే నిజమయిన న్యాయాన్ని న్యాయస్థానంలోకి ప్రవేశపెట్టడంలో నేను విఫలమయిపోతాను. న్యాయానికి అన్యాయం జరిగిపోతుంది."

"నో...నో... న్యాయస్థానంలో న్యాయానికి అన్యాయం జరగనివ్వను. కాబట్టి నీ అభ్యర్థన లేమిటో నిర్భయంగా చెప్పు." న్యాయమూర్తి గంభీరస్వరంతో పలికాడు.

"గౌరవనీయులయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు నేను స్త్రీనై వుండి, మరో స్త్రీని వివాహం చేసుకోవటం ప్రకృతి అసహజమయిన నేరం అన్నారు. అది కాదు అని నిరూపించటానికి కావలసిన ఆధారాలు సేకరించడానికి నాకు రెండు రోజుల గడువు ఇప్పించండి ఇది నా మొదటి అభ్యర్థన."

"పర్మిషన్ గ్రాంటెడ్..."

న్యాయమూర్తి వెంటనే తన ఆమోదాన్ని తెలియజేశాడు.

"సరిగ్గా ఆరు నెలల క్రితం యిదే న్యాయస్థానంలో భర్తను నిలువునా నరికి చంపిన నేరానికి మీరే స్వయంగా యావజ్జీవ కారాగార శిక్ష విధించిన సుజాతను రెండు రోజుల్లో కోర్టు ముందు హాజరు పరచమని పోలీసులను ఆదేశించండి. యిది నా రెండో అభ్యర్థన."

నిశాంత రెండో అభ్యర్థన విని న్యాయమూర్తితోపాటు కోర్టులో వున్న వారందరూ మరోసారి దిగ్భ్రాంతిలో మునిగిపోయారు.

యావజ్జీవ కారాగార శిక్షపడిన సుజాతకు ఈ కేసుకూ ఏమిటి సంబంధం? న్యాయమూర్తి ఆలోచనలో మునిగిపోయాడు.

"యువరానర్! ఈ కేసుతో సుజాత కేసుకు విడదీయరాని సంబంధము వుంది. దయచేసి నా అభ్యర్థనను మన్నించండి"

నిశాంత మరోసారి వినయం నిండిన స్వరంతో అభ్యర్థించింది.

మరో అయిదు నిముషాలు మౌనం తరువాత న్యాయమూర్తి అందుకు అంగీకరిస్తూ పోలీసులకు ఆదేశాలు జారీచేశాడు. అలాగే కోర్టు హాల్లో ఇందుమతీదేవిని షూట్‌చేసే సాహసం చేసిన హంతకుణ్ణి వారం రోజుల్లోగా పట్టుకుని కోర్టుముందు హాజరుపరచమని కూడా న్యాయమూర్తి పోలీసులకు ఆదేశాలు జారీచేసి ధర్మాసనం దిగి వెళ్ళిపోయాడు. ఆరోజుకు కోర్టు ముగిసింది.

రకరకాల ఊహాగానాలతో అందరూ తిరుగుముఖం పట్టారు. తమ ఊహకందని సంచలనం ఏదో జరగబోతోందని అప్పుడు అందరికీ నెమ్మది నెమ్మదిగా అవగాహనలోనికి రాసాగింది. ఇంకా రెండు రోజుల వరకు ఆ సస్పెన్స్‌ను ఎలా భరించాలో తెలియక చాలామంది తికమక పడసాగారు. రెండు రోజుల తరువాత నిశాంత చెప్పబోయే వాదనను విన టానికి అప్పటినుంచే అందరి హృదయాల్లోనూ అంతులేని ఉత్సుకత పుట్టుకొచ్చింది.

ఆ రోజు పత్రికా ప్రతినిధులకు కూడా కావలసినంత సమాచారం దొరికింది. ఇంకా ఏదయినా సమాచారం ముందుగా రాబట్టుకునే అవకాశం ఉంటుందేమోనని పత్రికా విలేకరులు అందరూ నిశాంతను, ప్రశాంతను చుట్టుముట్టి ప్రశ్నలవర్షం కురిపించారు.

కానీ నిశాంత ఆ సమయంలో తనేమీ చెప్పలేనని అందరికీ నచ్చచెప్పి కోర్టు హాల్లోంచి బయటకు నడిచింది.



అప్పటివరకు ప్రేక్షకుల మధ్య మౌనంగా నిలబడి వున్న జయకాంత్ నిశాంతను, ప్రశాంతను అనుసరిస్తూ బయలుదేరాడు.

నిశాంత, ప్రశాంత కోర్టులోంచి బయటకొచ్చిన తరువాత వాళ్ళను అనుసరిస్తూ మరో యువకుడు కూడా బయలుదేరాడు. అతడి పేరు జీవేందర్. ఇందుమతీదేవిని షూట్ చేసిన హంతకుడు అతడే...

ఇద్దరు యువకులు తమను వెంటాడుతున్నారని నిశాంతకు గానీ, ప్రశాంతకు గానీ ఏమాత్రం తెలియదు.

ఒక భయంకరమైన ఆపద జీవేందర్ రూపంలో వాళ్ళను వెంటాడుతోందని వాళ్ళు ఎలా ఊహించగలరు?

జీవేందర్ ప్రపంచంలోని క్రూరులందరికీ సింబల్. నిర్దయకు ప్రతీక. రాక్షసత్వానికి ప్రతిరూపంవంటి వాడు.

* * * *

తలారా స్నానం చేసి, జడ నిండుగా కనకాంబరాలు పెట్టుకుని లేత గులాబీరంగు చీర కట్టుకుని పోలీస్ జీపులోంచి దిగుతున్న కోమలిని చూసి అదిరిపోయాడు శరభయ్య.

పోలీస్ యూనిఫామ్‌లో వుండే కోమలికి, అప్పుడు గులాబీ రంగు చీరలో అప్పుడే కొమ్మనుంచి విడివడిన గులాబీ పువ్వులా వున్న కోమలికి ఏ మాత్రం పోలిక లేదు ఎంతో బాగా తెలిసిన వాళ్ళు తప్ప ఆమెను ఆ రూపంలో గుర్తుపట్టలేరు. ఆమె పోలీస్ ఉద్యోగిని అంటే అసలే నమ్మరు.

ఆరోజు ఆమె గంట ఆలస్యంగా వచ్చింది ఆఫీసుకి. ఎస్ పి నాగకుమారి అప్పటికి మూడుసార్లు కోమలి కోసం అడిగింది. శరభయ్యకూడా ఆమె రాకకోసం ఎదురుచూస్తున్నాడు.

"దేవకన్యలా దివ్యంగా తయారైవచ్చారు. మీరు ఇంత అందంగా పోలీస్ స్టేషన్‌కు రావడం ఇదే మొదటిసారి. కాబట్టి నాకు చాలా వింతగా వుంది" కోమలి దగ్గరకు వస్తూ అన్నాడు శరభయ్య

"ఇవ్వాళ నా పుట్టినరోజు శరభయ్యా! ఇవ్వాళ ఉదయాన్నే ఆ

సంగతి గుర్తుకొచ్చింది. సెలవుపెట్టే అవకాశంలేదు అందుకని యిలా కాసేపు అందరికీ కనిపించి సర్దా తీర్చుకుని డ్యూటీలో చేరిపోదామని వచ్చాను. కానీ జీపు దిగగానే ముందుగా నువ్వు కనిపించటం నాకు చాలా ఆనందంగా వుంది. ఎందుకంటే నీలోని మంచితనం నిజమైన స్నేహానికి ఆశ్రమం, ఆశ్రయం వంటిది."

చిరునవ్వు చిందిస్తూ అంది కోమలి.

"మీరు ఆశ్రమం అన్న పదం ఉపయోగించారు గనుక మీకో కొటేషన్ చెబుతాను" శరభయ్య వెంటనే హుషారుగా అందుకున్నాడు.

"కాలే ఇనుముమీద నీటిచుక్క పడితే క్షణంలో మాయమైపోతుంది. అదే తామరాకుమీద పడితే ముత్యంలా తళతళ లాడుతుంది అదే నీటిబిందువు సముద్రంలోని ముత్యపు చిప్పలో పడితే నిజంగా ముత్యమవుతుంది. అలాగే ఆశ్రయించిన వాటిని బట్టి అధమ, మధ్యమ, ఉత్తమ ఫలితాలు లభిస్తాయి"

"సింప్లీ సూపర్బ్... శరభయ్యా నీ కొటేషన్" ఆహ్లాదభరితమైన స్వరంతో అంది కోమలి.

"కానీ! మేడమ్...మీ స్నేహం నా స్నేహాన్ని ఆశ్రయించింది. నా స్నేహంలోని ఆశయం గొప్పది కాకపోతే."

శరభయ్య కళ్ళల్లో ఒక అంతుపట్టని భావం యేదో ఒకేఒక్క క్షణం కనిపించి మాయమయింది. అతడి గుండెల్లో ఎక్కడో ఒక మూలన ఒక విషాదం తలెత్తి వెంటనే సుషుప్తిలోకి జారుకుంది.

"నీ ఆశయానికి ఏ లోటూ లేదు శరభయ్యా!" అతడి చేతికి స్వీట్ అందిస్తూ అంది కోమలి.

"కానీ అవసరాలు ఎదురైతే ఆశయాలు అబద్ధాలౌతాయి... మేడమ్!"

చటుక్కున అన్నాడు శరభయ్య. కోమలి చివాలున తలెత్తి అతడి వైపు చూసింది.

"ఓహో! శరభయ్యా! నాకు కావలసిన కొటేషన్స్ తప్ప అన్నీ చెప్పేస్తున్నావు"



"అయితే మీకేం కొటేషన్ కావాలో చెప్పండి మేడం!"

"నేను అందంగా వున్నానన్నావు. అందంమీద కొటేషన్ చెప్పు. నేను స్త్రీని ఈరోజు నా పుట్టినరోజు గనుక స్త్రీ గురించి కొటేషన్ చెప్పు!"

"అయితే అందం గురించి ఒక కొటేషను చెబుతాను అందుకోండి మేడమ్...ప్రపంచంలో అందాన్ని గురించి ఏ కవీ చెప్పలేనంత గొప్పగా చెప్పగలవి కళ్ళు...స్త్రీ కళ్ళు!"

"అంటే నా కళ్ళే అన్నమాట...ఫెంటాస్టిక్, ఇక స్త్రీ గురించి ఒక కొటేషన్ చెప్పు అది వినేసి మేడమ్ దగ్గరకు వెళ్దాం"

"భగవంతుడు తరువాత మనం ఋణపడేది స్త్రీలకే. ఒకటి జన్మనిచ్చినందుకు, రెండవది జీవితాన్ని సుఖమయం చేస్తున్నందుకు"

"హాట్సాఫ్...శరభయ్యా. ఇదిగో మరో స్వీట్ అందుకో యిక పద మేడమ్ దగ్గరకు పోదాం"

అంటూనే కోమలి నాగకుమారి ఛాంబర్‌లోనికి అడుగుపెట్టి పూర్తిగా ఆందోళనతో నిండిపోయి వున్న నాగకుమారి ముఖంచూసి కంగారుపడుతూ కొయ్యబారిపోయి నిలబడిపోయింది. మళ్ళీ ఏదో జరగరాని సంఘటన జరిగిందని ఆమె ముఖం చూడగానే కోమలికి అర్థమయింది.

"ఏమయింది మేడమ్?"

ఆత్రంగా అడిగింది కోమలి. నాగకుమారి తల ఎత్తి ఆమెవైపు చూసి ఒకే ఒక్క క్షణంలో తన ముఖాన్ని ప్రసన్నంగా మార్చుకుంది.

"ఇవ్వాళ...నీ బర్త్‌డే...యామ్...ఐ...కరెక్టు...మెనీ...మెనీ హేపీ రిటన్స్ ఆఫ్ ది డే" చప్పట్లుకొడుతూ అంది నాగకుమారి

అప్పటికే ఛాంబర్‌లో సిద్ధంగావున్న దామోదర్, శరభయ్య యితర ఉద్యోగులు కూడా కోమలికి శుభాకాంక్షలు అందజేశారు.

"మేడమ్ ఏం జరిగిందో చెబుతారా!" కోమలి వాళ్ళ శుభాకాంక్షలను పట్టించుకోకుండా అడిగింది.

"పుట్టినరోజు నాడు కూడా విషాద వార్తలెందుకు. కాసేపు హాయిగా వుండు" అంది నాగకుమారి.

"నో...నో...మేడమ్...పోలీస్ అధికారులకు పుట్టినరోజులూ, పెళ్ళిరోజులూ అంటూ వుండవు. అన్నీ డ్యూటీరోజులే అని మీరేగా చెప్పారు. అదీగాక నేను కేవలం ఇలా కాసేపు మీ అందరికి కనిపించి ఆ మరోక్షణంలో డ్యూటీలో చేరిపోదామని వచ్చాను.

ఇవ్వాళ నా పుట్టినరోజే కానీ నాకు సెలవు అవసరంలేదు. చెప్పండి ఏం జరిగిందో, నేనేం చేయాలో"

అటెన్షన్‌లో నిలబడి చకచకా చెప్పేసింది కోమలి.

"ఇవ్వాళ మరో యిద్దరు అమ్మాయిలు రక్తం కక్కుకుని చనిపోయారు. అందుకు కారణం ఆ విషపూరితమయిన మత్తుపదార్థమే"

విషాదం నిండిన స్వరంతో చెప్పింది నాగకుమారి "నా అంచనా తప్పుకాకపోతే ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. కానీ ఇంతవరకూ అందరూ అదేదో జబ్బు అనుకుంటున్నారు. ఈ మరణాల వెనుక వున్న ప్రమాదకరమయిన రహస్యం ఎవరికీ తెలియదు. అది బయటపెడితే చాలామంది తల్లిదండ్రుల గుండెలు పగిలిపోతాయి. స్త్రీజాతి మీద బగబట్టిన ఆ నరరూప రాక్షసుడ్ని మనం పట్టి బంధించాలి. వాడు మనకు తెలియకుండా మరెన్ని విధాలుగా స్త్రీలమీద, గర్ల్ స్టూడెంట్స్ మీద పగ తీర్చుకుంటున్నాడో తల్చుకుంటే భయమేస్తోంది.

"అయితే ఇప్పుడు మన ప్రోగ్రామ్ యేమిటి మేడమ్" ఆవేశం నిండిన స్వరంతో అడిగింది కోమలి.

"మరో గంటలో సిద్ధేంద్రయోగి ప్రత్యేకమయిన విమానంలో వస్తున్నాడు. అక్కడనుంచే మన కార్యక్రమం మొదలవుతుంది. మనం యిప్పుడు వెంటనే అక్కడికే బయలుదేరుతున్నాం" నాగకుమారి చెప్పింది.

"అయితే నేను వెంటనే యూనిఫాం వేసుకుని రెడీ అవుతాను" అంటూ కోమలి ముందుకు అడుగువేసింది.



"కోమలీ ఒక్క నిముషం!" నాగకుమారి పిలిచింది "నా దగ్గరకు రా!"

కోమలి ఆమె దగ్గరకు నడిచింది.

నాగకుమారి కోమలివైపు కొన్ని క్షణాలు విప్పారిన నేత్రాలతో చూస్తుండిపోయింది.

ఆ తరువాత డ్రాయర్ లాగి ఒక చిన్న పెట్టె బయటకుతీసి దాని మూత తెరిచింది. అందులో ధగధగ మెరుస్తున్న పగడపు ఉంగరం వుంది. ఆమె దాన్ని అందుకుని కోమలి చేతిని దగ్గరకు లాక్కుని ఆమె వేలికి తొడగింది.

"ఇది నీ పుట్టినరోజుకు నేనిస్తున్న కానుక. ఈ సందర్భంగా శుభాకాంక్షలు నీ చెవిలో చెబుతాను"

అని ఆమె అనగానే కోమలి కిందకు వంగి తన చెవిని ఆమె నోటికి దగ్గరగా జరిపింది.

"నిజానికి ఉంగరం మామూలు ఉంగరం కాదు. ఇందులో చిన్న వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ వుంది. ఇవ్వాళ సిద్ధేంద్రయోగి మీద మనం జరపబోతున్న దాడి సక్సెస్ అవుతుందోలేదో నేను చెప్పలేను. అందుకని నువ్వు వీలున్నంత త్వరలో ఆయన ఆశ్రమంలో ప్రవేశించాలి. అది చాలా సాహసంతో కూడుకున్నపని. ఆ పని నువ్వు తప్ప మరెవరూ చేయలేరు. ఈ ఉంగరం నీకు రేపు ఇద్దామనుకున్నాను. కానీ ఎవరికీ అనుమానం రాకుండా నీ పుట్టినరోజు రావటం సందర్భానికి సరిగ్గా సరిపోయింది. ఈ క్షణంనుంచే నీ ప్రయత్నాన్ని ప్రారంభించు. విష్ ఆల్ ది బెస్టు...అండ్ సక్సెస్!"

చకచకా చెప్పింది నాగకుమారి. ఆ తరువాత ఉంగరంవైపు చూసుకుని మురిసిపోతున్నట్టు నటించింది కోమలి. తరువాత ఆమె డ్రస్సు మార్చుకోవడానికి బయటకు వెళ్ళిపోయింది.

ఆ సమయంలో దామోదర్ కళ్ళు అత్యంత ప్రమాదకరంగా మెరవడాన్ని అక్కడ ఎవరూ గమనించలేదు.

సరిగ్గా అప్పుడే నాగకుమారి రిస్టు వాచ్‌వైపు చూసుకుని పళ్ళు

పటపట కొరుకుతూ లేచి నిలబడింది 'సిద్ధేంద్రయోగి కాచుకో! నీ పా
కాలనాగుని నిన్ను కాటేయడానికి వస్తున్నాను' అని స్వగతంలో అ
కుంటూ బయటకు నడిచింది నాగకుమారి. అందరూ ఆమెను అనుస
రారు.

* * * *

వందమంది తత్వవేత్తలు వంద సంవత్సరాలలో నిర్మించిన దా
ఒక గాడిద ఒక్క గంటలో తన్నివేయగలదు"

పెద్ద స్వరంతో చెప్పాడు శరభయ్య. ఫక్కున నవ్వింది కోమ
వాళ్ళు కూర్చున్న జీపు విమానాశ్రయంవైపు రివ్వున దూసుకుపోతోం
వాళ్ళముందు మరో జీపు ఉంది. అందులో దామోదర్ ఇతర కానిస్టేబుల్
వున్నారు.

కోమలి, శరభయ్య కూర్చున్న జీపును యస్ పి నాగకుమ
స్వయంగా డ్రైవ్ చేస్తోంది.

"ఇంతకీ ఎవరి గురించి నీ కొటేషన్?" అడిగింది నాగకుమా

"ఇంకెవరి గురించి... ఆ సిద్ధేంద్రయోగి గురించే మేడమ్. పూ
కాలంలో యోగులు, బాబాలు ఎలా వుండేవాళ్ళో మనకు తెలియదుగా
ఈ కాలంలో మాత్రం మన చుట్టూ వున్న యోగులు ప్రజలను మూ
విశ్వాసాల్లో ముంచెత్తుతూ, వారి అమాయకత్వాన్ని చక్కగా సొమ్ము చేసు
కుంటున్నారు. ఈ సిద్ధేంద్రయోగి ప్రస్తుతం చెలామణిలో వున్న మోస
కారి బాబాలందరికీ నాయకుడిలా కనిపిస్తున్నాడు."

శరభయ్య సిద్ధేంద్రయోగిమీద తన మనసులో వున్న అసహ
న్నంతటినీ ప్రదర్శిస్తూ అన్నాడు.

"ఆ తప్పు బాబాలది కాదు... ప్రజలది కాదు అధికార పీఠాలమీద
కూర్చునివున్న స్వార్థపూరితులయిన రాజకీయనాయకులది తప్పు. వాళ
బాబాలను అడ్డం పెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నారు బాబాలు రా
కీయనాయకుల అండతో భూలోకదేవతలుగా చెలామణీ అయిపోతున్నార
నిజం చెప్పాలంటే దేవుడిమీద ఈ బాబాలకీగానీ, రాజకీయనాయకులకీగా
నిజమయిన భక్తిశ్రద్ధలు లేవు. ఉండవు. వాళ్ళు కేవలం ప్రజల హృ



యాల్లో ఉండే భక్తిభావాన్ని, దైవభీతిని ఆయుధాలుగా వుపయోగించు
కుంటూ ప్రజలను తాము అదే క్రూరమయిన జూదంలో పావులుగా ఉప
యోగించుకుంటున్నారు.

ఈ వాస్తవాన్ని ఎందరు ఎన్ని రకాలుగా చెప్పినా ప్రజలు
నమ్మరు దానికి కారణం వాళ్ళ నిరక్షరాస్యత. ఇహ అక్షరాస్యులు వాళ్ళ
చుట్టూ ఉండే అనేకానేక సమస్యలతో సతమతమైపోతూ ప్రతిక్షణం
మానసికంగా బలహీన పడిపోతుంటారు. ఎవరో ఒకరు వచ్చి తమ బాధలు
తీరిస్తే బావుండని నిరీక్షిస్తుంటారు. ఇదిగో ఈ బలహీనతనే యోగులు,
బాబాలు చక్కగా ఉపయోగించుకుని ఏవేవో కల్పిస్తూ ప్రజలను తమ
చుట్టూ తిప్పుకుంటూ వుంటారు.

ఈ ప్రాసెస్‌లో ఎప్పుడో, ఎవరికో కాకతాళీయంగా మేలు జరుగు
తుంది. అది కేవలం యాదృచ్ఛికమే అయి వుంటుంది. కానీ ఆ మేలు
ఆ బాబానో, ఆ యోగినో ఆశ్రయించటం వల్లనే జరిగిందని ప్రజలు
భావిస్తారు బాబాలు కూడా దానికి బాగా ప్రచారం కల్పించి తమ ఆశ్ర
మాల ముందు ప్రజలను క్యూలో నిలబెడతారు.

అయితే ఈ సిద్ధేంద్రయోగి కేవలం ప్రజలను దోచుకోవటంతోనే
ఆగిపోవటంలేదు. ఎందుకో, ఏ కారణం చేతనో అతడు స్త్రీ జాతిమీద
పగబట్టాడు. భయంకరమయిన ద్వేషాన్ని పెంచుకున్నాడు. అతడు
ఎన్నెన్నో విధాలుగా స్త్రీలను సర్వనాశనం చేయాలని చూస్తున్నాడు. ఈ
వినాశన కాండకు అతడు అనుసరిస్తున్న విధానాలు కొన్ని మాత్రమే
నాకు తెలుసు. వాటికి కూడా నా దగ్గర సరైన ఆధారాలు లేవు. అవి కాక
అతడు మరెన్ని విధానాలను అనుసరిస్తున్నాడో, వాటిల్లో ఇంకెతటి
నిర్దయ, క్రూరత్వం దాగుందో తల్చుకుంటే నా శరీరం జలదరిస్తోంది.
ప్రముఖ రాజకీయనాయకులు, మంత్రులు ఎందరెందరో అతడి శిష్య
బృందంలో వుంటడంవల్ల అతణ్నిగానీ అతడి ఆశ్రమాన్నిగానీ సోదా
చేసే అధికారం, అవకాశం మనకు లభించటంలేదు.

కేవలం ఒక్క బలమయిన ఆధారం, ఒక్క శక్తివంతమయిన
సాక్ష్యం సంపాదించగలిగితే చాలు ఈ సిద్ధేంద్రయోగి నిర్మించిన మాయా

అధ్యాత్మిక ప్రపంచాన్ని సమూలంగా పెకిలించి వేస్తాను నేను" ఆవేశంతో అంది నాగకుమారి.

"ప్రజల మేలుకోసం నిత్యం ప్రార్థనలు చేస్తున్నట్లు నటిస్తుంటాడు ఆ సిద్ధేంద్రయోగి. కానీ అతడు చేసేవన్నీ దొంగ ప్రార్థనలన్న సంగతి ఒక్కరూ తెలుసుకోవటంలేదు" ఆవేశంతో పిడికిళ్ళు బిగిస్తూ అంది కోమలి.

వాళ్ళిద్దరి ఆవేశాలతో జీపు ఒక్కసారిగా వేడెక్కిపోయినట్లు అనిపించింది వెంటనే శరభయ్య కల్పించుకున్నాడు

"మేడమ్! ప్రార్థన అంటే వెంటనే ప్రార్థన మీద ఒక కొటేషన్ గుర్తుకొచ్చింది. అదేమిటంటే "ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న" ఎలా వుంది మేడమ్ కొటేషన్?"

"బావుంది! అదిసరే నువ్వు కొటేషన్లు తెగ చెబుతుంటావు. ఇంటికి వెళ్ళి తెల్లవార్లూ పుస్తకాలే చదువుతుంటావా ఏమిటి?"

కోమలి ఆవేశంలో మూడ్‌లోంచి కాస్త ఆహ్లాదంగా మారుతూ అడిగింది.

"మీరు పుస్తకాలనగానే పుస్తకాలమీద మంచి కొటేషన్ గుర్తుకొచ్చింది. పుస్తకాలు ఓడలవలె మనలను అనేక కొత్త ప్రాంతాలకు తీసుకుని వెళ్తాయి పుస్తకాలు చదవటం కూడా విదేశీ సంచారం వంటిదే. దూర తీరాలు చేర్చేందుకు పుస్తకాన్ని మించిన నావలేదు" చెప్పాడు శరభయ్య.

"నువ్వు గొప్ప విజ్ఞానివోయ్"

మెచ్చుకుంటూ అంది నాగకుమారి.

"జ్ఞానం నీ కిరీటం... అవగాహన నీ అధికార చిహ్నమయిన దండం. అవి నీలో వున్నంత వరకూ నీవు మరే గొప్ప నిధులూ కలిగి వుండనవసరం లేదు. విజ్ఞానులు తమ జ్ఞానాన్ని చేతిగడియారం వలె ధరిస్తారు. ప్రదర్శనకు కాదు. స్వంత ఉపయోగానికి" శరభయ్య విజృంభించాడు.

"శరభయ్యా! నిజం చెప్పు...నీకివన్నీ యింత అర్థంటుగా ఎలా



నాలుక మీద కొస్తాయి?" కోమలి ప్రశంసాపూర్వకంగా చూస్తూ అడిగింది.

"మీరు నిజం అనేమాట ఒత్తిపలికారు గనుక నేను నిజం గురించి ఓ మంచి కొటేషన్ చెబుతాను వినండి. నిజం ప్రయాణం ప్రారంభించేలోపల అబద్ధం ప్రపంచ సంచారం చేసి వస్తుంది" చెప్పాడు శరభయ్య.

కోమలి యింకా ఏదో అడగబోయింది అంతలో ఎయిర్ పోర్టు దగ్గర కొచ్చింది. వాళ్ళ జీపు చాలా దూరం వుండగానే ఎయిర్ పోర్టు ముందు పెద్ద ఎత్తున కోలాహలం వినిపించింది. అందరి దృష్టి అటు మళ్ళింది.

ఆశ్చర్యం ఎయిర్ పోర్టు ముందు ఇసుక వేస్తే రాలనంతమంది జనం వున్నారు. వాళ్ళల్లో కాషాయం రంగు దుస్తులు ధరించిన కొందరు అందరికంటే ముందున్నారు. వాళ్ళందరూ సిద్ధేంద్రయోగి శిష్యులు. మిగతా జనం ఆయన భక్తులు.

జీపు అక్కడనుండి ముందుకు కదలటానికి దారి లేదు నిస్సహాయంగా అక్కడే రోడ్డు పక్కన ఆపేసింది నాగకుమారి.

"ఒక దేశభక్తుడు, ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, దేశం కోసం అద్భుతమైన పరిశోధనలు చేసిన ఒక సైంటిస్టు, ఒక డాక్టర్ వస్తున్నాడంటే పట్టుమని పదిమంది జనం కూడా రారు. కానీ అదే దొంగ యోగి వస్తుంటే...ఇసుక వేస్తే రాలనంత జనం...ఇదే...ఇదే...ఈ దేశపు దౌర్భాగ్యం..."

ఆవేదనతో జీపు దిగింది నాగకుమారి.

తర్వాత వాళ్ళందరూ జనాన్ని తోసుకుంటూ ఎయిర్ పోర్ట్ లాంజ్ లోనికి వెళ్ళారు విమానం రావటానికి ఇంకా పది నిమిషాల టైముంది. అయినా కస్టమ్స్ చీఫ్ అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్నాడు. అతడు నాగకుమారి కోసమే ఎదురు చూస్తున్నట్లు లాంజ్ లో ఒక మూలన ఒంట

రిగా నిలుచుని ఉన్నాడు. నాగకుమారి వెంటనే అతడి దగ్గరకు నడిచింది.

"సిద్ధేంద్రయోగి అంటే జనానికి ఎంత భక్తి ఉందో చూశారా! మరికాసేపట్లో అతడ్ని రిసీవ్ చేసుకోవటానికి రాజకీయ నాయకులు, మంత్రులతోపాటు పుర ప్రముఖులు ఎందరో వస్తున్నారు. బహుశా ఢిల్లీ వెళ్ళి వుండకపోతే స్వయంగా ముఖ్యమంత్రి కూడా వచ్చి ఉండేవాడే. అంతటి పవర్‌ఫుల్ సిద్ధేంద్రయోగితో మనకెందుకు గొడవ పైగా అతడు వస్తున్న విమానంలో బైబిల్, ఖురాన్, భగవద్గీతతోపాటు ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలు తప్ప మరేమీ లేవట. నేను ఎంక్వైరీ చేశాను. అంతకు ముందు అతడు చేసిన అనేకానేక యాత్రల్లోనూ విమానంలో పుస్తకాలు తప్ప మరేమీ లేవు. అందుకని మీ ప్రయత్నాన్ని విరమించుకుని వెనక్కి వెళ్ళిపోండి."

చీఫ్ నాగకుమారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు.

"నో...నో...సర్...మీరు అలా అనిచెప్పి నన్ను నిరుత్సాహ పరచవద్దు. వాడు...వాడు...రక్తపిశాచి...ఏదో ఒక మాయచేసి వాడు తను తెస్తున్న అత్యంత ప్రమాదకరమైన మత్తు పదార్థాలను యిక్కడి నుండి బయటకు పంపుతాడు వాణ్ని...వాణ్ని...వదిలిపెట్టటం అంటే పసిపిల్లలమీద కాలనాగును ఉసిగొల్పటం వంటిదవుతుంది. దయచేసి నన్నాపకండి. మీమీద ఏవిధమైన రిమార్క్ రానివ్వను" ఆమె ఆవేశాన్ని అదుపు చేసుకుంటూ నెమ్మదైన స్వరంతో అంది.

"నేను భయపడుతున్నది నామీద యేదో రిమార్కు వస్తుందని కాదు. నేను ఎలాగో రిటైర్‌మెంట్‌కు దగ్గరలో వున్నాను. కానీ మీకు చాలా భవిష్యత్ వుంది. అదీగాక మీవంటి సిన్సియర్ ఆఫీసర్స్ మీ డిపార్టుమెంట్‌లోనే బహు అరుదుగా వుంటారు. మీలాంటివాళ్ళు నాలుగు కాలాలపాటు వర్ధిల్లాలి. సెర్చ్ వారెంట్ లేకుండా మనం ప్రొసీడ్ అయితే ఆ సిద్ధేంద్రయోగి మీమీద పగబడతాడు. అతడు రాజకీయంగా చాలా పలుకుబడి వున్నవాడు. మిమ్మల్ని సస్పెండు చేయిస్తాడు. మచ్చలేని మీమీద మాయని మచ్చ ఏర్పరుస్తాడు"



చీఫ్ మళ్ళీ నచ్చజెప్పబోయాడు కానీ నాగకుమారి వినలేదు.

"ఫర్వాలేదు సర్. కానీ ఆ ముష్కరుణ్ని మాత్రం వదిలి పెట్ట కూడదు. వాడికి భయపడి నా పోరాటాన్ని విరమించుకుంటే నా అంతరాత్మ నన్ను ఎన్నటికీ క్షమించదు సర్...మీకెందుకు మీరు మౌనంగా చూస్తుండండి. నాటకమంతా నేను ఆడిస్తాను" అంది ఆమె.

జనం మధ్యలో నిలబడి నాగకుమారిని జాగ్రత్తగా గమనిస్తున్న ఒక యువకుడు నెమ్మదిగా ముందుకు కదిలాడు.

అతడి పెదవులమీద క్రూరత్వంతో కూడుకున్న చిరునవ్వు లాస్యం చేస్తోంది.

నాగకుమారి కస్టమ్స్ చీఫ్ మాట్లాడుకుంటున్న దృశ్యం చూస్తున్న కొద్దీ అతడి శరీరంలో రక్తానికి బదులు విషం ప్రవహించసాగింది.

ఏదో అర్థమైనవాడిలా అతను పూర్తిగా జనం ముందుకు వచ్చాడు. తర్వాత అతడు వేసుకున్న కాషాయ రంగు పేంటు జేబులోనికి చేయి పోనిచ్చాడు. జేబులో అతడికి కావలసిన వస్తువు చల్లగా తగిలింది. అతడు తృప్తిగా నిట్టూర్చాడు.

సరిగ్గా అదే సమయంలో మరోచోట నిలబడివున్న కోమలికూడా తన పేంటు జేబులోనికి చేయి దూర్చి తృప్తిగా ఊపిరి పీల్చుకుంది. అవసరమైతే ఆమెను అక్కడ ఓ ట్రిక్ చేయమని నాగకుమారి ముందుగానే చెప్పి ఆమెను సిద్ధం చేసింది.

అంతే ఆ మరుక్షణం...

"సిద్ధేంద్రయోగి జిందాబాద్!"

అనే నినాదాలు మిన్నుముట్టాయి.

కాషాయం రంగు పేంటు, షర్టు వేసుకున్న యువకుడు చుట్టూ కలయ జూశాడు. ఆ మరుక్షణం ఆ చూపులనే ఆదేశంగా భావిస్తూ కాషాయం రంగు ధరించి వున్న యితర వ్యక్తులందరూ బాగా ముందుకొచ్చి నిల్చున్నారు.

అ యువకుడు మరోసారి నాగకుమారివైపు, చీఫ్‌వైపు చూసి నిశ్శబ్దంగా వికటంగా నవ్వుకున్నాడు.

ఆ యువకుడి పేరు జీవేందర్.

కోర్టు హాల్లో రాజకుమారి ఇందుమతీ దేవిని షూట్ చేసిన హంతకుడు అతడే

అంతలో సిద్ధేంద్రయోగి విమానం లేండ్ అయిన శబ్దం వినిపించింది. జనమంతా కళ్ళు విప్పార్చుకుని విమానం ఆగిన దిశగా చూశారు.

విమానం తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి ఆ మరుక్షణం సిద్ధేంద్ర యోగి కనిపించాడు.

ఆరడుగుల ఎత్తు గంభీర విగ్రహం. విశాలమయిన నుదురు. దాని మీద పెద్ద విభూది బొట్టు గుబురుగా పెరిగిన నల్లటి గెడ్డం. తెల్లటి శరీరవర్ణం దానిమీద కాషాయ రంగు జుబ్బా కాళ్ళవరకు జీరాడుతోంది. ఒక చేతిలో రుద్రాక్షమాల, మరో చేతిలో భగవద్గీత. అదే సిద్ధేంద్రయోగి రూపం.

అతడు విమానం గుమ్మంలోనే నిలబడి ముందుగా అందరినీ చెయ్యెత్తి ఆశీర్వదించాడు. అప్పటివరకూ మంత్రముగ్ధుల్లా అతడి సమ్మోహనకరమయిన రూపాన్ని చూస్తున్న ప్రజలు, అతడి శిష్యులు "సిద్ధేంద్ర యోగి జిందాబాద్...భగవాన్ సిద్ధేంద్రయోగి జిందాబాద్" అంటూ లాంజ్ దద్దరిల్లిపోయేలా నినాదాలు చేయసాగారు.

సిద్ధేంద్రయోగి రూపం నిజంగానే చాలా సమ్మోహనకరంగా వుంటుంది. అతడి ఆధ్యాత్మిక వ్యాపారానికి అతడి అందమయిన శరీరమే పెద్ద పెట్టుబడి. అందానికి ఆకర్షింపబడటం మానవస్వభావం. అద్భుతమయిన అందం ఉంటే ఇక అతడికి తిరుగుండదు. సిద్ధేంద్ర యోగి అందంతోపాటు మత గ్రంథాలనూ, తత్వశాస్త్రాలనూ చాలా బాగా చదువుకున్నాడు. సంస్కృత శ్లోకాలు మొదలు సుమతీ, వేమన శతకాల వరకు అతడి నాలుక చివర వుంటాయి. అతడి రూపంతోపాటు అతడి స్వరం సంగీత బద్ధంగా మధుర గంభీరంగా వుంటుంది

మధురమయిన కంఠంతో అతడు భగవద్గీతలోని శ్లోకాలు గానం చేస్తుంటే అతడు అందరికీ భగవాన్ స్వరూపుడిలాగే కనిపిస్తాడు దీనికి తోడు అతడు యోగిగా మారకముందే రహస్యంగా మేజిక్ విద్యలన్నీ



అభ్యసించాడు ఇప్పుడు అతడు చేస్తున్న మేజిక్ ట్రిక్కులన్నీ అతడి మహిమలుగా చెలామణి అవుతున్నాయి ఒక ట్రిక్కు మేజిషియన్ చేస్తే మేజిక్ అని మాత్రమే భావించే ప్రజలు, అదే ట్రిక్కు ఒక బాబానో, ఒక యోగో, ఒక సన్యాసో చేస్తే దాన్ని మహిమగా నమ్ముతారు. అది ప్రజల బలహీనత మరో విధంగా అతడి గెటప్ మహత్తు

సిద్ధేంద్రయోగివంటి నయనానందకరమయిన విగ్రహం వున్న వాళ్ళు తల్చుకుంటే ఎక్కడైనా, ఎప్పుడైనా భగవంతుడిగా అవతరించవచ్చు ప్రజలను మూఢులనుచేసి పాద పూజలు చేయించుకోవచ్చు. ఒక రకంగా ఈ భక్తిరూ సినిమారంగం వంటిదే వెండితెరమీద ఆరడుగుల అందమైన హీరోలు ఆరాధ్య పురుషులు అయినట్టే భక్తిరంగంలోకూడా ఆరడుగుల అందమైన సన్యాసులు, యోగులు, భూలోక దేవతలుగా చెలామణి అవుతున్నారు. ఇది కేవలం కలియుగంలో దుర్మార్గత, మాయ, కపట నాటకం, జూదం

నయనానందకరమైన సిద్ధేంద్రయోగి రూపం వెనుక ఒక భయంకరమైన రక్తపిశాచి, నిర్దయుడు, క్రూరుడూ అయిన మరో రాక్షసుడు దాగి వున్నాడని ఎప్పుడు తెలుసుకుంటారో ప్రజలు.

ఆలోచిస్తూ.. ఆలోచిస్తూ ఒక పెద్ద నిట్టూర్పు విడిచింది ఎస్ పి. నాగకుమారి.

లాంజ్‌లో మళ్ళీ పెద్ద ఎత్తున కలకలం చెలరేగింది. నాగకుమారి ఆలోచనల్లోంచి తేరుకుంటూ చూసింది. అప్పటికే సిద్ధేంద్రయోగి లాంజ్ దగ్గరకొచ్చాడు. అతడి వెనుక పదిమంది శిష్యులు భుజాలమీద పెద్ద పెద్ద పుస్తకాలు మోసుకుంటూ వస్తున్నారు వాళ్ళందరూ నెమ్మదయిన స్వరాన అతడి మహిమలు గానం చేస్తున్నారు.

సిద్ధేంద్ర యోగి అతడి శిష్యులు లాంజ్‌లోకి అడుగుపెట్టబోతుండగా లాగి విడిచిన బాణంలా అతడి దగ్గరకు పరుగెత్తింది నాగకుమారి.

"సార్ సార్! ఎవరో మిమ్మల్ని బాంబుపెట్టి చంపుతామంటూ మాకు ఫోన్ చేశారు. మీ రక్షణ కోసం మీ దగ్గర వస్తువులను సెర్చ్

చేయనివ్వండి లేకపోతే ఏ వస్తువులోంచైనా ఏ క్షణంలోనైనా బాంబు పేలవచ్చు."

అంటూ నాగకుమారి ఆయన్ను సమీపించింది. ఆమె వెనుకే కోపలి, దామోదర్, శరభయ్య, ఇతర కానిస్టేబుల్స్ వాళ్ళను చుట్టు ముట్టారు.

నాగకుమారి ప్లే చేయదల్చుకున్న ట్రిక్కు అప్పుడు అర్థం చేసుకుని ముసిముసిగా తనలో తనే నవ్వుకున్నాడు కస్టమ్స్ చీఫ్. ఆయన అలాగే అదే మూలన నిలబడి ఆందోళన పడుతున్నట్లు నటించ సాగాడు.

నాగకుమారి నోటివెంట బాంబు అన్నపదం వినపడగానే లాంజ్‌లో కిక్కిరిసిపోయి వున్న ప్రజలు ప్రాణభయంతో వెనక్కు జరిగి పలాయనం చిత్తగించబోయారు.

"ఆగండి...ఆగండి...భక్తులారా... ఆగండి" సిద్ధేంద్రయోగి గంభీరమైన స్వరం లాంజ్‌లో ప్రతిధ్వనించింది.

అతడు కేవలం ఒక్క క్షణం నాగకుమారివైపు చూశాడు. తర్వాత తన శిష్యులమీదకు దృష్టిని మరల్చాడు. అతడి దృష్టి జీవేందర్ మీద ఒకే ఒక్క క్షణం కేంద్రీకృతమైంది

సిద్ధేంద్రయోగి కళ్ళలోంచి ఒక మెసేజ్ జీవేందర్ కళ్ళలోకి ప్రసరించింది అంతే ఆ మరుక్షణం అతడు ముందుకు దూసుకొచ్చి "జరగండి...జరగండి" అంటూ నాగకుమారి బృందాన్ని చేతులతో వెనక్కు తోసివేయసాగాడు.

సిద్ధేంద్రయోగి ముందుకు అడుగులువేస్తూ ఒకచోట ఆగిపోయాడు.

"నేను సర్వసంగ పరిత్యాగిని సర్వమత సమానత్వాన్ని కోరుతూ లోక కళ్యాణానికి...ప్రజాశ్రేయస్సుకు నా జీవితాన్ని అంకితం చేసినవాణ్ని. నాకు విరోధులు ఎవరుంటారు?"

అంటూ అతడు అర్ధనిమీళిత నేత్రాలతో ప్రజలవైపు చూశాడు.



ఆ మరుక్షణం ప్రజలు బాంబు సంగతి మర్చిపోయి అతడిమీద పూలవాన కురిపించసాగారు. అతడు నాటకీయంగా రెండు చేతులూ పైకెత్తాడు.

"ఓ నా ప్రియమైన ప్రజలారా... భక్తులారా! నేను విదేశాల్లో కూడా మీ క్షేమం గురించే ప్రార్థించాను. ఇప్పుడు కూడా మీ శుభం గురించే ప్రార్థిస్తున్నాను. సర్వేజనా సుఖినోభవంతు... శ్రీకృష్ణ భగవాన్, అల్లా, ఏసుక్రీస్తు మిమ్మల్ని చల్లగా కాపాడుగాక శుభం భూయాత్."

గంభీరస్వరంతో చెబుతున్నాడతడు. అది ప్రార్థనలా లేదు హిప్నాటిక్ ప్రదర్శనలా వుంది. కానీ అది ప్రజలదృష్టిలో ప్రార్థనే. అంతలో కొందరు రాజకీయనాయకులు, మంత్రులు ముందుకొచ్చి సిద్ధేంద్రయోగి కాళ్ళకు మొక్కి అతడి పాదాలమీద పూలు గుమ్మరించారు.

అంతా చూస్తుంటే నాగకుమారికి పిచ్చిపట్టేలా వుంది. ఆమె అసహనంగా ముందుకు దూసుకువచ్చింది

"డేంజర్... డేంజర్...బాంబు... బాంబు దయచేసి మమ్మల్ని సెర్చ్ చేయనివ్వండి."

ఆమె లాంజ్ దద్దరిల్లిపోయేలా అరిచింది. ఆమె దృష్టి సిద్ధేంద్రయోగి శిష్యులమీద వున్న పుస్తకాలమీద పడింది. ఆమె ముందుకొచ్చి ఒక పుస్తకాన్ని అందుకోబోయింది.

"ఆగు... అవి పవిత్ర గ్రంథాలు. వాటిని సన్యాసులు, యోగులు సర్వసంగ పరిత్యాగులు తప్ప మరెవరూ ముట్టుకోకూడదు. అయినా ఎందుకమ్మాయీ అలా భయపడుతున్నావు బాంబు భయం నాకు లేదని చెప్పానుకదా! ముందు ఈ పుస్తకాలు చిన్న యోగులకు పంచనీ."

అని అతడు అంటూ వుండగానే అతడి శిష్యులు నాగకుమారి బృందాన్ని మరోసారి వెనక్కు తోసివేశారు. వెంటనే అతడు తన శిష్యుల భుజాలమీదవున్న పుస్తకాలన్నింటినీ తన ముందున్న ప్రజల్లో కాషాయవస్త్రాలు ధరించివున్న వాళ్ళందరికీ పంచిపెట్టాడు అతడు శరవేగంతో ఆ పని చేశాడు. ఆ సమయంలో సిద్ధేంద్రయోగి ముఖంలో అంతులేని ఆందోళన. పట్టుబడి పోతానేమోనన్న భయాన్ని గమనించింది నాగకుమారి.

అంతే ఆమె ఒక్క మళ్ళిపోయి ముందుకు దూసుకొచ్చింది.

ముందు ఆమె "బాంబు... బాంబు" అని అరిచింది. తర్వాత "వీడు యోగి కాదు...దొంగ, మోసగాడు, రక్తపిశాచి...ఆ పుస్తకాల్లో దాచి భయంకరమైన మత్తు పదార్థాన్ని స్మగుల్ చేస్తున్నాడు. పట్టుకోండి, పట్టుకోండి."

పిచ్చిపట్టినట్లు అరుస్తూ ముందుకు రాసాగింది నాగకుమారి. ఆమె మరికొద్ది అడుగులముందుకు వస్తే సిద్ధేంద్రయోగి పంచిన పుస్తకాన్ని కనీసం ఒకదాన్ని లాక్కుని వుండేది. కానీ సరిగ్గా అదే సమయంలో సిద్ధేంద్రయోగి కళ్ళు జీవేందర్ కళ్ళతో కలుసుకున్నాయి.

అంతే ఆ మరుక్షణం చెవులు చిల్లులుపడేలా పెద్ద విస్ఫోటనం సంభవించింది. లాంజ్ లో ఒక మూల నుండి ఎవరిదో హృదయవిదారకరమైన ఆర్తనాదం వినిపించింది. లాంజ్ మొత్తం పొగతో నిండిపోయింది. అక్కడ వున్నవారంతా ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బయటకు పరుగు తీశారు.

* * * *

నెమ్మది నెమ్మదిగా చీకటి సామ్రాజ్యం విస్తరించింది. స్ట్రీట్ లైట్స్ పూర్తిగా వెలగలేదు.

ఉస్మానియా హాస్పటల్ వెనుక భాగాన వున్న చిన్న గార్డెన్లో చెట్టు నానుకుని ఒంటరిగా నిలుచుని వుంది నిశాంత.

ఇందుమతీదేవి అదే హాస్పటల్‌లో ఇంటెన్సివ్ కేర్‌లో వుంది. అదృష్టవశాత్తూ బుల్లెట్ పక్కటెముకల మీదుగా దూసుకెళ్ళటంతో ఆమె స్పృహతప్పింది తప్ప మరణించలేదు. అయితే ఆమె కోలుకోవటానికి కనీసం ౬ నెలరోజులకు పైగా పట్టవచ్చు.

నిశాంత, ప్రశాంత కోర్టునుండి నేరుగా అక్కడికే వచ్చారు. అయితే ఆమె రాజకుమారి ఇందుమతీదేవి కావటంతో డాక్టర్లు ఎవరినీ లోనికి అనుమతించడం లేదు. ఆమె దగ్గరి బంధువులను మాత్రం ఒకళ్ళిద్దరిని లోనికి పంపారు. ఆమెకు ఏ విధమైన ప్రాణ భయం లేదని



ఆమెను డిస్టర్బ్ చేయవద్దని డాక్టర్లు హెచ్చరికలు జారీచేశారు. అయినా కనీసం ఒక్కసారి చూడకుండా వెళ్ళకూడదని నిశ్చయించుకున్నారు నిశాంత, ప్రశాంత.

డాక్టర్లను పదే పదే రిక్వెస్ట్ చేయగా పొద్దు గ్రుంకిన తర్వాత పర్మిషన్ ఇస్తానన్నారు. అది మరోసారి కనుక్కుందామనే ప్రశాంత హాస్పిటల్ లోనికి వెళ్ళింది.

ఇందుమతీదేవిని చంపటానికి ప్రయత్నించింది ఎవరు? వాళ్ళకు ఆమె హత్య వల్ల ప్రయోజనం ఏమిటో? అని ఆలోచించుకుంటూ ఆకాశంలోకి చూస్తూ నించుని వుంది నిశాంత. ఇందుమతీ దేవికి ప్రాణ భయం లేదని డాక్టర్లు గట్టిగా చెప్పారు గనుక ఆమె హృదయం ప్రశాంతంగా వుంది.

ఆమె అలాగే ఆలోచనల్లో కూరుకుని పోయి వుంది. చీకట్లు మరింతగా విస్తరించాయి. అంతలో ఏదో పరిమళం గుప్పుమని ఆమెను ఆవరించుకుంది.

ఆ పరిమళం ఉన్న కొద్దీ తన దగ్గరకు జరిగి వస్తున్నట్టు అనిపించింది. సరిగ్గా అప్పుడే ఎవరిదో అడుగుల సవ్వడి మెల్లగా వినిపించింది. ఆమె ఆశ్చర్యపోతూ వెనుదిరిగి చూడబోయింది. కానీ అప్పటికే ఆలస్యం జరిగిపోయింది.

తెల్లటి లాల్చీ పైజామా వేసుకున్న ఒక యువకుడు ఆమెకు అతి సమీపంగా వచ్చాడు. ఆ పరిమళం అతడి దుస్తుల్లోంచి వస్తోంది.

ఆమె తేరుకునేలోగానే అతడు ఆమె భుజాలు పట్టుకుని తనవైపు తిప్పుకుని ఆమెను తన బిగికౌగిలిలో బంధించాడు. ఆమె ఆ దిగ్భ్రాంతిలోంచి స్పృహలోకి వచ్చేలోగానే అతడు ఆమెను బలంగా ఒడిసి పట్టుకుని ఆమె ముఖాన్ని వెనక్కి వంచాడు.

"నేను జన్మ జన్మలనుంచి...నీ కోసమే అన్వేషిస్తున్నాను...ఐ లవ్...యు...నిశాంతా...ఐ...లవ్...యూ..."

అంటూ ఆమె పెదవులను అందుకున్నాడు. గాఢ పరిష్వంగనంలో,

ప్రగాఢమైన చుంబనం, సరిగ్గా ఆ సమయంలోనే అక్కడకొచ్చిన ప్రశాంత ఆ దృశ్యం చూసి నిశ్చేష్టురాలై నిలబడిపోయింది.

* * * *

విమానాశ్రయం లాంజ్ మొత్తం పొగతో నిండిపోయింది. లాంజ్‌లో వున్న వాళ్ళందరూ అప్పటికే బయటకు పరుగుతీశారు.

ఎస్.పి నాగకుమారి, కోమలి, శరభయ్య, దామోదర్ అందరూ అక్కడే లాంజ్‌లో ఉన్నారు. అలాగే సిద్ధేంద్రయోగి కూడా అదే పొగ మధ్య రెండు కళ్ళూ మూసుకుని ధ్యానాన్ని నటిస్తూ నిలుచుని వున్నాడు.

"ఇలాంటి విపత్కర సమయంలో సైతం ఎంత నటన?" సిద్ధేంద్రయోగిని పొగ మధ్యనుంచి లీలగా చూస్తూ పళ్ళు పటపట కొరికింది నాగకుమారి.

సిద్ధేంద్రయోగి పంచిన పుస్తకాలు అందుకున్న సన్యాసులు అప్పటికే అక్కడనుంచి ఉడాయించారని ఆమెకు తెలుసు. మాదకద్రవ్యాలకు సంబంధించిన రహస్యం ఏదో ఆ పుస్తకాల్లోనే వుందని కూడా ఆమెకు తెలుసు. సిద్ధేంద్రయోగి ఎంత తెలివిగా తన ఎత్తుకు పైఎత్తు వేశాడో చూసి ఆమె దిగ్భ్రాంతికి లోనైంది.

అంతలో కోమలి ఆమెకు అతి దగ్గరగా జరిగింది. నిజానికి అవసరమైతే ఒక చిన్న స్మోక్ బాంబును మాత్రం ప్రయోగించమని కోమలికి చెప్పింది నాగకుమారి. కోమలి స్మోక్ బాంబ్ ప్రయోగించకముందే జీవేందర్ టైమ్ బాంబు పేల్చాడు. అది పేల్చింది సిద్ధేంద్రయోగి మనుషులే అని వాళ్ళకు తెలుసు. కానీ దానికి మూలకారకుడు జీవేందర్ అనిమాత్రం వాళ్ళకు తెలియదు.

"మేడమ్! నా జేబులో స్మోక్ బాంబు అలాగే వుంది. నేను దీన్ని పేల్చకముందే వాళ్ళు టైమ్ బాంబు పేల్చారు. వాళ్ళ నెట్ వర్క్ మన కన్నా చాలా ఫాస్ట్‌గా వుంది."

"కోమలీ! ఆ సంగతి నాకు తెలుసు. ఈ పొరపాటు నా వల్లనే జరిగింది. నేను సిద్ధేంద్రయోగిని తక్కువ అంచనా వేశాను. ఓ.కె జరిగిం



దేదో జరిగిపోయింది. కానీ ఈ దుర్మార్గుడు అనవసరంగా టైమ్ బాంబు పేల్చి లాంజ్‌ను ధ్వంసం చేశాడు. అది ఒక మూలన పేలబట్టి సరిపోయింది లేకుంటే ఎందరు ప్రాణాలు పోగొట్టుకునేవారో."

నాగకుమారి ఇంకా ఏదో చెప్పబోయింది. కానీ సరిగ్గా అప్పుడే లాంజ్‌లో ఒక మూలనుంచి పెద్దగా కలకలం వినిపించింది. అటు వెంటనే "మేడమ్...మేడమ్...ఘోరం జరిగిపోయింది." అంటూ శరభయ్య స్వరం వినిపించింది.

చుట్టూ ఆవరించి వున్న పొగను చేతులతో చిన్నాభిన్నం చేస్తూ నాగకుమారి, కోమలి ఇద్దరూ శరభయ్య స్వరం వినిపించిన మూలకు పరుగెత్తుకొచ్చారు.

ఆ మూలన కనిపించిన దృశ్యం నాగకుమారిని కొయ్యబారిపోయేలా చేసింది.

కస్టమ్స్ చీఫ్ ఆ మూలన రక్తపు మడుగులో పడివున్నాడు. ఆయన ప్రాణం ఎప్పుడో పోయిందని ఆయన్ను చూడగానే అర్థమైంది నాగకుమారికి. టైమ్ బాంబు ఆయనకు అతి సమీపంలో పేలింది. ఒక సహృదయుణ్ని, సమున్నత సంస్కారవంతుణ్ని అన్యాయంగా హత్య చేయించాడు సిద్ధేంద్రయోగి. నాగకుమారి హృదయం ఆవేదనతో, ఆగ్రహంతో రగిలిపోసాగింది.

అంతలో ఎయిర్ ఫోర్స్ వాళ్ళ అంబులెన్స్, డాక్టరు వచ్చారు. నిముషాలమీద కస్టమ్స్ చీఫ్ శరీరాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఉస్మానియా హస్పటల్‌కు తరలించారు.

ఇంత జరుగుతున్నా సిద్ధేంద్రయోగి కళ్ళు మూసుకుని రుద్రాక్షమాల జపిస్తూ అలాగే నిలబడి వున్నాడు. అతడి కళ్ళలోంచి ధారాపాతంగా కన్నీళ్ళు స్రవిస్తున్నాయి. నాగకుమారి ఆవేశంతో నడుచుకుంటూ వచ్చి సిద్ధేంద్రయోగి ముందు నిలుచుంది.

ఒక్క నిమిషం ఆగి వుంటే ఆమె ఏం చేసి వుండేదో కానీ సరిగ్గా అప్పుడే లాంజ్ బయట ఒక జీపు, కారు ఆగిన శబ్దం వినిపించింది. జీపు

లోంచి పోలీస్ కమిషనర్, కారులోంచి హోమ్ మినిష్టర్ కిందకు
దిగారు.

"ఇదంతా పోలీసులే చేశారు. పోలీస్... జులుం నశించాలి. దీ
కంతకూ కారణం ఆ రాక్షసి ఎస్ పి నాగకుమారి. ఇదంతా ఆ పి
కారణంగానే జరిగింది. నాగకుమారి డౌన్...డౌన్" జనంలో ఎవరికీ క
పించకుండా నిలబడి బిగ్గరగా గొంతుమార్చి అరిచాడు జీవేందర్ మ
విధంగా ఆలోచించడం తెలియని జనం హోమ్ మినిష్టర్‌ను, కమిషనర్‌
చూసి మరింత ఆవేశంగా జీవేందర్ స్వరంతో తమ స్వరాలను జత క
పారు.

ఒక భయంకరమైన అబద్ధం నిజంకన్నా దివ్యంగా ప్రకాశిస్తోన్న
క్షణం అది.

ఒక వంచన గొప్పగా ఆదరింపబడుతున్న నిముషం అది న్యాయా
నికి కళ్ళకు గంతలుకట్టి, ధర్మానికి కాళ్ళు నరికివేసి, చట్టానికి నాలు
తెగకోసి అధర్మం ఒక్కటే ఆనంద తాండవం చేస్తున్న నిముష
అది.

ఆ అధర్మం, ఆ వంచన, ఆ మోసం ఆ సమయంలో సిద్ధేం
యోగి రూపంలో నిలుచుని వుంది. ఆ వంచనా బీభత్సాన్ని జీవేంద
చాలా బాగా రక్తి కట్టించగలిగాడు. జనం చేస్తున్న నినాదాలు వింట
హోమ్ మినిష్టర్, కమిషనర్ ఇద్దరూ లాంజ్‌లోనికి నడిచారు. ధ్యానం
నిలబడి వుండికూడా ధారాపాతంగా కన్నీళ్ళు కారుస్తున్న సిద్ధేంద్రయో
చూడగానే వాళ్ళిద్దరిలోనూ భక్తి వుప్పెనలా పొంగింది ఇద్దరూ సిద్ధేం
యోగి పాదాలకు మొక్కారు.

అప్పుడు కళ్ళుతెరిచి చూశాడు సిద్ధేంద్రయోగి. అతడి దృ
ముందు హోమ్ మినిష్టర్ మీద, తరువాత కమిషనర్ మీద పడింది. ఆ
వాత అతడు తలతిప్పి ఎస్.పి నాగకుమారి వైపు చూశాడు.

అదే సమయంలో నాగకుమారి ముందుకు వచ్చి కమిషనర్‌
హోమ్ మినిష్టర్‌కు నమస్కరించి అటెన్షన్‌లో నిలుచుంది.

"ఏమిటిదంతా...?"



ఆమెవైపు చూస్తూ ఆగ్రహంతో అడిగాడు హోమ్ మినిస్టర్.
కమీషనర్ కూడా తన కళ్ళతో అదే ప్రశ్న వేశాడు.

"సర్! ఈ సిద్ధేంద్రయోగి ఒక నయవంచకుడు, మోసగాడు, దుష్టుడు, క్రూరుడు. అన్యాయంగా తన మనుషులచేత టైమ్‌బాంబు పేల్పించి దేవుళులాంటి కస్టమ్స్ చీఫ్‌గారిని బలి తీసుకున్నాడు" ఆవేదనతో అంది నాగకుమారి

"వాట్ నాన్సెన్స్ యు-ఆర్-టాకింగ్! దేవుడులాంటి సిద్ధేంద్ర యోగి గారి గురించి మీరు నిన్న ఫోన్‌లో నాతో వాదించినప్పుడే నేను మీకు వార్నింగ్ ఇచ్చాను అయినా మీరు ఇక్కడికెందుకు వచ్చారు?" కమిషనర్ మండిపడ్డాడు.

"సర్! ప్రాణంపోయే సమయంలో కూడా నాకు అబద్ధం చెప్పే అలవాటు లేదు కనుక నిజమే చెబుతున్నాను. ఈ సిద్ధేంద్రయోగి తనతో పాటుగా అత్యంత ప్రమాదకరమైన మత్తు పదార్థాలను తీసుకుని వస్తున్నాడని నాకు సమాచారం అందింది ఈ వంచకుణ్ని మామూలుగా సెర్చ్ చేయడం చాలా కష్టం అందుకని ఎవరో బాంబు పెట్టారని భయపెట్టి నేను సెర్చ్ చేయదల్చుకున్నాను నేను కేవలం ఒక నిజాన్ని బహిర్గతం చేయడం కోసం బాంబు భయాన్ని సృష్టిస్తే ఈ క్రూరుడు నిజంగానే బాంబు పేల్చి ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాడు. వీడు... వీడు..."

"స్టాప్! స్టాప్ అండ్ హోల్డ్ యువర్ టంగ్!" కమిషనర్ అరిచాడు.

"ప్రభుత్వం చట్టాన్ని రక్షించమని ఉన్నతమైన పదవినిస్తే మీరు దాన్ని దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. భగవత్ స్వరూపులైన సిద్ధేంద్రయోగుల మీద నిరాధారమైన నింద వేయటమే మీరు చేసిన పెద్ద నేరమైతే, ఆయన్ను సెర్చ్ చేసి ఆయన్ను పరాభవించే ప్రయత్నం చేయడం మరీ పెద్దనేరం. మీలాంటివాళ్ళ వల్లనే పోలీస్ డిపార్ట్‌మెంట్ పరువు మొత్తం గంగలో కలిసిపోతోంది. బయట జనం చూడండి ఎలా నినాదాలు ఇస్తున్నారో మీకు వ్యతిరేకంగా, పోలీసులకు వ్యతిరేకంగా.

మీరు చేసిన ఈ తప్పుకు ఏ శిక్ష విధించాలో మీరే చెప్పండి" హోమ్ మినిస్టర్ అగ్గిరాముడై పోతూ అడిగాడు.

"సర్...!"

నాగకుమారి ఏదో చెప్పబోయింది. కానీ అంతలో సిద్ధేంద్రయోగి అందుకున్నాడు.

"వద్దు—వద్దు మంత్రిగారూ! నా కారణంగా మరో మనిషికి బాధ కలిగించకండి అది నేను సహించలేను. నా కారణంగా నా శత్రువుకైనా హాని జరిగితే నా ఆత్మ నన్ను క్షమించదు. ఆ పరమాత్మ నాకిచ్చిన పవిత్రమైన శక్తులన్నీ మాయమయిపోతాయి. ఇప్పటికే మానవజాతికి రానున్న కష్టాలను తల్చుకుని నేను కన్నీరు కారుస్తున్నాను. ఈమె హృదయంలో ఆ పరమాత్మ పరివర్తన అనే జ్యోతిని వెలిగించాలని నేను ప్రార్థిస్తున్నాను. అలాగే సమస్త జనులకు ఆ పరమాత్మ శుభాన్ని ప్రసాదించాలని ఇప్పుడే ఇక్కడే ప్రార్థిస్తాను"

అంటూ ఆయన రెండు చేతులూ పైకెత్తి ఏదో మంత్రాన్ని జపిస్తున్నట్టు పెదవులను నిశ్శబ్దంగా కదిల్చాడు.

అతడు ఎంత గొప్పగా నాటకం ఆడుతున్నాడో నాగకుమారికి తెలుసు. కానీ ఏమీచేయలేని నిస్సహాయత్వంలో మునిగిపోయి నిలువునా దగ్ధమైపోతూ నిలుచుందామె.

చూశావా యోగి ఎంత ఉన్నతుడో అన్నట్టు ఆమెవైపే చూస్తున్నారు హోమ్ మినిస్టర్, కమిషనర్.

అయినా యింకా ఆగ్రహం చల్లారని కమిషనరు నాగకుమారిని ఇంకా యేదో అనబోయాడు. అతడు ఏదో అంటే ఆమె తన గురించి ఇంకా ఎన్నెన్నో మాట్లాడుతుందని సిద్ధేంద్రయోగికి తెలుసు.

"అమ్మా! నేను సర్వసంగ పరిత్యాగిని. ఆ పరమాత్ముడి పలుకులను అన్ని మతాలవారికీ వినిపించి అందరికీ మోక్ష మార్గాన్ని చూపించడమే ఆశయంగా జీవిస్తున్నవాణ్ని. ఏ దుష్టశక్తో నాపట్ల నీ హృదయంలో చెడు భావాన్ని కలిగించింది. ఆ దుష్టశక్తిని నేను నా ప్రార్థనతో



శిక్షిస్తాను ఇక నువ్వు వెళ్ళి ప్రశాంతంగా భగవధ్యానంలో కూర్చో. మనసు నిర్మలమవుతుంది"

అంటూ చెయ్యెత్తి ఆశీస్సు అందజేశాడు అతడు. అతను తనను ఆశీర్వదించడానికి ఎత్తిన ఆ చెయ్యి ఒక భయంకరమయిన విషసర్పపు పడగలా కనిపించింది నాగకుమారికి.

"ఇక మీరు వెళ్ళండి ఇంకెప్పుడూ సిద్ధేంద్రయోగులవారి గురించి తప్పుగా ఆలోచించకండి" ఆజ్ఞాపించాడు కమిషనర్.

"ఇదే మీ మొదటి తప్పు కాబట్టి, యోగులవారు చెప్పారు కాబట్టి, పైగా మీరు ఒక స్త్రీ కనుక క్షమించేస్తున్నాను వెళ్ళండి వెంటనే ఈ బాంబు పేల్చింది ఎవరో కనుక్కొని నాకు రిపోర్టు యివ్వండి"

హోమ్ మినిస్టర్ తనూ కమిషనరుతో శృతి కలిపాడు.

తను ఆ సమయంలో యేం మాట్లాడినా బావుండదని నాగకుమారికి తెలుసు. అందుకే ఆమె మౌనంగా తలవంచుకుని మాయా ద్యూతంలో ఓడిపోయిన ధర్మ దేవతలా నడుచుకుంటూ లాంజ్ బయటకొచ్చింది.

ఆమెను చూడగానే "నాగకుమారి డౌన్...డౌన్" అంటూ ప్రజలు మళ్ళీ నినాదాలు చేయసాగారు. ఆమె అవేవీ లెక్కచేయకుండా ముందుకు అడుగులు వేయసాగింది.

అంతలో జనంలోంచి ఒక పలుకురాయి రివ్వున దూసుకొచ్చి నాగకుమారి నుదుట తాకింది. అంతే ఆ మరుక్షణం ఆ నుదురుమీద నుంచి ధారాపాతంగా రక్తం కారసాగింది. రాళ్ళు అంతటితో ఆగలేదు. ఇంకా ఇంకా వేగంగా ఆమె శరీరాన్ని గాయపరుస్తూనే వున్నాయి. లోపల లాంజ్‌లోంచి ఆ దృశ్యాన్ని చూసిన సిద్ధేంద్రయోగి గబగబా బయటకొచ్చి ప్రజలను శాంతింపచేశాడు. అతడి నటన దాంతో మరింత రక్తి కట్టింది. ప్రజలు అతడికి జేజేలు పలికారు.

నాగకుమారి ఒకే ఒక్కసారి తలెత్తి జనంవైపు చూసింది. ఆమె చూపుల్లో జాలి తప్ప కోపంలేదు ద్వేషం అంతకన్నా లేదు.

తరువాత ఆమె చకచకా నడుచుకుంటూ తన జీపు దగ్గరకు వెళ్ళి

పోయింది. కోమలి, దామోదర్, శరభయ్య, మిగతా కానిస్టేబుల్స్
అందరూ ఆమెను అనుసరించారు.

"పరాజయాలకు నిరాశ చెందక, భయపడక మళ్ళీ ప్రయత్నం
చేసే వ్యక్తుల వడిలో విజయం తనంత తానుగా వచ్చి వాలుతుంది"

జీపు ఎక్కి కూర్చున్న తరువాత గంభీర స్వరంతో అన్నాడు
శరభయ్య. కోమలి, నాగకుమారి తమతమ ఆలోచనలలో మునిగిపోయి
వుంది శరభయ్య కొటేషన్‌కు వెంటనే రెస్పాన్స్ ఇవ్వలేదు.

"నీ వ్యతిరేకులను చూసి భయపడకు. ఎదురు గాలిలోనే గాలిపటం
పైకి లేస్తుంది" మరింత గంభీర స్వరంతో మళ్ళీ కొటేషన్ చెప్పాడు
శరభయ్య. ఆ కొటేషన్ విని వెంటనే రెస్పాండ్ అయింది నాగకుమారి
ఆమె నుదుట గాయంనుంచి ఇంకా కొద్దికొద్దిగా రక్తం కారుతూనే వుంది.
ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తీసి ఆమె గాయానికి కట్టు కట్టబోయింది కోమలి

"వద్దు. అలా వుండనీ ఫర్వాలేదు" అంటూ శరభయ్యవేపు తల
తిప్పి చూసింది నాగకుమారి.

"స్నేహితుడిని దుఃఖసమయంలోనూ, భార్యను పేదరికంలోనూ,
గొప్పవ్యక్తిని అతడి వినయంలోనూ యోధుడిని యుద్ధసమయంలోను
పరీక్షించాలి అని ఒక కొటేషన్ మీకు ప్రత్యేకంగా వినిపిస్తున్నా
మేడమ్. ఎందుకంటే నా దృష్టిలో మీరు మహా యోధులు ఒక మహా
సంగ్రామం మీ ముందుకు రాబోతోంది. అది మిమ్మల్ని ఈ విధంగా
పరీక్షిస్తోంది" చెప్పాడు శరభయ్య.

"యుద్ధం ప్రారంభమయిందని తెలుసు. నేను పోరాడగలని నాకు
తెలుసు. గెలుపు, ఓటమిల గురించి కూడా నాకు చింతలేదు నేను కేవలం
ప్రజలను గురించి ఆలోచిస్తున్నాను" సాలోచనగా అంది నాగకుమారి.

"మూర్ఖుడు ఏడు నిముషాల్లో వేసే ప్రశ్నలకు సమాధానాలు
చెప్పడానికి వివేకవంతుడికి ఏడు సంవత్సరాలుకూడా చాలవు. అని ఒ
కొటేషన్ మీ ముందుంచుతున్నాను మేడం. ప్రజలు కూడా కొన్ని సం
ర్భాల్లో మూర్ఖంగా ప్రవర్తిస్తారు. కానీ కొన్ని నిజాలను వాళ్ళ కళ్ళముం
నిరూపించి, రుజువులు చూపించగలిగితే అదే ప్రజలు ఈ సిద్ధేంద్రయో



వంటి వారిని తరిమి - తరిమి కొడతారు. ఇప్పుడు మన కళ్ళముందు
అధర్మం అద్భుతంగా గెలిచింది. న్యాయం చిత్తుగా ఓడిపోయి తలవంచు
కుని బయటకు వచ్చేసింది. అందుకే 'న్యాయం గెలుస్తుందన్న మాట
నిజమే కానీ...గెలిచేదంతా న్యాయంకాదు' అని మరో కొటేషన్ మీకు
గుర్తుచేస్తున్నాను. అలాగే ఓర్పుతో కార్యాన్ని సాధించమంటున్నాను.
ఎందుకంటే 'ఓర్పులేని మనిషి చమురులేని దీపంతో సమానం' ఓర్పు
వెగటుగా వుంటుంది. కానీ ఫలితం మాత్రం అమృతం."

అంతవరకు చెప్పి ఒక్కక్షణం ఆగాడు శరభయ్య. నాగకుమారి
అతడివైపే చూస్తోంది. ఆమె చూపుల్లో ఏ భావం వుందో శరభయ్యకు
బోధపడలేదు. బహుశా తను అనవసరంగా సలహాలు ఇస్తున్నందుకు ఆమె
తనను ఏమీ అనలేక ఇబ్బంది పడుతుందేమో అనిపించింది.

"సలహా మార్కెట్లో మందు వంటిది అవసరాన్ని మించి ఉత్పత్తి
అవుతుంది" వెంటనే సలహామీద ఒక కొటేషన్ చెప్పాడు శరభయ్య.

"నో...నో శరభయ్యా అలా అనుకోకు నువ్వు అనవసరమైన
సలహాలు ఇస్తున్నావని నేను భావించలేదు. నిజం చెప్పాలంటే నువ్వు నా
ఆలోచన అనే రివాల్వర్‌ను నీ మాటల తూటాలతో నింపావు. అందుకు
నీకు థాంక్స్."

అంటూనే నాగకుమారి జీప్ స్టార్ట్ చేసింది. సిద్ధేంద్రయోగి భగ
వత్ స్వరూపుడిగా నటిస్తూ స్త్రీ జాతికి వ్యతిరేకంగా చేస్తున్న ఘోర
కృత్యాలను నిరూపించడానికి ఆమె మస్తిష్కంలో సరికొత్త వ్యూహాలు
రూపుదిద్దుకోసాగాయి.

* * * *

సమున్నతమయిన ఆమె వక్షోజాలు అతడి విశాలమైన ఛాతికి
బలంగా హత్తుకుపోయాయి. అతడు ఒక చేత్తో ఆమెను ఇంకా ఇంకా
బలంగా తనకేసి అదుముకుంటూ మరోచేత్తో ఆమె ముఖాన్ని ఒక అను
వైన భంగిమలో వంచి ఆమె అధరాలను సుదీర్ఘంగా చుంబిస్తున్నాడు.

అతడి స్పర్శలో అంతు తెలియని మత్తు అతడి దుస్తుల్లోంచి

వస్తున్న అద్భుతమయిన పరిమళంతో కలిసి ఆమెను రెండు నిముషాలు ఒక నులివెచ్చటి అనుభూతి సముద్రంలోకి పడదోశాయి ఆ వేడికి ఆమె వక్షోజాలు ఇంకా ఇంకా పొంగాయి. అతడు ఇంకా ఇంకా అదుము కున్నాడు. ఆమె జీవితంలో అదే తొలి కౌగిలింత, అదే తొలిముద్దు

రెండు నిముషాల తరువాత ఆమె హఠాత్తుగా స్పృహలోకొచ్చింది. ఒక అపరిచిత పురుషుడు తనను బిగియారా కౌగిలించుకుని బలంగా ముద్దు పెట్టుకుంటున్న వాస్తవం ఆమెకు అప్పటికి స్ఫురించింది.

అంతే ఆ మరుక్షణం ఆమె అతణ్ని తన శక్తినంతటినీ వినియో గించి దూరంగా తోసివేసింది.

అతడు చేసిన పని గుర్తుకు రాగానే ఆమె శరీరం విచిత్రంగా కంపించసాగింది.

"ఏయ్...ఎ...ఎవరు... నువ్వు?" నిశాంత ఆగ్రహంతో అడి గింది. ఆవేశంతో ఆమె గొంతు వణికింది. అప్పటివరకు దూరంగా ఉన్న ప్రశాంత వేగంగా నడుచుకుంటూ వచ్చి ఆమె పక్కన నిలబడింది.

"ఏయ్! ఎవరునువ్వు?!" మరింత ఆగ్రహంతో అడిగింది నిశాంత. ఆమెకు ఏం మాట్లాడాలో తోచడంలేదు.

"నేను నీ ప్రేమికుణ్ని, నీ ఆరాధకుణ్ని నీ దేహ స్పర్శతో, నీ అధర సమాగమంతో పునీతుడనయిన నీ ప్రియసఖుణ్ని" గంభీరంగా చెప్పాడు ఆ యువకుడు.

"యు షటప్...అండ్ స్టుపిడ్" అరిచింది నిశాంత.

"ప్రణయకావ్యంలో కేవలం నాలుగే పేజీలుంటాయి అవి రెండు నీ పెదవులు, రెండు నా పెదవులు. మనమిద్దరం ఇంతకుముందే ప్రణయ కావ్యాన్ని హాయిహాయిగా చదివాం. నీ అధరాలకోసం నా అధరాల ఎంతగా పరితపించిపోయాయో నీకు తెలుసా? పెదవులకు తెలిసిన ఒకే ఒక్క భాష ముద్దు. నీ పెదవులు నా కోసమే సృష్టించబడ్డాయి. నీ నడుము నా కోసమే అలా నాజూగ్గా చిక్కింది. ప్రియురాలి అందమైన శరీరం అనే సరస్సులో పెదవులనే పడవగా చేసుకుని విహరించటాన్ని మించిన అదృష్టం మగవాడికి మరేముంటుంది నా ప్రయాణం ఇప్పుడే



ప్రారంభమయింది. నీ అధరాలు ఎంత మధురంగా వున్నాయో నేను కవినైనందికూడా వర్ణించలేకపోతున్నాను. నేను జన్మ జన్మలనుంచీ నిన్ను ప్రేమిస్తున్నాను, ఆరాధిస్తున్నాను. అందుకే నిన్ను అలా ముద్దు పెట్టుకున్నాను."

"యూ...డెవిల్! ఒక కన్నెపిల్లను అనుమతిలేకుండా బలవంతంగా పబ్లిక్ ప్లేస్‌లో ముద్దు పెట్టుకోవడమే కాక సిగ్గు లేకుండా ప్రేమిస్తున్నానని స్టేట్‌మెంట్ ఇస్తున్నావా? నువ్వెవరో నాకు తెలియదు, నేను ఎన్నడూ నీ ముఖం కూడా చూసి ఎరుగను. నిన్ను...నిన్ను."

"అలా ఆగ్రహించకు ప్రియా నేనెవరో నీకు తెలియకపోయినా, నువ్వెవరో నాకు బాగా తెలుసు. నీ అందాలు తెలుసు, నీ అందమయిన మనసు తెలుసు. నువ్వు నీ పక్కన నిలుచున్న అమ్మాయిని పెళ్ళి చేసుకున్నావని కూడా నాకు తెలుసు. ఆ పెళ్ళి వెనుక ఏముందో నాకు తెలుసు. అయినా నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నేనెవరో నెమ్మది నెమ్మదిగా నువ్వే తెలుసుకుంటావు. మళ్ళీ కలుద్దాం. ముద్దు పెట్టుకోవటానికి కాదు ప్రణయ కావ్యాన్ని చదవటానికి. అప్పటి వరకు సెలవు. ఇంతకీ నా పేరు ఏమిటో నీకు తెలియదు కదా... జయకాంత్. నిశాంతను జయించే జయకాంత్. వస్తా."

అంటూ పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ అక్కడనుంచి వెళ్ళిపోయాడు జయకాంత్. నిశాంత, ప్రశాంత ఇద్దరూ అలాగే నిర్ఘాంతపోయి నిలుచుండిపోయారు.

* * * *

తెల్లవారు ఝాము మూడుగంటలు కావస్తోంది. నాగకుమారి తన శరీరానికయిన గాయాలను లెక్కచేయకుండా అలాగే హాస్పటల్‌కి వెళ్ళి కస్టమ్స్ చీఫ్ మృతదేహమ్మీద పుష్పగుచ్ఛాన్నుంచి వేదనా భారంతో అర్ధరాత్రి దాటిం తర్వాత ఇంటికొచ్చి నిద్రపోయింది.

అలసిన శరీరం నిద్రలోకి జారుకుంది. కానీ ఆమె మనసు, మస్తిష్కం పూర్తిగా మేల్కొనే వున్నాయి అదొక విచిత్రమయిన పరిస్థితి.

ఆమె మెలకువకూ, నిద్రకూ మధ్య వేగాడుతోంది. అంతలో ఎవరిదో అడుగుల సవ్వడి వినిపించింది.

"లేవవే అడదెయ్యం లేవవే" ఎవరో తనని అసభ్యంగా తిడుతూ తట్టి లేపుతున్నారు నాగకుమారి హఠాత్తుగా కళ్ళు తెరిచి చూసి ఆశ్చర్యపోయింది. ఆమె బెడ్‌రూం మొత్తం భయంకరమయిన ఎర్రరంగు కాంతితో నిండిపోయివుంది. ఎక్కడిదా ఎర్రరంగు కాంతి? ఆమె తలతిప్పి చుట్టూ చూసింది నల్లటి దుస్తులు వేసుకుని తలమీదుగా ఎర్రటి ముసుగులు కప్పుకున్న కొందరు మనుషులు ఆమె మంచం చుట్టూ నిలుచుని వున్నారు వాళ్ళందరి చేతుల్లోనూ ఎర్రటి కాంతి తనమీదకు ఫోకస్ చేస్తున్నారు వాళ్ళు.

అంతలో ఆమె తల దగ్గర ఇద్దరు ముసుగు మనుషులు కొద్దిగా పక్కకు జరిగారు ఆ అలికిడికి నాగకుమారి అలాగే మంచమ్మీద పడుకునే తలెత్తి పైకి చూసింది. ఆమె తల వెనుక సిద్ధేంద్రయోగి నిలుచుని వికటంగా నవ్వుతున్నాడు.

"లేవవే ఆడ దయ్యం...నువ్వేం చేయగలవే నన్ను. నీలాంటి అడ దయ్యాలందరినీ సర్వనాశనం చేయడం కోసమే నేను అవతరించాను. అదే నా ఆశయం. విమానాశ్రయంలో నేను తల్చుకుంటే నీమీద రాళ్ళకు బదులు బుల్లెట్ల వర్షం కురిసేది. ఇప్పటికైనా బుద్ధితెచ్చుకుని జాగ్రత్తగా మసలుకో. మళ్ళీ జన్మలో నా గురించిగానీ, నా పనులను గురించిగానీ ఆలోచించకు. నా మాట కాదని నా దారికి అడ్డువచ్చే ప్రయత్నం చేశావంటే ఆ నిముషమే నీ జీవితానికి ఆఖరి నిముషం ఖబర్దార్"

నాగకుమారికి తన చుట్టూ జరుగుతున్నది కలో, నిజమో అర్థం కాలేదు. ఆమె అలాగే చూస్తుండగానే చటుక్కున ఎర్రలైట్లన్నీ ఆరిపోయి గదిలో గాఢాంధకారం విస్తరించింది.

ఆమె బెడ్‌రూమ్ బయట లీలగా ఎవరిదో అడుగుల సవ్వడి.

నాగకుమారి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. మంచం మీదనుంచి ఒక్క ఉదుటున లేచి బెడ్‌రూమ్ బయటకు పరుగెత్తుకొచ్చింది. అడుగుల సవ్వడి ఆమె ఇంటి గేటువైపు వినిపించి ఆమె లాగి విడిచిన బాణంలా ఇంట్లోంచి గేటు దగ్గరకు పరుగెత్తుకొచ్చింది. సరిగ్గా అప్పుడే రెండు నల్లటి అంబాసిడర్ కార్లు చీకట్లోంచి దూసుకుంటూ ముందుకెళ్ళిపోయాయి.



నాగకుమారి తలతిప్పి చుట్టూ దేనికోసమో చూసింది. ఆమె గేటు దగ్గర వుండే కాపలా జవానులు ఇద్దరూ స్పృహ తప్పిపోయి నేలమీద పడిపోయి వున్నారు

"ఒరేయ్ సిద్ధేంద్రయోగీ! యూ...బాస్టర్డ్. నన్ను భయపెట్టాలని చూస్తావురా! నేను నీ అంతు చూస్తానురా..."

నాగకుమారి అక్కడే చీకట్లోనే నిలబడి పిచ్చిదానిలా అరిచింది.

* * * *

సిద్ధేంద్రయోగి ఆశ్రమం...!

నిజానికి దానిపేరు ఆశ్రమమే అయినా అదొక పెద్ద పేలస్

అయిదెకరాల సువిశాలమైన స్థలంలో ఆలయం ఆకారంలో నిర్మితమయి ఉందా పేలస్.

ఒక సర్వసంగ పరిత్యాగికి ఇంత ఖరీదైన ఆశ్రమం ఎందుకు? ప్రజల్లో ఒక్కరు కూడా ఆలోచించరు పొరపాటున ఎవరైనా ఆ మోస్తరు ప్రశ్న వేస్తే దేవుళ్ళకు ఖరీదైన గుళ్ళు, గోపురాలు లేవా? అలాగే సిద్ధేంద్రయోగి కూడా భగవంతుడి అవతారంవంటి వాడే కనుక అతడికి ఈ పేలస్ అవసరమే అంటారు భక్తులు. మరి కొందరు అది సిద్ధేంద్రయోగి ఏదో వ్యాపారం చేసి అక్రమంగా గడించిన లాభాలతో ఈ భవనం నిర్మించుకోలేదు. ఆయన భక్తులందరూ లక్షాధికారులు, కోటీశ్వరులు. అందరూ విరాళాలు వేసుకుని రెండు కోట్ల ఖర్చుతో ఆ భవనాన్ని నిర్మించి ఇచ్చారు. అని అంటారే తప్ప అతడి గురించి మరో విధమైన ఆలోచన బుర్రలోకి రానివ్వరు

ఆ భవనం "ముక్తిమార్గం" అని పెద్ద బోర్డు పెట్టి వుంది. తన దగ్గరకు వచ్చిన వారందరికీ ముక్తి లభిస్తుందని భ్రమింపజేయటంలో సిద్ధేంద్రయోగి ఏనాడో విజయాన్ని సాధించాడు.

అప్పటికు సమయం తెల్లవారుఝాము మూడుగంటలు కావొస్తుంది
ఆ ఆశ్రమం గోడపక్కనే గుబురుగా పెరిగి ఉన్న వేపచెట్టుమీద కూర్చు
రహస్యంగా అంతా గమనిస్తుంది కోమలి. ఆరోజు రాత్రి పదకొం
గంటలనుండి ఆమె అక్కడే వుంది అక్కడ చెప్పుకోదగ్గ మార్పు ఏ
ఆమెకు కనిపించలేదు. అర్థరాత్రి దాటిన తర్వాత రెండు నల్లటి అం
సిడర్ కార్లు బయటకు వెళ్ళాయి. అయితే ఆ కార్లు ఆశ్రమం వెను
భాగంనుండి రావడంవల్ల అందులో ఎవరు ఎక్కారు? ఆ సమయం
వాళ్ళు ఎక్కడకు వెళుతున్నారో తెలుసుకోలేకపోయింది కోమలి అ
టికి పది నిముషాల క్రితం ఆ నల్లటి అంబాసిడర్ కార్లు మళ్ళీ ఆశ్రమ
వెనుక భాగానికి వెళ్ళిపోయాయి. కోమలి అలాగే ఓపిగ్గా కూర్చు
వుంది.

అయిదు నిముషాలు గడిచిన తర్వాత ఆశ్రమం ముందు భాగం
ఏదో అలికిడి వినిపించింది. కోమలి కళ్ళు చిట్లించుకుని చూడసాగింది.

ఆశ్రమం తలుపులు నిశ్శబ్దంగా తెరుచుకున్నాయి. అందులో
ముందుగా కాషాయం రంగు దుస్తులు ధరించి ఉన్న ఒక వ్యక్తి బయట
వచ్చాడు.

అతడు జీవేందర్...!

అతణ్ని ఎయిర్‌పోర్టులో చూసింది కోమలి. అయితే అతడి పే
వివరాలేవీ ఆమెకు తెలియవు.

జీవేందర్ బయటకు రాగానే అతణ్ని అనుసరిస్తూ సిద్ధేంద్రయో
శిష్యులందరూ ఒకరొకరే వరుసగా బయటకు రాసాగారు. వాళ్ళందరి చే
ల్లోనూ ఆరోజు సాయంత్రం సిద్ధేంద్రయోగి పంచిన పెద్ద పెద్ద పుస్త
వున్నాయి. ఆ సమయంలోనూ వాళ్ళు ఏదో భక్తిగీతాన్ని ఆలాపిస్తున్నా
అది చూసి విస్తుపోయింది కోమలి. అంటే ఎవరికీ ఎప్పుడూ ఎక్క
ఏ దశలో కూడా ఏ విధమైన అనుమానం రాకుండా సిద్ధేంద్రయోగి తీ
కున్న జాగ్రత్త అది.

కోమలి అలా చూస్తుండగానే జీవేందర్ ఆశ్రమం గోడ పక్కను
ముందుకు నడవసాగాడు. పుస్తకాలు పట్టుకున్న వాళ్ళందరూ అత



అనుసరించి వరుసగా ఆలయం వెనుక భాగానికి వెళ్ళిపోతున్నారు. బహుశా సిద్ధేంద్రయోగి అసలు స్థావరం ఆశ్రమం వెనుక భాగాన వుండి వుంటుందని ఆ పుస్తకాలన్నీ అక్కడికే చేరవేస్తున్నారనీ కోమలి ఊహించింది. అందులో ఒక్క పుస్తకం తన చేతికి దొరికితే ఎంత బావుంటుంది. ఆమె మనసు ఆరాటపడింది పుస్తకం కోసం ఆ సమయంలో ఆశ్రమం లోనికి ప్రవేశించాలనే ఆమె కోరిక ఆమె అలా చేయవద్దని కేవలం చెట్టుమీద కూర్చుని అంతా గమనించి రమ్మని నాగకుమారి ఆర్డర్. అందుకే ఆమె నిశ్శబ్దంగా జాగ్రత్తగా పరిశీలిస్తూ కూర్చుంది.

సిద్ధేంద్రయోగి శిష్యులందరూ ఆశ్రమం వెనుక భాగానికి చేరుకుంటున్నారు అయితే ఆఖరి శిష్యుడు గోడ పక్కనుండి మలుపు తిరుగుతుండగా హఠాత్తుగా మెరుపు వేగంతో ఒక చెయ్యి గోడ పక్కనే వున్న చీకట్లోంచి ముందుకొచ్చి కేవలం రెప్పపాటులో ఆఖరి శిష్యుడిని చీకట్లోకి లాగేసింది.

కోమలి అదిరిపడి చూసింది. సిద్ధేంద్రయోగి ఆశ్రమంలోకి ఆ సమయంలో ప్రవేశించటమే కాక అతడి శిష్యుడిని అతి లాఘవంగా వశపర్చుకున్న ఆ వ్యక్తి ఎవరు?

కోమలి కళ్ళు చిట్లించుకుని చూడసాగింది. ఆగంతకుడు తన పని అతి నిశ్శబ్దంగా చేయటంతో ఎవరికీ ఏ విధమయిన అనుమానం రాలేదు. మిగతా శిష్యులందరూ ఆశ్రమం వెనుక భాగానికి వెళ్ళిపోయారు. ఆగంతకుడు ఆ శిష్యుడి నోరు గట్టిగా నొక్కి పట్టుకున్నాడు. తర్వాత అతడి మెడను రెండు చేతులమధ్య ఇరికించుకుని బొంగరంలా గిరగిరా తిప్పాడు. శిష్యుడు నిశ్శబ్దంగా గోడపక్క చీకట్లో నేలమీద కూలిపోయాడు. ఆగంతకుడు ఆ తర్వాత ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయలేదు అతడు ఒక్క పరుగులో కోమలి ఎక్కి కూర్చునివున్న చెట్టు దగ్గరకు చేరుకోవడం, చెంగున గోడ దూకి ఆశ్రమం అవతల చీకట్లో కలిసిపోవటం కొద్దిక్షణాల్లో జరిగిపోయింది.

నివ్వెరపోయింది కోమలి.

సిద్ధేంద్రయోగికి తాముకాక మరెవరైనా శత్రువులున్నారా? ఆగంత

కుడు ఎవరు? సిద్ధేంద్రయోగిమీద పగ సాధించడం కోసం ఆ పుస్తకా తీసుకెళ్ళాడా? లేక అందులో వున్న అతి ఖరీదయిన మత్తుపదార్థం కో దొంగతనం చేశాడా?

అయితే ఆ వ్యక్తి సిద్ధేంద్రయోగి శిష్యుడిమీద దెబ్బతీసి అత మట్టుపెట్టిన తీరు చూస్తే అతడు సామాన్యుడిలా లేడు.

అయితే ఆగంతకుడు ఎవరు?

కోమలి ఒక్క క్షణంకూడా ఆలస్యం చేయకుండా చెట్టుదిగి ఆగం కుడు వెళ్ళిన దిశగా పరుగుతీసింది.

* * * *

అదొక విశాలమయిన హాలు.

ఇంద్రసభకన్నా దివ్యంగా అలంకరించి ఉందాహాలు జీవేంద అందరినీ ఆ హాలు లోనికి తీసుకుని వచ్చాడు. అందరూ వరుసగా ని బడి ఆ హాలుకు కుడిపక్కన ఉన్న వేదికవైపు భయంతోనూ, భక్తితోన చూడసాగారు

జీవేందర్ వేదికవైపుకు అయిదు అడుగులు వేసి నిలబడి "భగ వాన్! అందరినీ తీసుకువచ్చాను" అన్నాడు నెమ్మదైన స్వరంతో.

అంతే ఆ మరుక్షణం ఆ హాల్లో విచిత్రంగా ఉదారంగు వెలుతు వ్యాపించింది తర్వాత సాంబ్రాణి పొగ దట్టంగా కమ్ముకుంది. సిద్ధేంద్ర యోగి శిష్యులందరూ కళ్ళు చించుకుని వేదికవైపే చూడసాగారు.

వాళ్ళు అలా చూస్తుండగానే వేదికమీద ధగధగ మెరుస్తున్న బంగారు సింహాసనమ్మీద కూర్చుని సిద్ధేంద్రయోగి ప్రత్యక్షమయ్యాడు.

అప్పటివరకు మైమరచిపోయి ఆ దృశ్యాన్ని చూస్తున్న శిష్యు ఒక్కసారిగా జయజయధ్వానాలు చేశారు అతను ప్రదర్శించిన మహి మను చూసి వాళ్ళు తన్మయత్వంలో మునిగిపోయారు.

సిద్ధేంద్రయోగి తను భగవంతుడి అవతారాన్నని ప్రజలనేకాక తన శిష్యులనుకూడా నమ్మించడం కోసం ఆ హాలును పూర్తిగా ఎలక్ట్రా నిక్ ఆపరేషన్‌తో నిర్మించాడు. వేదికముందు ఒకానొకచోట జీవేందర్ నిలబడగానే అంతా ఆటోమేటిగ్గా జరిగిపోతుంది ముందుగా ఉదారంగు



వెలుతురు వస్తుంది. తర్వాత సాంబ్రాణి పొగ వస్తుంది. తర్వాత వేదిక వెనక ఉన్న గోడ నెమ్మదిగా జరిగి సిద్ధేంద్రయోగి కూర్చున్న బంగారు సింహాసనం ముందుకు వచ్చేస్తుంది. గోడ పక్కకు జరుగుతున్న దృశ్యం కనిపించకుండా చేయడం కోసమే ఆ హాల్లో ముందుగా దట్టంగా సాం బ్రాణి పొగ వస్తుంది. కానీ అక్కడ నిలబడి చూసేవాళ్ళకు ఆయన ఎక్కడనుంచో హఠాత్తుగా ప్రత్యక్షమైనట్లు భ్రమ కలుగుతుంది. అది అతడి మహిమకాదని కేవలం ఎలక్ట్రానిక్స్ మహిమ మాత్రమే అని జీవేం దర్‌కు తప్ప మిగతా శిష్యులెవరికీ తెలియదు. ఆ శిష్యులు సిద్ధేంద్రయోగి ఏం చేయమంటే అది చేస్తారు దాన్ని భగవంతుడి ఆజ్ఞగా భావిస్తారు.

అతను ప్రత్యక్షమయిన తర్వాత శిష్యులందరూ ఒకరొకరే ముం దుకువచ్చి అతడి పాదాలకు మొక్కి తమ చేతుల్లో వున్న పుస్తకాలను అతడు కూర్చునివున్న వేదికమీద సింహాసనం పక్కనే వరుసగా పేర్చి ఆ హాల్లోంచి బయటకు వెళ్ళిపోయారు జీవేందర్ ఒక్కడు మాత్రం మిగిలాడు.

అందరూ వెళ్ళిపోయిన తర్వాత సిద్ధేంద్రయోగి ఒక పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకుని దాన్ని తెరిచాడు. నాగకుమారి ఊహించినట్టు నిజాని కది పుస్తకం కాదు సరిగ్గా పుస్తకం ఆకారంలో ఉన్న ఒక బాక్స్. ఆ బాక్స్‌నిండా మెత్తటి, తెల్లటి పౌడర్ వుంది ఆ పౌడర్ కనిపించగానే అతని కళ్ళు హఠాత్తుగా పాము కళ్ళల్లా విషగ్రస్తంగా మెరిసిపో సాగాయి.

రెండు నిముషాలసేపు అతను నిజంగానే పాములాగా బుస కొట్టాడు. తర్వాత భయంకరంగా వికటాట్టహాసం చేశాడు.

"జీవేందర్! ఇది యింతకుముందు మనం ఉపయోగిస్తున్న మత్తు పదార్థంకన్నా వెయ్యిరెట్లు ప్రమాదకరమయినది ప్రత్యేకంగా ఆర్డర్ యిచ్చి చేయించాను. ఈ పౌడర్ ఒక్క మిల్లీగ్రామ్ శరీరంలోనికి వెళితే మనిషి మత్తుగా ఊగిపోతాడు. రెండు మిల్లీగ్రాములు యిస్తే పూర్తిగా మన వశమయిపోతాడు. ప్రతిరోజూ ఈ మత్తు లేకుండా జీవించలేడు. అయిదు

మిల్లీగ్రాములు యిస్తే మనిషి నిలువునా రక్తం కక్కుకుని చనిపోతాడు. ఇప్పుడు మనదగ్గర అయిదుకోట్ల మంది స్త్రీలను చంపడానికి సరిపడా మత్తు పదార్థం వుంది. విజృంభించు...పగ తీర్చుకోవాలి. సమస్త స్త్రీజాతి మీదా పగతీర్చుకోవాలి" అతను పళ్ళు పటపటా కొరుకుతూ అన్నాడు. ఆ నిముషంలో అతని ముఖంలో విలయతాండవం చేస్తున్న ద్వేషాగ్నిని చూసి జీవేందర్ కంపించిపోయాడు.

"అలాగే...అలాగే...బాస్...దానికోసమే రాత్రింబవళ్ళు నేను కృషి చేస్తున్నాను" కొద్దిగా కంపిస్తున్న స్వరంతో అన్నాడు జీవేందర్. ఒంటరిగా ఉన్నపుడు అతడు సిద్ధేంద్రయోగిని బాస్ అనే సంబోధిస్తాడు.

"జీవేందర్...ఏమిటా భయం?" మండిపడుతూ అడిగాడు సిద్ధేంద్రయోగి.

"భయమా...లేదు...లేదు...బాస్...అంతా సవ్యంగా జరిగిపోతోంది. అతి త్వరలో ఆ ఇద్దరు ఆడవాళ్ళను మన ముఠాలో చేర్చించే ప్రయత్నం కూడా చేస్తున్నాను"

"ఏమిటి ప్రోగ్రెస్ ఎవరు వాళ్ళు?"

"మీరు విదేశీ యాత్రకు వెళ్ళినపుడు ఇక్కడ యిద్దరు యువతులు పెళ్ళి చేసుకున్నారు. ఆ ఇద్దరూ తప్పనిసరిగా స్వలింగ సంపర్కం జరుపుకునే లెస్బియన్స్ అయి వుంటారు. సెక్స్ పరంగా తప్పుదారి పట్టిన మన ముఠాకు చాలా అవసరం అని మీరు చెప్పారుకదా. అందుకని నేను వాళ్ళని చాలా జాగ్రత్తగా ఫాలో అవుతున్నాను. వాళ్ళిద్దరూ చాలా తెలివైన యువతులు వాళ్ళ దగ్గర పెద్దగా డబ్బులేదు. అయితే ఏ కారణం చేతనో కోటీశ్వరురాలైన రాజకుమారి ఇందుమతీదేవి వాళ్ళకు సహాయం చేయటంకోసం రంగంలోకి దిగింది. ఆర్థికంగా ఆమె సహకారం ఆ యిద్దరు యువతులకు వుంటే వాళ్ళు మనకు లొంగరు కాబట్టి నేను ఆ ఇందుమతీదేవిని కోర్టు హాల్లోనే షూట్ చేసేశాను"

"శభాష్...ఆమె మరణించిందా?"

"స్పాట్‌లోనే ఎగిరిపోవలసింది. కానీ కిక్కిరిసిన జనసందోహం



మధ్య నా గురి తప్పి ఆమె చావుతప్పింది. కానీ ప్రస్తుతం ఆమె వీళ్ళకు సహాయం చేయగల స్థితిలో లేదు. ఆమె కోలుకోవాలంటే ఇంకా రెండు నెలలైనా పడుతుంది. ఈలోగా నేను వాళ్ళిద్దర్నీ ట్రాప్‌చేస్తాను" చెప్పాడు జీవేందర్.

"శభాష్! వాళ్ళిద్దరినీ ఎలా అయినా లొంగదీసుకో. వాళ్ళకు ఏం కావాలంటే అది యివ్వు. మనం స్త్రీలమీదకు స్త్రీలనే ఉసిగొల్పాలి. అందుకు మనకు దుష్టులయిన స్త్రీలు కావాలి. మానసికంగా శారీరకంగా స్త్రీలను హింసించి, అనుభవించి అణగదొక్కివేయాలి. అప్పుడే నాకు తృప్తి" మరోసారి వికటాట్టహాసం చేశాడు సిద్ధేంద్రయోగి. తర్వాత అతడి దృష్టి ఎదురుగా పెట్టివున్న పుస్తకాలమీద కేంద్రీకృతమయింది.

"జీవేందర్ ఒక బాక్స్ తక్కువగా ఉంది? ఎవరో ఏదో చేశారు. పరుగెత్తి చూడు" ఆగ్రహంతో ఆదేశించాడు సిద్ధేంద్రయోగి.

అంతే ఆ మరుక్షణం జీవేందర్ కంగారుగా ఆ హాల్లోంచి బయటకు పరుగుతీశాడు.

అయిదు నిమిషాలు గడిచిన తర్వాత మరణించిన శిష్యుడి మృతదేహాన్ని భుజమ్మీద వేసుకుని సిద్ధేంద్రయోగి దగ్గరకు వచ్చాడు జీవేందర్.

"బాస్ వీడు బయట చచ్చి పడివున్నాడు. ఎవరో వీణ్ని చంపి పుస్తకం తీసుకెళ్ళిపోయారు. నాకంతా అయోమయంగా వుంది" ఆందోళనగా అన్నాడు జీవేందర్.

సిద్ధేంద్రయోగి వెంటనే ఆలోచనలో మునిగిపోయాడు. రెండు నిముషాలు అతడు అలాగే ఆలోచిస్తూ వుండిపోయాడు.

"ఇది కేవలం నీ అశ్రద్ధవల్లే జరిగింది. అయితే నువ్వు కావాలని అశ్రద్ధ చేయలేదు. ఆ సంగతి నాకు తెలుసు. అందుకే నిన్ను క్షమిస్తున్నాను. మనం ఆశ్రమం స్థాపించిన తర్వాత మొట్టమొదటిసారిగా మన రహస్యం ఒకటి బయటకు వెళ్ళింది. దీనివెనుక ఖచ్చితంగా ఆ ఆడ రాక్షసి ఎస్.పి. నాగకుమారి హస్తం వుంది. దాని సంగతి నేను చూస్తాను. నువ్వు వెళ్ళు. నీ కార్యక్రమాలు నిరవధికంగా కొనసాగించు"

"అలాగే...అలాగే...బాస్!"

అంటూనే జీవేందర్ అక్కడ నుండి నిష్క్రమించాడు. అతడు అటు వెళ్ళగానే సిద్ధేంద్రయోగి తను కూర్చున్న సింహాసనం చేతికున్న ఒక స్విచ్ నొక్కాడు. ఆ మరుక్షణం సింహాసనం వెనక్కు జరిగి వేదిక అవతల వున్న మరో హాల్లోకి చేరుకుంది.

ఆ హాలు అంతకన్నా దివ్యంగా అలంకరించబడి ఉంది. అది పూర్తిగా అతని పర్సనల్ హాలు. ఆశ్రమంలో ఎక్కడ ఏం జరుగుతుందో చూడ్డానికి కావలసిన ఏర్పాట్లు ఆ హాల్లో వున్నాయి. అది పూర్తిగా ఎలక్ట్రానిక్ ప్రపంచం. ఇరవై అయిదుమంది పాశ్చాత్యదేశ నిపుణులు ఆరునెలలు అహోరాత్రులు శ్రమించి ఆ హాలు రూపకల్పన చేశారు.

సిద్ధేంద్రయోగి సింహాసనం ఆ హాల్లోకి చేరుకున్న సమయానికి ఆ హాలుకు ఒక పక్కన ఉన్న పెద్దబెడ్ మీద ఒక యువతి విలాసంగా కూర్చుని వుంది. అద్భుతమయిన సౌందర్యరాశి ఆమె. అంతటి అందగత్తె ప్రపంచంలోనే అరుదుగా వుంటారు. స్త్రీజాతి నంతటినీ ద్వేషించే సిద్ధేంద్రయోగి ఏ కారణం చేతనో ఆమెను మాత్రం ద్వేషించలేకపోయాడు. ఆ కారణంగానే అతడి పర్సనల్ హాల్లోకి ఆమెకు ప్రవేశం లభించింది. రాత్రివేళల్లో ఆమె దివ్యంగా అలంకరించుకుని అతడి సరసన వుంటుంది. పగలు మామూలు కాషాయవస్త్రాలు ధరించి ఒక సన్యాసినిలా ఆశ్రమంలో వుంటుంది.

అతనికి సంబంధించిన పర్సనల్ పనులన్నీ ఆమె చేసి పెడుతుంటుంది.

"కళ్యాణీ... షో రెడీ చేశావా?" హాల్లోకి వచ్చిన తర్వాత అడిగాడు సిద్ధేంద్రయోగి. తన శిష్యుల్ని ఆశ్రమంలోనే చంపడమే కాక మత్తుపదార్థం వున్న బాక్స్ కూడా ఎవరో తీసుకెళ్ళడంతో అతడు కొద్దిగా అప్‌సెట్ అయ్యాడు. ఒకవైపు అతడికి చిరాగ్గా వుంది. మరోవైపు అతడి హృదయంలోని విషం సముద్రంలా ఉప్పొంగుతోంది. ఎవరినో ఒకరిని కాటువేస్తే తప్ప అతడికి తృప్తి లభించదు.



సిద్ధేంద్రయోగి సింహాసనంమీద కూర్చునే మరో బటన్ నొక్కాడు. సింహాసనం నెమ్మదిగా కదిలి ఆ హాలుకు ఎడమవైపున ఉన్న కిటికీ దగ్గరకు నడిచింది. అతడు కర్టెన్ నెమ్మదిగా తొలగించి కిటికీలోంచి బయటకు చూశాడు.

ఆ కిటికీ అవతల నాలుగు గోడలమధ్య ఒక దివ్యమయిన స్విమ్మింగ్‌పూల్ ఉంది. అందులో నలుగురు అందమయిన యువతులు నగ్నంగా ఈతకొడుతున్నారు. సిద్ధేంద్రయోగికోసం కళ్యాణి ఏర్పాటుచేసిన షో అది.

అయిదు నిమిషాలు అతడు ఆ యువతుల నగ్న శరీరాల వైపు ఆబగా చూశాడు. కళ్యాణికూడా అతడి పక్కకొచ్చి నిలబడింది.

ఆ నలుగురు యువతులు ఈత ముగించి నగ్నంగా నడుచుకుంటూ ఒడ్డుమీదకు చేరుకున్నారు. అప్పటివరకు ఆబగా చూస్తున్న సిద్ధేంద్రయోగి కళ్ళు హఠాత్తుగా విషగ్రస్తంగా మారిపోయాయి. అతడి హృదయంలోని ద్వేషం పగ అనే వేయి తలల విషసర్పం ఒక్కసారిగా నిద్రలేచింది.

అతడు వెంటనే ఆ కిటికీ పక్కన ఉన్న ఒక స్విచ్ ఆన్‌చేశాడు. ఆ మరుక్షణం స్విమ్మింగ్‌పూల్ గోడలో కలిసిపోయిన తలుపు భళ్ళున తెరుచుకున్నది. అందులోంచి పదిమంది దృఢకాయులు పరుగెత్తుకుంటూ వచ్చి నగ్నంగా వున్న ఆ యువతులను చుట్టుముట్టారు. ఆ పదిమందీ మానవ రూపంలో వున్న జంతువుల్లాగా వున్నారు. వాళ్ళ కళ్ళల్లో పైశాచికమయిన కామం.

అమాయకమైన కుందేలు పిల్లలమీద తోడేళ్ళు దూకినట్లు ఆ పదిమంది ఆ నలుగురు యువతులను ఒడిసి పట్టుకున్నారు.

ఆ యువతులు భయంతో అరిచారు. ఎలాగో తప్పించుకుని పారిపోవాలని ప్రయత్నించారు కానీ వాళ్ళ ప్రయత్నాలు ఫలించలేదు. కేవలం కొద్ది నిముషాల్లో ఆ పదిమంది ఆ నలుగురు యువతులను లొంగదీసుకుని పైశాచికంగా మానభంగం చేయసాగారు. సిద్ధేంద్రయోగికి కావలసింది అసలయిన షో అదే.

భూలోక నరకం అంటే అదే.

కళ్యాణి ఆ దృశ్యం చూడలేక ముఖాన్ని పక్కకు తిప్పుతుంది. సిద్ధేంద్రయోగి మాత్రం ఆ దృశ్యం చూస్తూ పరమానంద భరితుడు కాసాగాడు.

* * * *

కోర్టు హాలు జనంతో కిక్కిరిసిపోయివుంది. పాత్రికేయులు, పుర ప్రముఖులు విరివిగా ఆ రోజు కోర్టుకు హాజరయ్యారు నిశాంత, ప్రశాంత పెళ్ళే పెద్ద సంచలనం అంటే కేసు వాదిస్తున్న తీరు మరింత సంచల నాత్మకంగా వుండి యావత్ భారతదేశపు పత్రికలను ఆకట్టుకుంది. ఆ రోజు కోర్టులో తెలుగు పత్రికల రిపోర్టర్లతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ భాషల పత్రికా ప్రతినిధులు కూడా కోర్టుకు హాజరయ్యారు

యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న సుజాతకు ఈ కేసుకు సంబంధం ఏమిటో తెలియక అందరూ ఎవరికి తోచిన ఊహాగానాలు వాళ్ళు చేసుకుంటూ నెమ్మదిగా ఆ విషయం గురించే చర్చించుకుంటు న్నారు.

అంతలో జస్టిస్ జగన్నాథరావు వచ్చి న్యాయపీఠాన్ని అధిష్టిం చాడు. ఆ మరుక్షణం కోర్టు హాల్లో సూదిపడితే వినిపించేంత నిశ్శబ్దం వ్యాపించింది సరిగ్గా అప్పుడే పోలీసులు సుజాతను తెచ్చి బోనులో నిల బెట్టారు.

అందరి దృష్టి ఒకసారి సుజాతమీదకు మళ్ళింది. పాతికేళ్ళ వయసు వుంటుందామెకు. ఆమె జుట్టు చెదిరిపోయి ముఖం పూర్తిగా వాడి పోయి ఉన్నా ఆమె అందగత్తె అని స్పష్టంగా తెలుస్తోంది. ఆమె ముఖం పూర్తిగా భావరహితంగా వుంది. ఆమె తలవంచుకుని నిలబడి ఉండటం వల్ల ఆమె కళ్ళు ఏ భావాన్ని పలికిస్తున్నాయో ఎవరికీ అంతుబట్ట లేదు.

నిశాంత సుజాతవైపు ఒక్కసారి చూసింది. తర్వాత ఆమె ఒక పెద్ద నిట్టూర్పు విడుస్తూ లేచి జగన్నాధరావు కూర్చుని వున్న న్యాయ పీఠం దగ్గరకు నడిచింది.



"యువరానర్...ఒక యువతి, మరో యువతిని పెళ్ళి చేసుకుంటే అది ప్రకృతి అసహజమయిన నేరం. అసభ్యం, అక్రమం. ప్రకృతి ధర్మాన్ని తలకిందులు చేయటం అవుతుందని గౌరవనీయులయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు బల్లగుద్ది వాదించారు. ఈ పురుషాధిక్య సమాజం మమ్మల్ని అసహ్యించుకుంది.

కానీ యువరానర్! కారణం లేనిదే ఎప్పుడూ ఏ స్త్రీ ప్రకృతి అసహజమైన పని ఏదీ చేయదు అసలు ప్రకృతి అసహజమైన చర్యలకు పాల్పడే స్వభావం ఏ స్త్రీలలోనూ వుండదు అలాంటి ఆలోచన కూడా స్త్రీలకు రాదు. ఎందుకంటే స్త్రీయే ప్రకృతి, ప్రకృతే స్త్రీ! స్త్రీ అంటే దేవత...యువరానర్...దేవత... ఈ సుజాత కూడా ఒక దేవత!"

"అబ్జెక్షన్ యువరానర్!"

పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావు ఆవేశంతో లేచి నిలు చున్నాడు.

"సిగ్గులేకుండా ఈ యువతి మరో యువతిని పెళ్ళిచేసుకొని సమస్త స్త్రీ జాతికి తలవొంపులు తేవడమే కాకుండా, భర్తను నిలువునా నరికి చంపిన మరో హంతకురాలయిన ఈ స్త్రీని దేవత అని పొగుడుతూ కేసును అనవసరంగా ప్రొలాంగ్ చేస్తూ ఎంతో విలువయిన న్యాయస్థానం కాలాన్ని వృధా చేస్తోంది యువతి. ధంగాలంగా మరో స్త్రీని పెళ్ళిచేసు కున్న ఈ యువతి దేవత ఎలా అవుతుంది? తాళి కట్టిన భర్తను నిలువునా వధించిన క్రూరురాలు ఆ యువతి దేవత ఎలా అవుతుంది? వీళ్ళు దేవతలు కాదు యువరానర్ కామపిశాచాలు, సెక్స్ పిచ్చిపట్టిన భూతాలు..."

"ప్లీజ్! హోల్డ్ యువర్ టంగ్ మిస్టర్ పి.పి. అనవసరంగా న్యాయస్థానం ముందు అలా నోరు పారేసుకోకండి."

కోర్టు హాలు ఇద్దరి వాదనలతో వేడెక్కిపోయింది నిశాంత మరో రెండడుగులు ముందుకేసి అంది.

"యువరానర్! ముందు నేను చెప్పబోయేది పూర్తిగా విని తర్వాత న్యాయాన్యాయాలు మీరే చెప్పండి. అప్పటివరకు ఈ పి. పి. గారిని తొందరపడవద్దని చెప్పండి" నిశాంత ఆవేశంతో అంది.

"కానీ! ఇందులో విచారించేది ఏముంది? సుజాత తనంతట తనే నేరాన్ని అంగీకరించింది.

ఆమెకు నేనే యావజ్జీవ కారాగార శిక్ష విధించాను. ఇంకా ఏమిటి వాదన?"

జస్టిస్ జగన్నాధరావు కొద్దిగా విసుక్కుంటూ అన్నాడు.

"వుంది... యువరానర్ వుంది. అసలయిన యదార్థం వేరే వుంది. ఆ యధార్థం ఏమిటో నేను చెబితే ఈపురుషాధ్యిక సమాజం తలను ఎక్కడ పెట్టుకోవాలో తోచని స్థితిలో పడిపోతుంది. అసలయిన నిజం ఏమిటో ఇప్పుడు నేను చెబుతాను వినండి" నిశాంత హృదయం ఆవేశంతో ఎగసెగిసి పడసాగింది. ఆమె ఒక్క నిమిషం మౌనంగా వుండి తన ఆవేశాన్ని పూర్తిగా అదుపు చేసుకుంది.

"మీరు యావజ్జీవ కారాగారశిక్ష విధించిన ఈ సుజాత మీ దృష్టిలో, లోకం దృష్టిలో ఒక హంతకురాలు. భర్తను కత్తిపీటపెట్టి నరికివేసింది. అంతవరకే మీకు తెలుసు. కానీ ఆమె ఎందుకలా చేసింది? అందుకు కారణం ఏమిటో ఆమె ఎందుకు బహిరంగంగా చెప్పుకోలేకపోయింది! అందుకు కారణం కూడా ఆమె స్త్రీత్వమే. ఆమెలోని సున్నితత్వమే. ఆమెలోని దేవతావతరణమే.

అయిదు సంవత్సరాల క్రితం ఒక గుమస్తాతో ఈ సుజాత వివాహం జరిగింది. మంచి అందగత్తె అయిన ఈ సుజాత అందాన్ని ప్రకృతి సహజంగా అనుభవించవలసిన ఈమె భర్త ఈమె అందాన్ని బ్లేడ్లతో చెక్కాడు. ఆమె భరించింది. భారతనారి కదా సహించింది.

ఆ శాడిస్ట్ అంతటితో తృప్తిపడలేదు. వాడు...వాడు...ఒకరోజు ఆమె రెండు చనుమొనలను కోసవేశాడు. అయినా ఆమె సహించింది. పతియే దైవంగా భావించే స్త్రీకదా అందుకని భరించింది.

ఆ దుర్మార్గుడికి ఆమె సహనం నచ్చలేదు. అందుకని వాడు... వాడు...ఒకరోజు ఆమె కుడి వక్షోజాన్ని కత్తితో సగానికి కోశాడు"

"అబద్ధం...పచ్చి అబద్ధం"



ఆవేశంగా చెప్పుకుపోతున్న నిశాంతను మధ్యలోనే అడ్డుకుంటూ లేచి నిలబడ్డాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావు.

అప్పుడు తలెత్తి చూసింది సుజాత మొదటిసారిగా. ఆమె కళ్ళు అగ్నిగుండాల్లా భగభగ మండుతున్నాయి

ఆమె హఠాత్తుగా తన భుజాల చుట్టూ వున్న పమిట కొంగును దూరంగా విసిరివేసి తర్వాత ఉన్మాదినిలా తన బ్లౌజ్‌ను రెండు చేతులతో ముక్కలు ముక్కలుగా చింపి నగ్న వక్షస్థలంతో అందరి ముందూ నిలబడింది

జస్టిస్ జగన్నాధరావుతోపాటు, కోర్టు మొత్తం కొయ్యబారిపోయింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిలువుగుడ్లు వేశాడు. నిశాంత చెప్పింది అక్షరాలా నిజం, అని అందరూ గుర్తించారు.

"ఇది ఏ ప్రకృతికి సహజమైన చర్య యువరానర్? మీరందరూ ఈ మాత్రందానికే కొయ్యబారిపోయారు.

ఇంకా వినండి. ఈమె ఆసుపత్రిలో రెండు నెలలు ఉండి ఎలాగో రహస్యంగా చికిత్స చేయించుకుని ఇంటికొచ్చింది. ఆ రోజు రాత్రి ఈమె భర్త అనే మగజంతువు ఒక కాంట్రాక్టరును పట్టుకుని వచ్చి ఆ రాత్రి ఈమె శరీరాన్ని వాడికి అప్పగించమని పట్టుపట్టాడు. ఆమెను నగ్నం చేసి కొట్టాడు. అదిగో అప్పుడు ఆ రాత్రి ఈమె తన భర్త అనే జంతువును కత్తిపీటతో నిలువునా నరికి పోగులు పెట్టింది. అది...అది... తప్పా?!!?"

కొయ్యబారిపోయి వుంది కోర్టు జస్టిస్ జగన్నాధరావు తలవంచుకుని కూర్చుని వున్నాడు. ఆయన కూర్చున్న న్యాయపీఠం గజగజ వణికిపోతున్న భావన కలగసాగిందాయనకు

"ఈ మగవాళ్ళు... మనుషులా... రాక్షసులా... జంతువులా... లేక..."

"యువరానర్! ఎవడో ఒకడు ఇలా చేసినంత మాత్రాన సమస్త పురుష జాతినీ ఈమె ఇలా తిట్టిపడేయడం...?"

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఓటమిని అంగీకరించలేక మరోసారి అభ్యంతరాన్ని లేవనెత్తాడు.

"ఈ భూమ్మీద ఈ సుజాత భర్త ఒక్కడే కాదు యువరానర్ ప్రతి మగవాడు ఏదో ఒక స్థాయిలో స్త్రీని మోసం చేసినవాడే!"

ఆగ్రహంతో అంది నిశాంత.

"అంటే...అందరూ...అంటే...గౌరవనీయులైన న్యాయమూర్తి గారిని అందరితోపాటు చేర్చేస్తున్నారా మీరు?"

కోపంగా అడిగాడు ప్రాసిక్యూటర్. ఇంతసేపటికి తగిన పాయింట్ దొరికినందుకు అతడికి ఆనందంగా వుంది.

"అవును...స్వయంగా ఈ న్యాయమూర్తి జగన్నాధరావుగారు కూడా స్త్రీకి అన్యాయం చేసినవారే"

హఠాత్తుగా అంది నిశాంత.

కోర్టులో ఉన్న ప్రతి ఒక్కరూ అదిరిపడ్డారు. చివాలున తలెత్తి చూశాడు జస్టిస్ జగన్నాధరావు.

"ఈ జస్టిస్ జగన్నాధరావుగారు స్వయంగా యావజ్జీవ కారాగార శిక్ష విధించింది ఎవరికో కాదు. ఆయన కుమార్తెకే!"

బాంబు పడింది.

అది మామూలు బాంబు కాదు ఒక మహా అణుబాంబు.

కోర్టులో ఉన్నవారంతా హాహాకారాలు చేస్తూ లేచి నిలుచున్నారు.

"వాట్ నాన్సెన్స్...యు ఆర్...టాకింగ్?" జస్టిస్ జగన్నాధరావు న్యాయపీఠమ్మీదనుంచి లేచి నిలబడి ఉగ్రరూపం దాల్చాడు.

"ఎవరినో తీసుకొచ్చి నా కూతురని ఎలా నామీద నిందవేస్తున్నావు నువ్వు...దిసీజ్ టూ మచ్"

మండిపడ్డాడు జగన్నాధరావు.

నిశాంత ఒకే ఒక్కక్షణం ఆయనవైపు చూసి తర్వాత జనం కూర్చున్న గేలరీవైపు తిరిగింది.

"సుశీలమ్మగారూ...సుశీలమ్మగారూ..." నిశాంత పెద్ద స్వరంతో పిలిచింది.



అప్పటివరకూ తల నిండుగా కొంగు కప్పుకుని రోదిస్తూ కూర్చుని వున్న సుశీలమ్మ అనే స్త్రీ లేచి న్యాయపీఠం ముందుకొచ్చింది.

ఆ స్త్రీని చూసిన మరుక్షణం జగన్నాధరావు గుండెల్లో పెద్దబాంబు పేలింది. ఒకే ఒక్కక్షణంలో ఆయన నల్లకోటు స్వేదంతో పూర్తిగా తడిసిపోయింది.

ఆయన తుఫానులో చెట్టులా గజగజా కంపిస్తూ న్యాయపీఠం దిగి కోర్టు హాల్లోంచి బయటకు వెళ్ళిపోయాడు.

ఆ దృశ్యం చూస్తున్న జనం నోట మాటరాక చేష్టలుడిగి అలాగే గడ్డకట్టుకుపోయి కూర్చుండిపోయారు.

* * * *

అంతకుమునుపు న్యాయస్థానాల చరిత్రలో కనీవినీ ఎరుగని దృశ్యం అది.

తీర్పు చెప్పడంకోసం ధర్మపీఠాన్ని అలంకరించిన న్యాయాధిపుణ్ణే అదే ధర్మపీఠమ్మీద దోషిగా నిలబెట్టడం సామాన్యమయిన విషయం కాదు.

ఆ సమయంలో కోర్టు హాల్లో వున్న ప్రజలు, దేశం నలు మూలల నుంచీ వచ్చిన పత్రికావిలేకరులు హతాశులైపోయి ఆ దృశ్యాన్ని చూస్తుండిపోయారు.

నిశాంత, తను ఒక స్త్రీ అయివుండి, మరో స్త్రీని వివాహం చేసుకోవడమే దుస్సాహసం అనుకుంటే జనంతో కిక్కిరిసిపోయి వున్న కోర్టు హాల్లో న్యాయమూర్తిమీద నేరారోపణ చేయడం మహా సాహసం. ఆ ఆరోపణతో నిశాంత కోర్టు హాల్లో అరెస్టు అయిపోతుందని, న్యాయమూర్తిని రచ్చకీడ్చిన నేరానికి పెద్ద శిక్ష పడుతుందని అందరూ భావించారు.

కానీ అక్కడ హాజరైవున్న ప్రతి ఒక్కరినీ అమితాశ్చర్యంలో ముంచెత్తుతూ న్యాయమూర్తి మౌనంగా న్యాయపీఠమ్మీదనుంచి దిగి వెళ్ళిపోయాడు. స్వయంగా జస్టిస్ జగన్నాధరావు మౌనం వహించాడంటే నిశాంత చెప్పింది అక్షరాలా నిజం అని అందరికీ తెలిసిపోయింది.

న్యాయమూర్తి కోర్టు హాల్లోంచి నిష్క్రమించిన వెంటనే నిశాంత

ముందుగా సుజాత వద్దకు వెళ్ళి ఆమెను బోనులోంచి కిందకు తీసుకుని కోర్టు హాలు మధ్యలోని కొచ్చింది. ఆ మరుక్షణం పత్రికా విలేకర్లు, ప్రెస్ ఫోటోగ్రాఫర్లు నిశాంతను చుట్టుముట్టారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావును పట్టించుకునేవారు ఒక్కరూ లేరు. ఆయన అదే కోర్టు హాల్లో ఒక మూలన నిలబడి ఏదో సుదీర్ఘమైన ఆలోచనలో మునిగిపోయి వున్నాడు. న్యాయమూర్తి కోర్టు హాల్లోంచి మౌనంగా నిష్క్రమించడంతో ఆయన షాక్ అయిపోయాడు. ఆ షాక్‌లోంచి ఆయన తేరుకోవడానికి చాలాసేపు పడుతుంది.

"కంగ్రాచ్యులేషన్స్"

"కంగ్రాచ్యులేషన్స్"

"కంగ్రాచ్యులేషన్స్"

పత్రికా ప్రతినిధులు ముక్తకంఠంతో నిశాంతకు అభినందనలు తెలియజేస్తున్నారు.

నిశాంత మౌనంగా నిలబడి వుంది. వాళ్ళ అభినందనకు ఆమె ముఖంలో పెద్ద ప్రతిస్పందన లేదు. ఆమె స్థానంలో, ఆ సమయంలో మరొకరు వుంటే ఆనందంతో ఉప్పొంగిపోయి వుండేవారు.

కానీ నిశాంత ముఖం పూర్తిగా నిర్లిప్తంగా వుంది. ఆమె నయనాలు మాత్రం గంభీరంగా విషాద సముద్రాల్లా వున్నాయి.

"మీలాంటి సంచలనాత్మకమైన యువతిని ఇంతవరకు మేము చూడలేదు. ఈ శతాబ్దానికే మీరు సాహసవంతమయిన యువతి అని మా అభిప్రాయం" ఒక యాభై యేళ్ళు పైబడిన పాత్రికేయుడు ముందుకొచ్చి అన్నాడు.

నిశాంత తలెత్తి ముందు అతడివైపు చూసింది. తరువాత ఆమె తన చుట్టూవున్న వారందరినీ ఒక్కసారి పరికించి చూసింది.

"డియర్ ఫ్రెండ్స్ మీ కాంప్లిమెంట్ బావుంది. చాలా బావుంది. కానీ మీ కాంప్లిమెంట్‌కు తగిన యువతిని నేనొక్కదాన్ని మాత్రమే కాదు. సువిశాలమయిన ఈ భారతదేశంలో సాహసవంతులైన మహిళలు ఎందరో వున్నారు. కాకపోతే వాళ్ళ సాహసాలు ఎన్నెన్నో దుఃఖాలమధ్య,



దురదృష్టాలమధ్య, ఎన్నెన్నో యినుప గోడలమధ్య చిక్కుకుని ఎవరికీ కనిపించకుండా మరుగున పడిపోయి వున్నాయి. నేను ఒక్కదాన్ని యిలా బహిరంగంగా మీ ముందుకు వచ్చానుకనుక నా ఒక్కదానిలోనే మీకు సాహసం కనిపిస్తోంది. ఈ దేశంలోని మహిళలు ఒక్కసారి తెగించి ముందుకొచ్చి ఈ పురుష దురహంకార వ్యవస్థలో తాము అనుభవిస్తున్న బాధలు చెబితే ఈ భూగోళం తలకిందులైపోతుంది. ఆకాశం కాలిపోయి కుప్పకూలిపోతుంది. కానీ ఈ దేశంలోని మహిళలు ఎందుకో తమ గుండెల తలుపులు మూసుకుని, తమ పెదవులు కట్టుకుని, తమ చేతులకూ, కాళ్ళకూ తామే సంకెళ్ళు వేసుకుని జీవిస్తున్నారు.

ఆ సంకెళ్ళను ఎవరో ఒకరు తెంచాలి. అందుకే నేను ముందుకొచ్చాను. నా ఆలోచనలనే ఆయుధాలుగా చేసుకుని సంగ్రామం చేయడం కోసం వచ్చాను. కొన్ని యుగాలపాటు సంగ్రామం సాగించినా పురుష దురహంకారం అనేది విషవృక్షం నాశనం కాదని నాకు తెలుసు. కానీ స్త్రీలందరూ ఏకమయితే కేవలం ఒకేఒక్క క్షణం ఆ విషవృక్షం సమూలంగా నాశనమయిపోతుంది. ఈ దేశంలోని స్త్రీలందరూ ఏకమయి నిలిచేవరకు నేనొక్కదాన్నే సంగ్రామం సాగిస్తాను"

నిశాంత అనర్గళంగా మాట్లాడి ఒక్క నిముషం ఆగి చుట్టూ చూసింది. అప్పుడు కోర్టు హాల్లో సూదిపడితే వినిపించేంత నిశ్శబ్దం వ్యాపించివుంది. ఒక్క పాత్రికేయులే కాదు కోర్టు హాల్లో వున్న ప్రతి ఒక్కరూ ఆమె నోటినుండి వెలువడుతున్న ప్రతి మాటను శ్రద్ధగా వింటున్నారు. కొందరు పాత్రికేయులు నిశాంత మాట్లాడుతున్నదంతా టేప్ రికార్డర్స్‌లో రికార్డు చేస్తున్నారు.

"మీరు చెప్పింది చాలా విప్లవాత్మకంగా వుంది. కానీ మీరు ఒక స్త్రీ అయివుండి మరో స్త్రీని వివాహం చేసుకోవడాన్ని గురించి అందరూ విడ్డూరంగా చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా ప్రతి విషయానికి ఎన్నెన్నో భయాందోళనలను వ్యక్తంచేసే ఈ దేశపు స్త్రీలు మీ చర్యను సమర్థిస్తారా?" ఒక పాత్రికేయుడు అడిగాడు.

"అనివార్యంగా సమర్థిస్తారు. ఇదొక షాక్ ట్రీట్‌మెంట్. కాబట్టి

ముందు కొంత షాకింగ్‌గా వుంటుంది ముఖ్యంగా ఈ దేశంలో స్త్రీ పీడిస్తున్నది మన వైవాహిక వ్యవస్థ. వర్తమాన వైవాహిక వ్యవస్థన కనీసం ఇప్పటికయినా ముక్కలు ముక్కలుగా నరికి పోగులు పెట్ట పోతే ముందు ముందు స్త్రీకి రెండుకాళ్ళు మోపడానికి రెండడుగుల స్థల కూడా దక్కదు. అందుకే నేను తొలిపేటు వైవాహిక వ్యవస్థమీద వేశాన

తరువాత నేను యేం చేయబోతున్నది నేనిప్పుడే చెప్పలేను. ఎంద కంటే నేను చెప్పదల్చుకున్నది మాటలద్వారాకాక సాక్ష్యాలు, రుజువు ద్వారా చెబుతాను. అందుకు తొలి ఉదాహరణ సుజాత కేసు"

నిశాంత చెప్పింది.

యావజ్జీవ కారాగారశిక్ష పడుతున్న సమయంలో సైతం ఈ సుజాతగారు ఎందుకు మౌనంగా వున్నారు?" మరో ప్రాతికేయుర ప్రశ్నించాడు.

"విరక్తి, ఏవగింపు, జుగుప్స. మానవజాతిమీదే అసహ్యం. జంత వుల్లో సెక్స్ పర్వర్షన్స్ వుండవు. ఒక మగజంతువు, ఆడ జంతువు సెక్స్ పేరుతో హింసించదు. పురుగులు, క్రిమికీటకాలు, పందు కుక్కలుకూడా కట్నంకోసం సజీవ దహనాలు చేయవు. ఈ మనుష అంతకన్నా హీనంగా వున్నారేమిటీ అని అసహ్యం. మనిషిగా మా వత్వంతో జీవించే అస్కారంలేని సమాజంకన్నా జైలే నయం అన్న విరక్తి.

అంతేకాదు...ముఖ్యంగా ఆమె భర్త ఆమెపట్ల ప్రవర్తించి తీరు, అతడు ప్రదర్శించిన పైశాచికత్వం అతి సున్నితమయి హృదయంకల సుజాతే కాదు ఏ స్త్రీ అయినా ఎలా చెప్పుకోగలుగుతుం నలుగురి మధ్య దుష్టత్వం, దుర్మార్గం మూర్తీభవించిన సుజాత భ వంటి మగవాళ్ళు యింకా ఈ సమాజంలో ఎందరో వున్నారు. వా చేతుల్లో ఎందరో స్త్రీలు ఘోర నరకాలు అనుభవిస్తున్నారు. ఒకరిద్ద మాత్రం తెగించి పగ తీర్చుకుంటున్నారు. అయితే పగ తీర్చుకున్న వా పగ తీర్చుకోనివారు యిద్దరూ నోరువిప్పి అసలు నిజాలు చెప్పడంలే దీనివల్ల సమస్త స్త్రీజాతికే హాని జరుగుతుంది ఇలా ఎన్ని యుగాలపా



ఈ బాధలను దాచేయాలి. ఆ విధంగా దాచడం కూడా ఒక విధంగా నేరమే.

అందుకే నేను సుజాతను కలుసుకుని అనేక విధాల వివరించి ఆమెను ముందుకు తీసుకొచ్చాను. ఒక్క సుజాతను చూస్తేనే మీరందరూ యిలా షాక్ అయిపోతే ముందుముందు నేను కోర్టు ముందు రుజువు చేయబోతున్న ఎన్నో కేసుల్లో ఎందరో సుజాతలు వున్నారు అంతేకాదు వర్తమాన సమాజంలో పెద్దమనుషులుగా చెలామణి అవుతున్న వాళ్ళు స్త్రీల విషయంలో ఎంత నీచంగా వుంటారో కూడా నేను రుజువుచేస్తాను తమ భర్తల చేతుల్లో అనుభవిస్తున్న స్త్రీలు ప్రతిఒక్కరూ ముందుకొచ్చి అసలు నిజాలు బయటపెడితే ఇంగితజ్ఞానం వున్న మగవాళ్ళు హతాశులై పోతారు. ఆరోజు యెంతో దూరంలో లేదు" నిశాంత ఆవేశంగా చెప్పింది.

"అసలు...ఒక స్త్రీ మరో స్త్రీని పెళ్ళి చేసుకోవడం వల్ల సాధించేది ఏదైనా వుంటుందా?" మరో పత్రికా విలేకరి సూటిగా అడిగాడు.

"ఉంటుంది చాలా వుంటుంది, అయితే అది ఏమిటన్నది నేను యిప్పుడే చెప్పను. చెప్పలేను"

"సుజాత జస్టిస్ జగన్నాథరావు కుమార్తె అని మీరు ఎలా తెలుసుకో గలిగారు?" మరెవరో అడిగారు.

"నిజం చెప్పాలంటే ఈ నిజం నాకుకూడా తెలియదు. సుజాత అనుభవించిన బాధలే నాకు తెలుసు. అయితే ఒక అజ్ఞాత వ్యక్తిద్వారా హఠాత్తుగా నేనీ రహస్యాన్ని తెలుసుకున్నాను"

"ఆ అజ్ఞాత వ్యక్తి ఎవరై వుంటారు?"

"ఎవరో తెలియదు గనుకనే అజ్ఞాత వ్యక్తి అంటున్నాను" విసుగ్గా చూసింది నిశాంత.

"జస్టిస్ జగన్నాథరావు సుజాత తల్లిని ఎప్పుడు ఎలా మోసం చేశారో చెప్పగలరా?"

"సారీ! అది నేను చెప్పలేను. సుజాత తన కూతురు అని ఆయన అంగీకరించారు. అందుకే ఆయన మౌనంగా వెళ్ళిపోయారు కనుక

మిగతా వివరాలు నేను చెప్పేబదులు ఆయనే చెబితే బావుంటుంది' నిశాంత గంభీరంగా అంది.

"ఇప్పుడు సుజాత కేసు ఏమవుతుంది?"

"న్యాయస్థానాల్లో న్యాయం ఏవిధంగా వుందో అందుకు ఉ హరణ సుజాత న్యాయం కోసం కోర్టుకు వెళ్ళడం అంటే 'పిల్లి కోస ఆవును వదులుకోవడం' వంటిది అన్నాడో మహానుభావుడు. అయి మన న్యాయస్థానాల్లో యింకా న్యాయం జీవించివుంది కనుక సుజ కేసు తిరిగి మళ్ళీ విచారణ జరిగి ఆమెకు పడిన శిక్ష రద్దుకావాలి. అ దుకు జస్టిస్ జగన్నాధరావుగారు సహకరించాలి ఇంకా..."

నిశాంత మాటలు పూర్తికాలేదు అంతలో ఒక అడ్వొకేట్ జనా తోసుకుంటూ ముందుకొచ్చాడు.

"సెన్సేషన్... సెన్సేషన్... జస్టిస్ జగన్నాధరావుగారు రాజీనా చేశారు"

అతడు పెద్ద గొంతుతో అరచి చెప్పాడు.

కోర్టు హాల్లో వున్నవారందరూ మరోసారి షాక్ అయిపోయారు

* * * *

పుస్తకం తీసుకుని పారిపోతున్న వ్యక్తిని వెంబడించి కూ అతన్ని పట్టుకోలేకపోయింది కోమలి. నిజానికి ఆ పని చేయమని నా కుమారి తనను ఆదేశించలేదు. అయినా ఆమె చెప్పలేనంతగా నిరుత్సా పడింది.

అయితే మరునాడు ఆమె వెళ్ళేసరికి నాగకుమారి టేబుల్‌మీద పించింది అదిచూసి అదిరిపడింది కోమలి

"మేడమ్ ఈ పుస్తకం?"

"సిద్ధేంద్రయోగి ఆశ్రమానికి నిన్ను పంపడానికి ముందే మరో ఏర్పాటు చేశాను" చెప్పింది నాగకుమారి.

కోమలి నాగకుమారి ప్రతిభకు మనసులోనే మరోసారి జో సమర్పించింది. అయితే రాత్రి చీకట్లో తనకు దొరకకుండా పో వ్యక్తి తమ శ్రేయోభిలాషి. శత్రువుకాదు అయితే ఆ వ్యక్తి ఎ



డిపార్ట్‌మెంట్‌వాడా? బయటివాడా? ఆ సంగతి అడిగినా నాగకుమారి చెప్పదు అందుకే కోమలి ఆ వ్యక్తి గురించి అడగాలనుకుని కూడా ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది.

"ఆ వ్యక్తి గురించి సమయం వచ్చినప్పుడు నేనే చెబుతాను. ప్రస్తుతానికి అది రహస్యం" ఆమె మనసులోని మాటను పసిగట్టి అంది నాగకుమారి

"అలాగే... అలాగే మేడమ్! నేను ఆ విషయం గురించి ఇక ఆలోచించను మేడమ్. ఈ రోజు కోర్టులో సెన్సేషనల్ న్యూస్ మీరు విన్నారు కదా మేడమ్" కోమలి ఉత్సాహంగా అడిగింది.

"అవును విన్నాను. మనం ఇప్పుడు నిశాంత ఇంటికే వెళ్తున్నాం" హఠాత్తుగా అంది నాగకుమారి

ఒక్కసారి ఎగిరి గంతేసినంత పనిచేసింది కోమలి. నిశాంతను, ప్రశాంతను చూడాలని ఆమెకు ఎప్పటినుంచో మహా ఉబలాటంగా వుంది.

ఆ మాట అంటూనే లేచి నిలుచుంది నాగకుమారి. సరిగ్గా అర గంటలో నాగకుమారి, కోమలి ఇద్దరూ నిశాంత ఇంటికి చేరుకున్నారు.

వాళ్ళిద్దరినీ చూడగానే నిశాంత, ప్రశాంత ఇద్దరూ సాదరంగా లేచి నిలబడి ఆహ్వానించారు.

అంతకుముందు రెండు గంటలనుంచి ఆ ఇంటికి కొద్దిదూరంలో ఉన్న చిన్న టిక్కీ హోటల్లో కూర్చుని జాగ్రత్తగా గమనిస్తున్నాడు జీవేందర్. ఆ సమయంలో నాగకుమారి ఆ ఇంటికి రావడం చూసి అతడి భృకుటి ముడిపడింది. ఒక క్రూరమైన నవ్వు ఒకే ఒక్కక్షణం అతడి పెదవుల మీద కదిలి అదృశ్యమైపోయింది. తరువాత అతడు అక్కడనుంచి లేచి వెళ్ళిపోయాడు.

సరిగ్గా అప్పుడు ముందు హాల్లో కూర్చుని వున్నారు నిశాంత, ప్రశాంత, కోమలి, నాగకుమారి నిశాంత అందరికీ టీ తెచ్చి ఇచ్చింది. కోమలి ఏం మాట్లాడో తోచక మౌనంగా వుండిపోయింది. అయితే అర

గంట గడిచినా నాగకుమారి కూడా ఏం మాట్లాడలేదు. ఆమె అలా మౌనంగా వుండిపోవడం చూసి కోమలి విస్తుపోయింది. అదేవిధంగా నిశాంత ప్రశాంత కూడా పెద్దగా ఏమీ మాట్లాడలేదు.

"ఈ ఇంట్లో ఇంకా ఎవరుంటారు?" చాలా సేపటి తర్వాత యదాలాపంగా అడిగింది కోమలి.

"మా అమ్మగారు ఒక్కరే ఉంటారు" నిశాంత చెప్పింది.

"ఏరి? కనిపించరేమిటి ఆవిడ?" వెంటనే అడిగింది కోమలి.

"అదొక పెద్ద విషాద గాథ" అని నిట్టూర్చింది నిశాంత. తరువాత రెండు నిముషాల మౌనం. తరువాత ఆమె వాళ్ళనందరినీ పక్కనే వున్న మరో గదిలోకి తీసుకెళ్ళింది.

ఆ గదిలో అన్నీ సంగీత పరికరాలే వున్నాయి. వీణ, వయోలిన్, తబలా, మృదంగం అన్నీ. అయితే అవన్నీ బాగా పాడయిపోయి శిథిలావస్థలో వున్నాయి.

ఆ గదిలో గోడమీద పెద్ద తెర ఒకటి వేలాడుతుంటే నిశాంత ఆ గదిలోకి రాగానే ఆ తెరను పక్కకులాగింది.

ఆ తెర వెనుక నృత్యభంగిమలో వున్న ఒక స్త్రీ మూర్తి పెయింటింగ్ వుంది. ఆ పెయింటింగ్‌లో వున్న స్త్రీ మూర్తి అందంచూసి కోమలి ముగ్ధురాలై పోయింది. అంతటి అందమయిన నర్తకీమణులు అరుదుగా వుంటారు.

"ఈమె...అంటే ఈ నాట్యభంగిమలో వున్న స్త్రీ మా అమ్మ ఒకనాటి ప్రఖ్యాత నాట్యతార చంద్రప్రభ" చెప్పింది నిశాంత.

"ఆమె ఏరి?"

మళ్ళీ అదే ప్రశ్న అడిగింది కోమలి.

"పాతిక సంవత్సరాలుగా ఈ గది పక్కనే వున్న మరో గదిలో తనను బంధించుకుందామె" విషాద భరితమైన స్వరంతో చెప్పింది నిశాంత.

ఉలిక్కిపడింది కోమలి.



"అంటే... అంటే పాతిక సంవత్సరాలుగా ఆమె గదిలోంచి బయటకు రాలేదా?"

"అవును!"

"అదెలా సాధ్యం?"

"అది అసాధ్యమే...కానీ మా అమ్మ దాన్ని సుసాధ్యం చేసింది. మానవ జాతి చరిత్రలో ఇలాంటి సంఘటనలు కనీవినీ ఎరుగనివి."

"అవును. ఈ విషయం బయటి ప్రపంచానికి తెలిస్తే షాక్ అయిపోతుంది ప్రపంచంలో వున్న పత్రికలన్నీ మీ అమ్మగారి గురించి ప్రముఖంగా రాస్తాయి. కానీ ఆమె అలా ఎందుకు ఆ గదిలో బందీగా వున్నారు?" కోమలి అడిగింది.

"అదొక విషాద గాథతోపాటు, పెద్ద రహస్యం కూడా. అది నాకూ పూర్తిగా తెలియదు."

"ఆమె ఇక ఎప్పటికీ బయటకు రారా?" కోమలి ఆందోళనగా అడిగింది.

"వస్తుంది. బహుశా ఆ రోజు త్వరలోనే రావొచ్చు. ఆమె తన వేదనా భరితమైన గాథను వినిపించిన రోజున ఈ మానవ సమాజం విస్తుపోతుంది. స్త్రీ వేదనకు అది పరాకాష్ఠ అవుతుంది" చెప్పింది నిశాంత.

కోమలికి అంతా అయోమయంగా వుంది. ఆ నిముషంలో భూగోళాన్నే కదిలించి, పెకిలించి వేయటానికి జన్మించిన యువతుల్లా కనిపించారు నిశాంత, ప్రశాంత. కోమలి వాళ్ళవైపు ఆరాధనగా చూస్తుండిపోయింది.

ఆమెకు ఏదీ బోధపడలేదు. కానీ పూర్తిగా బోధపడిన భావన మాత్రం ఏర్పడింది.

మరో అయిదు నిముషాల తర్వాత కోమలి, నాగకుమారి ఇద్దరూ బయటకొచ్చి జీపులో కూర్చున్నారు. అప్పటికీ నాగకుమారి ఏమీ మాట్లాడలేదు.

ఆమె ఎందుకంత మౌనంగా వుంది?

చటుక్కున ఫ్లాష్‌లా వెలిగింది కోమలి మస్తిష్కంలో.

నాగకుమారి ఏమీ మాట్లాడలేదంటే నిశాంత, ప్రశాంత ఇద్దరి గురించి అంతకుముందే నాగకుమారికి చాలా బాగా తెలుసు.

"నీ ఊహ నిజమే!"

జీప్ స్టార్ట్ చేస్తూ అంది నాగకుమారి.

ఉలిక్కిపడి చూసింది కోమలి.

ఎంత పర్ఫెక్ట్ థాట్ రీడింగ్.

"కోమలీ! నువ్వంటే నాకు చాలా ఇష్టం. చాలా నమ్మకం. అయినా కొన్ని విషయాలు నీనుంచి రహస్యంగా దాచవల్సి వచ్చింది. అయితే అన్నీ విడమర్చి చెప్పేరోజు అతి త్వరలోనే వస్తుంది. అప్పటివరకు ఈ తెర తప్పదు. ఎందుకంటే నేను అలా అని కొందరికి మాట ఇచ్చాను" అంటూ జీప్ ముందుకు దూకించింది నాగకుమారి.

* * * *

రాత్రి తొమ్మిది గంటలు కావస్తోంది.

శరభయ్య అప్పుడే నైట్ డ్యూటీకోసం వచ్చి తన కుర్చీలో కూర్చోబోయాడు.

అంతలో నాగకుమారి ఛాంబర్ తలుపులు తెరుచుకుని ఒక యువతి బయటకు వచ్చింది.

హైహీల్స్, బాబ్డ్‌హెయిర్, నల్లటి జీన్స్ ప్యాంట్, దానిమీద ఎర్రటి జర్కిన్ వేసుకుని వుందా యువతి

"ఎవరో ఆంగ్లో ఇండియన్‌లా వుంది" ఆమెను చూస్తూ మనసులోనే అనుకున్నాడు శరభయ్య.

"వాట్ ఈజ్ యువర్ నేమ్?"

ఆ యువతి నేరుగా శరభయ్య దగ్గరకొచ్చి స్టయిల్‌గా ఇంగ్లీష్‌లో అడిగింది.

శరభయ్య కంగారుపడుతూ ఆ యువతివైపు చూశాడు.

"శ...శరభయ్య" శరభయ్య తన పేరు చెప్పబోయి తడబడ్డాడు. ఫకాలున నవ్విందా యువతి. తరువాత అప్పటివరకు ఆ



ముఖాన్ని సగానికి పైగా కప్పేస్తున్న హేట్ తీసి శరభయ్య వైపు చూసింది.

"ఇంకా నన్ను గుర్తుపట్టలేదా శరభయ్యా. నేను కోమలిని" ఆమె ఇంకా నవ్వుతూనే వుంది.

"మేడమ్...మేడమ్...మీరా ఎంతాశ్చర్యం! మిమ్మల్ని పిసరంత కూడా గుర్తుపట్టలేకపోయాను. ఈ మారువేషం ఎందుకు మేడమ్?"

వింతగా చూస్తూ అడిగాడు.

"నీతో ఎక్కువసేపు మాట్లాడే టైమ్ లేదు. నేను సిద్ధేంద్రయోగి ఆశ్రమంలోనికి ఇన్వెస్టిగేషన్ కోసం వెళ్తున్నాను. చాలా ప్రమాదకరమైన ఎస్సైన్‌మెంట్. నేను నా జీవితాన్ని పణంగాపెట్టి సిద్ధేంద్రయోగి అనే క్రూర జంతువు గుహలోనికి వెళ్తున్నాను. అందుకని జీవితమ్మీద గబగబా నాలుగు కొటేషన్స్ చెప్పు విని వెళ్ళిపోతాను" అడిగింది కోమలి.

శరభయ్య రెండు నిమిషాలు కోమలివైపు తేరిపార చూస్తుండిపోయాడు. తరువాత అతడి పెదవులు నెమ్మదిగా కదిలాయి.

"కాళ్ళు తడవకుండా సముద్రాన్ని దాటగలిగిన మేధావి సైతం కళ్ళు తడవకుండా జీవితాన్ని దాటలేడు"

"ఫెంటాస్టిక్ కొటేషన్!"

"జీవితం సిగరెట్టు లాంటిది. చివరకు మిగిలేది బూడిదే"

"బావుంది...బావుంది"

"ఆశయంలేని జీవితం చుక్కానిలేని ఓడలాంటిది"

"ఇదికూడా బావుంది"

"ప్రతి మనిషీ జీవితం అనే తన డైరీలో ఒక కథ రాయాలనుకుని, మరొకటి రాసి ముగించేస్తాడు. తరువాత ఎప్పుడో చేయవలసిన పనిని చేసిన పనితో పోల్చుకుని బాధపడతాడు"

"ఇది సైతం బావుంది. కానీ నేను చేయబోతున్న ప్రమాద యాత్రకు సరిగ్గా అతికే కొటేషన్ ఒక్కటీ చెప్పలేదు నువ్వు" కోమలి అంది.

రెండు నిముషాలు మౌనంగా వుండిపోయాడు శరభయ్య. తర వాత అతడి పెదవులు ఎందుకో ఒక్క క్షణం కంపించాయి.

"జీవితం అనేది ఒక సాహసకృత్యం. అటువంటి సాహసాల్లో చావుకూడా ఒకటి"

చటుక్కున చెప్పాడు శరభయ్య.

ఆ కొటేషన్ విన్న మరుక్షణమే ఎందుకో కోమలి శరీరం ఒక్క సారిగా గగుర్పొడిచింది.

ఆమె హృదయం తీవ్రంగా స్పందించింది ఆ మరుక్షణం చక చకా అడుగులు వేసుకుంటూ అక్కడినుంచి సిద్ధేంద్రయోగి ఆశ్రమం వైపు నడవసాగింది. ఆమె ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నకొద్దీ ఆమె చెవుల్లో ఎవరో బిగ్గరగా ఘోషిస్తున్నారు.

"జీవితం అనేది ఒక సాహస కృత్యం. అటువంటి సాహసాల్లో చావుకూడా ఒకటి" ఆమె నడుస్తోంది నిర్భయంగా...!

* * * *

సిద్ధేంద్రయోగి ఆశ్రమం భక్తులతో నిండిపోయి వుంది.

ఆ సమయంలో అక్కడ హాజరైవున్న భక్తుల్లో పురుషులకన్నా స్త్రీల సంఖ్యే అధికంగా వుంది.

ఆశ్రమంలోనికి ప్రవేశిస్తున్న భక్తులందరూ లోపల ఉన్న పెద్ద హాల్లోకి వెళ్ళి వరుసగా కూర్చుంటున్నారు. సిద్ధేంద్రయోగి శిష్యు భక్తులను దగ్గరుండి సకల మర్యాదలతో లోనికి తీసుకుని వెళ్తున్నారు.

హాలుకు చివరి భాగాన వున్న పెద్ద వేదిక పూలమాలలతో దివ్యం అలంకరించబడి వుంది. అయితే వేదికమీద ఎవరూ లేరు.

భక్తులతోపాటు లోనికి ప్రవేశించిన కోమలి హాల్లో అందరికన్నా అఖరి వరుసలో కూర్చుని అక్కడి వాతావరణాన్నంతటినీ నిశితంగా గ నించసాగింది హాల్లో ఆశీనులైవున్న భక్తులందరి దృష్టి వేదికమీదే కేం కృతమై వుంది. దాన్నిబట్టి సిద్ధేంద్రయోగి ఆ వేదికమీదనుండి అంద దర్శనమిస్తాడని ఊహించింది కోమలి.



అ హాల్లో చుట్టూ అమర్చి వున్న స్టీరియో స్పీకర్లలోంచి సిద్ధేంద్ర యోగి మహిమలను ఎవరో శ్రావ్యంగా ఆలాపిస్తున్నారు. ఆ భక్తి గీతాలు వింటూ భక్తులు పరవశించిపోతున్నారు. మధ్య మధ్యలో మరీ భక్తిభావం మితిమీరినపుడు "కలియుగ దైవం భగవాన్ సిద్ధేంద్రయోగికీ జై" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు.

హాల్లో చివరి భాగాన కూర్చున్న కోమలి చుట్టూ ఒకసారి పరికించి చూసింది. ఆమె తననెవరూ గమనించలేదని నిర్ధారించుకున్న తర్వాత తన జీన్స్ పేంట్ జేబులోంచి చిన్న మినీకెమేరా బయటకు తీసి జాగ్రత్తగా హాండ్ కర్చీఫ్‌లో చుట్టి పట్టుకుంది.

ఆ కెమేరా చక్కగా ఆమె అరచేతి మధ్యలో ఇమిడిపోయింది. అది చాలా శక్తివంతమైన కెమేరా. దాంతో ఫ్లాష్ లేకుండా చీకట్లో కూడా ఫోటోలు తీయవచ్చు. ఆ కెమేరా రూపంలో చిన్నదే అయినా వంద అడు గుల దూరంవరకు కవర్ చేస్తుంది. అందులో వుండే ఫిలిమ్ కేసెట్ కూడా చాలా చిన్నగా వుంటుంది. మామూలు కెమేరాల్లోవలె అందులోనూ ముప్పైఆరు స్నాప్స్ వుంటాయి. తర్వాత మళ్ళీ ఆ కెమేరా లోనికి మరో కేసెట్ కూడా అతి సులభంగా ఎక్కించవచ్చు.

కోమలి కెమేరాను జాగ్రత్తగా రెండు అరచేతుల మధ్య అమర్చు కుంది. తర్వాత రెండు చేతులెత్తి సిద్ధేంద్రయోగికి జేజేలు పలుకుతున్నట్టు నటిస్తూ చకచకా ఆ హాలును ఫోటోల్లో బంధించింది.

సరిగ్గా ఆ సమయంలో ఎస్పి నాగకుమారి తన ఛాంబర్‌లో వున్న వైర్‌లెస్ సెట్ దగ్గర కూర్చుని తన మెసేజ్ కోసం ఎదురు చూస్తుంటుం దని కోమలికి తెలుసు. అందుకే వెంటనే ఆమె దృష్టి ఆమె వేలికున్న ఉంగరమ్మీద పడింది. ఆ ఉంగరంలోనే నాగకుమారి చిన్న వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ అమర్చి ఇచ్చింది.

కోమలి మరోసారి చుట్టూ చూసి ఉంగరం వున్న కుడిచేతిని తన నోటి దగ్గరకు జరుపుకుంది.

"నేను భగవాన్ సన్నిధికి చేరుకున్నాను"

"నేను భగవాన్ సన్నిధికి చేరుకున్నాను"

"నేను భగవాన్ సన్నిధికి చేరుకున్నాను"

మూడుసార్లు చకచకా చెప్పింది. కోమలి అలా అంటున్నపుడు ఆ హాల్లో ఆ చుట్టూ సిద్ధేంద్రయోగి శిష్యులు కూడా నిలుచుని వున్నారు. కానీ ఆమె అలా ఒక సీక్రెట్ మెసేజ్ పంపుతోందని ఎవరికీ అనుమానం రాలేదు. ఆమె భక్తి పారవశ్యంతో అలా గొణుక్కుంటున్నదని వాళ్ళు భావించారు.

సరిగ్గా అదే సమయంలో తన గదిలో కూర్చుని వున్న నాగకుమారి కోమలి పంపిన మెసేజ్ విని ఆనందించింది. కోమలి శక్తిసామర్థ్యాలమీద ఆమెకు పూర్తి విశ్వాసం వుంది. తెల్లవారేలోగా కోమలి సిద్ధేంద్రయోగి ఆశ్రమంలో జరుగుతున్న రహస్య కార్యకలాపాలకు సంబంధించిన ఫోటోలు సంపాదించి తేగలిగితే మరునాడు సాయంత్రానికల్లా సిద్ధేంద్రయోగిని చట్టానికి అప్పగించవచ్చునని నాగకుమారి ఎదురుచూస్తూ తన ఆఫీసులోనే కూర్చుని వుంది.

హాల్లో కూర్చున్న కోమలి మెసేజ్ పంపిన రెండు నిముషాల తర్వాత ఆ హాల్లో హఠాత్తుగా భక్తిగీతాలు ఆగిపోయి పూర్తి నిశ్శబ్దం వ్యాపించింది. ఆ మరుక్షణం ఆ హాల్లో ఎక్కడనుంచో సాంబ్రాణి ధూపం దట్టంగా అలుముకుంది.

"ఇక భగవాన్ సిద్ధేంద్రయోగి ప్రత్యక్షమవుతారు" కోమలి తన ఎదురుగా కూర్చుని వున్న స్త్రీ మరో స్త్రీ చెవిలో గుసగుసగా చెప్పగా విన్నది.

'ప్రత్యక్షం కావడం ఏమిటి?' ఒక్కక్షణం కోమలికి ఏమీ బోధపడలేదు. కానీ హాల్లో దట్టంగా పొగ అలుముకుంటున్నకొద్దీ అక్కడ ఏదో మాయ కాదు మంత్రం కాదు ఏదో ట్రిక్ జరుగబోతోందని ఆమె అర్థం చేసుకుంది. ఆ పొగలో అతి తక్కువ మోతాదులో మత్తు నిండి వుందని కూడా కోమలి గమనించింది. అలాంటివన్నీ అక్కడ వుంటాయని ముందే తెలుసుగనుక తన శరీరమ్మీద ఇరవైనాలుగు గంటలవరకు ఏ విధమైన మత్తుమందు కూడా ప్రభావం చూపించకుండా కోమలి ఇంజక్షన్ తీసుకొని వచ్చింది.



ఒక్క నిముషం తర్వాత హాల్లో వున్న వాళ్ళందరూ మళ్ళీ పెద్దపెట్టున జయ జయధ్వానాలు చేయసాగారు. కోమలి తనూ వాళ్ళతో శృతి కలిపింది. ఆవరించిన కొద్దిపాటి మత్తువల్ల అందరూ అర్ధనిమీలిత నేత్రాలతో చూస్తున్నారు. అదొక విచిత్రమైన స్థితి. కోమలి మాత్రం కళ్ళు చించుకుని మరీ జాగ్రత్తగా చూస్తోంది.

ఆమె అలా చూస్తుండగా వేదిక వెనుకవున్న గోడ చటుక్కున పక్కకు జరిగి అదృశ్యమైంది. సింహాసనంతో సహా సిద్ధేంద్రయోగి చిరునవ్వులు చిందిస్తూ అందిరికీ అభయహస్తమిస్తూ ముందుకొచ్చాడు.

కోమలి రెండు అరచేతులమధ్య కెమేరాను ఇముడ్చుకుని ఆ దృశ్యాలన్నింటినీ ఫోటోలు తీసింది. సిద్ధేంద్రయోగి ప్రదర్శించిన ట్రిక్ ఏమిటో వెంటనే తెలుసుకుందామె.

రెండు నిముషాల తర్వాత ఆ హాల్లో సిద్ధేంద్రయోగి స్వరం గంభీరంగా వినిపించింది.

"భక్తులారా? నేను మీ అందరికోసమే రాత్రింబవళ్ళు ప్రార్థనలు చేస్తున్నాను. యజ్ఞాలు చేస్తున్నాను నాలో భగవదంశ వుందని మీ అందరికీ తెలుసు. దాన్ని సార్థకం చేసుకోవడం కోసమే నేను సర్వమత సమానత్వాన్ని చాటిచెబుతూ ఈ భూమ్మీద వున్న వారందరికీ మోక్షమార్గం ప్రసాదించాలని రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నాను. నన్ను నమ్మి నా సన్నిధికి వచ్చిన మీ అందరికీ మోక్షం ప్రాప్తించుగాక...తథాస్తు!"

అలా సిద్ధేంద్రయోగి మంద్ర గంభీరస్వరంతో అరగంటసేపు ఉపన్యసించాడు. తర్వాత అతడి ఉపన్యాసం ఆగిపోయిన వెంటనే భక్తులందరూ ఒక్కొక్కరే లేచి వెళ్ళి అతడికి పాదాభివందనం చేస్తూ తాము తెచ్చిన కానుకలను అతడికి సమర్పిస్తున్నారు. పాదాభివందనాలు, కానుకలు చిరునవ్వుతో స్వీకరిస్తూ "మోక్ష మందిరం లోనికి వెళ్ళి ప్రసాదం తీసుకుని మోక్షాన్ని ప్రాప్తించుకోండి" అని సిద్ధేంద్రయోగి ప్రత్యేకంగా చెబుతున్నాడు. అయితే పాదాభివందనాలు చేసి కానుకలు సమర్పించి వస్తున్న భక్తుల్లో వృద్ధులను ఒక గదిలోనికి, పడుచువాళ్ళను మరో గది

లోనికి పంపిస్తున్నారు సిద్ధేంద్రయోగి శిష్యులు. దూరంనుండి అంతా గమనిస్తున్న కోమలికి వాళ్ళు అలా ఎందుకు చేస్తున్నారో ఏమాత్రం బోధపడలేదు. అసలు 'మోక్షమందిరం' అంటే ఏమిటి? ఎలా వుంటుంది? అక్కడ అందరికీ లభించే ప్రసాదం ఏమిటి? ప్రాప్తించే మోక్షం ఏమిటి? కోమలి పరిపరి విధాలుగా ఆలోచిస్తూ తనూ వరుసలో నిలబడి సిద్ధేంద్రయోగి వద్దకు నడవసాగింది.

పదిహేను నిముషాలు గడిచిన తర్వాత కోమలి సిద్ధేంద్రయోగి దగ్గరకు చేరుకుంది. ఆమెకు లోలోపల చాలా అసహ్యంగా వుంది. కానీ తప్పదు గనుక అంతులేని భక్తి నటిస్తూ అతడికి పాదాభివందనం చేసింది. తర్వాత తన మెడలో వున్న బంగారపు గొలుసుతీసి అతడికి కానుకగా సమర్పించింది. అప్పటికే అక్కడ ఎన్నో రకాల బంగారు ఆభరణాలు డబ్బు కుప్పగా పడి వున్నాయి. భక్తి పేరుతో ప్రజలను అతడు ఎంతగా దోచుకుంటున్నాడో ప్రత్యక్షంగా చూసింది కోమలి. ఆమె అంతకుముందే రెండు చేతులెత్తి మొక్కుతున్నట్టు నటిస్తూ అక్కడ పోగుపడిన ధనరాసులను కూడా తన మినీ కెమేరాలో బంధించింది. ఆ సమయంలో తన చేతుల మధ్య ఉన్న కెమేరా ఎవరికీ కనిపించకుండా వుండటానికి ఎంతో శ్రమపడవలసి వస్తుంది. అప్పుడు గనుక తను పట్టుబడిపోతే అంతా సర్వనాశనం అయిపోతుంది. అలా జరక్కుండా చూడమని ఆమె మనసులోనే వేయి దేవుళ్ళకు మొక్కుకుంది

అయితే తన పాదాలకు మొక్కి లేచినిలబడిన కోమలివైపు సిద్ధేంద్రయోగి ప్రత్యేకంగా చూశాడు. అతడి దృష్టి ఆమె శరీరాన్నంతటినీ అణువణువునా పరిశీలించడాన్ని కోమలి గమనించింది. అతడు ఎందుకలా చూశాడు. కొంపదీసి తనెవరో అతడు తెలుసుకోలేదు కదా?

ఆ ఆలోచన రాగానే కోమలి ఒక్కక్షణం కంపించింది. సరిగ్గా అప్పుడే సిద్ధేంద్రయోగి శిష్యుడు వచ్చి ఆమెను మరో గదిలోనికి తీసుకుని వెళ్ళాడు. హాయిగా ఊపిరి పీల్చుకుంది కోమలి.

ఆ గదిలో కొచ్చిన తర్వాత సిద్ధేంద్రయోగి శిష్యుడు చిక్కటి ద్రవంతో నిండివున్న ఒక గ్లాసును ఆమె చేతికిచ్చాడు. అంతకుముందు



సిద్ధేంద్రయోగి చెప్పిన ప్రసాదం అదే అయివుంటుందని తెలుసుకుంది కోమలి. ఆమె తన చేతిలో వున్న గ్లాసువైపు ఒక్కక్షణం తేరిపార చూసింది.

"ప్రసాదం తీసుకోండి. ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది ఈ రోజు. మీరు త్వరగా ప్రసాదం స్వీకరిస్తే మోక్ష మందిరానికి తీసుకుని వెళ్తాను" నమ్రత నటిస్తూ చెప్పాడు యోగి శిష్యుడు.

కోమలి ఇంక ఆలోచించదల్చుకోలేదు ఆమె వెంటనే గ్లాసులోని ద్రవాన్ని గటగటా తాగేసింది అది అన్నిరకాల పళ్ళతో తయారుచేసిన రసం. అందులో ఎక్కువ మోతాదులో మత్తుమందు కలిపి వుంటుందని వూహించింది కోమలి.

ఆమె చేతిలోంచి ఖాళీగ్లాసు అందుకుంటూ ఆమెవైపు తృప్తిగా చూశాడు శిష్యుడు. ఆ మత్తుమందు పని చేయకుండా ఆమె ముందే ఇంజక్షన్ తీసుకుని వచ్చింది గనుక ఆమె కొద్దిక్షణాలు మామూలుగానే వుంది. అది చూసి శిష్యుడు ఆశ్చర్యంలో మునిగిపోయాడు. పరిస్థితి అర్థం చేసుకున్న కోమలి వెంటనే కావాలని అటూ, ఇటూ తూలిపోతూ తప్పటడుగులు వేయసాగింది.

అప్పటివరకు నమ్రత నటిస్తూ నిలుచునివున్న శిష్యుడు హఠాత్తుగా కామపిశాచిలా మారిపోయాడు.

అతడి కళ్ళల్లో కామం బుసకొడుతుండగా కోమలి దగ్గరికొచ్చి ఆమె తూలి కిందపడకుండా పట్టుకున్నాడు. ఆ మరుక్షణం అతని చేతులు ఆమె సుకుమారమైన శరీరమ్మీద పరుగులు పెట్టసాగాయి. ఆమె సమున్నతమైన వక్షోజాలు అతడి చేతుల్లో నలిగిపోతున్నాయి.

వాణ్ని అక్కడే నరికి పోగులు పెట్టాలని వుందామెకు. కానీ తానొక మహత్తరమైన కార్యాన్ని సాధించడానికి అక్కడకు వచ్చింది. ఆమె తొందరపడి అల్లరిచేస్తే అంతా అభాసుపాలైపోతుంది. అందుకే ఆమె మౌనంగా అతడి జుగుప్సాకరమైన చర్యలను భరించసాగింది.

అతడి చేతులు ఆమె వక్షోజాలమీద నుండి కిందకు జారి ఇంకా ఇంకా కిందకు పాకే ప్రయత్నం చేస్తున్నాయి. మరో నిముషం ఆగితే

ఏం జరిగేదో అంతలో ఆ గదిలోకి సిద్ధేంద్రయోగి ప్రవేశించాడు. అతణ్ణి చూడగానే శిష్యుడు కోమలిని వదిలేసి దూరం జరిగాడు. అయినా అక్కడ జరుగుతున్న దేమిటో వెంటనే గ్రహించి శిష్యుడిమీద మండిపడ్డాడు.

"ఇక్కడ ఇలాంటి పనులు చేయవద్దని నీకెన్నిసార్లు చెప్పాలి. ఈ చిలకను నేను మంత్రిగారికోసం సెలెక్టు చేశాను. దాన్ని వెంటనే మోక్ష మందిరానికి తీసుకునిరా!" అంటూ సిద్ధేంద్రయోగి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ ముందుకు నడిచాడు. కోమలి స్పృహలో లేదని అతడి నమ్మకం.

సిద్ధేంద్రయోగి శిష్యుడు వెంటనే కోమలిని తీసుకుని రెండు గదులు దాటి ఒక పెద్ద హాల్లోకి ప్రవేశించాడు. అప్పటికే ఆ హాల్లో జరుగుతున్న ఘోరాలు చూసి కోమలి కొయ్యబారిపోయింది.

అదొక విశాలమైన హాలు. ఆ హాల్లో వున్న స్త్రీ పురుషులందరూ పూర్తిగా నగ్నంగా వున్నారు. గ్రూప్ సెక్స్- అందరూ సృష్టికార్యంలో మునిగిపోయి వున్నారు. అక్కడ వున్న పురుషులందరూ నగ్నంగావున్న శరీరాలతో ఆడుకుంటున్నారు. పూర్తిగా మత్తులో లీనమైన స్త్రీలు వాళ్ళతో పూర్తిగా సహకరిస్తూ ఆ హాల్లో నగ్నంగా పొర్లాడుతున్నారు.

సిద్ధేంద్రయోగి హాలు మధ్యభాగంలో నిలబడి తన్మయత్వంతో ఆ కామ కలాపాలను చూస్తున్నాడు. నగ్నంగా వున్న స్త్రీలందరినీ చూస్తున్న కొద్దీ అతడి కళ్ళు క్రూరంగా మెరిసిపోతున్నాయి.

కోమలి షాక్‌నుండి తేరుకొనేలోగానే యోగి శిష్యుడు ఆమె దుస్తులను హాల్లో గోడ పక్కకు విసిరేసి బయటకు వెళ్ళిపోయాడు. కోమలి గుండె ఆగినంత పనైంది. అది తను నగ్నంగా నిలబడి వున్నందుకు కాదు. ఆమె వెంట తెచ్చుకున్న కెమేరా అంతకుముందే జర్కిన్ జేబులోనికి తోసివేసిందామె. ఎలా దాన్ని సంపాదించటం? తూలుకుంటూ అలా నిలబడి చుట్టూ చూస్తూ కూడా ఏమీ తెలియని దానిలా నటించ సాగిందామె.

కోమలి అద్భుత సౌందర్యరాశి. ఆ సమయంలో ఆ హాల్లో కోమలిని మించిన అందమైన స్త్రీలు మరెవరూ లేరు. నగ్నంగా దివ్యమయిన



సౌందర్యాన్ని ప్రదర్శిస్తూ నిలుచుని వున్న కోమలివైపు క్రూరంగా ఒక్క నిముషంసేపు చూసి తర్వాత హాల్లో మరోవైపు వెళ్ళాడు సిద్ధేంద్ర యోగి.

"మంత్రిగారూ ఈ రోజు మీకు గొప్పవిందు. మీకోసం అద్భుత మయిన చిలక వచ్చింది రండి."

జుగుప్సాకరంగా నవ్వుతూ చెప్పాడు సిద్ధేంద్రయోగి. అప్పటి వరకు నగ్నంగా వున్న ఎందరో స్త్రీలమధ్య పొర్లాడుతున్న మంత్రి తల పైకెత్తి చూశాడు.

అతణ్ణి చూడగానే కోమలి మరోసారి కొయ్యబారిపోయింది. ఆతను హోం మినిస్టర్. అతడికి కొద్ది దూరంలో మరికొందరు ఎమ్మెల్యేలు, కొందరు సినిమావాళ్ళు కూడా వుండటాన్ని గమనించింది కోమలి.

అంటే అంటే ఆ స్త్రీలు మత్తుమందు తీసుకున్న పురుషులు రాక ముందే అక్కడ మంత్రులూ, సినిమా స్టార్స్ సిద్ధంగా వున్నారు. వాళ్ళు మత్తుమందు తీసుకోలేదు, కేవలం మత్తులో జోగుతున్న స్త్రీలను అనుభవించడం కోసం వచ్చారు.

సిద్ధేంద్రయోగి చేస్తున్న మరో భయానకమైన ఘోరకృత్యం ఇది బయటి ప్రపంచంలో వున్న స్త్రీలమీద, కాలేజీ విద్యార్థినుల మీద మత్తుమందు ఆహారపదార్థాల్లో పెట్టి ప్రయోగించడమే ఘోరమనుకుంటే భక్తిభావంతో ఆశ్రమానికొచ్చిన స్త్రీలకు మత్తుమందులిచ్చి వాళ్ళకు తెలియకుండా వాళ్ళ శీలాలను అపహరింపచేస్తున్నాడు. ఏమీ ఎరుగని స్త్రీలను అనేకమంది మగవాళ్ళతో సెక్స్‌లో ముంచెత్తి నైతికంగా స్త్రీజాతిని పతనం చేయాలనుకుంటున్నాడు అతడు.

అంతేగాక ఒకవైపు అమాయకమైన స్త్రీలను పాడుచేస్తూ వాళ్ళను మంత్రులకు, రాజకీయనాయకులకు ఎరగావేసి తన కార్యకలాపాలను ఎవరూ అడ్డుకోకుండా చూసుకుంటూ యధేచ్ఛగా తన ఘోరకృత్యాలను కొనసాగిస్తున్నాడు.

అక్కడ ఎందరో వివాహితులయిన స్త్రీలు, పిల్లలు, తల్లులు, వివా

హాలు కాని కన్యలు ఎందరో నగ్నంగా పొర్లాడుతున్నారు. వాళ్ళ అ మతి లేకుండా వాళ్ళ శరీరాలతో ఆడుకుంటూ అన్యాయంగా వాళ్ళ అనుభవిస్తున్నారు.

అక్కడ వున్న మగవాళ్ళందరూ ఎగబడి స్త్రీలను అనుభవిస్తు ఒక్క సిద్ధేంద్రయోగి మాత్రం ఏ స్త్రీని తాకటంలేదు పైగా అత నగ్నంగా లేడు. అందుకు కారణం ఏమిటి? అంటే అతడికి ఏదో సె సర్వైర్షన్ వుంది. అతడు స్త్రీజాతిమీద పగబట్టడానికి అదికూడా కారణం కావచ్చు ఆ కారణం ఏమై వుంటుంది? అంతకుముందే కావా నేలమీద కూలిపోయి ఆలోచించసాగింది కోమలి.

సిద్ధేంద్రయోగి అంతలో హోం మినిస్టర్‌ను తీసుకుని కోమలి రాసాగాడు.

హోం మినిస్టర్ వచ్చి తన శీలాన్ని అపహరిస్తాడు. ఆ అ నుండి ఎలా తప్పించుకోవాలి? ఆమె తీవ్రంగా ఆలోచించసాగింది

అయితే సరిగ్గా అప్పుడే అనుకోని సంఘటన ఒకటి జరిగి సిద్ధేంద్రయోగి శిష్యులు నలుగురు రొప్పుకుంటూ ఆ హాల్లోకి ప్రవేశిం అప్పుడు వాళ్ళ భుజాలకు అతి శక్తివంతమయిన మెషిన్‌గన్స్ వే తున్నాయి.

"భగవాన్... డేంజర్... ఒక లేడీ సబ్‌ఇన్‌స్పెక్టర్ వుంగర వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ బిగించుకుని మరీ మన ఆశ్రమంలోకి ప్ర శించిందట" కంగారుపడుతూ చెప్పాడు ఒక శిష్యుడు.

అతడు ఆ మాట చెప్పగానే షాక్ అయిపోయి చూశాడు సిద్ధే యోగి. అతడి పక్కనేవున్న హోం మినిస్టర్ మరీ కంగారు సాగాడు.

"ఈ సమాచారం ఎందుకింత ఆలస్యంగా అందింది?" రూపం దాల్చి అడిగాడతడు.

"ఇవ్వాళ సాయంత్రంనుండి మన ఫోన్లన్నీ డెడ్ అయివున్నా అందుకనే సమాచారం అందటంలో ఆలస్యం జరిగింది"

పళ్ళు పటపట కొరికాడు సిద్ధేంద్రయోగి.



"ఇదంతా ఆ దెయ్యం నాగకుమారి పన్నాగం. ఒసే! నాగకుమారీ నేను స్త్రీజాతిని అన్నివిధాలా సర్వనాశనం చేయడానికి అవతరించిన వాణ్ని. నువ్వు నన్ను ఏమీ చేయలేవు.

"ఒరేయ్... డిటెక్టర్స్‌తో అణువణువూ గాలించి ఆ లేడీ సబ్ ఇన్స్‌పెక్టర్ని పట్టుకోండి ఎదురు తిరిగితే కాల్చిపారేయండి" ఆజ్ఞాపించాడు అతడు.

అయిపోయింది తన పని...నేలమీద పడుకుని మత్తులో మునిగి వున్నట్లు నటిస్తున్న కోమలి మనసులోనే అనుకుంది. అయినా ఆమె నిరుత్సాహపడలేదు. అధైర్యపడలేదు. ఎందుకో ఆమెకు బయలుదేరే సమయంలో శరభయ్య చెప్పిన ఆఖరి కొటేషన్ గుర్తుకొచ్చింది.

"జీవితమనేది ఒక సాహసకృత్యం. అటువంటి సాహసాల్లో చావు కూడా ఒకటి."

కోమలి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ముందుగా తన చేతికున్న ఉంగరాన్ని చాలా జాగ్రత్తగా దూరంగా విసిరేసింది. తర్వాత నెమ్మదిగా పాక్కుంటూ తన జర్కిన్ వద్దకు వెళ్ళింది.

సిద్ధేంద్రయోగి మనుషులు హాల్లో ఆ చివరినుంచి వెదుక్కుంటూ వస్తున్నారు. చావైనా, బతుకైనా సిద్ధమే. తనుమాత్రం ఒక్క క్షణం ఆలస్యం చేయకూడదు అనుకుంది కోమలి.

ఇంత జరుగుతున్నా ఆ హాల్లో వున్న స్త్రీ పురుషులు ఏమీ పట్టనట్లు సృష్టికార్యంలో మునిగి తేలుతున్నారు.

కోమలి ముందుగా జర్కిన్‌లోంచి కెమెరా అందుకుని తర్వాత ఆమె సుడిగాలిలా ఒక్క ఉదుటున లేచి నిలబడి శరవేగంతో ఆ హాల్లో జరుగుతున్న కామకలాపాలను ఫోటోలు తీసి, చేతికందిన చీరను ఒంటికి చుట్టుకుని ఆ హాల్లోంచి బయటకు పరుగుతీసింది. అదంతా కేవలం కొద్ది క్షణాల్లో జరిగింది.

అప్పుడు జరిగిందేమిటో తెలుసుకున్న సిద్ధేంద్రయోగి మనుషులు ఆ మరుక్షణం వేటకుక్కల్లా కోమలిని అనుసరించి బయటకు పరుగు తీశారు.

* * * *

సిద్ధేంద్రయోగి ఆశ్రమంలో ఊపిరి బిగపట్టి పరుగుతీస్తోం
కోమలి. అ స్తవ్యస్తంగా ఆమె ఒంటికి చుట్టుకున్న చీర పదే పదే జారిప
కాళ్ళకు అడ్డం పడుతోంది. అప్పటికే ఆమె రెండుసార్లు కిందపడింది

ఆమె నుదురు చిట్లింది. ఆమె మోకాలి చిప్పలు పగిలిపోయాయి
అయినా ఆమె లెక్కచేయకుండా పరుగెత్తుతూనే ఆ ఆశ్రమంలోని అ
ణువణువూ ఫోటోలు తీస్తోంది.

సిద్ధేంద్రయోగి మనుషులు ఆమెను వెన్నంటి పరుగెత్తుకుని వస్తు
న్నారు. వాళ్ళ వెనుక సిద్ధేంద్రయోగి కూడా ఒక గదిలోంచి మరో గ
దిలోకి పరుగులు తీస్తున్నాడు.

"దాన్ని పట్టుకోండిరా బాస్టర్డ్స్...దాన్ని చంపొద్దు ప్రాణాల
పట్టుకోండి...ఊ క్విక్" అతడు గొంతు చించుకుంటూ అరుస్తున్నాడు

పరుగెత్తుతున్న కోమలి ఆ మాట విని బలంగా ఊపిరి పీ
కుంది. అంటే తను వాళ్ళకు కొద్ది దూరంలో వున్నా వాళ్ళు తనను ఏ
చేయరు అని ఆమెకు అర్థమయింది. ఆ ఆలోచన ఆమెకు కొత్త ఉ
త్సాహాన్నిచ్చింది.

తన శరీరంలో ఓపిక వున్నంతవరకు తను వాళ్ళకు అందీ అ
కుండా పరుగెడుతూ ఆశ్రమానికి సంబంధించిన ఫోటోలన్నీ తీయా
లని నిర్ణయించుకుందామె.

అంతటి భయానకమైన అపదసమయంలో సైతం ఆమెలో
కొంచెం కూడా ప్రాణభయం లేదు. తన ప్రాణాలు ఎంతసేపు వుంటా
యో, ఎప్పుడు పోతాయో కూడా ఆమెకు తెలియదు. అయినా ఆమె ల
క్ష్యంలో తనను గురించిన ఆలోచనే లేదు.

స్త్రీజాతిమీద పగబట్టిన నరరూప రాక్షసుడు సిద్ధేంద్రయో
గి ఆట కట్టు పెట్టాలి. అతడి భయంకర నిజస్వరూపం ప్రపంచానికి వె
ల్లడి చేయాలి. అదొక్కటే ఆమె ఏకైక కోరిక.

శరీరంలోని చివరి రక్తపు బొట్టుని కూడా దేశం కోసం ధారపోస్తా
నని ఉపన్యాసాలు దంచేవాళ్ళు చాలామంది వుంటారు. కానీ దాన్ని



సాహసవంతమైన చర్యలద్వారా నిజం చేసి నిరూపించి చూపించే కోమలి లాంటివాళ్ళు బహు అరుదుగా వుంటారు.

ఒక గదిలోంచి మరో గదిలోకి పరుగెడుతున్న కోమలికి సిద్ధేంద్ర యోగి ఆశ్రమం ఎంత పెద్దగా వుందో అందులో ఎన్నెన్ని గదులున్నాయో ఏమాత్రం అంతుపట్టడం లేదు. అదొక మహా మాయామహల్లా వుంది.

ఒక హాల్లో సిద్ధేంద్రయోగి విదేశాలనుంచి తెచ్చిన రకరకాల మాదక ద్రవ్యాలు కనిపించాయి. వాటికి మరికొద్ది దూరంలో పుస్తకాల ఆకారంలో వున్న బాక్సులు పెట్టి వున్నాయి. సిద్ధేంద్రయోగి విమానాశ్రయంలో తన శిష్యుడు పంపిన పుస్తకాలు అవే. అందులోంచి ఒకటి మాత్రం నాగకుమారి చేజిక్కించుకోగలిగింది. అయితే అతడిని చట్టానికి పట్టివ్వాలంటే ఆ పుస్తకం ఒక్కటే చాలదు. అది అతడిదే అని నిరూపించటానికి తగిన ఆధారం కావాలి.

ఆ హాల్లో వాటన్నింటి ఫోటోలు తీసుకుంటున్న కోమలికి హఠాత్తుగా నాగకుమారి గుర్తుకొచ్చింది. నాగకుమారి గుర్తుకురాగానే ఆమె తన చేతి వైపు చూసుకుంది.

సిద్ధేంద్రయోగి ఆశ్రమంలో జరుగుతున్న ఘోరాలను ఫోటోలు తీసుకోవడంతో వాటిని గురించి వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ ద్వారా నాగకుమారికి చెబుతుంటే చాలా బావుండేది. కానీ గ్రూప్ సెక్స్ జరుగుతున్న గదిలోకి అతడి మనుషులు వచ్చిన వెంటనే కోమలి తన వేలికి ఉంగరాన్ని తీసి దూరంగా విసిరివేసింది.

వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ బిగించివున్న ఉంగరాన్ని అలా విసిరివేసి తను ఎంత పొరపాటు చేసిందో అప్పటిగ్గాని అర్థంకాలేదు కోమలికి. ఆమె తనను తానే ఒక క్షణం నిందించుకుంది. అయితే ఆమె దాన్ని గురించి ఎక్కువగా ఆలోచించి సమయాన్ని వృధా చేసుకోదల్చుకోలేదు. అందుకే ఆమె శరవేగంగా ఆ హాల్లో ఫోటోలు తీసుకుని ముందుకు కదిలింది. సరిగ్గా అదే సమయంలో ఆమెకు ఎదురొచ్చాడు సిద్ధేంద్రయోగి మనిషి.

అతడి భుజానికి స్టెన్‌గన్ వేలాడుతోంది. కోమలి ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు. ఆమె సుడిగాలిలా ముందుకు పరుగెత్తి అతణ్ణి ఢీకొంది. ఆమె అలా చేస్తుందని ఊహించలేకపోయిన అతడు గభేలున కింద పడిపోయాడు. ఆ కాస్త వ్యవధి చాలు కోమలికి. ఆమె అక్కడ నుంచి మరో గదిలోనికి ప్రవేశించింది. అక్కడ కనిపించిన దృశ్యంచూసి హతాశురాలైపోయింది.

ఆ గదిలో నలుగురు రాక్షసుల్లా వున్న మగవాళ్ళు నలుగుర యువతులను రేప్ చేస్తున్నారు. ఇరవై ఏళ్ళలోపు వయసున్న ఆ అమాయకమైన యువతులు సింహాలగుహలో చిక్కుకున్న లేడిపిల్లల్లా భయంతో అరుస్తున్నారు.

ఆ దృశ్యం అంతవరకే అయితే ఫర్వాలేదు. కానీ ఒక యువతి అదే గదిలో నిలబడి ఆ భయానకమైన మానభంగ దృశ్యాన్ని తాపీగా వీడియో కెమెరాతో చిత్రీకరిస్తోంది. ఏదో మేరేజ్ ఫంక్షన్నో, బర్త్‌డే పార్టీనో చిత్రీకరిస్తున్నట్లుగా తాపీగా నిలుచున్న చోట్లోనుంచి కదలకుండా వీడియో కెమెరాను మాత్రమే అటూ, ఇటూ కదిలిస్తోందామె.

ఆ దృశ్యాన్ని చూసిన మరుక్షణమే కోమలి శరీరంలోని రక్తం మొత్తం లావాలా సలసలా మరిగిపోసాగింది. ఇంకా చిత్రమేమిటంటే మొత్తం... వాళ్ళు తను వచ్చిన సంగతిని కూడా గుర్తించలేదు. ఆ దుష్టులు మానభంగం చేస్తూనే వున్నారు. ఆ యువతులు ఆర్తనాదాలు చేస్తూనే ఉన్నారు. ఆ యువతి తాపీగా ఆ దృశ్యాన్ని చిత్రీకరిస్తూనే వుంది.

కోమలి శరీరంలో ఒక్కసారిగా ఎక్కడా లేని శక్తి వచ్చేసింది. ఆమె గాల్లోకి డైవ్ చేస్తూ ఎగిరి ఆ యువతి చేతుల్లో వున్న వీడియో కెమెరాను తన్నేసింది. కెమేరా ధఢాలున కిందపడింది. అప్పుడు తలతిప్పి కోమలివైపు చూసిందా యువతి. ఆమె తనమీద తిరుగుబాటు చేస్తుందని దాన్ని ఎదుర్కోవటం కోసం సిద్ధంగా వుంది కోమలి.

కానీ ఆశ్చర్యం ఆ యువతి ముఖంలో ఏ విధమైన మార్పు లేదు. ఆమె కేవలం నిర్లిప్తంగా కోమలివైపు చూసింది. ఆ చూపుల్లో ఏ భావమూ లేదు. అందులో జీవంలేదు. ప్రతిస్పందన లేదు. కోమలి విస్తుపోతూ



ఏదో అడగబోయింది. కానీ అంతలో సిద్ధేంద్రయోగి మనుషులు పరుగెత్తుకొస్తున్న అడుగుల సవ్వడి వినిపించింది. అక్కడ దృశ్యాన్ని ఫోటో తీసుకుని శరవేగంగా ఆమె అక్కడనుంచి మరో గదిలోనికి పరుగు తీసింది.

* * * *

ఆ రాత్రివేళ జీవేందర్ అతి లాఘవంగా గోడదూకి నిశాంత ఇంటి వెనుక భాగానికి చేరుకున్నాడు. తరువాత అతడు ఒక తాడు సాయంతో నిశాంత గది వెంటిలేటర్ దగ్గరకు ఎగబాకాడు.

చుట్టూ గాఢాంధకారం అలముకుని వుంది. స్ట్రీట్ లైట్ ఎక్కడో దూరంగా వున్నా ఆ వెలుగు అక్కడివరకు రావటంలేదు. జీవేందర్ నెమ్మదిగా వెంటిలేటర్‌లోంచి లోనికి తొంగిచూశాడు.

లోపల గదిలో ఆ సమయంలో స్వలింగసంపర్కంలో మునిగి తేలుతుంటారని అతడి నమ్మకం. కానీ లోపల దృశ్యం అలా లేదు. నిశాంత చిన్న టేబుల్ దగ్గర కూర్చుని ఏదో చాలా సీరియస్‌గా రాస్తోంది. ప్రశాంత మంచంమీద జేరగిలబడి ఏదో పుస్తకం చదువుతోంది.

అరగంటసేపు అలాగే ఓపిగ్గా కూర్చున్నాడు. అప్పుడు పుస్తకం చదువుతున్న ప్రశాంత మంచం మీదనుంచి లేచి నిశాంత దగ్గరకు వచ్చింది.

"కాసేపు చల్లగాలికి మేడ మీదకు వెళదామా?" అమె అడిగింది.

"నా రాత కార్యక్రమం యిప్పట్లో కాదు. అందుకని నువ్వెళ్ళు. యిది పూర్తయితే నేనే వస్తాను" నిశాంత తల కూడా పైకెత్తకుండా చెప్పింది.

ప్రశాంత మరో మాట మాట్లాడకుండా ఆ గది తలుపు తెరుచుకుని బయటకు నడిచింది. మరి కాసేపట్లో ఆమె మేడపీదకు వస్తుంది.

జీవేందర్ శరవేగంగా ఆలోచిస్తున్నాడు. అతడు తాడు సాయంతో మరి కాస్త పైకి పాకి మేడ మీదకు తొంగి చూశాడు. పైన ఒక

మూలన ఒక పీపా కనిపించింది. అంతే జీవేందర్ ఒక్క క్షణం కూడా అలస్యం చేయకుండా మేడమీదకు దూకి ఆ పీపా చాటుకు చేరుకున్నాడు.

సరిగ్గా అప్పుడే ప్రశాంత మేడమీదకు చేరుకుంది. పది నిమిషాలు అలాగే నిశ్చలంగా కూర్చున్నాడు జీవేందర్ తరువాత పీపా చాటునుంచి నెమ్మదిగా తొంగి చూశాడు. అతడికి ప్రశాంత వీపు కనిపించింది. అతడు వెంటనే జేబులోంచి చిన్న మందుసీసా తీసి అందులోని ద్రవాన్ని సిరంజిలోకి ఎక్కించాడు. తరువాత అలాగే మునివేళ్ళ మీద నడుచుకుంటూ, ప్రశాంత వెనక్కు చేరుకున్నాడు.

యధాలాపంగా ఆమె వెనక్కు తిరిగి చూడబోయింది. కానీ జీవేందర్ ఆమెకా అవకాశాన్ని ఇవ్వలేదు. అతడి చేయి శరవేగంగా కదిలి ఆమె నోటిని గట్టిగా నొక్కివేసింది. ఆమె ప్రతిఘటించేలోగానే జీవేందర్ చేతిలోని సిరంజి ఆమె జబ్బలో దిగబడిపోయింది కొద్ది క్షణాలు గడవలేదు. ప్రశాంత స్పృహతప్పి పోయి జీవేందర్ చేతుల్లో వాలిపోయింది.

* * * *

కోమలి సిద్ధేంద్రయోగి ఛాంబర్ ఫోటోలు తీసుకుని బయటకొస్తుండగా ఒక్కసారిగా అతడి మనుషులు ఆమెను చుట్టుముట్టారు. అరడజను స్టెన్‌గన్స్ ఆమె వైపు గురిపెట్టబడి వున్నాయి. ఆమె కదిలితే కాల్చేసేలా వున్నారు కానీ అంతలో ఆమెకు సిద్ధేంద్రయోగి వాళ్ళకు చెప్పిన మాట గుర్తుకొచ్చింది. అతడు తనను ప్రాణాలతో పట్టుకోమని ఆదేశించాడు.

అంతే ఆ మరుక్షణం ఆమె మెరుపులా కదిలి ఆమె పక్కనేవున్న మరో గదిలోకి దూసుకెళ్ళిపోయి, వెంటనే ఆ గది తలుపులు లోపలనుంచి బిగించివేసింది.

సిద్ధేంద్రయోగి మనుషులు కొన్ని క్షణాల్లో ఆ తలుపు ముందు చేరుకున్నారు. వెంటనే తలుపులు విరగ్గొట్టే పనిలో నిమగ్నమయ్యారు.



ఇక తను తప్పించుకునే మార్గం లేదని కోమలికి తెలిసిపోయింది ఆమె చూపులు చకచకా గదినంతటినీ పరిశీలించాయి ఆ గది దక్షిణ భాగాన వున్న గోడకు చిన్న వెంటిలేటర్ కనిపించింది.

కోమలి తన చేతిలో వున్న కెమెరాలోంచి ఫిల్మ్ కేసెట్ బయటకు తీసి పట్టుకుని 'భగవంతుడా! నువ్వంటూ వుంటే ఈ కేసెట్ ఎలా అయినా నాగకుమారి చేరేలా చెయ్' అని మనసులోనే అనుకుని కేసెట్‌ను వెంటిలేటర్‌లోంచి బయటకు శక్తికొద్దీ విసిరివేసింది ఆ తరువాత హాయిగా ఊపిరి పీల్చుకుని కదలకుండా నిలబడింది. సరిగ్గా అప్పుడే సిద్ధేంద్రయోగి మనుషులు గది తలుపులు పగుల గొట్టుకుని లోపలికి రావడం, ఆమెను పెడరెక్కలు విరిచి పట్టుకోవడం జరిగిపోయింది.

పదినిముషాలసేపు స్విమ్మింగ్‌పూల్‌లో స్నానం చేసి పైకి వచ్చి నిలబడింది కోమలి సిద్ధేంద్రయోగి మనుషులు ఆమెను పట్టుకొచ్చి స్విమ్మింగ్‌పూల్లోకి పడదోసి అక్కడనుంచి వెళ్ళిపోయారు. వాళ్ళు అలా ఎందుకు చేశారో బొత్తిగా బోధపడలేదు.

అంతలో అంతకుముందు గదిలో రేప్‌సీన్‌ను వీడియో తీస్తూ కనిపించిన యువతి అక్కడకొచ్చింది. ఆమె చేతిలో తెల్లటి వస్త్రం ఏదో కనిపించింది.

"ఇదిగో... ఇది వేసుకో"

ఆ యువతి తన చేతిలో వున్న తెల్లటి వస్త్రాన్ని అందించింది. కోమలి దాన్ని అందుకుని విప్పి చూసింది. అది వస్త్రం కాదు, తెల్లటి జుబ్బా అక్కడ తన శరీరాన్ని కప్పుకోవటానికి అదితప్ప మరేమీ లేదు. అందుకే ఆమె దాన్ని మౌనంగా ధరించింది.

ఆమెకా వస్త్రాన్ని అందించిన యువతి మరెవరో కాదు కళ్యాణి

"ఇక నిశ్శబ్దంగా నా వెంటరా" కళ్యాణి నిర్లిప్తమైన స్వరంతో అంది.

"ఎక్కడకు?"

"అంతిమయాత్రకు."

"అంటే నన్ను చంపుతారా?"

"కాదు, అది నేనేం చెప్పలేను."

అంటూనే తలెత్తి కోమలి కళ్ళలోకి చూసింది కళ్యాణి. అప్పుడు చూసింది కోమలి. కళ్యాణి కళ్ళు కన్నీళ్ళతో నిండిపోతున్నాయి. ఆశ్చర్య పోయిందామె. అంతకుముందు తోటి స్త్రీలను రాక్షసుల్లాంటి మగవాళ్ళు రేప్ చేస్తున్నా ఏ మాత్రం స్పందించకుండా వీడియో తీసిన ఈమె తనను చూసి ఎందుకు కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంది?

కళ్యాణి రిస్టు వాచివైపు చూసుకుంది అర్థరాత్రి పన్నెండుగంటలు కావటానికి ఇంకా అయిదునిముషాలు మాత్రమే వున్నాయి ఉలిక్కి పడింది కళ్యాణి.

ఆ మరుక్షణం "పద.. పద టైమైపోయింది" అంటూ కోమలి దగ్గరకొచ్చి ఆమె చెయ్యి పట్టుకుని ఆశ్రమం వెనుకభాగానికి లాక్కు వెళ్ళింది.

అక్కడ చిన్న గుడి కనిపించింది కళ్యాణి కోమలిని ఆ చిన్న గుడిలోనికి తీసుకెళ్ళింది అందులో కిందకు దిగటానికి మెట్లున్నాయి ఆమె కోమలిని మెట్లమీదనుంచి కింద భూగృహంలోనికి లాక్కుని వెళ్ళ సాగింది.

దాదాపు నలభై మెట్లు దిగిన తరువాత వాళ్ళిద్దరూ చాలా విశా లంగా వున్న ఒక హాల్లోకి అడుగు పెట్టారు.

అంతే ఆ మరుక్షణం భయం అంటే ఏమిటో ఎరుగని కోమలి గుండెలు అవిసిపోయేలా ఆర్తనాదం చేసింది. ఆమె కేకతో ఆ హాలు ప్రతిధ్వనించింది. ఆ హాల్లో వున్న దృశ్యం చూస్తున్న కొద్దీ ఆమె కను పాపలు బిగుసుకుపోయి ఫెటిల్లున పేలిపోయేలా వున్నాయి.

అత్యంత ఆధునిక యుగంలోని మానవజాతి చరిత్రలో అలాంటి దృశ్యం ఒకటి వుంటుందంటే ఎవరూ పొరపాటున కూడా నమ్మరు. ఆ దృశ్యం చూస్తే ఎంతటి సాహస వంతులకయినా పిచ్చిపట్టేస్తుంది.

ఆ హాల్లో గోడలకు చుట్టూ ఎన్నో శిలువలు పాతివున్నాయి కొన్ని శిలువలమీద స్త్రీల అస్థిపంజరాలు వ్రేలాడుతున్నాయి. కొన్నిటి మీద సగం ఎండిన స్త్రీల మృతదేహాలు వున్నాయి.



ఆ హాలు మధ్యలో కింద ఒక శిలువ వుంది దాని పక్కనే ఎర్రటి జుబ్బా వేసుకుని నిలబడి వున్నాడు సిద్ధేంద్రయోగి అతడి కళ్ళు ద్రాక్షలా కన్న భయంకరంగా ఎర్రగా ద్వేషంతో జ్వలించిపోతున్నాయి. ఆ హాల్లో భయంకరమైన వాసన వేస్తోంది.

కోమలి మస్తిష్కం ఉన్మాదావస్థకు అతిసమీపంలో వుంది. అయినా ఆమెలోని చైతన్యం ఇంకా నశించలేదు. ఆ యువతి తనను చూసి ఎందుకు కళ్ళనీళ్ళు పెట్టుకుంటోందో ఆమెకు అప్పుడర్థమైంది.

అందే... అంటే మరి కాసేపట్లో సిద్ధేంద్రయోగి తనకు శిలువ వేస్తాడన్న మాట!

హఠాత్తుగా ఆమె శరీరం జలదరించింది. ఆమె హృదయం మొద్దుబారిపోయింది.

అంతలో ఆ హాల్లో వున్న పెద్ద గోడగడియారం పన్నెండు గంటలు కొట్టింది ఆ మరుక్షణమే సిద్ధేంద్రయోగి పిశాచంలా ముందుకు దూకి కోమలిని ఈడ్చుకుని వెళ్ళి శిలువమీదకు పడదోశాడు. తరువాత ఆమె ప్రతిఘటించేలోగానే ఆమె అరచేతిలో శక్తికొద్దీ ఒక మేకు దిగే గాడు.

"దాంతోనే ఆమె సగం ప్రాణం పోయింది. ఆమె షాక్ అయి పోయింది. ఆమె చూస్తూనే వుంది. కానీ కాళ్ళూ చేతులూ కదిలించే ప్రయత్నం చేయటంలేదు.

సిద్ధేంద్రయోగి ఆమె రెండు అరచేతుల్లో, కాళ్ళమీద మేకులు దిగేశాడు.

ఆ సమయంలో అతడి మొఖం పైశాచికమైన ఆనందంతో వెలిగి పోతోంది. అతడు ఉన్మాదిలా విలయనృత్యం చేయసాగాడు.

కళ్యాణి పూర్తిగా తలవంచుకుని నిలబడివుంది. ఆమె ఎందుకంత విషణ్ణంగా మారిపోయిందో అప్పుడర్థమైంది కోమలికి.

ఆ శరీరంలోని రక్తం మొత్తం కాళ్ళలోంచి, అరచేతుల్లోంచి ధారగా ప్రవహిస్తోంది. అయినా ఆమె ఏం జరుగుతుందో చూస్తూనే వుంది.

కొద్దిసేపు నృత్యం చేసిన తరువాత సిద్దేంద్రయోగి హఠాత్తుగా ఆగిపోయాడు. తరువాత కోమలివైపు చూసి పరమ వికృతంగా నవ్వాడు.

"ఏయ్! నువ్వు నా రహస్యాలను కనుక్కుంటావా? ఎంత ధైర్యం నీకు? స్త్రీ జాతిని సర్వనాశనం చేయటానికి ఉద్భవించిన వాణ్ని నేను. నాకు ఎదురుతిరిగితే నా దారికి అడ్డువస్తే ఏ స్త్రీ కయినా ఇలాంటి గతే పడుతుంది" అంటూ పెద్దగా నవ్వాడతడు.

తరువాత అతను ఒక పెద్ద మేకు తీసుకుని ఆమె గుండెలమీద కూర్చున్నాడు. కోమలి చూస్తూనే వుంది. ఆమెకు ఏ మాత్రం భయం వేయటంలేదు.

'భగవంతుడా! నాగకుమారిని ఈ దుష్టుడి బారినుంచి కాపాడు' ఆమె మనసులోనే అనుకుంది.

అప్పుడు కోమలికి హఠాత్తుగా తను సిద్ధేంద్రయోగి ఆశ్రమానికి బయలుదేరేముందు శరభయ్య చెప్పిన కొటేషన్ గుర్తుకొచ్చింది.

'జీవితమనేది ఒక సాహసకృత్యం. ఆ సాహసాల్లో చావు కూడా ఒకటి."

కోమలి అలా చూస్తుండగానే సిద్ధేంద్రయోగి బారాటి మేకును ఆమె గుండెలమీద ఆనించి మరో చేత్తో సుత్తి అందుకున్నాడు. సుత్తి పైకి లేచింది కోమలి రెండు కళ్ళూ మూసుకుంది.

* * * *

హఠాత్తుగా కోమలికి మెలకువ వచ్చింది!

నిజానికి అది మెలకువ కాదు. ఆమె మృత్యువుతో చేస్తున్న రుధిర సంగ్రామంలో అది అఖరి విరామం

సాహసవంతులు స్పృహలో వున్నా, లేకున్నా పోరాటశక్తిని కలిగి వుంటారు అది వారి ఆత్మ బలానికి నిదర్శనం కోమలి మహా సాహసవంతురాలు.

ఆమె ప్రాణం రుధిర సంగ్రామంలో మునకలు వేస్తోందని, అది ఏ నిముషమయినా పూర్తిగా మునిగిపోతుందని ఆమెకు తెలుసు.



అయినా సరే...అఖరి శ్వాస తీసుకునేవరకూ ఆలోచనాధార ఆగిపోకూడదు అన్నది కోమలి సిద్ధాంతం.

సిద్ధేంద్రయోగి తనను శిలువమీద ఎక్కించి తన శరీరం నిండా ఎన్నో మేకులు దించాడు. అయినా తానింకా జీవించే వుంది.

ఆమెకు ఆశ్చర్యంగా వుంది

ఆమె కళ్ళు తెరిచే ప్రయత్నం చేసింది.

అయితే ఆమె కనురెప్పలు పైకి లేవలేదు. ఆమె అనేకసార్లు ప్రయత్నించిన మీదట కనురెప్పలు కొద్దిగా తెరుచుకున్నాయి. ఆమెకు కొద్ది కొద్దిగా కనిపిస్తోంది. ఆమె చుట్టూ అన్నీ శిలువలే కనిపిస్తున్నాయి. అన్ని శిలువల మీదా స్త్రీలే వున్నారు.

నిజం చెప్పాలంటే ఈ పృథ్వీమండలమే స్త్రీకి ఒక పెద్ద శిలువ వంటిది. స్త్రీ జీవితమే ఒక శిలువ వంటిది. ఈ దేశంలో స్త్రీ ప్రతిక్షణం శిలువమీదకు ఎక్కుతూనే వుంది. ఊహూ...కాదు శిలువమీదకు ఎక్కించబడుతోంది.

మానవ నాగరికత వికసించక ముందు అది మానవుల్లా అడవుల్లో చెట్లమధ్య, కొండలమధ్య, క్రూరమృగాలమధ్య జీవించినప్పుడు బహుశా స్త్రీ సుఖంగానే ఉందేమో? అప్పుడు ఏ శిలువా ఆమెను బాధించి ఉండలేదేమో!

కానీ నాగరికత అభివృద్ధి చెందిన తర్వాత మానవ జాతి అడవుల్లోంచి గ్రామాలకు, పట్టణాలకు, నగరాలకు వచ్చిన తర్వాత హఠాత్తుగా స్త్రీల చుట్టూ వున్న పురుషులందరూ క్రూరమృగాలుగా మారిపోయారు. అదిగో అప్పుడు పుట్టింది శిలువ. అది కేవలం స్త్రీ కోసమే పుట్టింది. అది మగవాడి దురహంకారం నుండి, మగవాడి దౌర్జన్యం నుండి, మగవాడి క్రూరత్వం నుండి పుట్టింది.

మగవాడి ప్రతి శ్వాస ఒక శిలువైంది.

మగవాళ్ళు సృష్టించిన ప్రతి విలువా స్త్రీల పాలిట శిలువే అయింది.

నిండు కన్యాశుల్కం ఒక శిలువ!
నిండు బాల్య వివాహం ఒక శిలువ!!
నిండు సతీసహగమనం ఒక శిలువ!!!
నాటి ప్రతి సాంప్రదాయం ఒక శిలువ!!!
పాతివ్రత్యం ఒక శిలువ!!!!
శీలం, పవిత్రత ఒక శిలువ!!!!!
నేడు వరకట్నం విశ్వరూపం దాల్చిన ఒక శిలువ!!!

ఆడపిల్లగా మాతృ గర్భంలోకి అడుగు పెట్టడం అంటే శిలువ ఎక్కటమే!

అమ్నెయో సెంటిసిన్ వంటి లింగనిర్ధారణ పరీక్షల ఖడ్గాల బారి నుండి తప్పించుకుని మాతృ గర్భంనుండి భూమ్మీద ఆడపిల్లగా కాలు మోపటం అంటే శిలువ ఎక్కటమే. ఆఫీసుల్లో, ఇళ్ళల్లో, రోడ్ల మీద, భర్త సమక్షంలో, అత్తమామల సమక్షంలో స్త్రీ ప్రతినిత్యం ఎక్కే శిలువతో పోల్చుకుంటే సిద్ధేంద్రయోగి తనను ఎక్కించిన శిలువ ఒక లెక్కలోనిది కాదు.

జీసస్ క్రీస్తు ఒకసారే శిలువమీదకు ఎక్కాడు. కానీ ఇక్కడ స్త్రీ కొన్ని వందల, వేలసార్లు శిలువమీదకు ఎక్కుతోంది.

అయినా స్త్రీలను బంధించి ఇలా శిలువ వేయాలన్న క్రూరమైన ఆలోచన సిద్ధేంద్రయోగికి ఎలా వచ్చింది. ఏనాటి శిక్షాస్మృతి అది. అతడి వంటి అనాగరిక పశువు ఆనాటి శిక్షాస్మృతికి మళ్ళీ జీవం పోశాడు. అది స్త్రీల కోసం. అతడికెందుకు స్త్రీ జాతిమీద అంత ద్వేషం. అంత పగ? స్త్రీలు ఏ పాపం చేశారు?

దీనికి తనేం చేయగలదు?

ఆలోచిస్తున్న కోమలి హృదయం ఆవేదనతో ముక్కలయి పోయింది.

మంత్రులు, అధికారులు, కళాకారులు పలుకుబడివున్న పెద్దలందరూ అతడితో చేరిపోయి స్త్రీలను సర్వనాశనం చేసి నేలరాయాలని చూస్తున్నప్పుడు ఇంకా ఏదీ రక్షణ?



స్వయంగా హోమ్ మంత్రి అతడి భక్తుడైపోతే ఇక అతడి క్రూరత్వాన్ని ఆపగల వారెవరు?

అతడు, ఆ దుర్మార్గుడు, ఆ ధూర్తుడు, ఆ రక్తపిశాచి యింకెంతమందిని యింకెంతకాలం యిలా శిలువ మీదకు ఎక్కించి ఆనందిస్తాడో?

దీనికి అంతం లేదా?

సిద్ధేంద్రయోగిని శిలువ ఎక్కించగలవాడు ఇంకా ఎవరూ పుట్టలేదా?

ఎస్.పి. నాగకుమారి...????

నిశాంత???? ప్రశాంత????

చివరకు వాళ్ళకు కూడా ఇదే గతి పడుతుందా? సిద్ధేంద్రయోగి పాపం పండే రోజు రాదా?

ఆలోచిస్తున్న కోమలి మస్తిష్కంలోకి హఠాత్తుగా ఒక చీకటి శిఖరం విరిగి పడింది నెమ్మది నెమ్మదిగా ఆమె కనుపాపలు అంధకారంలో కలసిపోయి అదృశ్యమైపోతున్నాయి. ఆమె కేమీ కనిపించటం లేదు.

ఆమె ఆలోచనా ధార ఆగి ఆగి ప్రవహించసాగింది. ఆఖరిసారిగా అప్పుడు చూసిందామె. మృత్యువు శరవేగంగా ఆమె వైపుకు పరుగెత్తుకుని వస్తోంది.

తనింకా ఎక్కువసేపు జీవించదని ఆమెకు తెలుసు. తను ఆఖరి శ్వాస తీసుకునేప్పుడు తన మనసులో ఒకటే ఆకాంక్ష ఉండాలని ఆమె అంతకుముందే ఎన్నోసార్లు అనుకుంది ఆ ఆశయాలను ఆమె చకచకా మనసులో ప్రతిష్ఠించుకోసాగింది.

స్త్రీ శక్తి ఆదిపరాశక్తి కావాలి!
స్త్రీ ఆవేదన వజ్రాయుధం కావాలి!!
స్త్రీ కన్నీళ్ళు అణుబాంబులు కావాలి!!!
స్త్రీ ఆలోచనలు అగ్నిపర్వతాలు కావాలి!!!
స్త్రీ...స్త్రీ...స్త్రీ...స్త్రీ...ఇక ఆపై కోమలి ఆలోచనలు ముందుకు

సాగలేదు. ఆమె ప్రాణం ఒక తెల్లటి పావురంగా మారిపోయి, భూలోకాన విస్తరించివున్న పురుష దురహంకార వ్యవస్థను నిరసిస్తూ ఏదో దూరతీరాలకు ఎగిరిపోయింది. ఆమె కళ్ళు శాశ్వతంగా మూతబడిపోయాయి.

* * * *

పూర్తిగా తెల్లవారిన తర్వాత మెలకువ వచ్చింది ప్రశాంతకు. ఆమె మేడమీద పడివున్నందుకు ఒక్క క్షణం విస్తుపోయింది. తర్వాత నెమ్మదిగా ఆమెకు గుర్తుకు వచ్చింది.

రాత్రి తను మేడమీదకు వచ్చింది. తర్వాత చీకట్లో ఎవరో ఒడిసి పట్టుకున్నారు. తను స్పృహతప్పి నేలకు జారిపోయింది. అదే సమయంలో ఆమె జబ్బలో ఇంజక్షన్ సూది కూడా దిగబడింది. కానీ ఆ విషయం ఆమెకు గుర్తు రాలేదు.

అలా ఎందుకు జరిగింది?

అసలు నిజంగా అలా జరిగిందా? లేక తను అలా జరిగినట్టు కలగందా? ఏదీ స్పష్టంగా బోధపడలేదు ప్రశాంతకు.

ఆమె మేడదిగి కిందకు వచ్చింది. నిశాంత బెడ్ రూమ్‌లో టేబుల్ మీద తల పెట్టుకుని ఇంకా నిద్రపోతూనే వుంది.

అంటే ఆమె తెల్లవార్లూ రాస్తూనే వుందని ప్రశాంత భావిస్తూ చకచకా వంట ఇంట్లోకి వెళ్ళి టీ, టిఫిన్ తయారుచేసింది.

ముందు టీ, టిఫిన్ రెండూ నిశాంత తల్లి ఉన్న గది కిటికీలో పెట్టింది. రోజూ ఆమెకు ఆహారం అందించటానికి ప్రత్యేకంగా ఆ గదికి ఆ కిటికీ వుంది. ఆమె ఎవరికీ కనిపించదు. కిటికీలో ఆహారం పెట్టి వెళ్ళిపోతే తీసుకుని తింటుందామె.

నిశాంత తల్లి ఆ చీకటిగదిలోంచి బయటకొచ్చే రోజు ఎప్పుడొస్తుందో అని ఆలోచించుకుంటూ తను టీ తాగి మరో కప్పు టీ నిశాంతకోసం తీసుకుని బెడ్‌రూంలోకి వచ్చింది ప్రశాంత. నిశాంత అప్పుడే నిద్ర లేచింది. ప్రశాంత ఆమెకు టీ కప్పు అందిస్తూ రాత్రి మేడమీద జరిగిన సంఘటన గురించి చెబుదామనుకుంది.



కానీ అది నిజంగా జరిగిందో లేదో ఖచ్చితంగా ఆమెకే తెలియదు. అందుకే ఆమె ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది

నిశాంత ఆ రోజు కోర్టుకు వెళ్ళవలసి వుంది. జస్టిస్ జగన్నాథరావు రాజీనామా చేసి వెళ్ళిన తర్వాత నిశాంత, ప్రశాంత కేసు ఎవరికి అప్పజెబుతారో నిశాంతకు తెలుసు. జస్టిస్ జగన్నాథరావు రాజీనామా చేసి ఎటు వెళ్ళిపోయాడో ఎవరికీ అంతుపట్టలేదు.

అంతలో నిశాంత ఏదో స్ఫురించిన దానిలా చేతి గడియారం వైపు చూసుకుంటూ "ప్రశాంతీ! ఇవ్వాళ పేపర్ వచ్చివుంటుంది తెచ్చిపెట్టవా ప్లీజ్!! అడిగింది నిశాంత.

ప్రశాంత ముందు వరండాలోకి వచ్చింది. అప్పటికే పేపర్‌బాయ్ పేపర్ అక్కడ పడేసి వెళ్ళిపోయాడు ప్రశాంత పేపర్ తెచ్చి మొదటి పేజీలో ప్రత్యేకంగా బాక్స్ కట్టివున్న వార్తను చూసి అక్కడనుండే అరిచింది.

"ఓయ్! నిశాంతా! మన కేసును ఇవ్వాల్టినుండి మహిళా జడ్జి సుభద్రాదేవి విచారిస్తారట...వా ర!"

"నాకు తెలుసు" ఆమె చేతుల్లోంచి పేపర్ అందుకుంటూ అంది నిశాంత. అది విని ప్రశాంత ఆశ్చర్యపోయింది.

"వ్వాట్ నీకు తెలుసా...? అయితే మరి నాకు చెప్పలేదేమిటి?" మూతి ముడుచుకుంటూ అంది ప్రశాంత.

"ఇందులో చెప్పడానికి ఏముంది? జస్టిస్ జగన్నాథరావు తర్వాత మనకేసు ఆవిడకే అప్పగిస్తారని నేను ఊహించాను. అదే జరిగింది అది సరే కోర్టుకు టైమవుతోంది. ముందు నువ్వెళ్ళి స్నానం చెయ్యి" చెప్పింది నిశాంత.

"ఓ... కే..." అంటూనే బాత్‌రూమ్‌లోకి దూరిపోయింది ప్రశాంత.

తర్వాత అయిదు నిముషాల్లో హెడ్‌లైన్స్ అన్నీ చదివి పేపర్ మడచి టేబుల్‌పై పెట్టింది నిశాంత.

సరిగ్గా అప్పుడే కాలింగ్‌బెల్ మోగింది. నిశాంత చకచకా అడు

గులు వేసుకుంటూ హాల్లోకి వచ్చి తలుపు తీసి గుమ్మంలో నిలబడివున్న యువకుణ్ని చూసి కరెంట్ షాక్ కొట్టినదానిలా రెండడుగులు వెనక్కి వేసింది.

ఆమెకు ఎదురుగా గుమ్మంలో జయకాంత్ నిలబడి వున్నాడు. తెల్లటి లాల్చీ, పైజామా వేసుకున్నాడు. లైట్‌గా ఇంటిమేట్ సెంట్ స్ప్రే చేసుకున్నాడు.

అతణ్ని చూడగానే నిశాంతలో ఆగ్రహం ఒక్కసారిగా ఉప్పొంగింది ఆ రోజు ఆసుపత్రి వెనుకవైపు తన అనుమతి లేకుండా బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు.

"ఆ రోజు నీ అసభ్య ప్రవర్తనను ఎలాగో భరించి నిన్ను క్షమించి వదిలేశాను. ఆ రోజు దొంగలా జారుకున్న నువ్వు ఇవ్వాళ ఏకంగా మా ఇంటికే వచ్చావంటే ఎంత ధైర్యం నీకు?" కోపంతో ఊగిపోతూ అంది నిశాంత.

"నేను ప్రేమికుణ్నే తప్ప పిరికివాణ్ని కాను. పిరికి ప్రేమికుణ్ని అసలే కాను. నేను నిన్ను త్రికరణ శుద్ధిగా ప్రేమిస్తున్నాను. ప్రేమతో నిన్ను కామిస్తున్నాను. నిన్ను పెళ్ళి చేసుకుని క్రికెట్ టీంకు సరిపడా పిల్లల్ని కూడా కనాలనుకుంటున్నాను. ఐ...లవ్...యూ...నిశాంతా... ఐ...లవ్...యూ..." జయకాంత్ నవ్వుతూ చెప్పాడు.

"అసలు...అసలు... నన్ను ప్రేమించటానికి నువ్వెవరివి! యూ... ఇడియట్" కోపం నషాళానికి అంటుతుండగా అరిచింది నిశాంత.

"నేను ఒక మనసున్న మనిషిని, సాహస పూజారిని, సౌందర్య ఆరాధకుణ్ని. అయినా నిన్ను ప్రేమించడానికి నీ అనుమతి ఎందుకు? నీ పర్మిషన్ లేకుండా నిన్ను ప్రేమించే అధికారం నాకుంది ఆ అధికారంతో నేను నిన్ను ప్రేమిస్తున్నాను" తాపీగా చెప్పాడు జయకాంత్.

"షటప్ ..అండ్ గెటవుట్!"

"వెళ్తాను! కానీ...నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఎప్పటికయినా



నిన్ను నా దాన్ని చేసుకుంటాను. నా ప్రేమ పరాజయం ఎరుగనిది. అది చెప్పిపోదామనే నీ దగ్గరకొచ్చాను. మళ్ళీ కలుస్తాను."

జయకాంత్ ఏదో చెప్పబోయాడు. కానీ నిశాంత ఆగ్రహంతో రెచ్చిపోతూ తలుపులు దఢాలున మూసేసింది.

* * * *

కోర్టు హాలు జనంతో కిక్కిరిసిపోయివుంది. పత్రికా విలేకరులు నోట్‌బుక్కులు, కలాలు పట్టుకుని కూర్చుని కోర్టు హాల్లోవున్న వారందరినీ నిశితంగా గమనిస్తున్నారు. అదేవిధంగా ఫోటోగ్రాఫర్లు కెమేరాలు పట్టుకుని ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. ఆ రోజు అంతకు ముందుకన్నా స్త్రీలు అధిక సంఖ్యలో కోర్టుకు హాజరయ్యారు.

ఒక్క పత్రికల వాళ్ళేకాక అక్కడవున్న ప్రతి ఒక్కరూ ఊపిరి బిగపట్టుకుని ఎదురు చూస్తున్నారు. నిశాంత అందరినీ సహజంగానే డిఫెన్స్‌కు లోను చేసింది. అప్పటికే ఎన్నో సంచలనాత్మక నిజాలు బయట పెట్టింది నిశాంత. ఆ రోజు కోర్టు హాల్లో ఏ సంచలనం చెలరేగబోతుందో?

అంతలో జస్టిస్ సుభద్రాదేవి ధర్మపీఠం మీదకు వచ్చింది. ఆ మరుక్షణం కోర్టు హాల్లో పూర్తిగా నిశ్శబ్దం వ్యాపించింది.

సుభద్రాదేవి వయసు ఏనాడో నాలుగు పదులను దాటిపోయినా ఆమె ఇంకా నవయవ్వనవతిలా కనిపిస్తోంది. తెల్లటి శరీర ఛాయ, నల్లగా ఒత్తుగా వున్న జుత్తు, తీర్చిదిద్దినట్లున్న ముక్కూ, కళ్ళు పెదాలు ఆమె అందాన్ని చాటి చెబుతున్నాయి. కొద్దిగా సైట్ ఉండటం వల్ల కళ్ళజోడు పెట్టుకుంది. దాంతో ఆమె చాలా హుందాగా వుంది. కానీ ఆమె నుదుటి మీద వున్న చిన్న ముడతలో ఏదో అంతుపట్టని విషాదం సుషుప్తిలో మునిగిపోయివుంది.

సుభద్రాదేవి కళ్ళజోడు సర్దుకుంటూ కోర్టు హాలువైపు చూసింది. వెంటనే ప్రాసిక్యూటర్ పాండురంగారావు లేచి నిలబడి సుభద్రాదేవి ముందుకు వచ్చాడు.

"మి లార్డ్... ఈ కేసు పూర్వాపరాలు అందరికీ తెలిసినవే క్రితం సారి సుజాత కేసు తిరగదోడి సంచలనం సృష్టించారని భావిస్తోంది యంగ్ లాయర్ నిశాంత కానీ మిలార్డ్ సుజాత కేసుకు ఈ కేసుకు ఏ విధమైన సంబంధం లేదని నేను మరోసారి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఒక పురుషుడు ఒక స్త్రీని బాధించడం అన్యాయమే కావొచ్చుకానీ ప్రకృతి అసహజం. మానవతా ధర్మాలకు వ్యతిరేకం మాత్రం కాదు కానీ నిశాంత ఒక స్త్రీ అయివుండి, మరో స్త్రీనే వివాహం చేసుకుని సృష్టి సమతుల్యాన్ని ఛిన్నాభిన్నం చేయాలని చూస్తోంది ఇలాంటి స్త్రీలవల్ల సమాజం సర్వనాశనమై పోతుంది" వీరావేశంతో చెప్పుకుపోతున్నాడు పాండురంగారావు.

"అబ్జెక్షన్ యువరానర్"

అని నిశాంత అందామనుకుంది కానీ ఆమె అనేలోగానే ఎవరో ఒక స్త్రీ ఆగ్రహంతో అరిచింది.

"అబ్జెక్షన్ యువరానర్" అని ఆమె అరిచిన అరుపుతో కోర్టు హాలు దద్దరిల్లిపోయింది.

నిశాంతతోపాటు, జస్టిస్ సుభద్రాదేవితో సహా అక్కడున్న వారందరూ ఒక్కసారిగా ఆ అరుపుకు అదిరిపడ్డారు.

తర్వాత అందరూ ఆ అరుపు వినవచ్చిన దిశగా చూశారు.

అప్పటికే ఒక స్త్రీ లేచి ముందుకొచ్చి నిలిచింది ఆమె పూనకం పూనిన దానిలా ఊగిపోతోంది.

"అబ్జెక్షన్ యువరానర్... అబ్జెక్షన్" ఆమె చేయి ఆవేశంగా గాల్లోకి ఊపుతూ మళ్ళీ అంది. ఆమె ఆయాసంతో రొప్పుతోంది. అందరూ ఆమెవైపు చిత్రంగా చూస్తున్నారు.

"ఈ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా ఒక మగవాడే కనుక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఒక స్త్రీని పురుషుడు హింసిస్తే అది ప్రకృతి అసహజం కాదట ఇతను స్త్రీగా పుడితే తప్ప ఈ దేశంలో స్త్రీలు అనుభవిస్తున్న ఘోరమైన బాధలు ఇతడికి అర్థంకావు.



భూమండలంనుండి నక్షత్రమండలం వరకు స్త్రీలందరూ మగవాడు తమకు చేసిన అన్యాయాలను తల్చుకుంటూ విలపిస్తున్నారు. ఇక్కడి స్త్రీ జీవితం ఒక కన్నీటి విభావరి.

ఆకాశం నుంచి...వర్షం...వర్షం...వర్షం...పడుతుంటే అవన్నీ స్త్రీ కన్నీళ్ళే. ఈ సముద్రాలు, ఈ నదులు, ఈ వాగులు అన్నీ స్త్రీల కన్నీళ్ళతో నిండివున్నాయి.

నేను...నేను...ఇరవై సంవత్సరాలుగా కన్నీళ్ళ మధ్యనే జీవిస్తున్నాను. నా భర్త రోజూ నన్ను హింసిస్తాడు నా అత్తమామలు నన్ను రెండు దశాబ్దాలనుండి ప్రతినిత్యం సూటిపోటి మాటలతో అవమానిస్తున్నారు. అయినా నేను కన్నీటిని గుండెల్లో కుక్కుకుని సంసారంచేశాను. పిల్లల్ని కన్నాను. రోజూ...రోజూ...నా భర్త చేతుల్లో నరక సమానమయిన హింసను అనుభవిస్తున్నాను. పరువు పేరుతో, కుటుంబ మర్యాద పేరుతో, నా పుట్టింటి ప్రతిష్ఠ పేరుతో నేను సంవత్సరాలుగా నా వేదనను నాలోనే దాచుకున్నాను. కానీ...కానీ... ఇంక నేనా వేదనను నాలోనే దాచదల్చుకోలేదు.

నా భర్త ఇంటిలో నేను అనుభవిస్తున్న భయానకమయిన బాధను, మగవాడి నిర్దయ నడిబజారులో నిలబడి అందరికీ చెప్పదల్చుకుని ఇక్కడికి వచ్చాను."

ఆ స్త్రీ ఏడుస్తూ కన్నీళ్ళు కారుస్తూ, ఆవేశంగా ఊగిపోతూ చెబుతూ చెబుతూ యింక చెప్పలేక ఆయాసపడుతూ ఒక్క క్షణం ఆగింది.

అప్పటికే కోర్టుహాలు ఆమె వేదనతో ఘనీభవించిపోయి వుంది. అందరూ కళ్ళు విశాలం చేసుకుని శ్వాస బిగపట్టి ఆమెవైపే చూస్తున్నారు పత్రికా విలేకరులు ఆమె చెబుతున్నదంతా చకచకా రాసుకుంటున్నారు.

"ఇంతకీ మీరెవరు? మీ భర్త ఎవరు?" నిశ్శబ్దాన్ని చీలుస్తూ అడిగింది జస్టిస్ సుభద్రాదేవి.

"నేను...నేను...మహా రాజకీయనాయకుడిగా చలామణి అవుతూ ఇప్పుడు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రిగా వున్న వ్యక్తికి భార్యను."

ఆమె దాదాపు అరుస్తూ చెప్పింది.

అంతే ఆ మరుక్షణం ఒక్కసారిగా కోర్టుహాల్లో కలకలం చెలరేగింది

"నాలాగే స్త్రీలందరూ ముందుకు రావాలి. తాము అనుభవిస్తున్న బాధలను బహిరంగంగా చెప్పాలి. మగవాళ్ళు స్త్రీలపట్ల ఎంత ప్రకృతి అసహజంగా ప్రవర్తిస్తున్నారో నిరూపించాలి. లేకుంటే... లేకుంటే మనమందరం ఇలాగే వేదనతోనే బతికి వేదనతోనే చచ్చిపోతాం."

ఆమె పిచ్చిపట్టినదానిలా అరుస్తుంది. అప్పుడు... హఠాత్తుగా అరుగురు స్త్రీలు శరవేగంగా జస్టిస్ సుభద్రాదేవి ముందుకొచ్చారు.

ఒక స్త్రీ ఒక డాక్టర్ భార్య, మరో స్త్రీ ఒక ట్రేడ్ యూనియన్ లీడర్ భార్య, మరో స్త్రీ ఒక లాయర్ భార్య. ఆ స్త్రీ లందరూ సమాజంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్న వ్యక్తుల భార్యలే

వాళ్ళు అనుభవిస్తున్న బాధలు చెపుతుంటే కోర్టుహాల్లో వున్న వాళ్ళు వినలేక చెవులు మూసుకుంటున్నారు. పాత్రికేయుల కలాలు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ల కెమేరాలు మాత్రం అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయి.

నిశాంత, ప్రశాంత తృప్తిగా చూస్తున్నారు.

స్త్రీ జాతిలో ఒక మహా ఉద్యమం నిద్రలేస్తున్న తీరు చూస్తుంటే నిశాంతలో ఉన్న ఆవేశం ఇంకా ఇంకా కట్టలు తెంచుకుంటోంది.

* * * *

ఎస్. పి నాగకుమారి తన ఛాంబర్‌లో అసహనంగా పచార్లు చేస్తోంది.

కోమలి దగ్గరనుండి ఆమెకు ఏ విధమయిన సమాచారం రాలేదు. ఆమె ఏమైందో కూడా ఆమెకు తెలియదు. వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్ హఠాత్తుగా డిస్‌కనెక్ట్ అయిపోయింది.

అప్పటికి ఎన్ని గంటలనుండి ఆమె అలా పచార్లు చేస్తుందో ఆమెకే తెలియదు.



ఆమెకు అంతకుముందు రిసీవ్ చేసుకున్న ఫోన్‌కాల్ కూడా ఆమె అసహనాన్ని మరింత పెంచింది.

నగరంలోని మెడికల్ కాలేజీలో చదువుకుంటున్న ఇద్దరు విద్యార్థినులు మత్తుపదార్థాలు సేవించి మరణించారు. ఈ సారి ఐస్‌క్రీంలో మత్తుపదార్థం కలిసివుందని హాస్పటల్ చీఫ్ ఆమెకు ఫోన్‌చేసి చెప్పాడు.

దీనికంతటికీ మూలకారకుడు సిద్ధేంద్రయోగేనని ఆమెకు తెలుసు. కానీ అతణ్ని బంధించడానికి ఆమె దగ్గర ఒక్క రుజువుకూడా లేదు. అందుకే ఆమె కోమలికోసం ఎదురు చూస్తోంది.

అంతలో ఒక కానిస్టేబుల్ ఒక దంతపు పెట్టెను తెచ్చి ఆమెకు అందించాడు.

"ఇదేమిటి?"

ఆమె ఆశ్చర్యంగా అడిగింది.

"ఎవరో వచ్చి ఇది మీకు అందించమని చెప్పి వెళ్ళారు మేడమ్"

కానిస్టేబుల్ వినయంగా చెప్పి వెనుదిరిగాడు.

అందంగా నగిషీ చెక్కివున్న ఆ దంతపు పెట్టెను తనకోసం ఎవరు పంపించి వుంటారు? అందులో ఏముంది?

అనుకుంటూ నాగకుమారి దంతపు పెట్టెకున్న సీల్ తీసివేసి మూత తెరిచింది.

అంతే ఆ మరుక్షణం గుండెలు పగిలిపోయేలా ఆర్తనాదం చేస్తూ కుప్పకూలిపోయింది.

* * * *

"మనిషికి మాట్లాడే శక్తి అత్యధికంగా వుంది అయితే అందులో అత్యధిక భాగం ఊకదంపుడుతోనూ, టోపీ వేసే పద్ధతిలోనూ నిండి వుంటుంది. జంతువులకు మాట్లాడే శక్తి కొద్దిగా మాత్రమే వుంటుంది. కానీ ఆ కొద్ది శక్తి ప్రయోజనకరంగానూ, నిజాయితీగానూ నిండి వుంటుంది."

హఠాత్తుగా ఆఫీసు గదిలోని కొచ్చిన చిన్న బొచ్చుకుక్క పిల్లని వొడిలోనికి తీసుకొని దాని తల నిమురుతూ అన్నాడు శరభయ్య.

ఆ సమయంలో అతనొక స్టూల్ మీద కూర్చునివున్నాడు. అత

పక్కనే వున్న బెంచీమీద మరో నలుగురు కానిస్టేబుల్స్ కూర్చుని వున్నారు. వాళ్ళ ఎదురుగా కుర్చీలో కూర్చుని ఏదో ఇంగ్లీష్ పత్రిక సీరియస్‌గా చదువుతున్నాడు దామోదర్.

శరభయ్య కొటేషన్ అతడు విన్నాడో లేదో తెలియదు కారణం అతను పుస్తకంలోంచి తలెత్తి చూడలేదు. శరభయ్య పక్కనే కూర్చుని వున్న కానిస్టేబుల్స్ మాత్రం స్పందించారు

"ఎట్లా అయినా మీరు చాలా తెలివయిన వాళ్ళండి హెడ్డుగారూ" ఒక కుర్ర కానిస్టేబుల్ శరభయ్యను ప్రశంసిస్తూ అన్నాడు.

శరభయ్య ఒకే ఒక్క క్షణం అతడి ముఖంలోకి చూశాడు.

"తెలివయిన వాళ్ళుగా వుండాలని ప్రయత్నించడంవలన ప్రయోజనం ఏమీ లేదు. మనమంతా తెలివయిన వాళ్ళమే కానీ కాస్త దయగా వుండటానికి ప్రయత్నించండి" మరో కొటేషన్ చెప్పాడు శరభయ్య.

"భలే బావుంది సార్."

కానిస్టేబుల్స్ అందరూ ఒకేసారి ముక్తకంఠంతో అన్నారు అంతకుముందు ప్రశంసించిన కుర్ర కానిస్టేబుల్ గబగబా లేచి ఫ్లాస్కులోని టీ పోసి శరభయ్య చేతికిస్తూ "సార్ హెడ్డుగారూ. ఈ వేడి వేడి టీ తాగుతూ నాకు ప్రేమ గురించి కొన్ని కొటేషన్స్ చెప్పండి" కాస్త సిగ్గుపడుతూనే అభ్యర్థించాడతను.

"ఏమోయ్ ఎవరికయినా సైట్ కొడుతున్నావేంటి?" మరో కానిస్టేబుల్ టీజ్ చేశాడు.

"వయసును బట్టే అన్నీ వుంటాయి. సరే ఒక కలం కాగితం తెచ్చుకో ఇవ్వాళ నీకు బోలెడు ప్రేమ కొటేషన్లు బహుమానంగా ఇస్తాను" శరభయ్య హాయిగా నవ్వుతూ అన్నాడు.

కుర్ర కానిస్టేబుల్ పరుగెత్తుకు వెళ్ళి టేబుల్ సొరుగులోంచి చిన్న నోట్‌బుక్ కలం తెచ్చుకున్నాడు. శరభయ్య టీ తాగటం ముగించి ధ్యానంలోని కెళుతున్నట్లు రెండు కళ్ళూ మూసుకొని మంద్ర గంభీర స్వరంతో ప్రారంభించాడు.



"నిర్మలమయిన ప్రేమ నిరాశ అనే నరకంలో స్వర్గాన్ని నిర్మిస్తుంది"

"స్త్రీ ప్రేమ అనంతమైనది. సముద్రంవలె దాని తీరాలు కంటికి కనరావు."

"ప్రేమికుల పెదవుల దగ్గర ఆత్మలు కలుసుకుంటాయి."

"ప్రేమ యుద్ధం వంటిది. ప్రారంభించడం సులభం కానీ ముగించటం చాలా కష్టం.

"తనకంటే తక్కువ వాడు అనుకున్న పురుషుణ్ని ఏ స్త్రీ ప్రేమించదు. ఆరాధన లేకుండా ప్రేమిస్తే అది స్నేహమే కానీ ప్రేమ కాదు"

"తొలి చూపులోనే ప్రేమ అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. కానీ మలి చూపు చూడటం కూడా అవసరమని నా అనుభవం చెబుతోంది"

"అవతలి వ్యక్తి నిన్ను ప్రేమిస్తున్న విషయం ముందుగా చెప్పగలిగేవి చూపులే కళ్ళే ప్రేమకు అసలైన రాయబారులు"

శరభయ్య నెమ్మదిగా చెప్పుకొని పోతుంటే కుర్ర కానిస్టేబుల్ తన్మయుడై పోతూ అన్నీ నోట్ బుక్‌లో నోట్ చేసుకుంటున్నాడు.

అయితే అంతవరకు చెప్పి శరభయ్య ఆగిపోయి దామోదర్ వైపు చూశాడు. దామోదర్ తన కేమీ పట్టనట్టు పుస్తకంలో లీనమయి వున్నాడు.

శరభయ్య ఒక నిముషంసేపు దామోదర్ వైపే చూస్తుండిపోయాడు. సరిగ్గా అప్పుడే దామోదర్ చదువుతున్న పుస్తకం పక్కన పెట్టి బాత్‌రూం వైపు వెళ్ళిపోయాడు.

శరభయ్య అనుమానంగా చూస్తుండిపోయాడు. అతడి అంతరాత్మ ఎందుకో ఒకసారి కంపించింది.

"ఇంతేనా హెడ్డుగారూ" అంతలో కుర్ర కానిస్టేబుల్ అడిగాడు.

"కాదు మరో ఆఖరి కొటేషన్ చెబుతాను రాసుకో" అన్నాడు శరభయ్య.

క్రూర కానిస్టేబుల్ మళ్ళీ నోట్ బుక్ తెరిచి కలం అందుకున్నాడు. మరో కానిస్టేబుల్ అప్పుడే టీ కోసం ఫ్లాస్క్ తీసుకుని బయటకు వెళ్ళాడు.

"అనుమానం ఈ ద్వారంగుండా లోపలికి ప్రవేశిస్తే ప్రేమ అవ తలి ద్వారంనుండి నిష్క్రమిస్తుంది" అని చెప్పి శరభయ్య బాత్ రూము తలుపులవైపే చూస్తుండిపోయాడు.

ఒకనిముషం తర్వాత దామోదర్ బాత్ రూంలోంచి బయటకొచ్చాడు. అతడి ముఖం ఎందుకో ఆందోళనతో నిండిపోయి వుంది. మనిషి కొద్దిగా కంపిస్తున్నట్టు కూడా కనిపించాడు.

సరిగ్గా అదే సమయంలో టీకోసం బయటకు వెళ్ళిన కానిస్టేబుల్కు ఎవరో కారులోంచి దంతపు పెట్టెను అందించడం అతడు దాన్ని ఎస్పీ నాగకుమారికి అందించడం ఆ పెట్టె తెరిచి చూస్తూ ఆమె కెవ్వున అర వటం క్షణాల్లో జరిగిపోయాయి.

శారీరక ధైర్యసాహసాలు పశు ప్రవృత్తికి నిదర్శనాలు. మానసిక ధైర్యసాహసాలే నిజమైన ధైర్యసాహసాలు. అలాంటి నిజమైన మానసిక ధైర్యసాహసాలు అపరిమితంగా కలిగి వున్న ఎస్పి నాగకుమారికి నోటి వెంట భయంతో కూడుకున్న ఆర్తనాదం రావటంతో అందరూ ఉలిక్కి పాటుతో ఆమె ఛాంబర్లోనికి పరుగుతీశారు. అక్కడ లోపల కనిపించిన దృశ్యం వారిని కొయ్యబారిపోయేలా చేసింది.

నాగకుమారి టేబుల్ మీద అంతందమైన దంతపు పెట్టె మూత తెరి పెట్టి వుంది. అందులో మణికట్టువరకు ఖండించిన చెయ్యి వుంది. ఆ చే వేలికి ఒక వుంగరం వుంది ఆ చెయ్యి చాలా అందంగా నాజూగ్గా ఉంది అది రక్తంతో తడిసిపోయి కూడా అందంగా మెరుస్తోంది. అది చూ గానే ఆ చెయ్యి కోమలిదనీ అందరికీ అర్థమైపోయింది.

ఎన్నో నేరాలు, ఎందరో నేరస్తులు, ఎన్నో రకాల హత్యలు చూసిన పోలీసులను కూడా ఆ దృశ్యం భయ కంపితులను చేసేసింది.

ఎస్పి నాగకుమారి జేబురుమాలు నోటికి అడ్డం పెట్టుకొని రో స్తోంది. కోమలి అంటే ఆమె కెంతో ఇష్టం. అలాంటి కోమలిని చం



ఆమె చెయ్యి నరికి తను మినీ వైర్లెస్సెట్ అమర్చి ఇచ్చిన ఉంగరాన్ని ఆమె వేలికే అలాగే తొడిగి అందమైన దంతపు పెట్టెలో పెట్టి పంపిం చాడు సిద్ధేంద్రయోగి.

ఎంతటి నిర్దయ?

ఎంతటి క్రూరత్వం?

ఎంతటి అమానుషత్వం?

నాగకుమారి హృదయం బీటలు వారిపోయింది ఆమె కళ్ళముందు నాజూకైన, అందమైన, సాహసభరితమైన, మానవత్వం, కరుణ పుష్క లంగా మనసులో నింపుకొన్న కోమలి మెదలుతుంటే నాగకుమారి దుఃఖం ఆగటంలేదు తనే కోమలిని సిద్ధేంద్రయోగి వద్దకు పంపి బలిపీఠం మీదకు ఎక్కించానేమోనన్న భావన ఆమె హృదయాన్ని ఇనుప హస్తాలతో నలిపి వేయసాగింది.

కోమలి ఎంత గొప్ప యువతి!

స్త్రీ జాతికే మణికిరీటంవంటి కోమలికి ఎలాంటి అమానుషమైన మరణం సంభవించింది. కోమలి స్త్రీగా పుట్టింది. స్త్రీ జాతి కోసమే తన ప్రాణాన్ని ధారపోసింది.

నాగకుమారి రోదిస్తోంది.

అక్కడ వున్న వారంతా నిశ్శబ్దంగా రోదిస్తున్నారు. అసలు కోమలి ఎలా చంపబడిందో వాళ్ళెవరికీ తెలియదు. అది తెలిస్తే బహుశా వాళ్ళ గుండెలు బద్దలై ఉండేవేమో!?

కోమలి చెయ్యి ఉన్న దంతపు పెట్టెలో సిద్ధేంద్రయోగి ఒక కార్డు కూడా పెట్టాడు.

"ఎన్ని విధాల స్త్రీ జాతిని నాశనం చేయవచ్చో అన్ని విధాలా స్త్రీ జాతిని సర్వనాశనం చేయడానికి ఉద్భవించినవాణ్ని నేను. నా దారికి అడ్డుగా వస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుంది ఖబడ్దార్!!"

అని ఎర్రటి సిరాతో ఆ కార్డుమీద రాసి వుంది.

ఎంతసేపు అలా స్థాణువులా వుండిపోయారో అందరూ వాళ్ళకే

తెలియదు. అయితే అప్పటివరకు విషాదంలో మునిగిపోయి వున్న నాగకుమారి హఠాత్తుగా అగ్ని ప్రభంజనంలా ముందుకు కదిలింది.

ఆమె కళ్ళు అగ్నిగోళాల్లా భగభగ మండుతున్నాయి. ఆమె ముఖం కొలిమిలో ఎర్రగా కాలిన మందార పువ్వులా వుంది.

ఆమె కళ్ళల్లో కన్నీరు హఠాత్తుగా ఆవిరైపోయాయి. ఆమె ఎవరితోనూ ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఆ గదిలోంచి శరవేగంగా బయటకు వెళ్ళిపోయింది. నాగకుమారి ఒంటరిగా అలా వెళ్ళిపోవడంతో అందరూ మరోసారి కొయ్యబారిపోయారు. అందరూ తలలు వంచుకుని దుఃఖంలో మునిగిపోయారు.

అయిదు నిముషాల సేపు ఆ గదిలో భయంకరమయిన నిశ్శబ్దం వ్యాపించింది. అంతలో హఠాత్తుగా ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ రోదన వినిపించింది.

అందరూ తలలు పైకెత్తి చూశారు.

శరభయ్య ఘోరంగా ఏడుస్తున్నాడు. ఉండి, ఉండి గుండెలు బాదుకుంటున్నాడు. జుట్టు పీక్కుంటున్నాడు.

అతణ్ణి ఆ స్థితిలో చూసి కానిస్టేబుల్స్ విస్తుపోతూ అతడి దగ్గరకు రాబోయారు.

కానీ సరిగ్గా అప్పుడే శరభయ్య ఉన్మాదిలా తన ఒంటిమీద ఉన్న యూనిఫామ్ పర్రున చింపి మూలకు గిరాటు వేసి "నో...నో...నో" అని బిగ్గరగా అరుచుకుంటూ బయటకు పరుగెత్తాడు.

అది చూసి మరింతగా ఆందోళన పడుతూ కానిస్టేబుల్స్ అందరూ శరభయ్య వెనకే బయటకు పరుగెత్తుకొచ్చారు. కానీ అప్పటికే శరభయ్య అక్కడనుంచి అదృశ్యమయిపోయాడు.

అందరూ వెళ్ళిపోయిన తర్వాత దామోదర్ నెమ్మదిగా ముందుకు కదిలి నాగకుమారి టేబుల్ దగ్గరకు నడిచాడు.

అతడు మరోసారి చుట్టూ పరికించి చూసి అక్కడ తను తప్ప మరెవ్వరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత వైర్‌లెస్‌సెట్ ఆన్‌చేసి అతి ముఖ్యమయిన ఒక వ్యక్తికి ఒక ముఖ్యమయిన మెసేజ్ పంప



సాగాడు. ఆ సమయంలో అతడి కళ్ళు ప్రమాద సూచకంగా ఎర్రగా మెరుస్తున్నాయి.

*   *   *   *

సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది.

నిశాంత, ప్రశాంత ఇద్దరూ గాంధీనగర్ కాలనీలోంచి ముషీరాబాద్ మెయిన్ రోడ్డువెపు బయలుదేరారు.

ఆరోజు కోర్టులో ఎవరి ప్రమేయం లేకుండా ఎందరో స్త్రీలు తమను భర్తలు ఎలా హింసిస్తున్నారో బాహాటంగా చెప్పారు. అలా చెప్పిన స్త్రీలందరూ ప్రముఖుల భార్యలే కావటంతో అందరూ ఆశ్చర్యపోయారు.

స్త్రీలందరూ తమ వేదనలు చెప్పటంతోనే ఆరోజు కోర్టు టైమంతా అయిపోయింది. అసలు కేసు హియరింగ్ మరునాటికి వాయిదా పడింది.

నిశాంత, ప్రశాంత కేసు ఎన్ని చిత్ర విచిత్రమైన మలుపులు తిరుగుతుందో చూస్తుంటే అందరికీ అంతులేనంత ఆశ్చర్యంగా వుంది.

ఒక మంత్రి భార్య, ఒక ట్రేడ్ యూనియన్ లీడర్ భార్య, ఒక అభ్యుదయ కవి భార్య, మరో రచయిత భార్య ఇలా ఎందరో కోర్టులో తమ బాధలు చెప్పుకొన్నారు. అవన్నీ మరునాడు పేపర్లో అచ్చవుతాయి. అవి చదివి ఇంకెంతమంది స్త్రీలు తమ బాధలు బాహాటంగా చెబుతారో?

హఠాత్తుగా సంభవించిన పరిణామంతో నిశాంత, ప్రశాంత ఇద్దరికీ ఆనందంగా వుంది. వాళ్ళ ఉద్యమం నెమ్మది నెమ్మదిగా ప్రారంభమై ప్రభంజన రూపం దాలుస్తుందనటానికి ఆరోజు కోర్టులో జరిగిన సంఘటనే నిదర్శనం.

ఆరోజు జరిగినవన్నీ విపులంగా రాజకుమారి ఇందుమతికి చెబుదామని ఆమె ప్యాలెస్‌కు వెళ్ళారు నిశాంత, ప్రశాంత ఇద్దరూ. ఇందుమతీదేవి ఇంకా కోలుకోలేదు. ఆమె లేచి తిరగడానికి బహుశా మరో నెల రోజులు పడుతుందేమో. అయినా అదే స్థితిలో ఆమె మరునాడు కోర్టుకు

వస్తానని చెప్పింది. అలా చేయవద్దని చెప్పి యింటికి బయలుదేరారు ఇద్దరూ.

రాజకుమారి ఇందుమతీదేవి గురించి మాట్లాడుకుంటూ ఒక సందులోంచి మరో సందులోకి తిరిగారు నిశాంత, ప్రశాంత.

అంతే ఆ మరుక్షణం అరడజనుమంది వస్తాదుల్లాంటి మనుషులు వాళ్ళను చుట్టుముట్టారు. నిశాంత, ప్రశాంత యిద్దరూ భయంతో కెవ్వున అరిచారు.

ఆరుగురు రౌడీలు నిశాంతను, ప్రశాంతను ఇద్దరినీ దూరంగా నిలబెట్టి వున్న కార్ల వైపు ఈడ్చుకుని వెళ్ళసాగారు.

ఆ కాలనీవాసులు ఆ దృశ్యం చూస్తూకూడా ఒక్కరూ ముందుకు రాలేదు. పైగా అందరూ దూరంగా పారిపోయారు మరికొందరు ఇళ్ళలోకి దూరి తలుపులు బిగించుకున్నారు. నిశాంతకు, ప్రశాంతకు ఏం చేయాలో తోచటంలేదు. వాళ్ళిద్దరూ శక్తివంచన లేకుండా ప్రతిఘటిస్తున్నారు. అయినా వాళ్ళ శక్తి ఎందుకూ సరిపోదని వాళ్ళకు తెలుస్తూనే వుంది.

ఎలా? ఎలా?

ఈ ఆపదలోంచి ఎలా తప్పించుకోవాలి? నిశాంత నిశితంగా ఆలోచిస్తోంది. అసలు వాళ్ళు ఎవరో తమను ఎందుకు బంధించాలని చూస్తున్నారో కూడా ఆమెకి అర్థం కావడంలేదు.

సరిగ్గా అప్పుడు అక్కడ ఒక విచిత్రం జరిగిపోయింది. ఎక్కడ నుంచో శరవేగంగా దూసుకొచ్చిందో బుల్లెట్ మోటర్ సైకిల్.

దానిమీద నుంచి చిరుతపులిలా రౌడీలమీదకు లంఘించాడో యువకుడు. అనుకోని సంఘటనకు ఒక్క క్షణం బిత్తరపోయిన రౌడీలు వెంటనే తేరుకుని ఆ యువకుడితో తలపడ్డారు.

ఆ మరుక్షణం సంకుల సమరం ప్రారంభమైంది. ఆ వీధిలో ఇంకా స్ట్రీట్ లైట్స్ వెలగలేదు. ఆ యువకుడి ముఖం సరిగ్గా కనిపించడంలేదు. కానీ అతను పద్మవ్యూహంలో అభిమన్యుడిలా రౌడీలమధ్య నిలబడి సాహస సమరం చేస్తున్నాడు. నిశాంత, ప్రశాంత ఒక పక్కగా నిలబడి జరుగుతున్నదాన్ని కొయ్యబారిపోయి చూస్తున్నారు.



ఆ యువకుడు ఒంటరివాడు. అంత మందిమీద ఎలా విజయం సాధించగలడు? ఆ ఆలోచన రాగానే నిశాంత మరోసారి భయంతో కంపించింది. గెలిచినా గెలవకున్నా ఆ యువకుడు ఎవరో ఆపద్బాంధవుడిలా వచ్చి రౌడీమూకను ధైర్యంగా ఎదుర్కొంటున్నాడు. నిశాంత, ప్రశాంత ఇద్దరి హృదయాలూ ఆ యువకుడిపట్ల కృతజ్ఞతా భావంతో నిండిపోయాయి.

సరిగ్గా అప్పుడు వారి ఆశలు చిగురింపచేస్తూ ఆ యువకుడు ఇద్దరు రౌడీలను మట్టి కరిపించాడు. ఇంకా నలుగురు వున్నారు.

అంతలో ఆ నలుగురు రౌడీల్లో ఒకడు మరొకడికి ఏదో సైగ చేశాడు. ఆ మరుక్షణం అతను పక్కకొచ్చి నిశాంత, ప్రశాంత మీదకు లంఘించాడు. అతను ముందు ప్రశాంతను బరబరా ఈడ్చుకుంటూ కారు దగ్గరకు తీసుకెళ్ళాడు.

“హెల్ప్... హెల్ప్...!”

నిశాంత, ప్రశాంత ఇద్దరూ అరిచారు. ఆ యువకుడు ముగ్గురు రౌడీలను కిందకు పడదోసి కారువైపు పరుగుతీశాడు.

కానీ అప్పటికే అలస్యం జరిగిపోయింది. ఆ రౌడీ ప్రశాంతను కారు బ్యాక్‌డోర్ తెరిచి లోనికి నెట్టేయడం కారు శరవేగంగా ముందుకు దూసుకెళ్ళిపోవడం కొద్ది క్షణాల్లో జరిగిపోయింది.

ఆ యువకుడు హతాశుడైపోయి నిశాంత దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు. అప్పటికి రౌడీలు ఆమెను కూడా మరో కారు దగ్గరకు లాక్కువెళ్ళే ప్రయత్నంలో వున్నారు ఆ యువకుడు ఒక్కసారిగా ఉగ్రనరసింహుడిగా మారిపోయి రౌడీలమీదకు లంఘించాడు.

రౌడీలకూ, ఆ యువకుడికీ మధ్య అరగంటసేపు హోరాహోరీ యుద్ధం జరిగింది. చివరకు ఆ రౌడీలు ఆ యువకుడి ధాటికి తట్టుకోలేక అక్కడనుంచి పారిపోయారు.

ఆ యువకుడు అప్పుడు నిశాంత దగ్గరగా వచ్చాడు. అప్పుడు అతడి ముఖాన్ని స్పష్టంగా చూసిన నిశాంత “నువ్వా?” అంటూ రెండడుగులు వెనక్కు వేసింది.

"అవును నేనే!" అంటూ ఆ యువకుడు ముందుకొచ్చి ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

* * * *

ప్రశాంత వున్న కారు అరగంటకు పైగా ప్రయాణించి సిద్ధేంద్ర యోగి ఆశ్రమం వెనుకభాగానికి చేరుకుంది.

కారు వెనుక సీట్లో కూర్చునివున్న జీవేందర్ స్పృహతప్పి ఉన్న ప్రశాంతను కిందికి దించి భుజమ్మీద వేసుకున్నాడు.

వాస్తవానికి నిశాంతను, ప్రశాంతను ఇద్దర్నీ ఆశ్రమానికి తీసుకువద్దామని జీవేందర్ ప్లాన్ చేశాడు. కానీ అది సాధ్యపడలేదు. ప్రశాంత అతడికి చిక్కింది. అతను కారులోనే ఆమెకు మత్తు ఇంజక్షన్ యిచ్చాడు.

జీవేందర్ ప్రశాంతను అలాగే భుజమ్మీద మోసుకుంటూ ఒక గదిలోనికి తీసుకునివెళ్ళి అక్కడవున్న మంచంమ్మీద పడుకోబెట్టాడు.

ప్రశాంత దుస్తులు అస్తవ్యస్తంగా చెదిరిపోయి వున్నాయి. ఆమె చీర కుచ్చిళ్ళు ఊడిపోయాయి. పెనుగులాటలో జాకెట్టు చినిగిపోయి ఆమె వక్షోభాగం స్పష్టంగా బయటకు కనిపిస్తోంది.

ఒక్క క్షణం ఆమెవైపు చూసిన జీవేందర్‌లో ఒక్కసారిగా ఆకలి మేల్కొంది. అతడిలోని పశుకామం పడగ విప్పింది.

అతడు ఉన్మాదిలా మారిపోతూ ప్రశాంతమీదకు లంఘించాడు. ఆమె దుస్తులన్నీ లాగిపారేసి ఆమెను పూర్తిగా నగ్నంగా చేశాడు.

ప్రశాంత నగ్న సౌందర్యం అతణ్ణి మరింత పిచ్చివాణ్ణి చేసింది.

ఆమె స్పృహలో లేదు అని తెలిసికూడా ఆమెను అనుభవించడానికి సిద్ధపడ్డాడు జీవేందర్.

సరిగ్గా అప్పుడే అక్కడ కొచ్చిన కళ్యాణి ఆ దృశ్యం చూసి ఏమీ పట్టనట్టు ముందుకు అడుగులు వేయబోయింది. కానీ ఆమె అనుకోకుండా మంచంమ్మీద నగ్నంగా పడివున్న ప్రశాంత ముఖాన్ని చూసింది. అంతే ఆ మరుక్షణం ఆమె ముఖం క్రోధంతో ఎర్రగా కంది



పోయింది. ఆ మరుక్షణం తన హేండ్ బ్యాగ్‌లోంచి రివాల్వర్ బయటకు తీసి కిటికీకి అతి దగ్గరగా నడిచింది.

* * * *

"నా పేరు సుబ్బకాదు...! జయకాంత్..." అంటూనే అతను మరో రెండు అడుగులు ముందుకు వేశాడు. ఆమె కళ్ళల్లో అంతులేని ఆశ్చర్యం!

అంతకుముందు తెల్లటి లాల్చీ పైజామా వేసుకుని క్రాఫ్ చేసుకుని జులాయి మనిషిలా కనిపించిన అతనిలో ఇంతటి సాహసమా?!

ఆమెకు నమ్మశక్యంగాకుండా వుంది.

తన అనుమతి లేకుండా బలవంతంగా ముద్దు పెట్టుకున్నందుకు అతడిమీద కోపంగానూ వుంది. మరోవైపు తనను ప్రాణాపాయ స్థితి లోంచి కాపాడినందుకు ఆమె హృదయం కృతజ్ఞతా భావంతో బరువెక్కుతోంది.

పరస్పర వ్యతిరేకమైన రెండు భావాలమధ్య నిలబడి కొన్ని నిముషాలపాటు ఆమె అలాగే అయోమయంగా చూస్తూండిపోయింది.

"నిశాంతా...నన్ను ఈ రూపంలో చూసి మీరు ఆశ్చర్యపోతున్నారని నాకు తెలుసు. నేను ఎప్పుడు ఏ రూపం అవసరమో ఆ రూపంలో ప్రత్యక్షం కాగలను.

అలాగే నేను ప్రేమలో ఎంతటి సాహసాన్ని ప్రదర్శించగలనో యితర రంగాల్లో కూడా అంతే సాహసాన్ని ప్రదర్శించగలను. సాహసం నా ఊపిరి.

ఇప్పుడు మీతో ప్రశాంతంగా మాట్లాడేంత సమయం నాకు లేదు. ఎందుకంటే అవతల ప్రశాంత ఎలాంటి ఆపదలో వుందో తెలియదు. నా శక్తులన్నీ ధారపోసైనా ఆమెను కాపాడే ప్రయత్నం చేస్తాను. ఇక మీరు నిర్భయంగా ఇంటికి వెళ్ళిపొండి!"

జయకాంత్ అలా అన్న తరువాత అప్పుడు గుర్తుకొచ్చిందామెకు ప్రశాంత. తను కొన్ని నిముషాలసేపు జయకాంత్‌ని వేరే రూపంలో చూసి షాక్‌లోనే వుండిపోయి ప్రశాంతను మర్చిపోయింది.

ఆమె ఏదో మాట్లాడాలని పెదవులు కదలించబోయింది కానీ అప్పటికే జయకాంత్ కింద పడివున్న మోటార్ సైకిల్‌ను స్టార్ట్ చేసుకుని రివ్వున ముందుకు దూసుకెళ్ళిపోయాడు.

జయకాంత్ అంతకుముందు ఎంత తేలిక మనిషిగా కనిపించాడు. ఆ సమయంలో అంత బరువైన మనిషిగా కనిపించాడు.

అయితే ఆమె అతని గురించి ఎక్కువసేపు ఆలోచించలేదు. ఆమె వడివడిగా నడుచుకుంటూ ఆ వీధి దాటి మెయిన్ రోడ్డుమీదకు వస్తూ మరోసారి వెనుదిరిగి వీధిలోనికి చూసింది. వీధి మొత్తం నిర్మానుష్యంగా వుంది. అందరూ తలుపులు బంధించుకునే వున్నారు.

మనుషులు...!

మనుషులు...!!

మనుషులు...!!!

సాటి మనిషికి ఆపదవస్తే అందరూ ఏకమై ఆదుకోవలసిందిపోయి తమకెందుకొచ్చిన గొడవ అనుకుని పారిపోతారు.

మనుషులకన్నా కాకులు నయం. ఏ వేటగాడయినా తన బాణంతో ఒక కాకిని గాయపరిస్తే ఆ మరుక్షణం కాకులన్నీ గుంపులుగా చేరి గోల చేస్తాయి. అరుస్తాయి. గాయపడిన కాకి చుట్టూ చేరి తమ సహకారాన్ని ప్రకటిస్తాయి.

కానీ మనుషులు...!

నిశాంత ఒకసారి బరువుగా నిట్టూర్చి మెయిన్‌రోడ్డు మీదకు వచ్చి ఆటోలో యస్. పి. నాగకుమారి ఆఫీసుకు బయలుదేరింది.

ఆమె అరగంటలో నాగకుమారి ఆఫీసు దగ్గరకు చేరుకుంది. కానీ అక్కడ నాగకుమారి లేదు.

నిశాంత ఆమెకోసం మెసేజ్ పెట్టి వెనుదిరిగి మళ్ళీ రాజకుమారి ఇందిరాదేవి పేలస్‌కు వెళ్ళి జరిగింది ఆమెకు చెప్పి అక్కడ దగ్గరలో వున్న పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు రాయించటం కోసం స్టేషన్‌కు చేరుకుంది.

జయకాంత్ తను ప్రశాంతను కాపాడతానని చెప్పి వెళ్ళినా నిశాంతకు తృప్తి కలగలేదు. పైగా జరిగింది పోలీసులకు తెలియజేసి చట్టం



ద్వారా పూర్తి రక్షణ పొందటమే మంచి విధానం. పైగా నిశాంత స్వయంగా అడ్వకేట్.

ముందే తను పోలీస్ స్టేషన్‌కొచ్చి రిపోర్టు రాయించి తరువాతే యస్ పి. నాగకుమారి వద్దకు వెళ్ళివుంటే బావుండేదనుకుంది నిశాంత. అయినా అక్కడ నాగకుమారి దొరికివుంటే ఈపాటికే పెద్ద ఎత్తున సర్చి ప్రారంభమై వుండేది

నిశాంత స్టేషన్‌కొచ్చి సబ్ ఇన్‌స్పెక్టర్ అని బోర్డు పెట్టివున్న గదిలోకి వెళ్ళబోయింది.

కానీ అప్పటివరకు పక్కనే టేబుల్ దగ్గర కూర్చునివున్న కానిస్టేబుల్ పరుగున వచ్చాడు. సార్ ఎవరితోనో మాట్లాడుతున్నారు. మీరు కాసేపు ఆగండి. అయినా ఏం కావాలి మీకు?

నిశాంతను గుమ్మం దగ్గరే ఆపుచేస్తూ అడిగాడు.

ఆమె జరిగింది చెప్పింది. వెంటనే తగిన సహకారం అందకపోతే ఎలాంటి ఘోరమైనా జరిగే అవకాశమైనా వుంటుందని ఆందోళన నిండిన స్వరంతో చెప్పింది.

అది విని కానిస్టేబుల్ నిర్లిప్తంగా చూశాడు. ఒక మనిషిని అందులోనూ ఒక అమాయకమైన ఆడపిల్లను ఎవరో దుండగులు కిడ్నాప్ చేసుకుని వెళ్ళారని చెబుతుంటే సాటి మనిషేకాక డ్యూటీలో వున్న పోలీస్ ఉద్యోగి అయివున్న అతడిలో ఏ విధమైన స్పందనలేదు.

కానిస్టేబుల్ చిన్న ఉద్యోగమే కావచ్చు. కానీ అతను కూడా చట్టంద్వారా మనుషులకు తగిన రక్షణ కల్పించవలసిన వాడే కదా!

అలా ఆలోచిస్తూ నిశాంత కానిస్టేబుల్ అభ్యంతరాన్ని ఏ మాత్రం లెక్కచేయకుండా దగ్గరగా వేసివున్న తలుపులను తోసుకుని యస్. ఐ. గదిలోకి అడుగుపెట్టింది.

సరిగ్గా ఆ సమయంలో యస్ ఐ. ఎదురుగా కూర్చునివున్న ఇద్దరు మనుషులు అతనికి నోట్ల కట్టలు అందిస్తున్నారు.

చేయిచాచి వాటిని ఆనందంగా అందుకుంటున్న యస్. ఐ. తన గదిలోకి ఏవరో రావటంచూసి అదిరిపడ్డాడు.

తరువాత నోట్ల కట్టలు చటుక్కున టేబుల్ సొరుగులో పడేసి ఆగ్రహంతో ఊగిపోతూ లేచి నిలుచున్నాడు

అతడి ఎదురుగా నిశాంత నిలబడి వుండటం చూసి మరింత రెచ్చిపోయాడు.

"ఏయ్! ఎవరు నువ్వు—? పర్మిషన్ లేకుండా అలా గేదెపడ్డలా లోపలకు జొరబడి రావడమేనా—ముందు బయటకు వెళ్ళు" యస్. ఐ దాదాపు పశువులా అరిచాడు.

అతి ముఖ్యమైన యేదో వ్యవహారంలో అతడు లంచం తీసుకుంటూ వుండగా తను వచ్చి డిస్టర్బ చేసినందుకు అతడలా ప్రవర్తిస్తున్నాడని ఆమె వెంటనే అర్థం చేసుకుంది.

అతడలా అరుస్తుండగానే అతడి ముందు కూర్చునివున్న ఇద్దరు వ్యక్తులు వెనుదిరిగి నిశాంత వైపు చూశారు. వాళ్ళిద్దరూ చాలా రఫ్‌గా వున్నారు.

చట్టంద్వారా ప్రశాంతకు రక్షణ కల్పించాలని తను చట్టం దగ్గరకు వస్తే చట్ట పరిరక్షకుడయిన యస్. ఐ. చట్టాన్ని కాయితపకగా సంఘ విద్రోహులకు అమ్ముతున్న దృశ్యం కనిపించేసరికి నిశాంత దిగ్భ్రాంతిలోనైంది.

అదే స్టేషన్‌లోనే నిర్భయంగా, నిస్సిగ్గుగా బేరాలు సాగటం, లంచాలు చేతులు మారటం ఆమెను దాదాపు షాక్ అయిపోయేలా చేశాయి ఆమె గుడ్లప్పగించి వాళ్ళవైపే చూస్తుండిపోయింది.

"ఏయ్! నిన్నే...గేదెలా ఏమిటా చూపులు. ఇది పోలీస్ స్టేషన్. ఏయ్...కానిస్టేబుల్ ఎక్కడ సచ్చావురా!"

యస్. ఐ బిగ్గరగా అరిచాడు.

కానిస్టేబుల్ గడగడలాడిపోతూ లోపలకు పరుగెత్తుకు వచ్చాడు.

"నేను ఆపుతున్నా వినకుండా లోపలకు చొరబడింది సార్ ఈమె" కానిస్టేబుల్ నసిగాడు.

"తీసుకెళ్ళి బయట కూర్చోబెట్టు రాస్కెల్—నాకు చెప్పకుండా ఎవరినీ లోపలకు రానివ్వకు" ఆదేశించాడు యస్. ఐ.



"నడవమ్మా—బయటకునడు"

"నేను ఒక లాయరుని. ఒక అభం శుభం తెలియని ఆడపిల్లను కొందరు రౌడీలు కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్ళారు మీరు వెంటనే బయలుదేరితే తప్ప ఆమెకు న్యాయం జరగదు"

మర్యాద నిండిన స్వరంతో చెప్పింది నిశాంత.

"నువ్వు...లాయరేవయినా, డాక్టర్‌వయినా, యాక్టర్‌వయినా... వాళ్ళ తలలో జేజెమ్మవయినా నాకేమిటి? నువ్వు ఇలా రాగానే అలా రావటానికి నేనేమైనా నీ సర్వెంట్‌నా?"

"ఎస్...నువ్వు ప్రజలందరి సర్వెంటువి చట్టంద్వారా ఆపదలో వున్న ప్రజలకు సేవ చేయటం నీ ధర్మం. అదే నీ ఉద్యోగం, అది నీ కర్తవ్యం" నిశాంత పొంగుకొస్తున్న ఆగ్రహాన్ని ఆపుకుంటూ అంది.

"నీ వుపన్యాసాలు తరువాత ఇద్దువుగాని ముందు కాసేపు బయట వుండు"

"నేను వెళ్ళను...ఎందుకంటే నేను అత్యవసరమయిన రిపోర్టును రాయించి ఒక మనిషిని కాపాడమని చెప్పటంకోసం వచ్చాను. ముందు మీరు నా వెంట బయలుదేరండి" నిశాంత యింకా కోపాన్ని అదుపులోనే వుంచుకుంటూ అంది

"ఇదిగో! చెప్పేది నీక్కాదూ! నువ్వు ముందు బయటకు నడు. నేను అర్జంట్ పనిలో వున్నాను."

పోలీస్‌స్టేషన్‌లో బాహాటంగా లంచం తీసుకునే పనేనా నువ్వు చేస్తున్నది...అదేనా నీ అర్జంటు పని. నేను లాయర్‌ని నువ్వు లంచం తీసుకుంటూ వుండగా చూశాను. వీళ్ళిద్దరూ లంచం ఇస్తూవుండగా చూశాను. నేను నీ మీద కేసు పెట్టగలను" నిశాంత కోపం కట్టలు తెంచుకుంది.

"నువ్వు...నువ్వు..."

హిస్టీరియా పేషెంట్‌లా ఊగిపోతున్నాడు యస్. ఐ. అంతలో అతడి ఎదురుగా కూర్చునివున్న యిద్దరు వ్యక్తులు లేచి నిలుచున్నారు.

"యస్. ఐ. సాబ్ మేము తర్వాత కలుస్తాం, మీరు నిశ్చింతగా వుండండి మీ కెంత డబ్బు కావాలన్నా ఇస్తాం" అంటూ విసుగ్గా నిశాంత వైపు చూస్తూ ఇద్దరూ బయిటకు వెళ్ళిపోయారు

వాళ్ళు వెళ్ళగానే నిశాంత వెళ్ళి యస్. ఐ టేబుల్ ముందున్న కుర్చీలో కూర్చుంది.

ఐస్ ఐ ఏమనుకున్నాడో పళ్ళ బిగువున కోపాన్ని దిగమింగు కుంటూ తనూ కూర్చున్నాడు.

"ఓ.కే. ఏం జరిగిందో చెప్పు. యఫ్.ఐ.అర్ (ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు) రాస్తాను" అంటూ యస్ ఐ. రిజిస్టర్ అందుకున్నాడు.

"నా పేరు నిశాంత, నా మిత్రురాలి పేరు ప్రశాంత మేము ఇద్దరం..."

"ఆగాగు..." జరిగింది చెప్పబోతున్న నిశాంతను మధ్యలోనే అడ్డుకుంటూ అన్నాడు యస్.ఐ.

నిశాంత తలపైకెత్తి అతడి కళ్ళలోకి చూసింది.

"ఆ మధ్య మీరిద్దరేగా పెళ్ళిచేసుకుంది" కాస్త వ్యంగ్యం నిండిన స్వరంతో అన్నాడతను.

"అవును."

"అయితే నువ్వు రిపోర్ట్ రాయించనవసరం లేదు" మరింత వ్యంగ్యాన్ని జోడిస్తూ అన్నాడు యస్ ఐ.

"అదేమిటి?"

విస్తుపోతూ అడిగింది నిశాంత.

"స్వలింగ సంపర్కం జరుపుకునే మి యిద్దరినీ ఏ మగాడయినా ఏంచేస్తాడు? అంచేత నీ ఫ్రెండుని వాళ్ళు మానభంగం చేయరుగానీ ఇక ఇంటికి వెళ్ళిపో" రిజిస్టర్ మూసివేస్తూ ఎగతాళిగా అన్నాడు యస్.ఐ.

నిశాంత రౌద్రరూపం దాల్చి లేచి నిల్చుంది. ఆమె కళ్ళు 'అగ్ని' గోళాల్లా ఎర్రగా మారిపోయాయి.

"యూ...బాస్టర్డ్...నువ్వు...అసలు మనిషివేనా! అవతల ఒక మనిషి అపదలో ఉందని చెబుతుంటే వెంటనే బయలుదేరి కాపాడే ప్రయ



త్నం చేయవలసిందిపోయి పశువులా వాగుతున్నావా? మానవ జన్మ ఎత్తావు. బాధ్యతాయుతమయిన పోలీసు ఉద్యోగి వయ్యావు. ఎదుటి మనిషితో మాట్లాడేప్పుడు కనీసం సభ్యతను, సంస్కారాన్ని చూపించలేవూ..."

"నిశాంత స్వరం పిడుగుపాటులా వుంది.

అయినా ఆ స్వరం యస్ ఐ మీద ఏ విధమయిన ప్రభావం చూపించలేకపోయింది.

"నువ్వొక ఆడదానివై వుండి మరో ఆడదాన్ని పెళ్ళి చేసుకుని రోజూ అసభ్యంగా స్వలింగ సంపర్కం జరుపుకునే నీ ముందు నేను సభ్యతను ప్రదర్శించాలా? భలే జోక్ చేశావులే..."

"యూ...రోగ్...నా ముందు లంచం తీసుకోవడమేకాక, అతి ముఖ్యమయిన కేసు రిపోర్టు చేద్దామని వచ్చిన లాయర్‌ను నేను ఇప్పుడే వెళ్ళి పై అధికారులకు రిపోర్టుచేసి నిన్ను సస్పెండ్ చేయించగలను."

ఆగ్రహంతో లేచి నిలబడుతూ అంది నిశాంత.

"నేను తల్చుకుంటే నిన్ను వందకేసుల్లో ఇరికించగలను. నేను తల్చుకుంటే నీ తొడమీద చురకపెట్టగలను. నేను తల్చుకుంటే నిన్ను తల్చుకుంటే నిన్ను ఇప్పుడే ఇక్కడే ఇదే గదిలో రేప్ చేయగలను... అహో...కాదు...కాదు... నేను నిన్ను ఇప్పుడే ఇక్కడే రేప్ చేస్తాను. పోయి నీకు దిక్కున్న చోట చెప్పుకో."

అంటూనే గుంటనక్కలా నిశాంతమీదకు లంఘించాడు యస్.ఐ.

ఒక చేత్తో ఆమె చీర కొంగు పట్టుకుని లాగుతూనే మరో చేత్తో గది తలుపులు లోపలనుంచి బోల్టు బిగించాడు.

ధృతరాష్ట్రుడు సభలో ద్రౌపదిలా నిలుచుంది నిశాంత. కేవలం అర నిముషంలో యస్ ఐ ఆమె చీరను లాగిపారేసి ఆమె చెయ్యి పట్టుకుని బలంగా ముందుకులాగబోయాడు.

ఒక్కక్షణం ఆగితే ఏం జరిగేదోకానీ అంతలోనే యస్.ఐ గది తలుపులను బయటనుంచి ఎవరో ఢీ కొన్నారు.

గడియ ఊడి కింద పడిపోయింది. తలుపులు భళ్ళున తెరుచుకున్నాయి. ఉలిక్కిపడి చూశాడు. సరిగ్గా అప్పుడే నిశాంతకూడా చూసింది

తల నిండుగా నల్లటి దుప్పటి ముసుగు కప్పుకున్న అజానుబాహుడయిన ఒక మనిషి గుమ్మంలో నిలుచుని వున్నాడు. అతడి ముఖం కనిపించటంలేదు. కానీ అతడి చేతిలో వున్న కత్తిమాత్రం ధగధగా మెరుస్తోంది.

"యస్.ఐ...నేనొక మర్డర్ చేసి వచ్చాను. నువ్వే నన్ను కాపాడాలి. నీకు యాభై వేలిస్తాను."

ఆ ముసుగు మనిషి అడుగులు ముందుకు వేస్తూ అన్నాడు.

"యాభైవేలు..." డబ్బు మాట రాగానే సర్వస్వం మర్చిపోయాడు యస్.ఐ.

"శవం ఎక్కడుంది?"

ఆత్రంగా అడిగాడు యస్.ఐ. అతడి కళ్ళముందు యాభై వేల రూపాయల నోట్లకట్టలు నాట్యం చేస్తున్నాయి.

"స్టేషన్ బయట వుంది శవం."

"ఆ...నా స్టేషన్ బయటనా! అయితే లక్షరూపాయలివ్వు. ఎందుకంటే శవాన్ని ముందు మాయం చేయాలి. దానికి యాభై వేలు, నిన్ను మర్డర్ కేసులోంచి బయట పడేయాలి. అందుకు యాభై వేలు" ఉవ్విళ్ళూరుతూ చెప్పాడు యస్.ఐ.

"యూ... బాస్టర్డ్! నీలాంటి రాక్షసులు వుండబట్టేరా పోలీస్ డిపార్టుమెంటు మొత్తం అపఖ్యాతి పాలైపోయింది"

అంటూనే ముసుగుమనిషి ముందుకొచ్చి యస్.ఐ జుట్టు పట్టుకున్నాడు. ఆ మరుక్షణమే తన తలచుట్టూ వున్న నల్లటి దుప్పటిని లాగి దూరంగా పారేశాడు.

"జయకాంత్!"

ముసుగు తీసేసిన తర్వాత అతణ్ని చూస్తూ విస్తుపోతూ స్వగతంలో అనుకుంది నిశాంత.



జయకాంత్ ముసుగు మనిషిలా మరో రూపంలో మరోసారి ప్రత్యక్షం అయ్యాడు.

"ఏయ్! ఎవడివిరా నువ్వు? నిన్ను ఇప్పుడే అరెస్ట్ చేసి లాకప్‌లో పడేస్తాను" గింజుకుంటూ అన్నాడు యస్.ఐ కానీ జయకాంత్ బలం ముందు అతడి బలం సరిపోలేదు.

"ముందు స్టేషన్ బయటకు పోదాం పద" అంటూనే అతణ్ని అలాగే జుట్టు పట్టుకుని ఈడ్చుకుంటూ బయటకి తీసుకుని వెళ్ళాడు.

మధ్యలో జయకాంత్‌ను అడ్డుకోబోయారు కానిస్టేబుల్స్. కానీ కేవలం ఒకే ఒక్క విసురుతో కానిస్టేబుల్స్‌ని దూరంగా నెట్టి యస్.ఐ ని రెండు చేతులతో పైకెత్తి రోడ్డుమీదకు విసిరాడు జయకాంత్.

దబ్బున కిందపడ్డాడు యస్.ఐ. అప్పటికే అతడి నడుము కదిలిపోయింది. ఒక చెయ్యి విరిగింది.

నగర చరిత్రలో కనీ వినీ ఎరుగని ఆ దృశ్యాన్ని చూడటం కోసం అప్పటికే స్టేషన్ చుట్టూ వేలాదిమంది జనం చూస్తూ వుండగానే గుమిగూడారు.

కొందరు స్టేషన్ లోనికెళ్ళి సిగ్గుతో ముడుచుకుని కూర్చుని వున్న నిశాంతను చూసి పరిస్థితి అర్థం చేసుకున్నారు.

యస్.ఐ స్టేషన్‌లోనే నిశాంతను రేప్ చేయబోయాడన్న వార్త అక్కడ దావానలంలా వ్యాపించింది.

అంతే ఆ మరుక్షణం జనం ప్రభంజనంలా మారిపోయారు.

సరిగ్గా అప్పుడే అక్కడకు చేరుకున్న యస్.పి. నాగకుమారి పరుగున స్టేషన్ లోనికెళ్ళి నిశాంతను బయటకు తీసుకుని వచ్చింది.

నిశాంత, జయకాంత్, యస్.పి నాగకుమారి బొమ్మల్లా ఒక పక్కగా నిలబడి చూస్తుండగానే జనం విజృంభించి యస్.ఐ.ని, కానిస్టేబుళ్ళను చావ చితకబాదారు.

పోలీస్ స్టేషన్ మొత్తం ధ్వంసమైపోయింది. అయినా అంతటితో

కూడా ఆగని జనం పలుగులు తీసుకుని వచ్చి మొత్తం పోలీస్ స్టేషన్‌ను పెకిలించి వేశారు.

అంతకు రెండు గంటల ముందు చక్కగా వున్న పోలీస్ స్టేషన్ స్థానంలో పెద్ద గుట్ట మాత్రం మిగిలింది.

తనమీద జరిగిన అఘాయిత్యాన్ని మర్చిపోయి జన శక్తిని చూస్తూ ముగ్ధురాలైపోయింది.

అంతకుముందు జనం ఒక్కరూ బయటకు రాలేదు.

దానికి కారణం వాళ్ళు రౌడీలమీద తిరగబడిన జయకాంత్‌ను ముందు చూడలేదు.

ఇక్కడ చూశాక. ఎవరో ఒకరు ముందుకు వస్తే తప్ప జనం అందరూ ముందుకు రారు. విచిత్రమయిన సైకాలజీ.

జనశక్తిని ఎలా ఉపయోగించుకోవాలో, ఉపయోగించుకోవాలంటే ఏం చేయాలో మొదటిసారి అర్థం చేసుకుంది నిశాంత.

అయితే జనశక్తిని చూసి ఆమె ఎంతగా ముగ్ధురాలైందో, జయకాంత్ శక్తిని చూసి అంతకు మించి ముగ్ధురాలైంది.

"నిశాంతగారూ...నేను ప్రశాంత ఆచూకీ తెలుసుకోలేకపోయాను. అప్పుడు మీలాగే నాకూ ముందు ఈ ప్రాంతపు స్టేషన్‌లో రిపోర్టు చేయాలనిపించి ఇక్కడకు వచ్చాను. సరిగ్గా అప్పుడే మీరూ స్టేషన్‌లోకి వెళ్తుండగా చూశాను.

నేనూ మీ వెనుక స్టేషన్‌లోకి వచ్చాను. లోపల మీరు యస్.ఐతో ఘర్షణపడటం చూశాను. ఈ యస్.ఐ గురించి అంతకుముందే నాకు తెలుసు. ఏం జరగబోతుందో చూచాయగా ఊహిస్తూ నిశ్శబ్దంగా బయటకు వచ్చి యస్.పి నాగకుమారిగారికి మెసేజ్ ఇచ్చాను.

ఆమె రావటానికి కొద్దిగా సమయం పట్టింది. ఈలోగా పరిస్థితి చేయి దాటిపోతుంటే నేనే స్వయంగా రంగంలోనికి దిగాను. అంతలో నాగకుమారిగారు వచ్చారు."

నిశాంత జయకాంత్ గురించి ఆలోచిస్తూ వుండగా అతడే దగ్గరకొచ్చి జరిగింది చెప్పాడు.



నిశాంత ఏదో అడగబోయింది. కానీ అంతలో ప్రెస్ రిపోర్టర్లు ఫోటోగ్రాఫర్లు వాళ్ళను చుట్టుముట్టారు. అప్పటికే అక్కడ ఏం జరిగిందో వాళ్ళకు ఫోన్‌ల ద్వారా ఎవరో తెలియజేశారు.

"ఒక పోలీస్ ఆఫీసర్ ఎంత తప్పు చేసినా జనం తిరగబడితే వాళ్ళను కంట్రోల్ చేయటం ఉన్నత పోలీస్ అధికారుల కర్తవ్యం. అలాగే చేస్తారు కూడా. కానీ మీరు యస్.పి అయి వుండి జనం స్టేషన్‌ను ధ్వంసం చేసి యస్.ఐని, కానిస్టేబుల్స్‌ను చితక బాదుతుంటే మీరు మౌనంగా ఎందుకు ఉన్నారు?"

ఆలస్యాన్ని ఏమాత్రం భరించలేని ఒక ప్రెస్ రిపోర్టర్ నాగకుమారిని అడిగాడు.

"ఇక్కడ ధర్మసంస్థాపన జరిగింది. ధర్మసంస్థాపన జరుగుతున్న వేళ అందులో జోక్యం చేసుకునే అధికారం సాక్షాత్తూ ఆ భగవంతుడికే లేనప్పుడు నేనేపాటి?

పోలీసులు అధికారం వుంది కదా అని క్రూరంగా ప్రవర్తిస్తే అలాంటి క్రూరులకు ప్రజలు ఇలాగే బుద్ధి చెప్పాలి. ప్రజల్లో ఈ రకమయిన చైతన్యం వుంటే తప్ప పోలీస్ డిపార్ట్‌మెంట్ అదుపులో వుండదు.

అందుకే నేను సకాలంలో ధర్మ సంస్థాపనను చేసిన ప్రజలందరినీ మనసారా అభినందిస్తున్నాను. నేను ప్రజల్లో ఇలాంటి మార్పునే చూడాలనుకున్నాను. మీతో ఇంకా చాలా మాట్లాడాలనే వుంది కానీ నాకు అవతల చాలా అర్జంటు పని ఒకటుంది. నేను వెళ్ళాలి. మనం మళ్ళీ కలుసుకున్నప్పుడు వివరంగా మాట్లాడుకుందాం."

అంటూనే యస్.పి. నాగకుమారి తన జీప్‌వైపు నడిచింది. నిశాంత, జయకాంత్ ఆమెను అనుసరించారు.

ఒక పోలీసు అధికారి అలా మాట్లాడగా మొదటిసారి చూసిన పత్రికా విలేకరులు విస్తుపోయారు.

వాళ్ళందరికీ మరునాడు ఎడిషన్‌కు కావలసినంత పెద్ద సంచలనాత్మక వార్త అక్కడ లభించింది.

* * * *

జీపు ఇందిరా పార్కు దగ్గరకు రాగానే నాగకుమారి హటాత్తుగా జీపు రోడ్డు పక్కనే వున్న నల్లటి అంబాసిడర్ కారుకు కొద్ది దూరంలో ఆపి కిందకు దిగింది.

"జయకాంత్! నా జీపులో నువ్వు నిశాంతను ఇంటి దగ్గర డ్రాప్ చేసిరా! నేను ఈలోగా ఒక ముఖ్యమయిన పని చేస్తాను" అని చెప్పి నాగకుమారి నల్లటి అంబాసిడర్ కారువైపు నడిచింది

సరిగ్గా అదే సమయంలో అక్కడకు కొద్ది దూరంలో ఆడిటోరియంలో సిద్ధేంద్రయోగి ఉపన్యాసం ఇస్తున్నాడు.

అతడి స్వరం మైకులోంచి అక్కడవరకు వినిపిస్తోంది. సిద్ధేంద్రయోగి స్వరం వినగానే నాగకుమారి ఏం చేయాలనుకుంటుందో చూచాయగా అర్థమయింది జయకాంత్‌కు.

అతను జీప్ టర్న్ చేసుకుని వెళ్ళిపోయాడు.

ఒక గంట తరువాత సిద్ధేంద్రయోగి ఉపన్యాసం ముగించి ఆడిటోరియం బయటకొచ్చి తన ఇంపాలా కారులో కూర్చున్నాడు. సరిగ్గా అప్పుడు జరిగింది సిద్ధేంద్రయోగి గుండెలు బీటలు వారే సంఘటన.

* * * *

ఒక మనిషి ఆత్మవంచనతో నిటారుగా తల ఎత్తుకుని తిరగడం మొదలుపెడితే ఇక దాన్ని వంచడం ఎవరికీ సాధ్యం కాదు. ఆ ఆత్మవంచనకు నిర్దయ, క్రూరత్వం, దానవత్వం తోడైతే ఆ శిరస్సు వంచే ప్రయత్నం కాదు, దాన్ని సంహరించే ప్రయత్నం చేయాలి

సాధు జంతువులు తిరిగే అరణ్యంలో ఉన్న క్రూరమృగాలను సమూలంగా సంహరిస్తే తప్ప పూర్తి భద్రత ఏర్పడదు.

క్రూరజంతువును చంపడం హింస కాదు. నిజానికి క్రూరమృగాలు రక్తం కక్కుకుంటూ నేలకొరిగినప్పుడు మాత్రం తెల్లటి పావురాలు నిర్భయంగా పైకి ఎగరగలుగుతాయి. అయితే అరణ్యంలో అసంఖ్యాకంగా



క్రూరమృగాలున్నప్పుడు ఏదో ఒక క్రూరమృగాన్ని మాత్రమే చంపే ప్రయత్నం చేయటంకన్నా సమస్తమయిన క్రూరమృగాలను ఒకేసారి చంపే ప్రయత్నం చేస్తే మంచిది. అదే వివేకవంతమయిన చర్య అవుతుంది.

కిటికీలోంచి రివాల్వర్ గురిపెట్టి నిలుచున్న కళ్యాణి మస్తిష్కంలో రకరకాల ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

కిటికీ అవతల గదిలో దుస్సహ దృశ్యం, దారుణ కృత్యం నిరాఘాటంగా జరిగిపోతోంది పాపం, పుణ్యం ఎరుగని ఒక గులాబీలాంటి కన్నెపిల్లని స్పృహ తప్పించి పరమ కిరాతకంగా అనుభవిస్తున్నాడు దేవేందర్.

కేవలం ఒక రబ్బరు బొమ్మలా నగ్నంగా మంచంమ్మీద పడి వుంది ప్రశాంత. ఒక దుర్మార్గుడు తన మానాన్ని దోచుకున్న సంగతి యింకా ఆమెకు తెలియదు. సూర్యుడు కిరణం కూడా తాకి ఎరుగని ఆమె అద్భుత లావణ్యాన్ని రొచ్చు గుంటలాంటి ఒక నీచుడు మలిన పరిచాడని ఇంకా ఆమెకు తెలియదు.

మానభంగం...!

మానభంగం...!!

మానభంగం...!!!

ఎందరు భార్యలు తమ భర్తల చేతుల్లో ప్రతిరోజూ మానభంగానికి గురవుతున్నారో ఈ దేశంలో. కట్టుకున్న భార్యనైనా సరే ఆమె ఇష్టా ఇష్టాలతో ప్రమేయం లేకుండా అనుభవిస్తే అది మానభంగమే అవుతుంది. ఈ దేశంలో అడుగడుగునా పడకగదుల పేరుతో మానభంగాల గదులుంటాయి అవి ప్రతిక్షణం స్త్రీలను దారుణంగా మలిన పరుస్తుంటాయి.

ఈ సమాజంలో మగవాడు బురదగుంట అయితే స్త్రీ కలువ పువ్వు లాంటిది. సాటి జీవిని మానభంగం అనే క్రూరమైన ప్రక్రియ ద్వారా అనుభవించాలనే కోరిక జంతువుల్లో కూడా వుండదు. కానీ మగ

వాడు జంతువులకన్నా హీనంగా దిగజారిపోయి సాటి జీవి అనికూడా చూడకుండా స్త్రీలను రేప్ చేస్తున్నాడు.

మగవాళ్ళు క్రూరమృగాలుగా మారి తిరుగాడుతున్న ఈ మానవారణ్యంలో స్త్రీలు సాధు జంతువులు. ముఖ్యంగా సిద్ధేంద్రయోగి, జీవేందర్ వంటివాళ్ళు యావత్ స్త్రీ జాతికే శత్రువులు. ఒక్క జీవేందర్‌ను కాల్చి చంపితే ఏమిటి లాభం?

ఆవేదనతో రగిలిపోతూ ఆలోచిస్తోంది కళ్యాణి. సిద్ధేంద్రయోగి డెన్‌లోనికొచ్చిన తర్వాత ఆమె తన అస్తిత్వాన్ని, వ్యక్తిగతాన్ని ఏనాడో మర్చిపోయింది. తానొక స్త్రీనన్న విషయమే కాక తానొక మనిషినన్న విషయాన్ని కూడా ఆమె మర్చిపోయింది. మనసుమీద, మస్తిష్కంమ్మీద పెద్ద పెద్ద బండరాళ్ళు పెట్టేసి కేవలం మరబొమ్మగా మారిపోయింది. ఆమె కేవలం సిద్ధేంద్రయోగి యేది చెబితే అది చేసే రోబోట్.

ఆమె ఎన్ని రోజులనుండి అలా వుందో ఆమెకే తెలియదు. కానీ ఆ రోజున నగ్నంగా పడివున్న ప్రశాంతను చూడగానే ఆమె అణచి పెట్టివేసి వుంచిన జ్ఞాపకాలన్నీ ఒక్కసారిగా ఉప్పొంగాయి. ఎన్నో సంవత్సరాల తర్వాత తనకు ప్రాణప్రదమయిన ప్రశాంతను ఆమె చూడగలిగింది కానీ ఎలాంటి స్థితిలో...

నగ్నంగా, స్పృహలేని స్థితిలో మానభంగం చేయబడుతూ...!

కళ్యాణి విశాలమైన నయనాల్లోంచి వెచ్చటి కన్నీళ్ళు ఉబికి వచ్చాయి. ఆమెలోని ఆవేశం, ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఆమె జీవేందర్‌ను పిట్టను కాల్చినట్టు కాల్చి చంపాలనుకుంది.

కానీ అలా చేస్తే ఏమిటి ప్రయోజనం?

తను చేసినపని క్షణాల్లో సిద్ధేంద్రయోగికి తెలిసిపోతుంది. ఆ మరుక్షణం ఆ రాక్షసుడు తనను, ప్రశాంతను కూడా శిలువ మీదకు ఎక్కిస్తాడు.

కనుక అలా చేయకూడదు!

అయితే యిప్పుడు తనేమిటి చేయాలి?

కళ్యాణి ఆలోచనల కొలిమిలో కాలిపోతోంది. అంతలో యేదో



చప్పుడు వినిపించింది. ఆ మరుక్షణం ఎవరో రివాల్వర్ వున్న తనచేతిని గట్టిగా ఒడిసి పట్టుకున్నారు ఆమె ఉలిక్కిపడి చూసింది.

జీవేందర్ ఎప్పుడు కిటికీ దగ్గరకు వచ్చాడో ఆమె చేతిని గట్టిగా పట్టుకుని ఆమెవైపు క్రూరంగా చూస్తున్నాడు.

కళ్యాణి కేవలం ఒకే ఒక్క క్షణంలో తనను తాను అదుపు చేసుకుంది.

"కంగ్రాట్యులేషన్స్ జీవేందర్...అద్భుత సౌందర్య రాశిని అనుభవించిన అదృష్టవంతుడివి. నువ్వు మంచి మూడ్‌లో వుండగా నేను వచ్చాను. ఆ యువతి పొరపాటున స్పృహలోకొచ్చి నీకు ఎదురుతిరిగితే కాల్చిపారేద్దామని యిలా రివాల్వరు పట్టుకుని నీకు బాడీ గార్డులా నిలుచున్నాను."

కళ్ళలో అంతులేని నిజాయితీని కొని తెచ్చుకుంటూ అంది కళ్యాణి.

ఆమె అంతరంగాన్ని చదవలేని జీవేందర్ ఆమె చేతిని వదిలి వేస్తూ పెద్దపెట్టున నవ్వాడు.

"థేంక్యూ.. థేంక్యూ...కళ్యాణీ...నువ్వు అంత మంచిదానివి కాబట్టే బాస్‌కు నువ్వంటే ప్రాణం"

మరోసారి నవ్వుతూ అన్నాడతను.

"అయితే యిక ఈ యువతిని కాల్చి పారేయమంటావా?" ఆమె రివాల్వరు ప్రశాంతవైపు గురిపెడుతూ అంది.

"నో...నో...ఇటీవల పేపర్లు నువ్వు చదివినట్టులేదు. ఇది చాలా సంచలనాత్మక యువతి. నీకు అంతా వివరంగా చెబుతాను. అయితే ముందు ఈ సంగతి బాస్‌కు చెప్పి వస్తాను. నువ్వు యిక్కడే కాపలా వుండు."

అంటూ జీవేందర్ చరచరా నడుచుకుంటూ సిద్ధేంద్రయోగి ఛాంబరు వైపు నడిచాడు.

ప్రశాంత ఇంకా స్పృహలోకి రాలేదు. ఆమె అలా పూర్తి నగ్నంగా మంచమ్మీద పడివుంది.

ఆమె దగ్గరకు పరుగున వెళ్ళి ఆమెను బిగియారా కౌగిలించుకుని మనసారా రోదించాలనిపించింది కళ్యాణికి. కానీ అప్పుడు తను తొందర పడకూడదు.

ఆమె తన ఆవేశంతోపాటు కన్నీళ్ళను కూడా అదుపుచేసుకుంటూ శిలా విగ్రహంలా అలాగే నిలుచుంది.

పది నిముషాల తర్వాత జీవేందర్, సిద్ధేంద్రయోగి ఇద్దరూ అక్కడకొచ్చారు. సిద్ధేంద్రయోగి ముఖం ఆనందంతో వెలిగిపోతోంది. అసాధారణమయిన ఆనందం కాదు. పైశాచికమయిన ఆనందం.

జీవేందర్, సిద్ధేంద్రయోగి ఇద్దరూ గదిలోనికి నడిచారు. కళ్యాణి కూడా వాళ్ళను అనుసరించింది.

"శభాష్...శభాష్...జీవేందర్...దీన్ని తీసుకుని రావడమేకాక దాన్ని అనుభవించి మంచిపని చేశావు. నీకు అతి ముఖ్యమైన మరో విషయం చెప్పడం మర్చిపోయాను. ఈ ప్రశాంత, నిశాంత యిద్దరూ కేవలం స్వలింగ సంపర్కం కోసమే పెళ్ళి చేసుకున్నారని మనం అనుకున్నాం కానీ మన అంచనా తప్పు. వీళ్ళిద్దరూ ఆ పెళ్ళిద్వారా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించి స్త్రీ జాతిలో అంతకు ముందులేని చైతన్యాన్ని, తిరుగుబాటు తత్వాన్ని పెంపొందిస్తున్నారు.

నిన్నా, ఈరోజు దినపత్రికల్లో అన్నీ తిరుగుబాటు చేసిన స్త్రీలను గురించిన వార్తలే వున్నాయి. భర్తలు ఎలాంటి బాధలు పెట్టినా కిక్కురుమనకుండా కుక్కిన పేనుల్లా పడివుండే ఆడ పురుగులు నిర్భయంగా బయటకొచ్చి తాము అనుభవిస్తున్న బాధలను చెబుతున్నారు.

దిక్కులేకుండా పడివున్న స్త్రీలకు అంతటి ధైర్యం రావటానికి కారణం ఈ ప్రశాంత, ఆ నిశాంత. మన ఉద్యమానికి ప్రబల శత్రువు వంటిది వీళ్ళ ఉద్యమం. వీళ్ళ ఉద్యమం బలపడితే స్త్రీజాతిని సర్వనాశనం చేయాలన్న మన ఉద్యమం ఓడిపోతుంది"

సిద్ధేంద్రయోగి క్రూరంగా చూస్తూ అన్నాడు. అతడి కళ్ళు ప్రశాంత నగ్న సౌందర్యాన్ని కసిగా చూస్తున్నాయి.



"అయితే దీనికి కూడా శిలువ వేద్దామా?" జీవేందర్ విషపూరితంగా నవ్వుతూ అన్నాడు.

"నో...నో...యూ...స్టుపిడ్... జీవేందర్... నువ్వు అప్పుడప్పుడు ఎంత తెలివిగా ప్రవర్తిస్తావో, చాలాసార్లు అంతకు మించిన చవట దద్దమ్మలా మాట్లాడతావు. అయినా నాపట్ల నీ విశ్వాసం తిరుగులేనిది కనుక నువ్వంటే నాకు ఇష్టం"

"థేంక్యూ...థేంక్యూ......బాస్!"

"నువ్వు దీన్ని ఇక్కడ బంధించి ఉంచవద్దు. దీన్ని డ్రగ్ ఎడిక్టుగా మార్చు. అప్పుడు రోజూ అదే ఇక్కడకొస్తుంది. రోజూ దీన్ని అనుభవించు. దీని ద్వారా ఆ నిశాంతను పట్టుకో. అప్పుడు నాగకుమారి కూడా ఇక్కడికొస్తుంది. అదిగో ఆ రోజు...నాకు మహా అమావాస్య, ఆ రోజు నేను...దీన్ని, నిశాంతను, ఆ ఎస్ పి నాగకుమారిని ఒకేసారి శిలువ మీదకు ఎక్కిస్తాను. నా చేతులతో వీళ్ళ గుండెల్లో మేకులు దింపి వీళ్ళ రక్తం చివ్వున పైకి ఎగజిమ్ముతుంటే ఆ రక్తంతో హోలీ ఆడతాను."

వికటంగా నవ్వాడు సిద్ధేంద్రయోగి.

అలా అంటున్నప్పుడు అతడి ముఖంలో తాండవిస్తున్న పైశాచికత్వాన్ని చూసి కళ్యాణి కంపించిపోయింది.

అయినా ఆమె తనను తాను అదుపుచేసుకుంది.

"బాస్...మీ ఆలోచన చాలా బావుంది. ఈ యువతి ద్వారా ఒక్క నిశాంతనేకాదు, చాలామంది అమ్మాయిలను యిక్కడకు రప్పించవచ్చు. బాస్ మీ ఆశ నెరవేరే విధంగా నేను ఈ యువతికి శిక్షణ ఇస్తాను"

నుళ్ళీ నిజాయితీ నటిస్తూ అంది కళ్యాణి.

"ఓ...కే ...ఓ...కే అలాగే! కానీ జీవేందర్ దీన్ని అనుభవించేటప్పుడు మాత్రం అడ్డురాకు"

"లేదు బాస్! ఆమె అలా చేయదు. ఇంతకుముందు ఈ ప్రశాంత నా మీద తిరగబడకుండా రివాల్వర్ పట్టుకుని కాపలా కాసింది."

చెప్పాడు జీవేందర్.

"శభాష్...కళ్యాణీ! మై స్వీట్ డార్లింగ్...అందుకే నువ్వంటే

నాకెంతో ఇష్టం. వీళ్ళ ఉద్యమానికీ ఆ నాగకుమారికీ కూడా ఏదో సంబంధం వుంది. నువ్వు ఆ సంగతి కూడా దీనిద్వారా రాబట్టు "

దగ్గరకొచ్చి కళ్యాణిని కౌగిలించుకుంటూ అన్నాడు సిద్ధేంద్రయోగి.

జుగుప్సాకరమయిన అతడి స్పర్శను ఊపిరి బిగపట్టి ఎలాగో భరించిందామె.

సరిగ్గా ఆ సమయంలో జీవేందర్ నగ్నంగా పడివున్న ప్రశాంత ముఖాన్నీ కళ్యాణి ముఖంతో యథాలాపంగా పోల్చి చూశాడు.

ఇద్దరి ముఖాల్లోనూ ఏదో పోలిక వున్నట్లు అనిపించింది. అయితే అతడి ఆలోచన హఠాత్తుగా ఆ విషయంమీదనుంచి సిద్ధేంద్రయోగి మీదకు మళ్ళింది

కళ్యాణి అద్భుత సౌందర్యరాశి. ఆమెను కసితీరా అనుభవించాలని అతడికెంతో కోరికగా వుంటుంది కానీ ఆమె సిద్ధేంద్రయోగికి దాదాపు పర్సనల్ సెక్రటరీ కనుక అంతటి సాహసం చేయలేక తన కోరికను తనలోనే దాచుకున్నాడు జీవేందర్.

కానీ సిద్ధేంద్రయోగి కళ్యాణిలాంటి అద్భుత సౌందర్యరాశి తన పక్కన వున్నా ఆమెను ఎందుకు అనుభవించటంలేదు? కళ్యాణినేకాదు, అతడు ఏ స్త్రీని అనుభవించే ప్రయత్నం చేయడు. అలాంటి కోరికను కూడా కనబరచడు కానీ వేరే మగవాళ్ళు స్త్రీలను పైశాచికంగా అనుభవిస్తుంటే ఆనందంగా చూస్తాడు. అతడు అమితమయిన ఆనందాన్నిచ్చే గేమ్ రేప్ గేమ్. అందుకోసమే అతడు ప్రత్యేకంగా స్విమ్మింగ్ పూల్‌లో స్నానంచేసి బయటకువచ్చే అమ్మాయిలను రాక్షసుల్లాంటి మనుషుల తరిమి తరిమి రేప్ చేస్తుంటే ఆ దృశ్యాన్ని ఆనందంగా చూస్తాడే తప్ప తను రేప్ చేయాలనుకోడు.

ఎందుకని?

దీని వెనుక ఏదో దుర్భేద్యమయిన రహస్యం ఉందనిపించింది జీవేందర్‌కు.



చాలా విచిత్రంగా ఆ సమయంలో కళ్యాణికూడా అదే విషయాన్ని గురించే ఆలోచిస్తోంది.

"జీవేందర్...దీని సంగతి కళ్యాణి చూసుకుంటుంది. మనం పోదాం నేను ఉపన్యాసం ఇవ్వడానికి బయటకు వెళుతున్నాను. నువ్వు కూడా నన్ను ఫాలో కా!"

కళ్యాణి కౌగిలిలోంచి దూరంగా జరుగుతూ అన్నాడు సిద్ధేంద్రయోగి అతడు వెంటనే ఆ గదిలోంచి బయటికి నడిచాడు. జీవేందర్ తన ఆలోచనలకి ఫుల్‌స్టాప్ పెట్టి అతడిని అనుసరించాడు.

వాళ్ళిద్దరూ నిష్క్రమించిన వెంటనే కళ్యాణి ఆ గది తలుపులు మూసి ఆ గదిలో మూలనున్న వాటర్ కూలర్‌లోంచి చల్లటి నీళ్ళ గ్లాసు నిండా తీసుకుని ప్రశాంత దగ్గరకు వచ్చింది.

చల్లటి నీళ్ళు ముఖంమీద పదేపదే పదిసార్లు చిలకరించి పమిట కొంగుతో తుడిచిన తర్వాత ప్రశాంత నెమ్మదిగా కళ్ళు తెరిచి చూసింది

తను ఒక స్త్రీ ఒడిలో పడుకుని ఉన్నానని ఆమెకు వెంటనే బోధపడింది. ఆమె తల పైకెత్తి కళ్యాణి ముఖంలోకి చూసింది.

అంతే ఆ మరుక్షణం ఆమె కళ్ళు ఆశ్చర్యంతో విశాలమయ్యాయి. ఆటువెంటనే అంతులేని ఆనందం ఆమెను ఒక్కసారిగా కుదిపేసింది.

"అక్కా..."

సుడిగాలిలా కళ్యాణిని అల్లుకుపోతూ ఆనందంతో అరిచింది ప్రశాంత. ఆమె కేక ఒక్క క్షణం ఆలస్యం జరిగితే ఆ గదిలో ప్రతిధ్వనించేదే కానీ కళ్యాణి చటుక్కున ఆమె నోటిని తన చేత్తో బలంగా మూసేసింది.

"ష్...గట్టిగా మాట్లాడకు"

చెవి దగ్గర నోరుపెట్టి నెమ్మదిగా అంది కళ్యాణి.

"అక్కా...ఇన్ని సంవత్సరాలుగా ఎక్కడకుపోయావు? ఇప్పుడు నేను ఎక్కడ వున్నాను" లేచి కూర్చునే ప్రయత్నం చేస్తూ అంది ప్రశాంత. ఆమె అంతా గుర్తుకు తెచ్చుకునే ప్రయత్నం చేయబోయింది.

కానీ ఆమె లేచి కూర్చోగానే అస్తవ్యస్తంగా పడివున్న తన చీర, బ్లౌజ్ కనిపించాయి. తనని ఎవరో నలిపివేసినట్లు పచ్చి పుండులావుంది.

ప్రశాంత తన నగ్న శరీరంవైపు వింతగా చూసుకుంది. ఆమె రెండు వక్షోజాలమీద ఎవరో గోళ్ళతో రక్కినట్లు గాట్లుపడి వున్నాయి. రెండు తొడలమధ్య ఏదో తడి.

ప్రశాంత డాక్టర్ కనుక ఆమెకు ఏం జరిగిందో వెంటనే అర్థమయింది.

"అక్కా! నన్ను...నన్ను..."

భోరున విలపిస్తూ అంది ప్రశాంత. తన సర్వస్వం తనకు తెలియకుండానే దోచుకోబడిందని అర్థంకాగానే ఆమె ఒక్కసారిగా షాక్ అయిపోయింది. ఆమె గుండెలు పగిలేలా ఏడ్చింది.

ప్రశాంత తనను కౌగిలించుకుని ఏడుస్తుంటే కళ్యాణి ఎక్కడో ఆలోచిస్తుంది.

ఆమె అసలు పేరు కళ్యాణి కాదు, మహిత. ఆమెకు ఇద్దరు చెల్లెళ్ళు. పెద్ద చెల్లెలు పేరు సుజాత, మూడో చెల్లెలు ప్రశాంత. వాళ్ళ తండ్రి చిన్నప్పుడే గుండెపోటుతో చనిపోయాడు.

ముగ్గురూ ఆడపిల్లలే వున్నా సంసారాన్ని వాళ్ళ తల్లి ఎలాగో నెట్టుకొచ్చింది. మహితకు, సుజాతకు ఒక ఫైవ్‌స్టార్ హోటల్లో వుద్యోగాలు దొరికాయి. ప్రశాంత మెడిసన్ చదువుతోంది.

అలా ఉండగా ఒకరోజు మహిత, సుజాత ఇద్దరూ అదృశ్యమయిపోయారు.

"పెద్దక్కా! చిన్నక్క ఏదీ?"

రోదిస్తూ వెక్కిళ్ళు పడుతూనే అడిగింది ప్రశాంత. సుజాత గుర్తుకురాగానే కళ్యాణి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

అప్పటికి మూడేళ్ళక్రితం జరిగినదంతా ఆమెకు గుర్తుకురాసాగింది.

"ఆ రోజు నేను, సుజాత ఇద్దరం డ్యూటీ ముగించివస్తుంటే ఇవాళ నిన్ను ఎత్తుకొచ్చినట్టే మమ్మల్ని కూడా ఇక్కడకు ఎత్తుకొచ్చారు.



మేమిద్దరంకూడా మానభంగానికి గురయ్యాం అయితే సుజాత వీళ్ళమీద తిరుగుబాటు చేసింది. ఈ రాక్షసులు సుజాతను నాకళ్ళముందే శిలువ మీదకు ఎక్కించారు. మేకులు దించి చంపారు."

"ఏ...ఏ...ఏమిటి...శిలువా!" వణికిపోతూ అంది ప్రశాంత.

"అవును అదొక ఘోరమయిన నరకం. ఇలాంటి నరకం ఒకటుంటుందని కూడా ఎవరూ వూహించలేరు. నీకు అంతా వివరంగా చెబుతాను. చూపిస్తాను సుజాతను వీళ్ళు శిలువ ఎక్కించి అలా చంపిన తరవాత ఏనాటికయినా వీళ్ళమీద పగ సాధించాలని గుండెని రాయి చేసుకుని వాళ్ళ మనిషిగా నటిస్తూ జీవచ్ఛవంలా జీవిస్తున్నాను. ఇది సరే... అమ్మ ఎలా ఉంది? ఎక్కడుంది.

హటాత్తుగా తను చెబుతున్నదాన్ని ఆపుతూ అడిగింది కళ్యాణి.

"అమ్మా..."

మరోసారి భోరున విలపించింది ప్రశాంత. "మీరిద్దరూ అదృశ్యమైపోయిన తర్వాత ఆ దిగులుతో మంచం పట్టి క్షీణించి, కృంగి, కృశించి చచ్చిపోయింది. నేను ఒంటరిగా మిగిలిపోయాను"

అప్పటివరకు గంభీరంగా కూర్చుని ఉన్న కళ్యాణి ఒక్కసారిగా ప్రశాంతను కౌగలించుకొని తను కూడా వెగిలి వెగిలి రోదించింది.

"అక్కా...ఎందుకక్కా మనకీ శాపం? మనం ఏ పాపం చేశాం? ఎవరు మనల్ని ఇలా శపించారు? మనం ఏం నేరం చేశాం? ఎందుకు? ఎందుకిలా జరిగిందక్కా..."

కన్నీరు మున్నీరుగా విలపిస్తూ అంది ప్రశాంత.

"ఈ సమాజంలో మనం ఆడపిల్లలమై జన్మించడమే పెద్ద శాపం. ఏడ్వకు"

ముందు తన దుఃఖాన్ని అదుపు చేసుకొని, తర్వాత ప్రశాంతను ఓదారుస్తూ అంది కళ్యాణి. ఆమె తన అసలు పేరు మహిత అని చెప్పటం ఇష్టంలేక కళ్యాణి అని చెప్పింది.

కళ్యాణి నెమ్మదైన స్వరంతో సిద్ధేంద్రయోగి ఆశ్రమంలో జరిగే దారుణాలన్నీ ప్రశాంతకు చెప్పింది. అంతా విని హతాశురాలైపోయిందామె. తర్వాత ఆమె నిశాంతతో కలిసి చేపట్టిన ఉద్యమాన్ని గురించి వివరంగా చెప్పింది. అంతా విన్న కళ్యాణి గంభీరంగా మారిపోయింది.

"ఎవరూ...ఎవరినీ కాపాడరు. ముఖ్యంగా స్త్రీలను ఎవరూ కాపాడరు. స్త్రీలను స్త్రీలే కాపాడుకోవాలి. స్త్రీ జాతి సముద్ధరణకు మీరు, స్త్రీ జాతిని సర్వనాశనం చేయాలని సిద్ధేంద్రయోగి ఉద్యమాలు చేపట్టారు. కానీ మనకన్నా సిద్ధేంద్రయోగి శక్తివంతుడు. అతడికి అంతు లేనంత డబ్బు వుంది. రాజకీయంగా ఎనలేని పలుకుబడి వుంది. ప్రజల దృష్టిలో దేవుడి వంటి వాడని పెద్ద ఇమేజ్ ఉంది.

మనం ఆడపిల్లలం. సమాజం దృష్టిలో అబలలం. శక్తిహీనులం. ఇప్పుడు నీ ద్వారా వాళ్ళు నిశాంతను, నాగకుమారిని బంధించాలని చూస్తున్నారు. మనం అలా జరక్కుండా ఉండడానికి ప్రయత్నిద్దాం.

మన శరీరాలు మలినమయిపోయినా మన ఆత్మలు ఇంకా పవిత్రంగా వున్నాయి. మనం ఆత్మశక్తిని ఆదిశక్తిగా మారుద్దాం. మన శరీరంలో ప్రాణాలు ఉన్నంత వరకు ఈ ఘోర నరకాన్ని సర్వనాశనం చేసి స్త్రీ జాతిని కాపాడే ప్రయత్నం చేద్దాం" ప్రతిజ్ఞ చేస్తున్నట్లుగా అంది కళ్యాణి.

"నేను సిద్ధంగా ఉన్నానక్కా! నువ్వు ఎలా చెబితే అలా చేస్తాను" పిడికిలి బిగిస్తూ అంది ప్రశాంత.

"ఈ క్షణం ఆ రాక్షసుడు సిద్ధేంద్రయోగి వినాశనానికి, పతనానికి నాంది పలకాలి. దైవమా మాకు సహకరించు కాలమా మాకు తోడ్పడు" చేతులు జోడించింది కళ్యాణి.

* * * *

తన ఉపన్యాసాన్ని ముగించుకుని సిద్ధేంద్రయోగి ఆడిటోరియం బయటకొచ్చి తన సరికొత్త మోడల్ హోండా కారులోకి ఎక్కి కూర్చున్నాడు.

అది ఎయిర్ కండిషన్డ్ కారు.



అతడు ఎక్కి కూర్చోగానే స్త్రవన ముందుకు దూకింది. ఆ కారు వెనకే జీవేందర్ కారు కూడా బయలుదేరింది.

అయితే కన్ను తెరిచి మూసేలోగా సిద్ధేంద్రయోగి కూర్చున్న కారు అతి లాఘవంగా ట్రాఫిక్‌ను తప్పించుకుంటూ ముందుకు దూసుకెళ్ళిపోతోంది.

సిద్ధేంద్రయోగికి కారు నడిపే డ్రైవర్ జీవేందర్‌కు బాగా తెలుసు. అతడికి డ్రైవింగ్‌లో అంతటి ప్రావీణ్యత లేదు.

హఠాత్తుగా జీవేందర్‌కు ఏదో అనుమానం వచ్చింది. అతడు వెంటనే తన అంబాసిడర్ వేగాన్ని పెంచాడు. కానీ అప్పటికే సిద్ధేంద్రయోగి కారు కనుచూపు మేర దాటిపోయింది

వెనుక సీట్లో కూర్చున్న సిద్ధేంద్రయోగి ఏదో ఆలోచిస్తూ కళ్ళు మూసుకుని వెనక్కి జేరగిలబడిపోయి ఉన్నాడు.

ఎంతసేపు తను అలా ఉండిపోయాడో గమనించలేదతను.

హఠాత్తుగా సడన్ బ్రేక్‌తో కారు ఆగిపోవడంతో అతడు కళ్ళు తెరిచి చూశాడు.

కారు ఒక నిర్మానుష్యమయిన రోడ్డుమీద ఆగిపోయింది.

"ఏమిరా...ఏమయింది?"

చిరాకుపడుతూ అడిగాడతడు.

అతడి మాట ఏమాత్రం పట్టించుకోలేదు డ్రైవర్ సీట్‌లో వున్న వ్యక్తి.

సిద్ధేంద్రయోగికి వెంటనే ఏదో అనుమానం వచ్చింది. కానీ అప్పటికే అలస్యం జరిగిపోయింది.

డ్రైవర్ వేషంలో వున్న ఎస్‌పి నాగకుమారి చటుక్కున కారు లోంచి కిందకు దూకి దఢాలున డోర్ మూసివేసింది.

ఆమె దిగిపోయినా కారు మాత్రం నెమ్మదిగా ముందుకు పోతోంది. ఆమె దిగే ముందు స్టీరియోలో పెట్టి ఆన్ చేసిన కేసెట్ సిద్ధేంద్రయోగి ఆందోళనగా చూస్తుండగానే జీవం పోసుకుంది.

"బాస్టర్"

ఫోర్ స్పీకర్ స్టీరియోలో బిగ్గరగా వినిపించిందా తిట్టు. ఉలిక్కి పడ్డాడతడు.

"బాస్టర్...నువ్వు...స్త్రీ జాతిని నాశనం చేయటానికి పుట్టిన మహా సైతానునని విర్రవీగుతున్నావా? ఆదిశక్తి అయిన స్త్రీ శక్తి ముందు నీ క్షుద్రశక్తి ఏ పాటిదిరా రోగ్...నువ్వు దొంగచాటుగా కొందరిని చంపగలవు. కానీ అందరినీ చంపటం నీవల్ల అవుతుందా? ఈ భూమ్మీద స్త్రీలందరూ ఏకమయితే నీలాంటి దొంగయోగులను ఒక కోటిమందిని కాల్చి బూడిద చేయగలరు.

బాస్టర్...ఎందరో అమాయకులైన స్త్రీలను నిర్దాక్షిణ్యంగా చంపిన నిన్ను సునాయాసంగా చంపకూడదు. నీ పాపం పండింది. నీ వినాశనానికి ముహూర్తాన్ని నేను ఈ రోజే నిర్ణయించాను. నీకు అత్యంత ప్రియమయిన అమావాస్యనాడు నిన్నూ, నీ క్షుద్ర ప్రపంచాన్నీ సమూలంగా పెకిలించి వేస్తాను. ఈలోగా ఎందరినో బలవంతంగా మృత్యులోయలోనికి పడదోసిన నీకు మృత్యువు ఎలా వుంటుందో ఒక్కసారి రుచి చూపిస్తాను. ఒక్కసారి కళ్ళు తెరిచి, బాగా విశాలంగా తెరుచుకుని చూడు నీ చుట్టూ మృత్యువు ఎలా పొంచివుందో కనిపిస్తుంది"

హటాత్తుగా స్టీరియోలో కేసెట్ అయిపోయింది

సిద్ధేంద్రయోగి యథాలాపంగా ముందు సీట్లోకి చూశాడు.

పది నాగుబాములు పడగలు విప్పుకుని ముందుసీటు మీదనుండి పాక్కుంటూ అతడి మీదకు వస్తున్నాయి.

కెవ్వున అరుస్తూ వెనుక సీట్లో మరింత వెనక్కి జరిగాడతడు.

అప్పటికే వెనుక సీట్లో నాలుగు పాములు కూర్చుని వున్నాయి. అతడు కారులో ఆ సమయంలో ఎక్కడ చేయి పెడితే అక్కడో పాము వుంది.

అతడు గుండెలు పగిలిపోయేలా అరుస్తున్నాడు. కారు నిండా పాములు. కారులో డ్రైవర్ లేడు. ఆ కారు తనను ఎటు తీసుకుని వెళ్తుందో అతడికి తెలియదు.

సరిగ్గా అప్పుడే కారు ధనాలున శబ్దంచేస్తూ ఏదో గోతిలోకి దిగింది.



ఆ కుదుపుకు కారులో ఉన్న పాములన్నీ బుస్సున పడగలు విప్పి సిద్ధేంద్ర యోగిని చుట్టుకుపోయాయి

* * * *

జయకాంత్ జీపులో ఇంటికి చేరుకునేవరకూ నిశాంత ఒక్క మాట కూడా మాట్లాడలేదు ఆమె ఎక్కడో ఆలోచిస్తూ ఉండిపోయింది

ఇంటికి చేరుకున్న తర్వాత కూడా అమె అలాగే మౌనంగా ఉంది. జయకాంత్ తనే ముందు హాల్లో కూర్చున్నాడు నిశాంత మౌనంగా వంటగదిలోకెళ్ళి రెండు కప్పులనిండా కాఫీ తీసుకుని హాల్లోకి వచ్చి ఒక కప్పు జయకాంత్‌కు అందించి మరో కప్పు తను తీసుకుని అతడి ముందున్న సోఫాలో కూర్చుంది.

జయకాంత్ తల వంచుకుని కాఫీ తాగుతున్నాడు. నిశాంత ఒక్క క్షణం అతడివైపు చూస్తుండిపోయింది ఆ రోజు ఆసుపత్రి ఆవరణలో బలవంతంగా తనను ముద్దుపెట్టుకున్న జయకాంత్‌కు, ఇప్పుడు తన ఎదురుగా కూర్చున్న జయకాంత్‌కు ఏ విధమయిన పోలికా లేదు అనాడు తను అల్లరి చిల్లరి మనిషిగా భావించింది. కానీ ఈ రోజు అలా భావించే అవకాశం ఎంత మాత్రంలేదు. తన ఎదురుగా కూర్చునివున్న జయకాంత్ ప్రాణాలకు తెగించి మరీ రెండుసార్లు తన మాన ప్రాణాలను కాపాడాడు. అతడు ఒక మహా సాహసి. అదీకాక ఎస్ పి నాగకుమారి మనిషి.

ఇన్ని అర్హతలు ఉన్నవాడు తనను అలా అసభ్యంగా ఎందుకు ముద్దు పెట్టుకున్నాడు?

నిశాంత సుదీర్ఘంగా ఆలోచిస్తూ జయకాంత్ ముఖంవైపే చూడ సాగింది.

అంతలో జయకాంత్ హఠాత్తుగా తల పైకెత్తి నిశాంత ముఖంలోకి చూశాడు.

ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. నిశాంత ఉలిక్కిపడింది.

"ఏమిటీ ఆలోచిస్తున్నారు?"

ఇద్దరి మధ్య అలుముకున్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అడిగాడు జయకాంత్. అతడి స్వరం చాలా గంభీరంగా వుంది.

"అది...?!!" నిశాంత చాలాసేపటి తర్వాత పెదవి విప్పింది. కానీ వెంటనే ఆమె తడబడింది. ఇద్దరి మధ్యా మళ్ళీ మౌనం శిఖరంలా నిలుచుంది.

ఆమె మాట్లాడుతుందేమోనని ఒక నిముషం ఎదురు చూశాడు జయకాంత్. కానీ నిశాంత మాట్లాడలేదు పైగా నవవధువులా లజ్జాభారంతో ముడుచుకుని పోయింది.

"మీరు నాగురించే ఆలోచిస్తున్నారని నాకు తెలుసు" జయకాంత్ తనే ప్రారంభించాడు.

ఉలికిపాటుతోనే తలెత్తి చూసింది నిశాంత.

"మనది బహు విచిత్రమయిన పరిచయం, నాలాంటి యువకుడికి మీలాంటి యువతి, మీలాంటి యువతికి నాలాంటి యువకుడు పరిచయం అవటం బహుశా చరిత్రలో మొదటిసారి జరిగిందేమో!? ఆ రోజు నేను చేసిన పని అంటే అదే ఆ రోజు నేను మిమ్మల్ని అలా ముద్దు పెట్టుకోవడం మీకు చాలా అసభ్యంగా అనిపించి ఉంటుందికానీ నేను ఆ రోజు చేసిన పనివెనుక కూడా ఒక గొప్ప సాహసవంతమయిన సదుద్దేశం వుంది."

చెబుతూ...చెబుతూ...ఒక్కక్షణం ఆగాడు జయకాంత్. నిశాంత అతడివైపే చూస్తోంది.

"అయితే మీకూ, మా అక్కకూ ముందుగానే పరిచయం ఉందని తెలిసివుంటే నేను మిమ్మల్ని అలా ముద్దుపెట్టుకుని వుండే వాణ్ని కాదు."

"మీ అక్కా?"

అయోమయంగా చూస్తూ అడిగింది నిశాంత.

"అవును మా అక్క అంటే ఎస్ పి నాగకుమారి. అలా అని మేమిద్దరం తోడబుట్టినవాళ్ళం కాదు నేనొక అనాథని! దిక్కులేని నన్ను నాగకుమారి నాన్నగారు చేరదీసి పెంచి, పోషించి చదివించారు. నేను హాస్టల్లో వుండి చదువుకున్నాను అయినా తరచుగా వాళ్ళ ఇంటికి వెళుతుండేవాణ్ని. అప్పటినుంచే నాగకుమారిగారిని అక్కా అని పిలిచేవాణ్ని.



చిన్నప్పటినుంచే బలమయిన సాహసవంతమయిన ఆశయాలను, ఆదర్శాలనూ గుండెల్లో నింపుకున్న మా అక్క నాగకుమారి నా వ్యక్తిత్వాన్ని కూడా తీర్చిదిద్దింది.

ఒక్కమాటలో చెప్పాలంటే ఆమె ఆదర్శాలకు, ఆశయాలకు నేను ప్రతిరూపం వంటివాణ్ని. ఆమె ఏ నిముషం యేం చేయమన్నా నేను చేయడానికి సిద్ధంగా వుంటాను.

మనిషిగా పుట్టినవాడు సాటిమనిషికి ఉపయోగపడాలి. సాటిమనుషులు పొరపాటు మార్గాన పోతుంటే సక్రమ మార్గం చూపించాలి. సాటి మనిషి ఆపదలో వుంటే ప్రాణం ధారపోసయినా సరే ఆదుకోవాలి అని మా అక్క నాకు బోధించేది. అదే సిద్ధాంతం నా రక్తంలోని ప్రతి అణువణువులోనూ ప్రవహిస్తోంది.

మా అక్క ఒక రకంగా రహస్యక్షేత్రం వంటిది. ఆమె పథకాలన్నీ చాలా రహస్యంగా వుంటాయి. నాకు సైతం ఎంతవరకు చెప్పాలో అంతవరకే చెబుతోంది ఇదిగో ఈ కారణంగానే మీరు మా అక్కకు తెలుసునని నేను ఊహించలేకపోయాను.

ఆ రోజు ఆసుపత్రి ఆవరణలో మిమ్మల్ని కలుసుకోకముందు అక్క నాకో ఆపరేషన్ అప్పగించింది. ఇది చాలా ప్రమాదకరమయిన ఆపరేషన్! అప్పటికే ఆ ఆపరేషన్ గురించి పరిశోధిస్తూ అక్క నిద్రాహారాలు లేకుండా తిరుగుతోంది.

ఆ ఆపరేషన్ సిద్ధేంద్రయోగికి వ్యతిరేకంగా అని మీరు ఊహించారనుకుంటాను. సిద్ధేంద్రయోగి భయంకరమయిన ద్వేషాన్ని స్త్రీల పట్ల పెంచుకుని కోటానుకోట్ల విషసర్పాలకన్నా భయానక విషసర్పంగా మారి మానవజాతి చరిత్రలో కనీవినీ ఎరుగని విధ్వంసక ఉద్యమాన్ని చేపట్టాడు.

ఎన్ని రకాలుగా వీలయితే అన్ని రకాలుగా స్త్రీలను సర్వనాశనం చేయాలన్నది అతడి ఉద్యమ ప్రధాన లక్ష్యం. తన ఉద్యమాన్ని నిరాటంకంగా కొనసాగించడం కోసం అతడు బృహత్తరమయిన పథకాన్ని రచించాడు.

అందుకోసం తను ముందు యోగిగా మారి భగవత్ స్వరూపుడిగా ప్రజల్లోను, అటు ప్రభుత్వంలోను విపరీతమయిన పలుకుబడిని సంపాదించాడు. ప్రజలు అతడి పాదాలముందు మోకరిల్లి వుంటే, రాజకీయ నాయకులు మంత్రులు అతడి చేతిలో కీలుబొమ్మగా మారిపోయారు

అతడికి అడ్డుచెప్పగల వాళ్ళు ఎవరూ లేకుండా పోయారు. అప్పుడు అతడు తన క్రూరత్వాన్ని ముందు యువతులమీద ప్రదర్శించటంతో తన ఉద్యమాన్ని ప్రారంభించాడు. అతడు విదేశాలనుంచి హెరాయిన్, మార్ఫినా, కొకైన్ వంటి మత్తుపదార్థాలకు వెయ్యిరెట్లు అధికమయిన మత్తుపదార్థాన్ని తెప్పించాడు.

హెరాయిన్ వంటి మత్తుపదార్థాలు తీసుకోవడానికి అలవాటుపడితే మనిషి మత్తుకు బానిస అయిపోతాడు కానీ చావడు. పైగా ఎంత డ్రగ్ ఎడిక్టయినా మందులద్వారా మామూలు మనిషిని చేయవచ్చు.

కానీ సిద్ధేంద్రయోగి తెప్పించిన మత్తుపదార్థం ఒక్కసారి తింటే ఇక అంతటితో ఆ మనిషి చరిత్ర ముగిసిపోయినట్లే! ఒక్కసారి ఆ మందు రక్తంలో ఎక్కితే మళ్ళీ అదే అనుభవం కోసం పరుగులు తీస్తాడు. అలా రెండు మూడు నెలలు ఆ మత్తు పదార్థం తీసుకుంటే ఆ మనిషి రక్తం మొత్తం విషగ్రస్తమై విరిగిపోతుంది. అంతేకాక ఈ మత్తు పదార్థం ఎవరయినా మోతాదుకుమించి తీసుకుంటే వెంటనే రక్తం కక్కుకుని చనిపోతారు.

సిద్ధేంద్రయోగి స్త్రీలను అమితంగా ద్వేషించే వాళ్ళనందరినీ తన వర్గంలోకి చేర్చుకున్నాడు. వాళ్ళకు లక్షలకొద్దీ డబ్బు ముట్టచెప్పి కాలేజీ కాంటీనులు, యూనివర్శిటీ కాంటీన్లద్వారా సమోసాల్లో, స్వీట్స్‌లో మత్తు పదార్థం కలిపి యువతులమీద ప్రయోగింపజేశాడు.

అయితే ఈ పథకం అదృష్టవశాత్తూ మొదటి దశలోనే మా దృష్టిలోపడింది. అప్పటినుంచి మా అక్క నిద్రాహారాలు మాని సిద్ధేంద్ర యోగికి వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు సంపాదించటంకోసం కృషిచేస్తోంది. అయినా ఇప్పటివరకు ఆమెకు ఒక్క ఆధారం కూడా దొరకలేదు.

ఈ ఆపరేషన్ ఆమె చేపట్టినప్పుడు ఇన్‌స్పెక్టర్ కోమలితోపాటు



న్నా రంగంలోకి దింపింది. కానీ దురదృష్టవశాత్తూ కోమలి ఆ దుర్మార్గి చేతుల్లో బలైపోయింది.

ఇది ఇలా జరుగుతున్నప్పుడు మీరూ ప్రశాంత పెళ్ళిచేసుకోవటం గురించి నేను విన్నాను. ఇది ముందు చాలా విడ్డూరంగా కనిపించింది. కాని అది విడ్డూరమే అయినా అందులో గొప్ప సాహసం వుందని పించింది.

ఒక యువతి, మరో యువతిని పెళ్ళి చేసుకోవటం అన్నది మానవజాతి చరిత్రలో అత్యంత అరుదైన విషయం! పురుష దురహంకారంతో కుళ్ళిపోయి ఉన్న సమాజం ముఖమ్మీద అతి శక్తివంతమైన ముష్టిఘాతం మీ పెళ్ళి. పురుషాధిక్య వ్యవస్థ మీ పెళ్ళి గురించి విని, చదివి కొయ్యబారిపోయింది.

చరిత్రను బ్రేక్‌చేసే వాళ్ళంటే నాకు ఆరాధన. అలా నేను మిమ్మల్ని ఆరాధించాను. కానీ సరిగ్గా అప్పుడే మీరు 'లెస్బియన్స్' ఏమో! మీరు సాహసం ముసుగులో తప్పుడుమార్గం ప్రయాణిస్తున్నారేమోనని నాకు భయం పట్టుకుంది మీరు నిజంగా 'లెస్బియన్స్' అయితే మిమ్మల్ని మంచి మార్గమ్మీదకు తీసుకుని రావడం నా కర్తవ్యం అని పించింది.

అందుకే ఆ రోజు అమిత సాహసంతో మిమ్మల్ని అలా ముద్దు పెట్టుకున్నాను. అప్పుడు మీ శరీరంలోని ప్రకంపనలు మీరు 'లెస్బియన్' కాదు అని నిరూపించాయి. అంతకుముందు మీమీద వున్న ఆరాధన ప్రేమగా మారిపోయింది. మొదటిరోజు నేను కేవలం ప్రేమ నటించాను. కానీ తర్వాత అది నిజమైన ప్రేమగా మారిపోయింది. అయితే మీరు నన్ను ప్రేమించాలి కదా. పైగా నేను సదుద్దేశంతోనే అయినప్పటికీ బలవంతంగా మిమ్మల్ని ముద్దు పెట్టుకుని బాధించాను. అలా చేయకుండా వుంటే చాలా బాపుండేదని నాకు చాలాసార్లు కాదు, రోజుకు లక్షసార్లు అనిపించింది. కానీ జరిగిపోయిందానికి యింక నేనేం చేయగలను.

ఇదంతా నేను మా అక్కతో కూడా చెప్పాను. ఆమె ముందు

నన్ను మందలించింది ఆమె నాతో యింకా యేదో చెప్పాలనుకుంది. కానీ చెప్పలేదు బహుశా త్వరలో చెబుతుందేమో? చెప్పానుకదా మా అక్క ఒక రహస్య క్షేత్రమని!"

అంతవరకు వివరించి ఆగిపోయి నిశాంత కళ్ళల్లోకి చూశాడు జయకాంత్. ఆమె మౌనంగా కూర్చుని యేదో ఆలోచనలో మునిగిపోయి వుంది.

"ఒక్క మాట కూడా దాచుకోకుండా అంతా నిజమే చెప్పాను. అయినా ఆరోజు మీరు చాలా బాధపడి వుంటారు. కాదు బాధపెట్టి వుంటాను. కానీ...కానీ...నేను స్త్రీద్వేషిని కాదు. కనుక మీరు నన్ను క్షమించండి"

అంటూ హఠాత్తుగా లేచి వచ్చి నిశాంత పాదాలవద్ద కూర్చుని రెండు చేతులతో ఆమె పాదాలు పట్టుకున్నాడు జయకాంత్.

అదంతా కేవలం కొన్ని క్షణాల్లో జరిగిపోయింది.

అతడు అలా చేయగలడని ఆమె ఊహించలేదు. అందుకే అతడి చేతులు తన పాదాలను స్పృశించగానే ఆమె ఉలిక్కిపడింది.

"అయ్యో...అయ్యో...? ఇదేమిటి ఇలా చేశారు. ఆ రోజు అలా...ఈ రోజు యిలా..."దూరంగా జరిగిపోతూ అంది నిశాంత.

"నేను స్త్రీద్వేషిని కానీ, స్త్రీలను అవమానించాలనిగానీ అనుకునే మనిషిని కాదు, అని చెప్పటానికి యింతకుమించి మార్గం నాకు మరొకటి కనిపించలేదు ఇప్పటికైనా మీరు నన్ను క్షమించినట్టేనా?"

లేచి మళ్ళీ సోఫాలో కూర్చుంటూ అడిగాడు జయకాంత్.

ఆమె మౌనంగా తల వూపింది.

"ఇప్పుడు చెప్పండి మా అక్క మీకెలా పరిచయం?"

ఒక నిముషం తర్వాత అడిగాడు జయకాంత్. ఆమె తనను క్షమించానని చెప్పటంతో అతడికి ఆనందంగా వుంది.

"సమయం వచ్చినప్పుడు చెబుతాను!" వెంటనే సమాధానం చెప్పింది నిశాంత.



"అంటే మీరుకూడా మా అక్కలాగే ఒక రహస్యక్షేత్రం వంటి వారే నన్నమాట"

"అవును.. అయితే అది మీకు చెప్పాలనే వుంది. కానీ నా మనసు ప్రశాంత ఎలా వుందో అన్న ఆందోళనతో నిండిపోయి వుంది"

గంభీర స్వరంతో అంది నిశాంత.

"ఆమెను సిద్దేంద్రయోగి మనుషులు కిడ్నాప్ చేశారు"

జయకాంత్ ఆ మాట అనగానే ఒక్కసారిగా అదిరిపడుతూ చూసింది నిశాంత. ఆమె ముఖంనిండా భయం నిండిన ఆందోళన కమ్ముకుంది.

ఆమెకు వెంటనే కోమలి మరణం, ఆమె చెయ్యి నరికి దంతపు పెట్టెలో పెట్టి ఎస్ పి. నాగకుమారికి పంపించడం గుర్తుకొచ్చింది.

ఆ ఆలోచనతో ఆమె మరింతగా వణికిపోయింది.

"అసలు...ఎవరీ సిద్దేంద్రయోగి? ఎక్కడ నుండి వచ్చాడు? స్త్రీలంటే అతడికి యెందుకంత ద్వేషం...?" కంపిస్తూ అడిగింది నిశాంత.

"ఎందరో కాలేజ్ స్టూడెంట్స్‌ను అన్యాయంగా పొట్టన పెట్టుకున్న అతడిని గురించి యింకా వివరాలు తెలియవలసి వుంది. అతడు ఒక్క మత్తుపదార్థాల ద్వారానే కాక యింకా చాలా మార్గాలద్వారా స్త్రీల మీద పగ తీర్చుకుంటున్నాడు. అయితే ఆ మార్గాలేమిటో పూర్తిగా ఎవరికీ తెలియదు. కానీ అతని గురించి అతి కీలకమైన సమాచారం ఒక మనిషికి తెలుసునని నిన్ననే మాకు తెలిసింది" చెప్పాడు జయకాంత్.

"ఇంతకీ మీరు యేం చేస్తుంటారు? మీరు స్పెషల్ బ్రాంచ్ సిబిడి, లేదా సీక్రెట్ ఏజెంటా?"

అడిగింది నిశాంత.

"కాదు...కాదు...నేనేమీ కాను"

"అంటే...!"

ఆశ్చర్యంగా చూసింది నిశాంత.

"ప్రజాసేవ చేయడానికి పదవులూ, ఉద్యోగాలూ అవసరంలేదని మా అక్క విశ్వాసం సిద్ధాంతం! తను ఎస్.పి. అయిన తర్వాత నేనూ మంచి ఉద్యోగంలో సెటిల్ అవుదామని అనుకున్నాను. ఎన్నో ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేశాను. కానీ స్వార్థం, రాజకీయ కాలుష్యం నిండిపోయిన ఈ వ్యవస్థలో నిజాయితీగా వెళ్ళిన నాకు ఉద్యోగం లభించలేదు. లంచం యివ్వటానికి నా దగ్గర డబ్బులేదు. రికమండేషన్స్ తెచ్చుకోవడానికి రాజకీయ నాయకుల్లో బంధువులు లేరు. ఈ పరిస్థితుల్లో ఒక దశలో నేను సినిక్‌గా మారిపోయేవాణ్నేమో? కానీ అక్క నన్ను వెంటనే సరైన మార్గంలో పెట్టింది.

ఆ రోజు మరే యిద్దరి మధ్యా కుదరని ఒక విచిత్రమయిన ఒప్పందం మా యిద్దరి మధ్య కుదిరింది. అప్పటికే జీవితాంతం పెళ్ళి చేసుకోకుండా ఉద్యోగం ద్వారా సాటి స్త్రీలకు సేవ చేయాలని అక్క నిశ్చయించుకుంది. కనుక అక్క తన జీతంలో సగం జీతం నాకిస్తుంది. అందుకు నేను అక్క ఏది చెబితే అది చేయాలి.

అక్కలాంటి ఆదర్శనారి చెప్పుచేతుల్లో ఉండడం కంటే నాకు ఇంకేం కావాలి. నేను వెంటనే ఒప్పుకున్నాను. ఆ రోజునుంచి అక్క చేసటే సీక్రెట్ ఆపరేషన్స్ అన్నింటిలోనూ అదృశ్యంగానేనూ వుంటాను. ప్రభుత్వం నియమించే స్పెషల్ సిఐడిల మీద నమ్మకంలేని అక్క తన జీతంలో సగం జీతంతో నన్ను తన స్పెషల్ ఏజెంట్‌గా నియమించుకుంది. ఒక ఏజెంటుకు కావలసిన అన్నిరకాల శిక్షణలూ నాకు అక్క స్వయంగా ఇచ్చింది"

చెప్పాడు జయకాంత్.

వాళ్ళిద్దరి మధ్య ఒప్పందం గురించి విని థ్రిల్ అయిపోయింది నిశాంత. కనీ వినీ ఎరుగని ఎగ్రిమెంట్ అది!

ఎంత మహోన్నతమయినది నాగకుమారి!

ఆమె గురించి వింటుంటే నిశాంత శరీరం, మనసు పులకించిపోయాయి.

అడుగడుగునా, అణువణువునా దేశాన్ని వేలంవేసి, తాకట్టుపెట్టి



తెగనమ్ముకునేవాళ్ళే తయారవుతున్న ఈ వ్యవస్థలో నాగకుమారిలాంటి, జయకాంత్ లాంటివారు ఉండటం ఎంత గొప్ప విషయం!

బహుశా అలాంటివాళ్ళు ఉండబట్టే ఈ దేశం యింకా కొద్దిగానైనా జీవించి వుంది అనుకుంది నిశాంత.

కానీ మళ్ళీ అంతలోనే ఆమె ప్రశాంతను గురించిన ఆందోళనలో మునిగిపోయింది.

"సిద్ధేంద్రయోగి గురించి అతి కీలకమైన సమాచారం ఒక వ్యక్తికి తెలుసునన్నారు? ఆ వ్యక్తి ఎవరు?"

అడిగింది నిశాంత.

"ఒక స్త్రీ!"

"స్త్రీయా! ఎవరది?"

ఒక నిముషం మౌనంగా వుండిపోయాడు జయకాంత్. ముఖం ఎందుకో హఠాత్తుగా వాడిపోయింది.

"అది నాకు చెప్పకూడని రహస్యమయితే వద్దులెండి"

"కాదు! ఇది రహస్యం కాదు! కానీ ఆ స్త్రీ ఎవరో చెబితే విని మీరు తట్టుకోలేరేమోనని నా భయం"

ముఖాన్ని మరోవైపుకు తిప్పుకుంటూ అన్నాడు జయకాంత్.

"అంటే ఆ స్త్రీ ఎవరో నాకు తెలుసా?"

"తెలుసు...బాగా తెలుసు"

"అయితే చెప్పండి! ఆ నిజం ఎంత చేదుగా వున్నా విని తట్టుకోగల ఆత్మస్థయిర్యం నాకుంది. చెప్పండి జయకాంత్ గారూ! వెంటనే చెప్పండి"

దృఢ స్వరంతో పలికింది నిశాంత.

ఒక్క నిముషం అలాగే ఆమె కళ్ళలోకి చూస్తుండిపోయాడు జయకాంత్. తర్వాత అతడి పెదవులు నెమ్మదిగా విచ్చుకున్నాయి.

"ఆ స్త్రీ మీ అమ్మగారు...సూర్యప్రభ..." అతను ఒక్కోమాటా ఒత్తి పలికాడు.

"వా...వ్వా...వాట్... మా అమ్మా... మీకేమైనా మతి పోయిందా?"

ఆగ్రహంతో అంది నిశాంత.

"ఒక చేదునిజాన్ని ఎలాగూ చెప్పాను. మరో చేదునిజాన్నికూడా చెబుతాను వినండి.

సూర్యప్రభగారు...అంటే మీ అమ్మగారు సిద్దేంద్రయోగికి భార్య! అంటే సూర్యప్రభ, సిద్దేంద్రయోగి భార్యాభర్తలు. అప్పుడు అతనిపేరు అదికాదు. శివన్నారాయణ ఇదిగో అందుకు సాక్ష్యం, ఇది నాకూ చాలా బాధగానే వుంది. కానీ యేం చేస్తాం. ఇది నూటికి నూరుపాళ్ళు నిజం"

అంటూ తన పర్సు జేబులోంచి ఒక ఫోటో తీసి నిశాంత చేతుల్లో పెట్టి ఇక అక్కడ ఉండలేనట్లుగా నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ అక్కడినుంచి వెళ్ళిపోయాడు జయకాంత్.

నిశాంత పిచ్చిదానిలా తన చేతుల్లో వున్న ఫోటోవైపే చూస్తోంది.

ఆ ఫోటోలో సిద్దేంద్రయోగి ఉరఫ్ శివన్నారాయణ పక్కన నిలుచుని వుంది సూర్యప్రభ! ఇద్దరూ పెళ్ళి దుస్తుల్లో వున్నారు.

అంటే తను సిద్దేంద్రయోగి కూతురా!!

అంతే యిక ఆమె ఆలోచించలేకపోయింది!!!

నిశాంత కాళ్ళకింద నేల భయంకరంగా కదులుతోంది. ఆమె ఆ షాక్‌కు తట్టుకోలేక సొమ్మసిల్లి నేలమీద కూలిపోయింది.

* * * *

ఎస్.పి. నాగకుమారి తన కార్యాలయానికి చేరుకునేసరికి హోం మినిస్టర్ అర్జంటుగా రమ్మంటున్నారని ఫోన్ వచ్చింది.

ఒక్క నిముషం సంగతేమిటో ఆమెకు అర్థంకాలేదు. ఆమె వెంటనే బయలుదేరి హోం మినిస్టర్ ఆఫీసు దగ్గరకు చేరుకుంది.

"మినిస్టర్‌గారు మీకోసమే ఎదురుచూస్తున్నారు వెళ్ళండి" ఆమెను చూస్తూనే చెప్పాడు పి.ఎ.

నాగకుమారి హోం మినిస్టర్ ఛాంబర్ తలుపులు నెమ్మదిగా నెట్టి



లోపలకు అడుగుపెట్టి ఒక్క నిముషం కొయ్యబారిపోయి నిలుచుండిపోయింది.

హోం మినిస్టర్ ఛాంబర్‌లో ఆయన కూర్చోవలసిన కుర్చీలో సిద్దేంద్రయోగి కూర్చుని వున్నాడు. హోం మినిస్టర్, ఇ.జి., కమిషనర్‌తో సహా పోలీస్ ఉన్నతాధికారులందరూ చేతులు కట్టుకుని అతడి చుట్టూ నిలుచుని వున్నారు.

ఎంతో చదువుకుని అత్యున్నతమయిన పదవుల్లో వున్న వీళ్ళందరూ సిద్దేంద్రయోగిలాంటి నరరూప రాక్షసుడికి ఎందుకిలా అడుగులకు మడుగులొత్తుతున్నారు!

ఆమె హృదయం ఆవేదనతో మూల్గింది.

"భగవాన్‌గారు జీవించి ఉన్నందుకు ఆశ్చర్యంగా ఉందా మీకు?"

ఉరిమి చూస్తూ అడిగాడు హోం మినిస్టర్.

"కాదు మీలాంటి ఉన్నతమైన పదవుల్లో వున్నవాళ్ళందరూ ఈ నయవంచకుడికి, నీచుడికీ, ధూర్తుడికీ, దుర్మార్గుడికి పాదసేవలు చేస్తూ నిలుచుని ఉన్నందుకు ఆశ్చర్యంగా వుంది"

ఎస్.పి. నాగకుమారి స్వరం ఆ ఏ.సి. ఛాంబర్‌లో పిడుగుపాటులా ధ్వనించింది.

"హోల్డ్ యువర్ టంగ్...మిస్...నాగకుమారీ...అధికారం అంటే మీకు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించమని అర్థం అంతకన్నాకాదు"

ఈసారి ఇ.జి. ఆఫ్ పోలీస్ ఉగ్రరూపం దాలుస్తూ అన్నాడు.

పదిమంది మగవాళ్ళముందు ఒక స్త్రీని నిలబెడితే ఆమె ఎంత ధైర్యవంతురాలయినా భయపడిపోతుంది. పులులమధ్య లేడిలా కంపిస్తుంది.

కానీ నాగకుమారి ఒక మహాసాహస శిఖరంలా తొణుకూ బెణుకూ లేకుండా వాళ్ళముందు నిలుచుని వుంది.

"అధికారాన్ని పెద్దలుగనుక మీరు ఏదయినా దుర్వినియోగం చేశారేమో...కానీ నేను ఏనాడూ ఒక్క క్షణకాలంకూడా దుర్వినియోగం చేయలేదు. మీ ఉద్యోగాలు మీకు పదవులూ, హోదాలూ కావొచ్చు. కానీ

నాకు ఉద్యోగం ఒక యజ్ఞం లాంటిది. నేను ధరించిన ఈ ఖాకీ యూనిఫాం యజ్ఞోపవీతం లాంటిది. నేను నా ప్రాణాలైనా వదులుకుంటానుకానీ నా ఉద్యోగ ధర్మాన్ని మాత్రం ఎన్నటికీ మలినం కానివ్వను. దుర్వినియోగం చేయను"

"మిస్...నాగకుమారీ...మీరు ఒక అబలకదా అని ఊరుకుంటుంటే..."

పోలీస్ కమిషనర్ కోపంతోనే ఇంకా యేదో అనబోయాడు.

"ప్లీజ్...హోల్డు...యువర్ టంగ్ మిస్టర్...కమిషనర్! నేను తప్పుచేస్తే మీరు శిక్షించండి. కానీ నన్ను అబల అనిమాత్రం అనకండి. మీరు ఆ పదాన్ని ఉపయోగించినందుకు నేను తీవ్రమయిన అభ్యంతరాన్ని తెలియజేస్తున్నాను"

కమిషనర్ మళ్ళీ యేదో అనబోయాడు.

"పాపం అమాయకురాల్లా వుంది. మీరందరూ నాకోసం ఆమెను వదిలెయ్యండి"

అప్పటివరకూ మౌనంగా చూస్తున్న సిద్ధేంద్రయోగి కరుణను నటిస్తూ అన్నాడు.

"మిస్టర్...యూ...షటప్...యిది కొంతమంది అధికారుల మధ్య జరుగుతున్న చర్చ. ఇందులో కల్పించుకునే అధికారం నీలాంటి ఒక నీచుడికి ఎంతమాత్రంలేదు. ఉండకూడదు"

ఆగ్రహంతో ఊగిపోతూ అంది నాగకుమారి. ఆమె ఆవేశం చూసి ఆ ఛాంబర్‌లో వున్నవాళ్ళందరూ ఒక్క క్షణం కంపించారు.

మళ్ళీ వెంటనే వాళ్ళకు తమ ఎదురుగా వున్నది, తమకన్నా చిన్న అధికారి పైగా ఒక స్త్రీ అన్నవిషయం గుర్తుకొచ్చింది.

"ఇలా ప్రవర్తించినందుకు మిమ్మల్ని ఇప్పుడే ఇక్కడే స్పాట్‌లో డిస్మిస్ చేయగలను నేను"

హోం మినిస్టర్ మండిపడుతూ అన్నాడు.

"మీరు నన్నేమీ చేయలేరు. చేసినా న్యాయస్థానాలు జీవించే వున్నాయి. అయినా మీరు గుర్తుంచుకోవలసిన మరో ముఖ్యమయిన



విషయం ఏమిటంటే నాకు రిటైరయ్యేవరకు ఈ ఉద్యోగంలో వుంటాను. కానీ మీరు మీ పార్టీ అధికారంలో వున్నంతవరకే హోం మినిస్టర్‌గా వుంటారు. కాబట్టి నాలాంటి సిన్సియర్ ఆఫీసర్ల జోలికి రావడం మీకే మంచిదికాదు"

తీక్షణమైన స్వరంతో చెప్పింది నాగకుమారి. ఆదిరిపడ్డాడు హోం మినిస్టర్. అతడి ముఖం నల్లగా మాడిపోయింది.

"అయితే ఈ కేసెట్ ద్వారా బెదిరింపులు ఏమిటి? తాచుపాముల మధ్య భగవత్ స్వరూపులైన భగవాన్ సిద్ధేంద్రయోగిని బంధించడమేమిటి? ఇది అపరాధం కాదా?"

ఇ.జి అడిగాడు.

"అవును...నేనే అలా చేశాను. ఒక క్రిమినల్‌ని పట్టి చట్టానికి అప్పగించడానికి నేనే ఆ ట్రిక్ ప్లే చేశాను. అలా చేయడం నా ఉద్యోగ ధర్మాల్లో ఒక భాగం!"

"కానీ—మీ ఉద్యోగ ధర్మం కారణంగా కాక...ఆయన మహిమగల వాడగనుక పాముల మధ్యనుండి బతికి బయట పడగలిగాడు"

హోం మినిస్టర్ భక్తితో సిద్ధేంద్రయోగికి మొక్కుతూ అన్నాడు.

"అది—వారి మహిమకాదు. ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్ అవన్నీ విషం తీసేసిన, కోరలు పీకేసిన పాములు. ఈ క్రూరుడికి మహిమ కూడానా!"

"మిస్—నాగకుమారీ—అయినప్పటికీ ఒక్క ఆధారం కూడా లేకుండా ఒక మహోన్నతమయిన వ్యక్తిమీద అలా నిందలు వేయటం మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే అప్రదిష్ట"

ఇ.జి ఆగ్రహిస్తూ అన్నాడు.

ఆయన ఆమాట అనగానే ఎస్.పి. నాగకుమారి హోం మినిస్టర్ టేబుల్ మీద పేడ్ అందుకుని గబగబా పదివాక్యాలు రాసింది.

"పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే అప్రదిష్ట అన్నారు కదా—అందుకే మీరందరూ శ్రద్ధగా వినండి. ఇవ్వాళ అయిదవ తారీఖు. అమావస్య

మరో పదిరోజులుంది. అందుకని సరిగ్గా అమావాస్యనాడు అంటే పది హేనో తేదిన అంటే సరిగ్గా పదిరోజుల్లో ఈ సిద్ధేంద్రయోగి పరమ కిరాతకుడు అని నేను నిరూపిస్తాను. వీడు చేసిన ఘోరాలు, నేరాలు అన్నీ బయటపెడతాను. లేకపోతే పదహారో తేదిన నా సర్వీస్ రివాల్వర్ పెట్టి నన్ను నేనే షూట్ చేసుకుని ప్రాణత్యాగం చేస్తాను. ఇట్స్ మై ఛాలెంజ్...ఇదిగో అదే ఈ కాగితమ్మీద రాశాను"

అంటూ ఆ కాగితం ఐ.జి. చేతికి అందించి శరవేగంగా ఆ ఛాంబర్‌లోంచి బయటకు వెళ్ళిపోయింది నాగకుమారి

* * * *

తెల్లవార్లూ నిశాంతకు కంటిమీద కునుకు లేదు. ఆలోచనల అగ్ని గుండంలో ఆమె నిద్ర ఆమె కళ్ళముందే తగలబడిపోతుంటే నిశాంత నిస్సహాయంగా చూస్తూ కూర్చుండిపోయింది.

విద్యుద్దీపాలు నిద్రపోయాయి!

గది గోడలు నిద్రపోయాయి!

గోడమీద గడియారంలో ముళ్ళు నిద్రవచ్చి తూలాయి. కానీ నిశాంత కనురెప్పలు కనీసంగానైనా కిందకు వాలిపోలేదు.

తను సిద్ధేంద్రయోగి కూతురా!?

తను ఒక భయానక స్త్రీద్వేషి కూతురా?!

తను ఒక రక్తంతాగే నరరూప పిశాచి కూతురా?!

అసలు తన తల్లి ఆలా చీకటి గదిలో ఉండిపోవడానికి కారణం యేమిటి? దీని వెనుక ఉన్న దుర్భేద్యమయిన రహస్యం ఏమిటి?

అసలు తన తల్లిలాంటి అద్భుత కళాకారిణి అటువంటి నీచుణ్ణి ఎలా పెళ్ళిచేసుకుంది?

జయకాంత్ ఆమెకా విషయం చెప్పిన వెంటనే వెళ్ళి తల్లిని అడగా లనుకుంది కానీ అడిగితే తల్లి ఎలా ఫీలవుతుందో! అప్పటికే ఆమె మానవ ఇతిహాసంలోనే కనీవినీ ఎరుగని రీతిలో పాతిక సంవత్సరాలుగా తనను తానే అంధకారంలో బంధించుకుంది



అంతకన్నా ఘోరమయిన శాపం మరేముంటుంది? ఈ మానవ సమాజమ్మీద అంతకన్నా పెద్ద నిరసన మరేముంటుంది?

నిశాంత తెల్లవార్లూ తల్లిని ఆ విషయం అడగాలా వద్దా అనే ఆలోచిస్తూ ఉండిపోయింది.

సరిగ్గా అయిదు గంటలు కావొస్తుండగా కాలింగ్ బెల్ మోగటంతో ఆమె తను తెల్లవార్లూ కూర్చుని ఉన్నానన్న విషయాన్ని గమనించి గబ గబా లేచి వెళ్ళి తలుపులు తెరిచింది.

ఎదురుగా గుమ్మంలో ప్రశాంత నిలుచుని ఉంది.

ఒకవైపు ఆశ్చర్యం మరోవైపు ఆనందం ఒక్కసారిగా చుట్టు ముట్టగా ఉక్కిరి బిక్కిరి అయిపోతూ ఒక నిముషం అలాగే గుడ్లప్పగించి చూస్తుండి పోయింది.

తర్వాత తేరుకుని ప్రశాంతా అంటూ ఆనందంగా అరిచి ఆమెను గాఢాలింగనం చేసుకుంది.

ప్రశాంత నీరసంగా నవ్వింది!

ఆ నవ్వులో ఏ మాత్రం జీవం లేదు.

ఆ విషయాన్ని గమనించింది నిశాంత. ఆమెను అలాగే పొదవి పట్టుకుని లోపలకు నడిపించి బెడ్‌రూంలో బెడ్‌మీద కూర్చోబెట్టింది.

తరువాత పరుగున వంటింట్లోకి వెళ్ళి వేడివేడి కాఫీ తెచ్చి ప్రశాంతకు అందిచింది.

ప్రశాంత మౌనంగా కాఫీ కప్పు అందుకుని తాగసాగింది.

"ప్రశాంతా ఏమైంది? ప్రశాంతా? నిన్ను...ఆ...దుర్మార్గులు..."

ఆపై అడగటానికి ఆమె గొంతు పెగలలేదు. కాఫీ సిప్ చేస్తూ నెమ్మదిగా తలెత్తి చూసింది ప్రశాంత.

ఆమె కళ్ళు లోతుగా పీక్కుపోయి ఉన్నాయి.

"నిశాంతా... నాకేమీకాలేదు...నేను బాపున్నాను. నువ్వు వర్రీ కాకు. ఇవ్వాళ కోర్టు ఉంది కదా నువ్వు రెడీ అవు."

చెప్పింది ప్రశాంత.

"అబ్బ నువ్వు ఎంత నీరసంగా ఉన్నావంటే...నిన్ను చూస్తుంటే నాకు చాలా బాధగా ఉంది."

"మనం మన బాధలను గురించి ఆలోచించటం మానేసి చాలా కాలమయింది కదా నిశాంతా! మన బాధ మనకు బాధ కాదు. లోకం బాధ మన బాధ. ఈ లోకంలో ఉన్న స్త్రీలందరి బాధా మన బాధే నిశాంతా! అందుకే నువ్వు నా గురించి వర్రీ కావొద్దు నా కేమీ కాలేదు. నన్ను కిడ్నాప్ చేసి తీసుకెళ్ళి వాళ్ళు నన్ను ఒక గదిలో బంధించారు. నాకు స్పృహలేదు ఏం జరిగిందో కూడా తెలియదు. తర్వాత నన్ను తీసుకొచ్చి మళ్ళీ రోడ్డుమీద దింపి వెళ్ళిపోయారు. నేను నెమ్మదిగా నడుచుకుంటూ ఇంటికొచ్చేశాను"

"అంతేనా!"

"అంతే"

సూటిగా ప్రశాంత కళ్ళల్లోకి చూసింది నిశాంత. ఆమె ఏదో దాస్తుందని నిశాంతకు తెలుసు.

కానీ ఆ సమయం ఆమెను బలవంతం చేయటం ఇష్టంలేక మౌనంగా ఉండి పోయింది.

"ఇవ్వాళ కోర్టుకు కావలసిన ఏర్పాట్లన్నీ జరిగినట్టేనా?" అంతలో అడిగింది ప్రశాంత

"ఇంకా లేదు...నేను ఇప్పుడు వెళ్ళి ఒక ముఖ్యమైన ఏర్పాటు చేయాలి" ఎక్కడో ఆలోచిస్తూ అంది నిశాంత.

"నేను... వెళ్ళాలి అని మాట్లాడుతున్నావేమిటి? మనం వెళ్ళాలి అను"

"ఈ స్థితిలో నువ్వు నా వెంట రావొద్దు రెస్ట్ తీసుకో. అంతగా రావాలని ఉంటే కోర్టులో ఆర్గ్యుమెంట్ ప్రారంభమయ్యే వేళకు కోర్టుకు రా!"

"అలా వద్దు. అదీగాక నేను కోర్టుకు రాకున్నా ఫర్వాలేదు. కానీ మన షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు మనం చేయవలసిన పని నేను లేకుండా నువ్వు ఒక్కదానివీ చేయలేదు. అదీగాక నా కంటే ముందు నువ్వు



కోర్టుకు వెళ్ళాలి కనుక మనం అనుకున్నది విజయవంతం కావాలంటే నేను తప్పని సరిగా ఉండాలి."

"అది కాదు ప్రశాంతా!"

"నువ్వింకేమీ మాట్లాడకు. నేను సరిగ్గా పదినిమిషాల్లో స్నానం చేసి రెడీ అవుతాను. అది సరే ఇందాకటి నుంచి ఒక విషయం అడుగుదామను కుంటూ మర్చిపోయాను. నీ కళ్ళు ఎందుకంత ఎర్రగా అగ్నిపువ్వుల్లా ఉన్నాయి" అడిగింది ప్రశాంత.

"మనం కోర్టు నుంచి వచ్చిన తర్వాత చెబుతాను. ముందు మనం అర్జంటుగా బయలుదేరాలి...పద"

అంటూ లేచింది నిశాంత.

ఆ రోజు ఆమె చేపట్ట దల్చుకున్న కార్యక్రమాన్ని ఒకసారి మననం చేసుకుందామె.

ఆమె ఊహ నిజమయితే ఆరోజు మానవ సమాజంలో కనీ వినీ సంఘటన జరుగుతుంది.

దాంతో మొత్తం భారతదేశం ఇంకా చెప్పాలంటే యావత్ ప్రపంచం కూడా షాక్ అయిపోతుంది.

* * * *

ఉదయం తొమ్మిదిన్నర కావస్తోంది.

పోలీస్ కంట్రోల్ రూంలో అప్పుడే వచ్చి తన గదిలో కూర్చు న్నాడు ఏసిపి సుగుణాకరరావు.

అంతలో అతని టేబుల్ మీద ఉన్న ఫోన్ గణగణా మోగింది.

రిసీవరెత్తి "హలో" అన్నాడు.

"సర్! నేను మెంటల్ హాస్పటల్ నుండి మాట్లాడుతున్నాను" అవతల నుంచి ఎవరిదో స్వరం కంగారుగా వినిపించింది.

"పొద్దున్నే మెంటల్ కేసు" విసుక్కున్నాడు ఏసిపి.

"సర్ నేను పిచ్చివాణ్ణి కాదు వార్డుబాయ్‌ని" అవతల నుంచి వినిపించింది.

"అయితే ఏమిటి?"

"సర్ ఇక్కడ ఘోరం జరిగిపోంది"

"ఏమిటా ఘోరం?" కాపీగా అడిగాడు ఏసిపి. అతను రిసీవర్ చెవికీ భుజానికీ మధ్య ఇరికించుకుని సిగరెట్ వెలిగించుకున్నాడు.

"సర్ ఇక్కడ కొందరు డ్యూటీ డాక్టర్స్‌ని స్పృహతప్పించి పది అంబాసిడర్ కార్లలో పారిపోయారు."

"వా...వాట్...మళ్ళీ చెప్పు"

"సర్! డ్యూటీ డాక్టర్స్‌ని కొందరు స్పృహతప్పించి పది అంబాసిడర్ కార్లలో పారిపోయారు."

"ఎవరు పారిపోయారు?"

"పిచ్చివాళ్ళు...అంతా పిచ్చివాళ్ళే పారిపోయారు. వాళ్ళు చాలా ప్రమాదకరమయిన పిచ్చివాళ్ళు. వాళ్ళందరూ సిటిలో ఎలాంటి అరాచకాలైనా చేస్తారు"

"ఎంత సేపైంది పారిపోయి?"

దాదాపు అరిచాడు ఏసిపి అప్పటికే అతని నోట్లో సిగరెట్ జారిపోయింది.

"ఇప్పుడే సర్ అయిదు నిముషాలైంది"

"ఓ కే"

అంటూనే ఫోన్ పెట్టేసి వెంటనే ఆ వార్తను పోలీస్ కమీషనర్‌కు ఫోన్ చేశాడు ఏసిపి

అది విని కమీషనర్ కూడా షాక్ అయిపోయాడు.

ఆ మరుక్షణమే నగరంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్స్‌కూ వైర్‌లెస్ మెసేజ్ వెళ్ళిపోయింది.

అటు వెంటనే నగరంలో నలుమూలల నుంచి కొన్ని వందల పోలీస్ జీపులు, వేనులు వేటకుక్కల్లా రోడ్ల మీద పరుగులు తీస్తున్నాయి.

ప్రతి జీపులోనూ మెగాఫోన్లు అమర్చి ఉన్నాయి.

"పిచ్చి ఆసుపత్రిలోంచి పిచ్చివాళ్ళందరూ పారిపోయిసిటీలో జొరబడ్డారు. వాళ్ళు ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు తెలియజేయండి.



వాళ్ళు చాలా ప్రమాదకరమైన పిచ్చివాళ్ళు జాగ్రత్త... జాగ్రత్త... జాగ్రత్త..."

పోలీసులు గొంతు చించుకుని చెబుతున్నారు. సరిగ్గా అదే సమయంలో టీవీలో, రేడియోలో అదే విధంగా ప్రకటనలు పదే పదే వినిపించాయి. దాంతో దాదాపు నగరంలోని జనం అందరూ హడలెత్తిపోయారు.

సరిగ్గా అదే సమయంలో పోలీస్ కంట్రోల్ రూంముందు నుంచే దూసుకెళ్ళాయి పది అంబాసిడర్ కార్లు.

వెంటనే మళ్ళీ అన్ని చోట్లకు వైర్‌లెస్ మెసేజ్ వెళ్ళింది. పది అంబాసిడర్ కార్లను ఛేజ్ చేస్తూ దాదాపు యాభై పోలీస్ జీపులు బయలుదేరాయి.

కన్ను మూసి తెరిచేలోగా నగరం మొత్తం అల్లకల్లోలమైపోయింది.

అప్పటికి సమయం సరిగ్గా పదిన్నర అయింది.

* * * *

కోర్టు హాలు ఆరోజు మరింత జనంతో కిక్కిరిసిపోయి ఉంది.

అప్పటికే జస్టిస్ సుభద్రాదేవి వచ్చి ధర్మపీఠాన్ని అలంకరించింది.

ముందుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావు తన ఆర్గ్యుమెంట్ ప్రారంభించాడు.

"రెస్పెక్టెడ్...జస్టిస్... మీరు స్వయంగా ఒక స్త్రీ...మీ పక్కన ఉన్న న్యాయదేవత కూడా స్త్రీయే. అసలు స్వయంగా మీరే ఒక న్యాయదేవత.

అంతేకాదు మేడమ్! మన దేశం పవిత్రతకు పెట్టింది పేరు. మనది గొప్ప పుణ్యభూమి. ఇక్కడ స్త్రీ దేవతగా పూజింపబడుతోంది. ఇలాంటి పుణ్యభూమ్మీద మీలాంటి మహిళా న్యాయమూర్తి సమక్షంలో ఇలాంటి ఒక న్యాయవాదిని ప్రకృతి ధర్మాన్ని తలకిందులు చేయాలనుకోవడం మహాపాతకం. ఈమె ప్రతిసారీ ఎవరో ఇద్దరు ముగ్గురు మతి

స్థిమితం లేని మహిళలను పోగేసి అల్లరి చేసి తను పాపాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటుంది. ఇది ఘోరం... ఇది దారుణం... ఈ దేశంలో స్త్రీ పీడింపబడుతోందనడానికి బలమైన సాక్ష్యాన్ని ఈమె ఇంతవరకు ప్రవేశపెట్టలేదని నా అభిప్రాయం. ఈ కేసును అనవసరంగా సాగదీయటం వల్ల కూడా న్యాయవ్యవస్థ మీద ప్రజలకున్న విశ్వాసం సన్నగిల్లిపోయే ప్రమాదం ఉంది. అందుకని మీరు వెంటనే తగిన నిర్ణయం తీసుకుని ఆ ఇద్దరు యువతులకు కఠినమైన శిక్షవిధించి మానవ సమాజంలో మళ్ళీ అలాంటి పాపపంకిలమయిన సంఘటనలు పుట్టకుండా చేయమని ప్రార్థిస్తున్నాను

అని చెప్పి పాండురంగరావు దర్పంగా తన నల్లకోటు సరి చేసుకుంటూ వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్గుమెంట్ శ్రద్ధంగా విన్న తర్వాత జస్టిస్ సుభద్రాదేవి తలతిప్పి నిశాంతవైపు చూసింది

ఆ సమయంలో నిశాంత తదేక దీక్షతో కోర్టు ప్రధాన ద్వారంవైపు చూస్తోంది.

ఆమె కళ్ళలో ఏదో ఆందోళన నెమ్మది నెమ్మదిగా విస్తరిస్తోంది. ఆ ఆందోళనలో మునిగిపోయిన నిశాంత పాండురంగారావు ఆర్గ్యుమెంట్ పూర్తి కావడం జస్టిస్ సుభద్రాదేవి తనవైపే చూస్తుండడాన్ని కూడా గమనించలేదు.

"మైడియర్ యంగ్‌లేడీ అడ్వొకేట్, కోర్టు సమయం ఎంతో విలువైనదని తెలిసి కూడా మీరు మీ ఆర్గ్యుమెంట్ చెప్పకుండా అలా పరధ్యాన్నంగా ఉండటం సముచితంకాదు" గంభీర స్వరంతో అంది సుభద్రాదేవి.

ఉలికిపాటుతో ఆమెవైపు అప్పుడు చూసింది నిశాంత.

"మైడియర్ జస్టిస్! నేను పరధ్యాన్నంగా లేను. స్త్రీలు ఈ పుణ్యభూమ్మీద పీడింపబడటంలేదని ఈ గౌరవనీయులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు ఒకే ఒక్క మాటతో తేల్చిపారేశారు.

ఎంతైనా ఆయనకూడా మగవాడేకదా! అందుకే ఆయన అతి



సునాయాసంగా ఒక స్టేట్‌మెంట్ పడేశారు. నేను ఆయన స్టేట్‌మెంట్ ఎంత పెద్ద తప్పుడు స్టేట్‌మెంటో నిరూపించే ప్రధానమయిన సాక్ష్యం కోసం ఎదురు చూస్తున్నాను. ఏ నిముషంలోనన్నా సాక్షులు లోనికి రావొచ్చు. వాటికోసమే నా నిరీక్షణ"

అని నిశాంత అంటూ ఉండగానే కోర్టు హాలు బయట భయంకరమయిన కలకలం వినిపించింది.

ముందుగా ఎన్నెన్నో వాహనాలువచ్చి కోర్టు ముందు ఆగినచప్పుడు వినిపించింది. వెంటనే పోలీస్‌జీపుల సైరన్లు చెవులు బద్దలయ్యేలా వినిపించాయి

తర్వాత వంద తుపాకులు ఒకేసారి పేలిన శబ్దం వినిపించింది.

కోర్టు హాల్లో ఉన్నవాళ్ళు కొయ్యబారి పోయారు. ఆ మరుక్షణం అందరూ తేరుకుని కోర్టు హాల్లోంచి బయటకు పరుగెత్తుకుని వచ్చారు

జస్టిస్ సుభద్రాదేవి కూడా ధర్మపీఠం మీద నుంచి దిగి కోర్టు బయటకు వచ్చింది.

కోర్టు హాలు బయటవున్న విశాలమయిన ఆవరణలో పది అంబాసిడర్ కార్లు ఆగి ఉన్నాయి. కొన్ని వందల మంది పోలీసులు తుపాకులు ధరించి ఆ పది అంబాసిడర్ కార్లను చుట్టుముట్టి వున్నారు

"దయచేసి ఎవరూ కార్ల దగ్గరకు రావొద్దు ఈ కార్లలో భయంకరమయిన పిచ్చివాళ్ళు ఉన్నారు. వీళ్ళంతా మెంటల్ హాస్పిటల్ నుంచి పారిపోయి వచ్చారు. మేము వీళ్ళను అదుపు చేయటం కోసమే తుపాకులు గాల్లోకి పేల్చాము. మేము వీళ్ళను కస్టడీలోకి తీసుకునే వరకూ నిలుచున్న చోట నుండి కదలవద్దు"

పోలీస్ కమీషనర్ మెగాఫోన్‌లో బిగ్గరగా అరిచాడు.

అందరూ కొయ్యబారిపోయి పోలీసుల వైపు, పది అంబాసిడర్ కార్లవైపు చూస్తున్నారు.

చాలా విచిత్రమయిన విషయం ఏమిటంటే ఆ పది అంబాసిడర్ కార్లలోనూ ఆడవాళ్ళే ఉన్నారు.

వాళ్ళు ఆడవాళ్ళే అయినా పిచ్చివాళ్ళు గనుక పోలీసులు భయపడు తున్నారని అందరికీ అర్థమయిపోయింది. అయితే ఆ ఆడరోగుల అందరూ అక్కడకు ఎలా రాగలిగారు?

అందరికీ దిగ్భ్రాంతిగా ఉంది.

అంతలో ఒక స్త్రీ చటుక్కున కారులోంచి కిందకు దిగి పెద్ద స్వరంతో ఒక పెద్దపాటను అందుకుంది.

"తాగు తాగు చెల్లెలా కన్నీళ్ళు
తాగుతాగు చెల్లెలా మెల్లని కన్నీళ్ళు
నా నోట పాట ఆరిపోకముందే
నాతోట పూలు రాలిపోకముందే
నా ఎడద పడవ మునిగిపోకముందే
నా కనుల నీడ కరిగిపోక ముందే
తాగుతాగు చెల్లెలా చల్లని కన్నీళ్ళు
తాగు తాగుచెల్లెలా మెల్లని కన్నీళ్ళు
ఇటు తిరిగిన వెన్నో విషాద వసంత చక్రాలు
ఇటు కరిగిన వెన్నో కళ్యాణ కర్పూరదీపాలు
తాగు తాగు చెల్లెలా చల్లని కన్నీళ్ళు
తాగుతాగు చెల్లెలా మెల్లని కన్నీళ్ళు"

ఆమె ఎలుగెత్తి పాడుతోంది.

అది స్వరంలా లేదు. ఒక మహావిషాద సముద్రపు ఘోషలా ఉంది.

అది కన్నీటి జలపాతంలా ఉంది.

ఆమె అలా నిలుచుని పాడుతుంటే చిరిగిపోయిన దుస్తుల్లో రేగి పోయిన జుత్తుతో బొమ్మికల పోగులా ఉన్న ఆమెను చూస్తుంటే... ఆమె పాడుతున్న విషాదగీతం వింటుంటే నిజంగా దోసిళ్ళనిండా కన్నీళ్ళు పట్టుకుని తాగుతున్నట్లుగా అనిపిస్తోంది అందరికీ.

యుగయుగాల ఆవేదన
శతాబ్దాల బాధ, దుఃఖం



సమస్తం ఆమె స్వరంలో పలుకుతున్నాయి. అంతా విస్తుపోయి చూస్తున్నారు

పత్రికా విలేకరులు చెవులు రిక్కించుకొని వింటూ ఆమె పాటను జాగ్రత్తగా నోట్ చేసుకుంటున్నారు.

జస్టిస్ సుభద్రాదేవి కొయ్యబారిపోయి నిలుచుని చూస్తోంది.

అప్పటివరకు మౌనంగా నిలుచుని ఉన్న నిశాంత నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ సుభద్రాదేవి దగ్గరకు వచ్చింది.

"మేడమ్...వీళ్ళే నా సాక్షులు... నిస్సందేహంగా వాళ్ళు పిచ్చాసుపత్రినుంచే వచ్చారు. కానీ వాళ్ళు పిచ్చివాళ్ళు కాదు"

అయోమయంగా నిశాంతవైపు చూసింది సుభద్రాదేవి.

"మేడమ్ వాళ్ళు పిచ్చివాళ్ళే అయితే పది అంబాసిడర్ కార్లలో నేరుగా ఇక్కడకు ఎలా వస్తారు. ఆమె అంత చైతన్యవంతమయిన విషాదగీతాన్ని ఎలా ఆలపిస్తుంది? అంతటి అద్భుతమయిన గీతాన్ని ఆలపించే ఆమె పిచ్చిది ఎలా అవుతుంది? నిజానికి ఏర్పాటు నేనే చేశాను. ఆ కార్లలో నా మిత్రురాలు డాక్టర్ ప్రశాంత కూడా వుంది. మేము ఒక పథకం ప్రకారం మెంటల్ హాస్పిటల్ డాక్టర్లను స్పృహ తప్పించి వీళ్ళను బయటకు తెచ్చాము. మా డాక్టర్ ప్రశాంత స్వయంగా ఈ పని చేసింది.

ఇప్పుడు మీరు ముందుకువెళ్ళి వాళ్ళను కార్లలోంచి దిగే అనుమతి ప్రసాదించండి. వాళ్ళు ఏమీ చేయరు. అలా అని నేను చెబితే పోలీసులు నమ్మరు మీరు చెబితే వాళ్ళు అంగీకరిస్తారు. తర్వాత అసలు కథ ఆ స్త్రీలే చెబుతారు. వాళ్ళు చెప్పే యదార్థగాథలు వింటే ఈ న్యాయస్థానం గుండెలు బీటలువారి పోతాయి మేడమ్. ఈ కసాయిలోకం షాక్ అయిపోతుంది. దయచేసి ముందుకువెళ్ళి ఆ స్త్రీలను కార్లలోంచి దించి అక్కడే నిలబడి వాళ్ళు చెప్పే అనుభవాలు వినండి. ప్లీజ్ మేడమ్ ప్లీజ్!"

నిశాంత దయనీయమయిన స్వరంతో వేడుకుంది.

సుభద్రాదేవి ఒక్క నిముషం మౌనంగా నిశాంతవైపు చూసి

నెమ్మదిగా అంబాసిడర్ కార్లవైపు అడుగులు వేయసాగింది. జస్టిస్ సుభద్రాదేవి.

ముందుకు వస్తున్నది జస్టిస్. ఆమెను ఎలా ఆపాలో తెలియక అయోమయంగా చూస్తున్నారు పోలీసులు

సుభద్రాదేవి అంబాసిడర్ కార్లకు అతి సమీపంగా చేరుకుంది

అప్పటివరకు మౌనంగా నిలుచుని ఉన్న కమిషనర్ రివాల్వర్ అందుకుని శరవేగంగా ఆమె పక్కకు దూకాడు.

*  *  *  *

ఉమెన్స్ కాలేజీ కేంటీన్ రంగురంగుల దుస్తులు ధరించి ఆడపిల్లలతో కళకళ లాడుతోంది. వాళ్ళు అప్పుడే కేంటీన్ దగ్గరకు వచ్చారు.

"ఈరోజు స్పెషల్ బెంగాలీ హల్వా"

అని కేంటీన్ ముందున్న బోర్డుమీద రాసి ఉంది.

"ఓయ్ ఈ రోజు మనం హల్వా తిందాం" ఆడపిల్లల్లోంచి ఒకామె అంది ఆమె అందరికీ నాయకురాల్లా వుంది

"ఓ...కే...ఓ...కే"

అందరూ ఉల్లాసంగా అరిచారు.

"ఇరవై బెంగాలీ హల్వా!"

దర్పంగా ఆర్డర్ వేసిందా నాయకురాల్లా ఉన్న అమ్మాయి.

కేంటీన్ యజమాని వాళ్ళను చూసి మురిసిపోయాడు. ఇరవై హల్వాలు పెద్ద ట్రేలో పెట్టుకుని వచ్చి అందరికీ అందించాడు.

అందరూ హల్వా పేకెట్లు అందుకుని పైన ఉన్న పోలిథిన్ కవర్ విప్పారు.

స్వీటంటే పడిచచ్చే ఒక అమ్మాయి హల్వాను వెంటనే నోటి దగ్గరకు తీసుకుంది.

సరిగ్గా అప్పుడే ఒక రాజ్‌దూత్ మోటార్ సైకిల్ వచ్చి కేంటీన్ ముందు ఆగింది.

దానిమీదనుంచి ఎస్పి నాగకుమారి చెంగున దూకి ఆడపిల్లల దగ్గరకు పరుగెత్తుకొచ్చింది.



"స్టాప్...స్టాప్...

మీరు ఆ హల్వా తినొద్దు" అని అరుస్తూనే ఆమె రివాల్వర్ పట్టుకుని కాంటీన్ యజమానిమీదకు లంఘించింది.

ఆడపిల్లలందరూ కంగారుగా లేచి నిలుచున్నారు. వాళ్ళ ముఖాలు భయంతో బిగుసుకుపోయాయి.

*  *  *  *

"తాగు తాగు చెల్లెలా చల్లని కన్నీళ్ళు...!

తాగు తాగు చెల్లెలా మెల్లని కన్నీళ్ళు...!!"

ఆమె గుండెలు పగిలిపోయేలా పెద్ద స్వరంతో గానం చేస్తూనే వుంది.

ఆమె గానం వింటూ అందరూ అఘోరకమయిన ఆందోళనతో కూడుకున్న నిశ్శబ్దంలో మునిగిపోయారు. అంతమంది మనుషులున్న ఆ కోర్టు ఆవరణలో కొద్ది నిముషాలు ఆమె స్వరం తప్ప మరో శబ్దం ఏది వినిపించలేదు

జస్టిస్ సుభద్రాదేవి అంబాసిడర్ కార్ల దగ్గరకు చేరుకోగానే ఆమె హఠాత్తుగా పాట ఆపేసింది

ఆ మరుక్షణం అన్ని కార్ల డోర్లు ఒకేసారి తెరుచుకున్నాయి. కార్లలో వున్న స్త్రీలందరూ కిందకు దిగారు

వాళ్ళందరూ సుభద్రాదేవిమీద దాడి చేస్తారేమోనని భయపడుతూ కమిషనర్ రివాల్వర్‌తో ముందుకు దూకాడు. కానీ అలాంటి సంఘటన ఏదీ జరగలేదు.

కార్లలో వున్న స్త్రీలు తుపాకులు ధరించివున్న పోలీసులను చూసి ఏమాత్రం భయపడలేదు కనీసం వాళ్ళ ఉనికిని కూడా పట్టించుకోలేదు.

పోలీస్ కమిషనర్ తన మొత్తం జీవితానుభవంతో అలాంటి సంఘటన చూసి ఎరుగడు. అతను చేతిలో రివాల్వరుతో అలా అచేతనుడై నిలబడిపోయాడు.

ఆ స్త్రీలందరూ కిందకు దిగి జస్టిస్ సుభద్రాదేవి చుట్టూ వలయాకారంగా నిలుచున్నారు.

ఒక్క ప్రశాంత మాత్రం అలాగే కానులోనే వుండిపోయింది ఆమెకు చాలా అలసటగా వుంది.

మరో రెండు నిముషాలు ఆ ఆవరణలో నిశ్శబ్దం వ్యాపించింది. జస్టిస్ సుభద్రాదేవి తన చుట్టూ వలయాకారంగా నిలుచున్న స్త్రీల ముఖాల్లోకి సూటిగా చూసింది.

"మాకు న్యాయం అవసరం లేదు"

"మాకు న్యాయం అవసరం లేదు"

"మాకు న్యాయం అవసరం లేదు"

ఆ స్త్రీలందరూ ఒకేసారి బిగ్గరగా అరిచారు. వారి నినాదాలతో కోర్టు ఆవరణ కంపించింది.

ఆ స్త్రీలు తమకు న్యాయం కావాలని అడుగుతారని అందరూ భావించారు కానీ వాళ్ళు తమకు న్యాయం అవసరంలేదని నినదించేసరికి వాళ్ళందరూ ఖచ్చితంగా పిచ్చివాళ్ళేమోనని జనమంతా వాళ్ళవైపు అనుమానంగా చూశారు

సరిగ్గా అప్పుడే అంతకుముందు పాటపాడిన స్త్రీ ముందుకువచ్చి బిగ్గరగా నవ్వింది

ఆ నవ్వు తరంగాలతో కోర్టు హాలు మరోసారి ప్రతిధ్వనించింది.

అది పరిహాసం కాదు!

అది పరాచికం కాదు!!

అది ఎగతాళి అసలే కాదు!!!

అదొక బాధాపూరితమయిన నవ్వు!

అదొక విరక్తితో కూడుకున్న నవ్వు!!

"నాకు తెలుసు మీరేమనుకుంటున్నారో!" ఆ స్త్రీ హఠాత్తుగా నవ్వు ఆపేస్తూ అంది. "మేము న్యాయం కావాలని అడుగుతామని మీరు భావించారు. కానీ మేము న్యాయం అవసరం లేదన్నాం మేము అలా అన్నందుకు మేము పిచ్చివాళ్ళమే అయివుంటామని మీ సందేహం... కానీ మై డియర్ ఫ్రెండ్స్...మైడియర్ జస్టిస్...మేము పిచ్చివాళ్ళంకాము. ఇంతకు మునుపు మాకు పిచ్చిలేదు, ఇకముందు పిచ్చిపట్టదు."



అంటూ సుభద్రాదేవివైపు చూసింది ఆ స్త్రీ. అప్పటికే ఆమె ముఖం గంభీరంగా మారిపోయింది.

సుభద్రాదేవి విస్మయాలపడుతూ ఆమెవైపు చూసింది.

"అంటే మీరంతా పిచ్చివాళ్ళుకాకుండానే పిచ్చాసుపత్రిలో చేరారా?" ఆమె నెమ్మదిగా గొంతు పెగుల్చుకుంటూ అడిగింది.

"లేదు...లేదు...మేము చేరలేదు చేర్చబడ్డాం అందుకు కారణం పురుష దురహంకారం. ఈ దానవ వ్యవస్థ క్రౌర్యం, నిర్దయ, అసూయ, షత్వం, పచ్చినెత్తురు తాగే స్వార్థం మమ్మల్ని ఇలా చేసింది. దీన్ని మా దురదృష్టంగా భావిస్తోంది పురుషాధిక్య వ్యవస్థ. కానీ ఇది మా దురదృష్టం కాదు. ఇది మగవాళ్ళ నీచత్వానికి నిదర్శనం. మానవ ఇతిహాసంలో ఇది చీకటి యుగం, ఈ భూమి, ఈ ఆకాశం, ఈ సూర్యబింబం, ఈ సృష్టి సమస్తం సిగ్గుతో తలవంచుకుంటున్న రోజు ఇది. రాసుకోండి. అందరూ కలాలూ కాగితాలూ అందుకుని రాసుకోండి. కలాలతో రాస్తే చెరిగిపోవచ్చు. చిరిగిపోవచ్చు అందుకని మేకులతో గుండెలమీద చెక్కుకోండి. కత్తులతో మస్తిష్కాల మీద లిఖించుకోండి"

ఆ స్త్రీ ఆవేశంతో అరిచింది. కానీ అప్పటికే ఆమె ఆవేశం దుఃఖంగా మారి ఆమె గొంతులో బండరాయిలా అడ్డుపడింది. ఆమె మాట్లాడలేక కన్నీళ్ళు నిండిన ఎర్రటి కళ్ళతో తన తోటి స్త్రీ లందరివైపూ చూసింది.

అంతే ఆ మరుక్షణం ఒక స్త్రీ బాణంలా ముందుకు దూసుకొచ్చింది.

"నా పేరు అనసూయ. నేను బి.ఎ వరకూ చదువుకున్నాను. రెండు లక్షల కట్నంతో నన్నో బ్యాంకు ఆఫీసర్‌కు ఇచ్చి పెళ్ళి చేశారు మా అమ్మానాన్న. పెళ్ళయిన మొదటి వారంనుంచే వేధింపులు మొదలయ్యాయి. నన్ను తిట్టారు. కొట్టారు. ఈసడించారు. మా పుట్టింటివాళ్ళను గురించి అసభ్యంగా మాట్లాడారు. ఏదో రకంగా నన్ను వదలించుకుంటే మళ్ళీ కట్నం వస్తుందని వాళ్ళ కుట్ర.

నేను వాళ్ళను విడిచిపెట్టి వెళ్ళలేదు. నన్ను కాల్చి చంపాలంటే

వాళ్ళకు భయం, కానీ నన్ను ఏదో ఒక రకంగా వదిలించుకోవాలి. అది శాశ్వతంగా. అందుకని నేను ఆరు నెలల గర్భిణితో ఉండగా మోకాళ్ళతో నా కడుపులో పదపదా పొడిచాడు భర్త. ఒక్కసారి కాదు పదిసార్లు పొడిచాడు. నాకు అబార్షన్ అయిపోయింది అంతేకాదు ఇకముందు నేను తల్లిని కూడా కాలేనని డాక్టర్ చెప్పింది.

ఈ సంగతి మరో మనిషికి నేను చెబితే రౌడీలను పెట్టి మా అమ్మా నాన్నలను కొట్టి చంపిస్తానని నా భర్త నన్ను బెదిరించాడు. నేను కిక్కురు మనకుండా బాధను గొంతులోనే ఇరికించుకుని ఉండిపోయాను. చచ్చిపోదామని నాలుగుసార్లు ఆత్మహత్యా ప్రయత్నం చేశాను. అయినా మృత్యువు కూడా నన్ను కరుణించలేదు.

అప్పుడు...అప్పుడు నా భర్త నాకు పిచ్చి ఎక్కిందని నన్ను పిచ్చాసుపత్రిలో చేర్పించాడు. అందుకు ఒక దొంగ సర్టిఫికేట్ కూడా పుట్టించాడు. ఆ రాక్షసుల మధ్య జీవించి ఉండలేక విరక్తితో నేను పిచ్చితనాన్ని నటించాను. వాడు...వాడు...ఆ రాక్షసుడు మళ్ళీ పెళ్ళిచేసుకుని మరో స్త్రీని కూడా..."

ఇక ఆపైన చెప్పలేక పమిట కొంగు నోట్లో కుక్కుకుంది.

ఆమె చెప్పిన దయనీయమైన గాథవిని అక్కడ ఉన్న జనం షాక్ అయిపోయారు.

జస్టిస్ సుభద్రాదేవి కొయ్యబారిపోయింది. అంతలో మరో స్త్రీ ముందుకొచ్చింది.

"నా పేరు సావిత్రి నా భర్త పెద్ద తాగుబోతు. జూదరి వ్యభిచారి. ఇంట్లోని వస్తువులన్నీ తన వ్యసనాలకు ధారపోశాడు చివరకు ఒకరోజు నా మెడలో ఉన్న మంగళసూత్రం కూడా ఇవ్వమన్నాడు. నేను ఇవ్వనన్నాను. ఆ రోజు రాత్రి...ఆ రోజు రాత్రి ఆ దుర్మార్గుడు నేను ఆరేసిన బట్టలు తెస్తూ ఉండగా వెనకనుంచి వచ్చి మూడో అంతస్తు మీదనుంచి నన్ను కిందకు పడదోశాడు. నా తలకు బలమైన దెబ్బ తగిలింది. నా కుడి కాలూ, కుడిచెయ్యి విరిగి అవిటిదానైపోయాను, ఆ తరువాత నన్ను రోజూ



వేధించాడు, పీడించాడు. చివరకు నాకు మతిభ్రమించిందని నన్ను పిచ్చాసుపత్రిలో చేర్పించాడు.

ఇన్ని దుర్మార్గాలు చేసిన నా భర్త గవర్నమెంట్ కాలేజీలో లెక్చరర్...హా...హా...హా..." ఆమె విరగబడి నవ్వసాగింది.

అంతలో మరో స్త్రీ ముందుకొచ్చింది.

"నా పేరు సుమిత్ర. నా భర్త ఒక క్లర్క్. ఒకరోజు తన పై అధికారిని ఇంటికి తీసుకుని వచ్చి ఆరోజు రాత్రి నన్ను అతనితో గడపమన్నాడు. నేను ప్రాణాలైనా ఇస్తానుగాని అలాంటి పని చేయనని చెప్పాను. ఆరోజు నుంచి నా భర్త నామీద పగబట్టాడు.

ఒకరోజు ఎండాకాలం రాత్రి నేను ఆరుబయట గాఢనిద్రలో వుండగా తన మిత్రుణ్ని ఒకతన్ని తీసుకునివచ్చి నా పక్కలో ఇళ్ళవాళ్ళనందరినీ లేపి తీసుకుని వచ్చాడు. అందరూ బహిరంగంగా మరో మగాడితో పడుకుని వుండటం చూసి పెద్దగా అరుస్తూ మాట్లాడుకుంటుంటే నేను ఉలిక్కిపడి లేచి చూశాను జరిగిందేమిటో నాకు వెంటనే అర్థమైంది.

నేను గుండెలు బాదుకుంటూ ఏడ్చాను. నాకేపాపమూ తెలియదని నెత్తినోరు బాదుకుని చెప్పాను. అయినా ఒక్కరూ నమ్మలేదు.

సరిగ్గా అప్పుడే నా భర్త మిత్రుడు తనకూ నాకూ చాలాకాలం నుంచి సంబంధం వుందని అందరికీ చెప్పాడు. అది విన్న అందరూ నన్ను పురుగును చూసినట్టు చూశారు. అసహ్యించుకున్నారు.

నేను ఏ సాక్ష్యం ద్వారా నా శీలాన్ని నిరూపించుకోవాలి. ఆరోజు నుంచి నా భర్త నన్ను అమానుషంగా హింసించేవాడు.

'ప్రమోషన్ వస్తుందని మా బాస్ పక్కలో ఒక్కరాత్రి పడుకోవే అంటే కుదరదన్నావు. ఇప్పుడు చూడు నిన్ను పెద్ద "బోకు" కింద రుజువుచేశాను. మగవాడి శక్తిముందు ఆడది ఏపాటిదే...' అంటూ నన్ను బండ బూతులు తిట్టేవాడు.

నా భర్త నన్ను కొడుతుంటే నేను నిజంగానే మంచిదాన్ని కానని నిర్ణయించుకున్నారు గనుక ఇరుగు పొరుగువారు ఎవరూ కల్పించుకునే వారు కాదు. నేను మనోవేదనను తట్టుకోలేక, నేను చేయని తప్పును నామీద బలవంతంగా రుద్ది అందరూ నన్ను బజారు స్త్రీగా చూస్తుంటే పిచ్చిగా అరిచేదాన్ని. అప్పుడు...అప్పుడు... నా భర్త అనే కసాయి వాడు నాకు పిచ్చెక్కిందని నన్ను పిచ్చాసుపత్రిలో చేర్పించాడు."

ఆ స్త్రీ అంతవరకూ చెప్పి మొదలునరికిన చెట్టులా నేలమీద కూలి పోయి పొర్లాడి పొర్లాడి రోదించసాగింది.

అప్పటికే అక్కడున్న జనం రాతి బొమ్మల్లా మారిపోయారు. కొందరు ఏకంగా ఏకధాటిగా రోదిస్తున్నారు.

ప్రెస్ ఫోటోగ్రాఫర్లు నిరవధికంగా ఫోటోలు తీస్తున్నారు పత్రికా విలేకరుల చేతుల్లో నోట్ పుస్తకాలు అప్పటికే ఆ స్త్రీల కన్నీటి గాథలో నిండిపోయాయి.

స్త్రీజాతి అనుభవిస్తున్న యుగయుగాల వేదనను అంతకన్నా బాగా చెప్పటం ఎవరికైనా సాధ్యపడుతుందా?

ఎంత పవర్‌ఫుల్‌గా ప్లాన్ చేసింది నిశాంత. పత్రికల వాళ్ళం దరూ జస్టిస్ సుభద్రాదేవిని కొద్ది దూరంలో నిలుచుని వున్న నిశాంతవైపే చూస్తున్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాండురంగారావుకు నోటిమాట రావడం లేదు ఎన్నెన్నో కేసులను, పరిష్కారాలను, శిక్షలను చూసిన అతడికి ఈ రకమైన కేసు చూడటం అదే మొదటిసారి.

ఇది ఒక మామూలు కేసు కాదు. ఇదొక మహా ఉద్యమం. కొన్ని యుగాలుగా చీకటి రాళ్ళకింద అణగారిపోయిన కన్నీళ్ళని నెమ్మదిగా నెమ్మదిగా జలపాత ప్రాయంగా బయటకు దుముకుతున్న మహామానవ ఉద్యమం!

అని పాండురంగారావు మొదటిసారిగా స్వగతంలో అను కున్నాడు. అది అతడి అంతరాత్మ ఘోష...కానీ అంతలోనే అతడి



అభిజాత్యం చకచకా ముందుకొచ్చి అతడి అంతరాత్మ గొంతుమీద సర్పంలా కూర్చుంది.

అంతలో పడగెత్తిన అగ్ని జ్వాలలా నిశాంత ముందుకొచ్చింది.

"ఇప్పుడు తెలిసిందా మేడమ్...! మగవాళ్ళు ఎంతమంది స్త్రీలను ఎంత ఘోరంగా, అమానుషంగా వేధించుకుని తింటున్నారో ఈ సాక్ష్యాలు చాలా మేడమ్! ఇంకా కావాలా?

వీళ్ళు ఒక్క పిచ్చి ఆసుపత్రిలో ఉన్న స్త్రీలు మాత్రమే. మన రాష్ట్రంలో, మన దేశంలో ఎన్నో పిచ్చాసుపత్రులున్నాయి. ప్రతి పిచ్చాసుపత్రిలోనూ ఇలాంటి మంచి స్త్రీలు, పాపం పుణ్యం తెలియని అభాగినులు వేల, లక్షల సంఖ్యలో పడివున్నారు. మానవ నాగరికతకు ఇంతకన్నా కళంకం ఇంకేం కావాలి మేడమ్.

గౌరవనీయులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారు ఒక స్త్రీ, మరో స్త్రీని పెళ్ళి చేసుకోవటం ప్రకృతి విరుద్ధం అన్నారు. ఘోరం అన్నారు నీచం అన్నారు. హేయం అన్నారు.

ఇప్పుడు చెప్పండి మేడమ్—!

అసలు ఒక యువతి మగవాణ్ని ఎందుకు పెళ్ళి చేసుకోవాలి? చేసుకుంటే ఏమాశించి చేసుకోవాలి?

చెప్పండి మేడమ్!

ఏదీ స్త్రీకి రక్షణ? కట్నం ఇచ్చినా, ఇవ్వకపోయినా, డబ్బు, నగలు, ఆస్తులూ తెచ్చినా తేకపోయినా భర్త ఇంట, భర్త వెంట ఆమె సురక్షితంగా జీవితాంతం సుఖంగా వుంటుందని గ్యారంటీ ఏమిటి.

మగవాడు స్త్రీని కాల్చి చంపుతాడు. నరికి చంపుతాడు. హింసించి చంపుతాడు. అదీగాకపోతే పిచ్చి పట్టిందని పిచ్చాసుపత్రిలో చేర్పిస్తాడు.

మానసికంగా, శారీరకంగా ఏ విధమైన సుఖానికి గ్యారంటీ లేక పోగా, సంసారం, వైవాహిక బంధం ఒక పులిగుహగా మగవాడు, లేదా భర్త ఒక క్రూర జంతువుగా మారిపోయే ప్రమాదం అడుగడుగునా వున్న ఈ దేశంలో స్త్రీ ఏమాశించి మగవాణ్ని పెళ్ళి చేసుకోవాలి? ఎందుకు చేసుకోవాలి?

అదే ఇద్దరు యువతులు పెళ్ళి చేసుకుంటే సమస్త సుఖాలూ లేకపోయినా కనీసం ఈ హింసలు వుండవు. ఈ అవమానాలు వుండవు. ఈ పరాభవాలు వుండవు. ఈ అమానుష కాండలు వుండవు.

ఒక యువతి, మరో యువతిని పెళ్ళి చేసుకుంటే అది స్వలింగ సంపర్కం కోసమే అని నిందించే హక్కు ఈ పురుషులకు యెవరిచ్చారు?

అసలు సెక్స్‌కు సంబంధించి అనేకానేక భయాలు, న్యూనతా భావాలు, ఆందోళనలు నిండివున్న ఈ సమాజంలో ఒక పురుషుడు సెక్స్ పరంగా కూడా స్త్రీని సుఖపెట్టగలడని గ్యారంటీ ఏముంది?"

నిశాంత ఆ మాట అనగానే అక్కడ ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ఎవరో ఏదో అడగబోయారు.

కానీ అందుకు ఒక స్త్రీ ముందుకు దూసుకొచ్చింది. ఆ మరుక్షణం ఆమె స్వరం పిడుగుపాటులా మారిపోయింది

"నాపేరు మంజుల. నేనెంతో ధనవంతుల ఏకైక అమ్మాయిని. నా ఆస్తిపాస్తులన్నీ యిచ్చి ఒకతనికిచ్చి నన్ను పెళ్ళిచేశారు మా వాళ్ళు. కానీ అతడు నపుంసకుడని నాకు మొదటిరాత్రే తెలిసిపోయింది అతడు ప్రతిరోజు నన్ను నగ్నంచేసి నన్ను రెచ్చగొట్టి నిస్సహాయురాల్ని చేసి వెళ్ళిపోయేవాడు. ఆ హింస భరించలేక నేను పుట్టింటికి వెళ్ళిపోతానని చెప్పాను.

అంతే! నేను నపుంసకుడినని అందరికీ చెప్పేస్తానని భయపడి నా భర్త నన్ను తీవ్రంగా కొట్టి పిచ్చి పట్టిందని పిచ్చాసుపత్రిలో చేర్పించాడు" ఆ స్త్రీ ఏడుస్తూ చెప్పింది.

ఆమె చెప్పడం ముగించిన వెంటనే నిశాంత మళ్ళీ ముందుకు రాబోయింది. కానీ అంతలో "నేనిప్పుడు మరో భయానకమైన హింస కాని హింస గురించి చెబుతాను"

అంటూ జనంలోంచి ఒక గంభీరమైన స్వరం వినిపించింది.

అందరూ హఠాత్తుగా స్వరం వినిపించిన దిశగా చూశారు.

జనం మధ్యలో వీల్ చైర్‌లో కూర్చుని వుంది రాజకుమారి



ఇందుమతీదేవి ఆమె వీల్ చైర్ నెట్టుకుంటూ సుభద్రాదేవి దగ్గర కొచ్చింది.

ఆమె చెప్పేది వినటం కోసం అందరూ చెవులు రిక్కించారు.

"మాది పెద్ద జమీందారీ కుటుంబం కొన్ని వందల కోట్ల సంపద మాకుంది. నన్ను ఒక పెద్ద సంస్థాధీశుడయిన రాజకుమారుకిచ్చి పెళ్ళి చేశారు.

అయితే పెళ్ళి అయి నేను అత్తవారింట అడుగుపెట్టి ఇరవై సంవత్సరాలు అక్కడే ఉన్నాను.

కానీ...కానీ...ఇరవై సంవత్సరాల్లో ఒక్కరాత్రికూడా నా భర్త నా దగ్గరకు రాలేదు నేను ప్రతిరోజూ గులాబీ నీళ్ళతో స్నానం చేసి పట్టుపీతాంబరాలు ధరించి దివ్యంగా దేవకన్యలా అలంకరించుకుని నా భర్తకోసం ఎదురు చూసేదాన్ని కానీ నా భర్త వేశ్యాగృహాల వెంటపడి తిరిగేవాడేతప్ప నా దగ్గరకు వచ్చేవాడు కాదు.

అద్భుతమయిన నా అందం, నా సౌందర్యం, నా లావణ్యం సమస్తం అడవిగాచిన వెన్నెలగా మారిపోయింది. మాడిమాయింది సొమ్మసిల్లిపోయింది. నాకు నిరీక్షణలోనే వృద్ధాప్యం వచ్చేసింది

ఒక్కసారి ఒక్కసారికూడా నేను కౌగిలి సుఖాన్ని చవిచూసి ఎరుగను. నా ఈ అందమయిన పెదవులు, నా ఈ అందమయిన బుగ్గలకు ఒక చిన్న ముద్దు స్పర్శ కూడా సోకలేదు.

ఎలాంటి హింస ఇది? ఒక్క రక్తపుబొట్టుకూడా నేలకు రాలకుండా జరిగిన హత్య ఇది.

ఈ దేశంలో మగవాడు పరమ దుర్మార్గుడు. ఈ దేశంలో స్త్రీ దిక్కులేని అనాథ!

అసలు అసలు ఈ దేశంలో ప్రతి ఇంట్లోనూ కోర్టు పెట్టి విచారించినా ఆడవాళ్ళమీద జరిగిన అత్యాచారాలు, ఘోరాల కేసులు మునిగిపోవు."

అని చెప్పి రాజకుమారి ఇందుమతీదేవి కన్నీళ్ళు తుడచుకుంటూ మౌనంగా ఉండిపోయింది.

అప్పటివరకూ మౌనంగా నిలబడిపోయిన పాండురంగారావు చటుక్కున ముందుకొచ్చాడు. ఆడవాళ్ళు విజృంభించి మాట్లాడటంతో తను వెనకబడి పోయానన్న భావం అతడిని ముందుకునెట్టింది.

"మైడియర్ జస్టిస్ సెక్స్ సమస్యలు విచారించడానికి ఇది సెక్స్ క్లినిక్ కాదు. ఇది కోర్టు ఇక్కడ ఇలా బహిరంగంగా సెక్స్ గురించి మాట్లాడటం కోర్టు పవిత్రతను అవమానించడమే అవుతుంది."

పాండురంగారావు గొంతు చింకుకున్నాడు.

"ఇకనయినా నీ తలా తోకాలేని వాదనలను ఆపుతావా మైడియర్ పిపి ఇంత చూసినా ఇంకా బుద్ధి వికసించలేదూ? హవ్వ..."

జనంలోంచి ఒక స్త్రీ ముందుకొచ్చి అంది.

"మైడియర్ జస్టిస్ ఈ సెక్స్ వాదనలను కట్టి పెట్టమని ఆదేశించి తగిన న్యాయం చేయండి జస్టిస్..."

పాండురంగారావు ఆ స్త్రీ వైపు ఆగ్రహంతో చూస్తూ అన్నాడు.

అప్పుడు సరిగ్గా ప్రశాంత కారులోంచి దిగి జనం మధ్యలో కొచ్చింది.

"జస్టిస్ సుభద్రాదేవి స్వయంగా ఒక సెక్స్ విక్టిమ్ అయినప్పుడు దీనికి ఆమె ఇంకెలా న్యాయం చెప్పగలరు. ఈ జస్టిస్ సుభద్రాదేవి భర్త ఉండి కూడా తన జీవితంలో ఒక్కరోజు కూడా సెక్స్ సుఖాన్ని అనుభవించలేదు."

ప్రశాంత స్వరం ఖంగున మోగింది. అంతే ఆ మరుక్షణం అక్కడ వున్న జనం పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడ్డారు. అందరి దృష్టి ఒకేసారి సుభద్రాదేవి మీద కేంద్రీకృతమయిపోయింది.

ఇప్పుడు ఆమె ఏం చెబుతుంది?

అంతమందిలో నిలబడివున్న న్యాయమూర్తిని అంతటి మాట అన్న ప్రశాంతకు ఆమె ఏ శిక్ష విధిస్తుంది?

అందరూ ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నారు.

సరిగ్గా అప్పుడే సుభద్రాదేవి పెదవులు నెమ్మదిగా కదిలాయి.

* * * *



నాగకుమారి తన రివాల్వర్‌ను సూటిగా కేంటీన్ యజమాని గుండెలకు గురిపెట్టింది.

ఆమె కళ్ళు రౌద్రంతో ఎర్రగా భగభగా మండిపోతున్నాయి. ఆమె అపర కాళికలా మారిపోయి ఆవేశంతో ఊగిపోసాగింది.

"బాస్టర్ అడుగు ముందుకు వేశావంటే నీ ప్రాణాలు తీస్తాను. ఖబడ్దార్...!!!"

నాగకుమారి స్వరం పిడుగుపాటులా కాలేజీ ఆవరణలో ప్రతిధ్వనించింది అప్పటికే ఎస్‌పి నాగకుమారి కాలేజీ కాంటీన్‌మీద రైడ్ చేస్తున్న వార్త కేంపస్ అంతా పాకిపోయింది.

క్లాసులో వున్న ఆడపిల్లలతో సహా లెక్చరర్లు, ఆ చుట్టుపక్కల నివశిస్తున్న సాధారణ పౌరులందరూ ఒక్కసారిగా అక్కడకు చేరుకున్నారు. చూస్తూండగానే కాంటీన్ చుట్టూ ఇసుకవేస్తే రాలనంత మంది జనం పోగయ్యారు.

"చెప్పరా...చెప్పు...ఈ బెంగాలీ హల్వాలో మత్తుమందు కలిపావా లేదా? నువ్వు సిద్ధేంద్రయోగి మనిషివి అవునా కాదా? చెప్పు..."

ఎస్‌పి నాగకుమారి గర్జించింది.

అప్పటివరకు తలవంచుకుని నిలుచుని వున్న కేంటీన్ యజమాని నెమ్మదిగా తల పైకెత్తి నాగకుమారివైపు చూశాడు.

అతడి కళ్ళల్లో ఏ కోశానా భయంలేదు. పట్టుబడిపోయానన్న బెదురుకూడా లేదు.

పైగా అతడి కళ్ళల్లో అంతులేని నిర్లక్ష్యం, పెదవులమీద వెటకారంతో కూడుకున్న నవ్వును నాగకుమారి వెంటనే గమనించింది

"చెప్పరా బాస్టర్డ్ చెప్పు...చెబుతావా? లేదా?" నాగకుమారి మరోసారి గర్జించింది.

"ఏం చెప్పాలి?"

అతను నిర్లక్ష్యంగా చూస్తూ అడిగాడు.

"ఇప్పటివరకు నేనడిగిన ప్రశ్నలు నీకు వినిపించలేదా?"

"విన్నాను...మైడియర్ ఎస్‌పీ...కాని మతిభ్రమించిన మీ ప్రశ్న

లకు మతివున్న నేను ఎలా సమాధానం చెప్పగలను?" వెటకారంగా అన్నాడతను.

"యూ...సౌంద్రల్...నాకు మతిభ్రమించిందా? యూ...డెవిల్! నువ్వు మాటలతో చెబితే వినేవాడివికావు. మానవరక్తాన్ని రుచి మరిగిన నీలాంటి రాక్షసుడితో ఎలా మాట్లాడాలో నాకు తెలుసు..."

అంటూ నాగకుమారి తన బూటు కాలితో అతడి డొక్కలో ఒక్క తన్ను తన్నింది.

ఆ దెబ్బ ఎంత శక్తివంతంగా వుందంటే కేంటీన్ యజమాని ఆ దెబ్బకు పది అడుగుల దూరంలో వెళ్ళి పడి అయిదు నిముషాలవరకూ పైకి లేవలేకపోయాడు. అతడు పొట్ట చేత్తో పట్టుకుని మూల్గుతూ వుండి పోయాడు.

"బాస్టర్డ్! పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళి నిన్ను లాకప్‌లో పెట్టి నీ మీద థర్డ్ డిగ్రీ ప్రయోగించి నీ చేత నేను నిజాన్ని కక్కించగలను. కానీ అంతకంటే ముందుగా ఈ జన సమూహం ముందు నీ నోటివెంట నిజాన్ని చెప్పించాలి వీళ్ళందరూ వినాలి.

నువ్వూ, నీలాంటి దుర్మార్గులు ఎందరో ఆ పిశాచి సిద్ధేంద్రయోగితో చేరిపోయి ఎందరో అమాయకులయిన ఆడపిల్లలమీద విషపూరితమయిన మత్తుమందును ప్రయోగించి అన్యాయంగా చంపుతున్నారు. మీ పాపపు ఆలోచనల కారణంగా ఎందరో అభం శుభం తెలియని ఆడపిల్లలు రక్తం కక్కుకుని చనిపోయారు.

చెప్పు...చెప్పరా...నువ్వూ, నీ ముఠా,నీ సిద్ధేంద్రయోగి చేస్తున్న రక్తపాతాన్ని గురించి చెప్పరా...బాస్టర్డ్!"

నాగకుమారి కేంటీన్ యజమాని దగ్గరకు వస్తూ అడిగింది. ఆమె మరోసారి అతడి డొక్కలో తన్నబోయింది.

కానీ అంతలో కిందపడి మూలుగుతున్న అతను హఠాత్తుగా లేచి నిలుచున్నాడు. అతడు సూటిగా నాగకుమారి కళ్ళలోకి చూశాడు.



అతడి కళ్ళు ద్వేషంతో మండిపడుతున్నాయి. అతడు పగబట్టిన పాములా బుసకొడుతూ అన్నాడు.

"ఎస్పీ...నామీద చేయి చేసుకుని నువ్వు నీ ప్రాణాలకు ముప్పు కొనితెచ్చుకున్నావు. నువ్వు నన్ను ఒక్క దెబ్బ కొట్టావు. ఇప్పుడు నేను నిన్ను ఏం చేస్తానో చూడు."

కేంటీన్ యజమాని అరిచాడు.

నాగకుమారి ఈసారి తన రివాల్వర్‌ను అతడి కణతలకు ఆనించింది.

కానీ ఆలోగానే అతడు "ఒరేయ్" అని దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు.

అంతే ఆ మరుక్షణం పదిమంది వస్తాదుల్లా వున్న వ్యక్తులు కేంటీన్ వెనుకభాగం నుంచి పెద్ద పెద్ద లాఠీలతో పరుగెత్తుకుని వచ్చారు.

వాళ్ళను చూడగానే కేంటీన్ చుట్టూ ఉన్న ఆడపిల్లలు భయంతో వెనక్కు జరిగిపోయారు.

నాగకుమారి తల తిప్పి ఒకే ఒక క్షణం ఆ పదిమంది వైపు చూసింది.

తరువాత ఆమె కేంటీన్ యజమాని వైపు చూసి పెద్దగా నవ్వింది.

"ఇంతేనా ఇంకా వున్నారా?"

అని ఆమె ఇంకా ఏదో అనబోతుండగా ఆ పదిమంది లాఠీలు పైకెత్తి ముందు ఒక్క అడుగు వేశారు.

"జయకాంత్..."

మరుక్షణం నాగకుమారి స్వరం మేఘగర్జనలా ప్రతిధ్వనించింది.

అప్పటివరకు జనం మధ్యలో మౌనంగా నిలబడివున్న జయకాంత్ మెరుపులా కదిలాడు. కళ్ళు తెరిచి మూసేలోగా జయకాంత్ పదిమంది

ముందు లంఘించి సింహంలా నిల్చున్నాడు. వెంటనే ఆ పదిమందికీ జయకాంత్‌కు మధ్య సంకుల సమరం ప్రారంభమయింది.

పదిమంది వస్తాదుల్లాంటి వ్యక్తులతో ఒక్క యువకుడు ఎలా తలపడగలడు? అని ముందు అందరూ భయంతో బిగుసుకుపోయారు.

మేము పదిమందిమి...అతను ఒకే ఒక్కడు అని ఆ పదిమందీ కొన్ని నిముషాలు నిర్లక్ష్యం వహించారు. అది చాలు ఒక అద్భుత ధీరుడికి. అందరూ చూస్తుండగానే జయకాంత్ పదిమందినీ మట్టి కరిపించాడు. జయకాంత్ తను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ అన్నీ ఉపయోగించాడు. సరిగ్గా పదిహేను నిముషాలయినా కాకముందే పదిమందీ అక్కడనుంచి పారిపోయారు.

అప్పటివరకూ నాగకుమారి కనీసం తల వెనక్కు తిప్పికూడా చూడలేదు. ఆమె రివాల్వార్ అలాగే కాంటీన్ యజమాని కణతలకి ఆనించి నిలుచుని వుంది.

నాగకుమారి మనిషి తన మనుషులు పదిమందిని మట్టికరిపించటం చూసిన తరువాత కాంటీన్ యజమాని కళ్ళల్లో మొట్టమొదటిసారిగా భయం ప్రవేశించింది.

"చెప్పరా చెప్పు! ఆఖరిసారిగా అడుగుతున్నాను" నాగకుమారి గర్జించింది. కానీ ఆమె ఎంత ప్రయత్నించినా కేంటీన్ యజమాని నోరు విప్పలేదు. వెంటనే నాగకుమారి ముందుకొచ్చి అతడి చేతులకు బేడీలను తగిలించింది

సరిగ్గా అప్పుడే కాలేజీ ప్రిన్సిపాల్‌తోపాటు కొందరు పాత్రికేయులు, ప్రెస్ ఫోటోగ్రాఫర్లు అక్కడకు వచ్చారు.

వాళ్ళను చూడగానే నాగకుమారి స్వరం మెగాఫోన్‌గా మారిపోయింది. ఆమె చుట్టూ వున్న ఆడపిల్లలందరికీ వినిపించే విధంగా చెప్పసాగింది.

"చాలా కాలం క్రితంనుంచి మన రాష్ట్రంలో వున్న స్త్రీలకు వ్యతిరేకంగా ఒక భయానకమయిన కుట్ర జరుగుతోంది. ఆ కుట్ర ఎవరు



చేస్తున్నారో నాకు తెలుసు. కానీ అది నిరూపించటానికి కావలసిన సాక్ష్యాధారాలు నా దగ్గర లేవు.

ఆ కుట్రలో ప్రధాన భాగంగా కాలేజీ కాంటీన్ల ద్వారా తినుబండారాల్లో అతి ప్రమాదకరమయిన మత్తుపదార్థాలను కలిపి ఆడపిల్లలకి ఇస్తున్నారు. అశుభం శుభం తెలియని ఆడపిల్లలు అవి తిని రోగగ్రస్తులై రక్తం కక్కుకుని చనిపోతున్నారు. ఇటీవలకాలంలో మన రాజధానీ నగరంలో ఎందరో కాలేజీ విద్యార్థినులు హఠాత్తుగా చనిపోవడానికి కారణం ఈ మత్తు పదార్థాలే!"

నేను ఎన్నోసార్లు ప్రయత్నించి ఈ ముఠాని పట్టుకోవడంలో విఫలమయ్యాను. ఇవ్వాళ అతి కష్టంమీద ఈ కాలేజీ కేంటీన్‌లో బెంగాలీ హల్వాలో విషపూరితమయిన మత్తుమందు కలిపి ఉందని తెలుసుకుని ఇక్కడికి వచ్చాను. నాకు అందిన సమాచారం నిజమైనదేనని ఇంతకు ముందు ఇక్కడ జరిగిన సంఘటన నిరూపించింది.

ఈ కుట్రను గురించి ఇంతకుముందే బహిరంగంగా ప్రకటిద్దామనుకున్నాను. కానీ దానికి కూడా తగిన ఆధారం కావాలి. అది ఇప్పుడు దొరికింది. కనుక ఇప్పుడు ప్రకటిస్తున్నాను.

ఈ క్షణంనుంచి ఈ నగరంలో ఉన్న ఆడపిల్లల్లో ఏ ఒక్కరూ కేంటీన్లలోకానీ బయట హోటళ్ళల్లోకానీ ఏ విధమయిన తినుబండారాలను తినవద్దు. ఎప్పుడు ఏ నిముషంలో ఏ విధంగా ఆ ముఠా ఆడపిల్లలమీద మత్తుమందును ప్రయోగిస్తుందో చెప్పలేం. కనుక ప్రతిక్షణం ఆడపిల్లలందరూ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాను.

"సరిగ్గా తొమ్మిది రోజుల్లోగా ఈ ముఠాను, ముఠా నాయకుణ్ని పట్టి ప్రజల సమక్షంలో నిలబెడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను."

అంటూ ముగించింది నాగకుమారి. తర్వాత కాలేజీ విద్యార్థినుల చేతుల్లో వున్న హల్వాను, కేంటీన్‌లో వున్న మిగిలిన హల్వాను జాగ్రత్తగా ఫోరెన్సిక్ లేబరేటరీకి పంపే ఏర్పాటుచేసి, కేంటీన్ యజమానిని తీసుకుని స్టేషన్‌కు బయలుదేరిందామె.

సిద్ధేంద్రయోగిని ఉరికంబం ఎక్కించడానికి ఆ ఒక్క ఆధారం చాలు అనుకుందామె!

* * * *

జస్టిస్ సుభద్రాదేవి పెదవులు నెమ్మదిగా విచ్చుకున్నాయి. ఆమె తప్పనిసరిగా ప్రశాంతకు కనీసం పది సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధిస్తుందని అందరూ భావించారు.

కానీ వాళ్ళ అంచనాలన్నీ తారుమారైపోయాయి.

"నేను ఈ రోజు ఒక చారిత్రాత్మకమయిన తీర్పును ఇవ్వబోతున్నాను. బహుశా ఇలాంటి తీర్పు ఇంతకుముందు ఎవరూ ఇచ్చివుండరు."

జస్టిస్ సుభద్రాదేవి స్వరం ఒక్కో మాటను ఒత్తిపలికింది. ఆమె స్వరం మహా గంభీరంగా వుంది. ఆమె అలా ప్రకటించిన మరుక్షణం కోర్టు ఆవరణలో పూర్తిగా నిశ్శబ్దం వ్యాపించింది,

సుభద్రాదేవి చెప్పబోతున్న చారిత్రాత్మకమయిన తీర్పును వినటం కోసం అందరూ చెవులు రిక్కించుకుని నిలుచున్నారు. పాత్రికేయులు రిపోర్టింగ్ నోట్‌బుక్స్ తెరిచి సిద్ధంగా వున్నారు.

అప్పుడు సుభద్రాదేవి మళ్ళీ ప్రారంభించింది.

"ఈ తీర్పు చారిత్రకమైనది ఎలా అవుతుందంటే ఏ న్యాయమూర్తీ ఇలా హఠాత్తుగా తీర్పు చెప్పదు. చెప్పినా ఇలా కోర్టు ఆవరణ బయట అసలే చెప్పదు.

ఈ పురుషాధిక్య సమాజంలో స్త్రీ నాలుగుగోడలమధ్య బందీ అయిపున్న విధంగానే న్యాయం, తీర్పులు కూడా కోర్టు నాలుగ్గోడల మధ్య బంధింపబడివున్నాయి. నిజంగా...నిజంగా... నిజంగానే ఈ దేశంలో స్త్రీకి జరుగుతున్న అన్యాయాల్ని గురించి విచారించాలంటే ఒక్కో ఇంట్లో ఒక్కో కోర్టు నెలకొల్పవల్సివస్తుంది. న్యాయస్థానంవరకు స్త్రీలు రావడం కాదు. న్యాయస్థానాలే బాధితులయిన స్త్రీలను వెతుక్కుంటూ



వెళితే తప్ప ఈ దేశంలో స్త్రీకి న్యాయం జరగదు కానీ అలా చేయించగలవారు ఎవరు?

ఈ దేశంలో న్యాయం ఒక మృగ తృష్ణ! ఈ దేశంలో న్యాయం ఒక అందని పండు ఈ దేశం న్యాయం ధనికుల, రాజకీయ నాయకుల బానిస, దాసి.

నేను ఎంత న్యాయమూర్తినయినా నేనూ స్త్రీనే! ఈ స్త్రీ న్యాయమూర్తి చెబితే ఇక్కడ న్యాయం ఒక్క అడుగుకూడా ముందుకు కదలదని నాకు తెలుసు

అయినా నేను ఈ రోజు, కనీసం ఈ ఒక్కరోజు న్యాయాన్ని కోర్టు నాలుగ్గోడలమధ్య నుంచి విడిపించి బయటకు తీసుకొని వస్తున్నాను.

ఇప్పుడు నా తీర్పు ఏమిటంటే నేను నిశాంత, ప్రశాంతలకు వ్యతిరేకంగా ఈ పురుషాధిక్య సమాజంలో ఫైల్ చేసిన కేసును కొట్టివేస్తూ నిశాంతకు, ప్రశాంతకు పూర్తి ఆదరణతో కూడుకున్న స్వేచ్ఛను కల్పిస్తున్నాను.

యుగయుగాలుగా స్త్రీకి ఏ విధమయిన రక్షణ కల్పించకపోయినా సమాజానికి హంతకురాలయిన స్త్రీని సైతం నిందించే హక్కు, యోగ్యత అధికారం లేదు.

పురుషుడితో వైవాహిక జీవితం పాములపుట్టలో నివాసంగా, పులి గుహలో ప్రవేశంగా మారిపోయినవేళ స్త్రీ తప్పనిసరిగా పురుషుడినే పెళ్ళి చేసుకుంటే వారిని కించపరిచే అధికారంగానీ, ఈ వ్యవస్థకు లేదు.

అసలు స్త్రీ ముందు తలెత్తుకుని నిలబడి మాట్లాడే అర్హతను ఈ పురుషాధిక్య సమాజం ఏనాడో కోల్పోయింది.

పురుషుడితో సహజీవనంలో రక్షణ, భద్రత లేనప్పుడు లైంగిక జీవితాన్ని త్యజించి, ఒక స్త్రీ మరో స్త్రీని వివాహం చేసుకోవడం నేరం కాదు. దాన్ని నేరం అని నిర్వచించే అధికారం ఈ న్యాయస్థానాలకులేదు ఈ రాజ్యాంగానికి లేదు.

పైగా ఒక స్త్రీ పురుషుడ్ని చూసి ఒక రాక్షసుడ్ని చూసినట్లుగా

భయపడి మరో స్త్రీని పెళ్ళి చేసుకుని కనీసం ప్రాణాల్ని దక్కించుకుందామనే నిర్ణయానికి రావడం యావత్ పురుష ప్రపంచం సిగ్గుపడాల్సిన విషయం.

అందుకే...అందుకే... నేను నిశాంతను, ప్రశాంతను సకల మర్యాదలతో స్వేచ్ఛగా జీవించమని ఆశీర్వదిస్తున్నాను.

ఎన్ని అలలువచ్చి తలలు బాదుకున్నా శిలలు కరగనట్టే ఎవరు ఎంతగా చెప్పినా ఈ పురుష సమాజం మారదు. పురుషులు మారరు కానీ ఈ పురుషులందర్నీ నిశాంత, ప్రశాంతలాంటి స్త్రీలు ఏదో ఒకరోజు పూర్తిగా లొంగతీసి తగిన బుద్ధి చెబుతారు.

స్త్రీశక్తిముందు పురుషుడి శక్తి సింధువు ముందు బిందువు వంటిది. స్త్రీ సముద్రం, తనలో వున్న దయ, కరుణల కారణంగా అన్నీ సహిస్తూ భరిస్తూ, ఘోషిస్తూ తనలో తానే లుంగలు చుట్టుకుని రోదిస్తుంది.

కానీ...కానీ...ఈ స్త్రీ అనేది సముద్రంలా సదా ఇలా వుండదు. ఆ సముద్రంలో భయానకమయిన తుఫాన్ ఉద్భవించి, ఈ పురుష ప్రపంచాన్ని సమూలంగా తుడిచిపెట్టకముందే కళ్ళు తెరవమని హెచ్చరిస్తున్నాను."

అంటూ ధీరగంభీరస్వరంతో పలికి అక్కడనుంచి నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ ముందుకు వెళ్ళిపోయింది.

సుభద్రాదేవి అక్కడనుంచి నిష్క్రమించిన మరుక్షణం పాత్రికేయులు ప్రశాంతను చుట్టుముట్టారు.

"సుభద్రాదేవి చెప్పిన తీర్పు చాలాబాగుంది. కానీ మీరు చెప్పిన సెక్స్ సమస్య మాత్రం అలాగే వుండిపోయింది. స్త్రీజాతికి సంబంధించిన మరేదో పెద్దకష్టం దీంతో ముడిపడివుందని మాకనిపిస్తోంది.

సుభద్రాదేవి ఒక్కరోజుకూడా సెక్స్ సుఖాన్ని అనుభవించలేదని మీరు బహిరంగా చెప్పారు. దీనివెనుక ఉన్న అసలు రహస్యమేమిటో చెబుతారా?"

అందరూ ఒకేసారి ఆమెవైపు చూశారు. ఆ మరుక్షణం "సూపర్



పాపులర్ రైటర్ రేణుకాదేవి...రేణుకాదేవి..." అంటూ ఒక్కసారిగా జనంలో కలకలం చెలరేగింది.

ఆంధ్రదేశంలో రేణుకాదేవి నవలలు చదవనివారు బహు అరుదుగా ఉంటారు. ఆంధ్రదేశంలో ఆమెకు లక్షమంది అభిమానులున్నారు ఆమె కనిపిస్తే అభిమానులు ఆటోగ్రాఫుల కోసం క్యూలో నుంచుంటారు.

"నేను మోస్ట్ పాపులర్ రచయిత్రిని గనుక ఈ సమస్యకు సమాధానం నేను నా జీవితంలోంచే చెబుతాను" అంటూ రేణుకాదేవి గత స్మృతుల్లోకి పారిపోయింది.

* * * *

రేణుకాదేవి భర్తపేరు ప్రకాశరావు. అతను ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తాగా పనిచేస్తూ ఉండేవాడు.

వివాహం జరిగే రోజుకి రేణుక నాలుగు నవలలు రాసి నాలుగు ప్రముఖ పత్రికలకు పంపించింది. అటు ఆమె వివాహం జరిగింది. ఇటు అనుకోని విధంగా నాలుగు పత్రికలూ ఆమె నవలలను ఒకేసారి సీరియల్‌గా అచ్చువేయ నారంభించాయి.

సరిగ్గా పెళ్ళి జరిగిన మూడు నెలల్లో రేణుకాదేవి ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రిగా మారిపోయింది

వరదలా ఆమె ఇంటికి అభిమానులు రాసాగారు. ఎక్కడ చూసినా రేణుకాదేవి పేరే వినిపించసాగింది.

ఒకరోజు ఇద్దరు ప్రముఖ చలనచిత్ర నిర్మాతలు ఆమె నవలలు సినిమాలుగా తీస్తామని వచ్చారు.

ఆ రోజు రాత్రి ప్రారంభమయింది ఆమె జీవితంలో సమస్య. ఆ రాత్రిని ఆమె ఎన్నటికీ మర్చిపోదు.

ఆ రోజురాత్రి ఆమె యథావిధిగా భర్తదగ్గరకు చేరింది. ప్రకాశరావు ఆమెలా పాపులర్ రచయిత గొప్పవాడు కాకపోవచ్చు. కానీ చాలా మంచివాడు, సహృదయుడు. అందుకే రేణుకాదేవి అతన్ని బాగానే ఇష్టపడేది.

పెళ్ళి జరిగిన మూడు నెలల తరువాత ఆ రోజు మొదటిసారిగా

UNIQUE LIBRARY
MALLAKUNTA, HYDERABAD



ప్రకాశరావు ఆమెను కౌగిట్లోకి తీసుకుంటూ కంపించాడు. అతను ఆమెను అనుభవించటంలో పూర్తిగా విఫలమైపోయాడు

ఆ రోజు సంఘటనకు రేణుకాదేవి అంతగా ప్రాధాన్యత నివ్వలేదు. కానీ ప్రకాశరావు ఆ రోజు మొదలుకుని వరుసగా నెలరోజులు అలాగే ప్రవర్తించాడు తరువాత ఆమెను దగ్గరకు తీసుకోవడమే మానేశాడు. ఒకే బెడ్ మీద వున్నా ప్రకాశరావు రేణుకాదేవికి దూరంగా ముడుచుకుని పడుకునేవాడు. అంతటి పాపులర్ రైటర్ కూడా ప్రకాశరావు ప్రవర్తనకు కారణం ఏమిటో ఊహించలేకపోయింది.

రెండు సంవత్సరాలు అలాగే గడిచిపోయాయి చివరకు ఆమె ఒక స్నేహితురాలి ప్రోద్బలంతో ప్రముఖ సెక్సాలజిస్ట్ ప్రొఫెసర్ జ్ఞానమూర్తి దగ్గరకు వెళ్ళి తన సమస్యను గురించి వివరంగా ఆయనకు చెప్పింది.

అంతా విన్న తరువాత ఆయన మరునాడు ప్రకాశరావును తన క్లినిక్‌కు పిలిపించాడు. అతడితో రెండు రోజులపాటు మాట్లాడాడు.

ఎన్ని రకాలుగా చెప్పినా ప్రకాశరావు అన్ని సందర్భాల్లోనూ ఒకే ఒకమాట అన్నాడు.

"నేను నపుంసకుణ్ని అయిపోయాను ప్రొఫెసర్‌గారూ... ఇక నేను ఏ స్త్రీనీ అనుభవించలేను" అని ఆవేదనతో చెప్పాడు.

"మీ అభిప్రాయం పొరపాటు. మీరు నపుంసకులు కాదు కాలేరు అని నేను నిరూపిస్తాను. అయితే మీరు ఈ ఒక్కరాత్రి నేను చెప్పినట్టు చేయాలి."

"ఏం చేయాలి?"

"ఈ ఒక్కరాత్రికి మీరు మరో స్త్రీతో గడపాలి."

"మరో స్త్రీతోనా? అదీ లైంగిక సంబంధమా? భార్య ఉండగానా!" హతాశుడైపోతూ అడిగాడు ప్రకాశరావు.

"అవును ఇది వైద్య ప్రక్రియ! ఇందులో శీలం, భార్యకు ద్రోహం వంటి పదాలకు తావులేదు. ఇది పూర్తిగా వైద్య ప్రక్రియ! ఇందులో మీరు విజయం సాధిస్తే మీ జీవితం, మీ భార్య జీవితంకూడా



సుఖమయంగా మారిపోతాయి దయచేసి అంగీకరించండి. నేను మీరు నపుంసకులు కాదని నిరూపిస్తాను."

వివరించాడు జ్ఞానమూర్తి. ముందు ప్రకాశరావు అందుకు అంగీకరించలేదు ఎన్నోసార్లు చెప్పిన తరువాత చివరకు అంగీకరించాడు. ఆ రాత్రే ప్రయోగం ప్రారంభమయింది

* * * *

ఆ రాత్రి ప్రకాశరావు ఆ గదిలోకి అడుగుపెట్టాడు. ఆ గదిలో లీలగా, మధురాతి మధురంగా సంగీతం వినిపిస్తోంది. గదిలో జీరోవాట్స్ బల్బు మాత్రమే వెలుగుతోంది. ఆ గుడ్డి వెలుతురులో ఆ గది స్పష్టంగా కనిపించడం లేదు.

జ్ఞానమూర్తి క్లినిక్‌లోనే ప్రత్యేకమయిన గది అది. ప్రకాశరావు కళ్ళు చిట్లించుకుని ముందుకు చూశాడు.

గది మధ్యలో విశాలమయిన ఫోమ్‌బెడ్ పరచి ఉంది. ఆ బెడ్‌మీద ఒక స్త్రీ పూర్తి నగ్నంగా పడుకుని వుంది ఆమె ముఖం స్పష్టంగా కనిపించడం లేదు. కానీ అంత గుడ్డి వెలుతురులోకూడా ఆమె చాలా అందమయిన యువతని ఆమె శరీరపు ఒంపు సొంపులను బట్టి తెలిసిపోతోంది.

ప్రకాశరావు నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ ఆ బెడ్ దగ్గరకు నడిచాడు. సరిగ్గా అప్పుడే ఆ గదిలోని జీరో వోల్ట్స్ బల్బుకూడా ఆరిపోయి గదినిండా చిక్కటి చీకటి వ్యాపించింది

ఆ మరుక్షణం బెడ్‌మీద పడుకుని ఉన్న స్త్రీ ప్రకాశరావు చేయి పట్టుకుని తనమీదకు లాక్కుంటే ప్రకాశరావు హటాత్ పరిణామానికి ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు.

వెచ్చటి స్పర్శ. ఆ యువతి నగ్న శరీరంలోంచి అద్భుతమయిన పరిమళం వస్తోంది.

ప్రకాశరావు కొద్ది నిమిషాలు బెరుకుగా వుండిపోయాడు.

యువతి దాదాపు అరగంట ప్రకాశరావుని కౌగలించుకుని అలాగే ఉండిపోయింది.

చాలాసేపు గడిచిన తరువాత హఠాత్తుగా ప్రకాశరావులో చలనం ప్రారంభమయింది.

అంతకుముందు రేణుకాదేవిని కౌగలించుకున్నప్పుడు అతడిలో పురుషత్వం మేల్కొనేదికాదు. కానీ అప్పుడు గుర్తు తెలియని యువతి పరిష్వంగంలో అతడి పురుషత్వం పూర్తిగా మేల్కొంది. ప్రకాశరావు ముందు తను నపుంసకుణ్ని కానందుకు ఆనందించాడు. తరువాత ఆ యువతిని హాయిగా అనుభవించాడు. అర్ధరాత్రి దాటిపోయింది. అప్పుడు అతనికి పూర్తిగా తను పురుషుణ్నే అని రుజువైపోయింది.

అర్ధరాత్రి దాటిన తరువాత ఆ యువతికి థాంక్స్ చెప్పాలని ప్రకాశరావు లేచి కూర్చున్నాడు.

సరిగ్గా అప్పుడే ఆ గదిలో లైట్లన్నీ ఒక్కసారిగా వెలిగాయి. గదిలో ఒకేసారి దేదీప్యమానంగా వెలుగు ప్రసరించింది.

ప్రకాశరావు తలతిప్పి బెడ్‌మీద తన కౌగిట్లో ఉన్న యువతివైపు చూశాడు. అంతే ఆ మరుక్షణం దాదాపు కెవ్వున అరచినంతపని చేశాడు.

యువతి మరెవరో కాదు రేణుకాదేవి. అక్షరాలా అతని భార్య రేణుకాదేవి.

ఆ విచిత్రం ఎలా జరిగింది. ప్రకాశరావు దిగ్భ్రాంతితో రేణుకాదేవి ముఖంలోకి చూస్తుండిపోయాడు.

ప్రొఫెసర్ జ్ఞానమూర్తి ముఖం గంభీరంగా ఉంది. ఆయన పెదవులపై విజయంతో కూడుకున్న నిశ్శబ్ద దరహాసం వుంది. కానీ ఆయన కళ్ళు మాత్రం పూర్తిగా విషాదంతో నిండిపోయి వున్నాయి.

అప్పటికే ఆయన టేబుల్ ఎదురుగా వున్న కుర్చీల్లో తన భర్తతో కలిసి కూర్చునివుంది రేణుకాదేవి. ఆమె భర్త ఇంకా దిగ్భ్రాంతిలోంచి తేరుకోలేదు.

రేణుకాదేవి మాత్రం దీక్షగా జ్ఞానమూర్తి ముఖంలోకే చూస్తోంది. జ్ఞానమూర్తి కళ్ళల్లో విషాదం ఎందుకుందో ఆమెకు తెలుసు. అందుకే ఆ విషాదాన్ని గమనించి ఆమె హృదయం బాధతో బరువెక్కింది.



యుగయుగాల బాధ అది!

ఆ బాధకు అర్థం స్త్రీలకు, స్త్రీ హృదయాన్ని చదవగలిగిన జ్ఞానమూర్తి వంటి కరుణామూర్తులకు మాత్రమే తెలుస్తుంది.

రేణుకాదేవి భర్త ముఖంలో ఉన్న ప్రశ్నల పరంపరను జ్ఞానమూర్తి స్పష్టంగా చదవగలుగుతున్నాడు.

అయినా ఆయన ఎందుకో చాలాసేపు మౌనంగా వుండిపోయాడు.

"సర్..."

వాళ్ళమధ్య పేరుకుపోయి వున్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ రేణుకాదేవి భర్త ఒక పెద్ద ప్రశ్నను జ్ఞానమూర్తి ముందుంచబోయాడు.

"చెబుతాను...మీ సందేహాలకు సమాధానం చెబుతాను. ఈ రాత్రి నేను మీ ఇద్దరితో జరిపిన ప్రయోగం విజయవంతమైనందుకు ఆనందించవలసిందిపోయి నేను విషాదంగా ఎందుకున్నానా అని మీకు ఆశ్చర్యంకూడా కలిగివుంటుంది.

వాస్తవానికి ఇదొక విజయం కాదు. కనీసం విజయం వంటిదికూడా కాదు. ఎందుకంటే ఒక ప్రబల శత్రువుమీద పోరాటం జరిపి విజయం సాధిస్తే దాన్ని మాత్రమే విజయం అని భావించవచ్చు. కానీ వ్యవస్థలో మగవాడు చేతులారా కొని తెచ్చుకున్న ఒక దురదృష్టకరమయిన దుస్థిత మీద ఒక దురహంకార నీడమీద యుద్ధం ఏమిటి? విజయం ఏమిటి? ఇదంతా ఒక అంధకార బంధురమయిన విషాదం. మగవాడి స్వయం కృతాపరాధం స్త్రీ జాతికి శాపం."

పెద్దగా నిట్టూర్చాడు జ్ఞానమూర్తి.

ఆయన చెప్పింది బొత్తిగా బోధపడక ఆయనవైపు మరింత దిగ్భ్రాంతికి లోనవుతూ చూశాడు రేణుకాదేవి భర్త. జ్ఞానమూర్తి నోటివెంట వెలువడిన ఒక్కొక్క మాట ఒక్కొక్క పర్వత శిఖరం కన్నా అధికంగా బరువుగా వుందనిమాత్రం అతడు తెలుసుకున్నాడు. అయితే ఆ బరువుకి అర్థాన్ని తెలుసుకునే శక్తి అతడికి లేదు అతడొక్కడేకాదు ఈ వ్యవస్థకు తామే అధినాథులమని భావిస్తున్న అనేకమంది పురుషులకు తెలియదు.

"వినండి! మిస్టర్! వినండి! మీరు నా మాటలు శ్రద్ధగా విని ఈ పురుష దురహంకార వ్యవస్థముందు నిలబడి ఈ నిజాన్ని ఎలుగెత్తి చాటండి.

ఈ వ్యవస్థలో స్త్రీ చదువు లేనందువల్ల, శక్తిలేనందువల్ల, అధికారం లేనందువల్ల ఘోరంగా నష్టపోతుందని కొందరు అంటూంటారు కానీ...కానీ అదొక్కటే నిజంకాదు. ఈ వ్యవస్థలో స్త్రీ గొప్ప చదువు చదువుకోవటంవల్ల, గొప్ప అధికారాన్ని, గొప్ప పదవిని సంపాదించుకోవటంవల్ల కూడా నష్టపోతోంది.

ఈ వ్యవస్థలో ఏది ఎప్పుడు ఎలా జరిగినా దానివల్ల నష్టపోయేది ముందుగా స్త్రీయే!

అసలు విషయం అసలు సమస్య ఇప్పుడు చెప్పనా? మీరు మీ భార్యను అనుభవించలేకపోవడానికి కారణం మీకు తెలియకుండానే మీలో వున్న ఇన్‌ఫీరియారిటీ ఆత్మన్యూనత ఒక్కటే ప్రధానమయిన కారణం!

ఈ సమాజంలో అన్నివిధాలా స్త్రీ కన్నా పురుషుడే గొప్పవాడని యుగయుగాలుగా చెబుతున్నారు. ఆ మాట మగవాళ్ళందరి రక్తంలో జీర్ణించుకుపోయింది. మీరూ ఆ మగవాళ్ళలోనివారే గనుక మీ భార్యకన్నా మీరే గొప్ప అన్న భావం మీలో పాతుకుపోయి వుంది.

అయితే హఠాత్తుగా మీ భార్య అద్భుతమయిన ప్రతిభను ప్రదర్శించి గొప్ప రచయిత్రి అయిపోయింది. ఎక్కడవిన్నా ఆమె పేరే! ఎక్కడ చూసినా ఆమె అభిమానులే! ఆంధ్రదేశంలో నలుమూలలా ఆమె కీర్తి ప్రతిష్ఠలు విస్తరించాయి. ఆమె పేరు సూర్యబింబంలా ప్రకాశించసాగింది.

అదిగో ఆ వెలుగు చూసి మీలో ఉన్న 'ఆమెకన్నా మీరే గొప్ప' అన్న నమ్మకం పునాదులతో సహా కదిలిపోయింది. మీ అంతరంగంలో వున్న మీ శక్తులన్నీ ఆమె ప్రతిష్ఠముందు దిగదుడుపుగా తయారయ్యాయి.

ఇదిగో ఈ అంశమే మీలో హఠాత్తుగా ఆత్మన్యూనతను సృష్టించింది



తన ఎదురుగా వున్న స్త్రీ ఆమె భార్య కావచ్చు, కాకపోవచ్చు కానీ ఆమె తనకన్నా గొప్పదని ఎప్పుడు తెలుస్తుందో ఆ మరుక్షణం మగవాడు ఆమెను చూసి కంపించిపోతాడు. తన అధిక్యత కూలిపోయి తనకేదో ఘోర పరాజయం ఘోర పరాభవం జరిగినట్లు భావిస్తాడు.

ఆ స్త్రీ భార్య అయితే... భర్త అనే మగవాడు పడకగదిలో ఆమెను అనుభవించలేడు. ఇన్‌ఫీరియారిటీ కారణంగా, భయం భయంగా అతనిలోని పురుషత్వం మరుగున పడిపోతుంది. తనకన్నా గొప్పదయిన స్త్రీని శారీరకంగా అనుభవించడానికి ప్రతి మగవాడూ భయపడతాడు ఇది నిజం.

మీలో జరిగింది కూడా అదే! మీ భార్య మీ కన్నా గొప్పది అయిపోగానే ఆమెను తాకితే మీలో సెక్స్ కోరికలు నిద్రలేవకపోగా మీలో అంగస్తంభనే పూర్తిగా లేకుండా పోయింది. దాంతో మీరు ఆమెకు దూరంగా ఉండిపోసాగారు మీకు నపుంసకత్వం వచ్చిందని కూడా భావించారు.

అదే రాత్రి అంధకారంలో మీ కౌగిట్లో ఉన్నది మీ భార్య కాకపోవడంవల్ల మీలో భయం లేదు. ఇన్‌ఫీరియారిటీ లేదు. అందుకే మీలో పురుషత్వం సంపూర్ణంగా మేల్కొని మీరు ఆమెను అనుభవించగలిగారు"

అంటూ జ్ఞానమూర్తి పెద్దగా నిట్టూర్చాడు. రేణుకాదేవి భర్త అంతా విన్న తర్వాత సూటిగా జ్ఞానమూర్తి ముఖంలోకి చూడలేక తల వంచుకుని కూర్చున్నాడు. అతడిలో అంతులేని సంఘర్షణ ప్రారంభమయింది

జ్ఞానమూర్తి ఒక్కక్షణం అతడివైపు చూసి మళ్ళీ ప్రారంభించాడు.

"ఇప్పటికైనా...ఇప్పటికైనా మీలో ఇన్‌ఫీరియారిటీని వదిలిపెట్టి మీ భార్యను పూర్తిగా శాపవిముక్తురాలిని చేయండి. మీ ఇద్దరిలో ఎవరు గొప్ప అన్న భావాన్ని తీసి పారేయండి. మీ రిద్దరూ భార్యాభర్తలు. ఇద్దరూ జీవిత సమాన భాగస్వాములు. ముఖ్యంగా మీరిద్దరూ మనుషులు

అన్న భావాన్ని పెంపొందించుకోండి. ఒక పురుషుడు తన భార్యకు చదువు రాదని ఈసడించి హింసించడం ఎంత నేరమో, మరో పురుషుడు తన భార్య తనకన్నా గొప్పదని భావించి ఆమెను దూరంగా వుంచటం కూడా అంతే నేరం. ఇదే పెద్ద హింస. ఇది మగవాడు చేతులారా కొని తెచ్చుకుంటున్న రుగ్మత. దయచేసి ఈ దురదృష్టకరమయిన రుగ్మత నుంచి బయటపడండి. మీ భార్యను శారీరకంగా, మానసికంగా సుఖ పెట్టండి.

తన భర్త గొప్పవాడైతే స్త్రీ ఆ విషయాన్ని నలుగురికీ గొప్పగా చెప్పుకుంటుంది. అదే తన భార్య గొప్పదైతే మగవాడు కూడా ఆమె గురించి గొప్పగా చెప్పుకోగలగాలి అమెను చూసి గర్వించాలి. అలాంటి సహృదయత లేనినాడు మగవాడు మనిషిగా మిగలడు."

అంటూ ముగించాడు జ్ఞానమూర్తి.

రెండు నిముషాల మౌనం తర్వాత రేణుకాదేవి భర్త తల పైకెత్తి జ్ఞానమూర్తి ముఖంలోకి చూశాడు.

"మీరు చెప్పింది అక్షరాలా నిజం సర్! నేను ఈ క్షణంనుంచి నాలో ఉన్న పురుష దురహంకారాన్ని సమూలంగా పెకిలించి పారేస్తున్నాను మీ ఆశీస్సులతో ఈ క్షణంనుంచి నా భార్యను ప్రేమగా చూసుకుంటాను"

శపథం చేస్తున్నట్టుగా అన్నాడతను.

అంతటి రచయిత్రి రేణుకాదేవి భర్త మాటలు విని పులకించిపోయింది. ఆ రోజునుంచి వాళ్ళ జీవితం వెలుగుతో నిండిపోయింది.

* * * *

"జస్టిస్ సుభద్రాదేవి కథ కూడా ఇంతే. ఆమె జస్టిస్ కావటం ఆమె వ్యక్తిగత జీవితానికి శాపంగా పరిణమించింది. ఆమె భర్త ఇన్‌ఫీరియారిటీ లోంచి బయటపడలేకపోయాడు."

చెప్పింది ప్రశాంత. ఆమె స్వరం చాలా బలహీనంగా మారిపోయింది. జీవేందర్ ఆమె శరీరంలోకి ఎక్కించిన మత్తుమందు ఆమెరక్తాన్ని నెమ్మది నెమ్మదిగా కలుషితం చేయనారంభించింది.



"జస్టిస్ సుభద్రాదేవి భర్తను కూడా ప్రొఫెసర్ జ్ఞానమూర్తి దగ్గరకు తీసుకుని వెళ్ళవచ్చు కదా"

అంతలో పత్రికా విలేకర్లలోంచి ఎవరో ప్రశ్నించారు.

ఆ ప్రశ్న వినగానే నిశాంత పెదవులమీద విషాదంతో కూడుకున్న ఒక చిన్న నవ్వు వెలిసింది. ఆమె కనురెప్పల కింద అశ్రుకెరటం నిద్ర లేచింది.

"అతడు జస్టిస్ సుభద్రాదేవిని న్యాయమూర్తిగా చూసి తట్టుకోలేక ఇంట్లోంచి ఎటో వెళ్ళిపోయాడు. ఎడారిలో వసంతంలా, మరుభూమిలో గులాబీలా, గ్రీష్మంలో మంచుబిందువులా జస్టిస్ సుభద్రాదేవి భర్త లేక పిల్లలు లేక ఒంటరిగా మిగిలిపోయింది"

సజల నేత్రాలతో చెప్పింది నిశాంత.

అది వినగానే అందరి హృదయాల్లోనూ ఎవరో ఒక్కసారి ఖడ్గాన్ని దించినట్లు బాధతో తల్లడిల్లిపోయారు.

ఈ వ్యవస్థలో స్త్రీ బ్రతుకు ఏమిటి?

సగం కన్నీరు! సగం మున్నీరు!!

సరిగ్గా అప్పుడే ఆ స్త్రీ విషాద స్వరంతో మళ్ళీ పాటను ఎత్తుకుంది.

తాగు తాగు చెల్లెలా చల్లని కన్నీళ్ళు
తాగు తాగు చెల్లెలా మెల్లని కన్నీళ్ళు...!

* * * *

సిద్ధేంద్రయోగి ఆశ్రమంలో అదొక విశాలమైన హాలు. సిద్ధేంద్రయోగి మధ్యలో వున్న పెద్ద సింహాసనమ్మీద కూర్చుని వున్నాడు. అతడి చుట్టూ ఉన్న కుర్చీల్లో హోం మినిస్టర్, కమిషనర్, ఇతర ప్రభుత్వ అధికారులు కూర్చుని వున్నారు.

అందరి ముఖాల్లోనూ అంతులేని ఆందోళన ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందరి ముఖాల్లోనూ భయం తాలూకు చీకటి నీడలు అలుముకుని ఉన్నాయి.

"ఆ...ఆడజంతువు నాగకుమారిని ఎప్పుడో సర్వీస్‌లోంచి డిస్ట్

చేసి పారేస్తానంటే మీరే అడ్డుపడ్డారు భగవాన్...ఇప్పుడు చూడండి అది ఎంత పని చేసిందో. ఆ కేంటీన్ యజమాని తన నోరు విప్పితే మనందరి పేర్లు రచ్చకెక్కుతాయి. నా పదవి, నా అధికారం సమస్తం చేజారి పోతుంది."

హోం మినిష్టర్ సగం భయం, సగం క్రూరత్వం నిండిన స్వరంతో చెప్పాడు.

సిద్ధేంద్రయోగి కళ్ళు తిప్పి హోం మినిస్టర్ వైపు చూశాడు. తర్వాత అతడు చుట్టూ కూర్చుని వున్న వారందరివైపు చూశాడు.

"అవును భగవాన్! ఇది డేంజర్...మన మందరం ప్రమాదంలో వున్నాం. ఆ నాగకుమారి ప్రాణాన్నయినా వదులుకుంటుంది కానీ తన ఆశయాన్ని వదులుకోదు. ముందునుంచీ మేం భయపడుతూనే వున్నాం కానీ మీరు ఉన్నారు కదా ఏదో ఒక మహిమ చూపించి దాన్ని అణగ దొక్కుతారని భావించాం. కానీ..." కమీషనర్ ఆపై మాట్లాడలేక పోయాడు.

అంతా విని రెండు నిముషాలు మౌనంగా ఉండిపోయాడు సిద్ధేంద్ర యోగి. ఆ తర్వాత అతడు ఒక్కసారిగా పెద్ద వికటాట్టహాసం చేశాడు. అతడి నవ్వు చూసి అందరూ ఉలిక్కిపడ్డారు

"సమస్త స్త్రీ జాతిని సర్వనాశనం చేయడానికి ఉద్భవించిన నన్ను ఒక అడది...ఒకే ఒక్క ఆడదాని పేరు చెప్పి మీరందరూ భయపెట్టాలని చూస్తున్నారు. నేను భగవత్స్వరూపుడ్ని. నేను సర్వాంతర్యామిని అన్న నిజాన్ని మర్చిపోయి మీరు భయపడి నన్ను భయపెట్టాలని చూస్తున్నారు.

నేను తల్చుకుంటే ఇప్పుడే ఈ క్షణంలోనే ఆ నాగకుమారిని చిటికెడు బూడిదగా మార్చగలను. కానీ...కానీ...మిమ్మల్ని నన్నూ ఇంత ఇబ్బంది పెట్టిన దాన్ని అంత సులువుగా చంపకూడదు. ఆ కేంటీన్ యజమాని నోరు నేను మూయిస్తాను. ఆ ఎస్పి నాగకుమారి కోరలు నేను పీకించేస్తాను. అది ఎలా అన్నది మీకు అనవసరం. మీరందరూ నిశ్చింతంగా మీ మీ ఇళ్ళకు వెళ్ళిపోండి"



ఆదేశించాడు సిద్ధేంద్రయోగి.

అందరూ ఒక్కసారిగా లేచి నిలబడి సిద్ధేంద్రయోగికి సాష్టాంగ ప్రణామాలు చేసి అక్కడనుండి నిష్క్రమించారు.

అప్పటివరకు గోడ చాటున నక్కి నిలుచుని వున్న శరభయ్య హఠాత్తుగా సిద్ధేంద్రయోగి ముందుకు వచ్చాడు. ఆగ్రహంతో అగ్ని గుండంలా ప్రజ్వరిల్లుతున్న శరభయ్య ముఖం చూసి సిద్ధేంద్రయోగి ఒక్కక్షణం భయంతో కంపించిపోయాడు.

* * * *

కేంటీన్ యజమానిని బంధించి ఉంచిన పోలీస్‌స్టేషన్ ముందు నాగకుమారి స్వయంగా రివాల్వర్ చేతబట్టుకుని కాపలాగా నిలుచుని వుంది.

అంతకు ముందురోజు జయకాంత్ సిద్ధేంద్రయోగి శిష్యుణ్ని ఒకడ్ని బంధించి నాగకుమారికి అప్పగించాడు. అతడి ద్వారానే కాలేజీ కేంటీన్‌లో బెంగాలీ హల్వాలో మత్తుమందు కలిపి స్టూడెంట్స్‌కు యివ్వబోతున్నట్లు తెలుసుకుంది నాగకుమారి. సిద్ధేంద్రయోగి శిష్యుడొకడు ఆమె దగ్గర బందీగా ఉన్నాడని సిద్ధేంద్రయోగికి ఇంకా తెలియదు.

కేంటీన్ యజమానిని బంధించి వుంచిన సెల్ పక్కనున్న మరో సెల్‌లో సిద్ధేంద్రయోగి శిష్యుడు ఉన్నాడు. వాళ్ళిద్దరి దగ్గరా స్టేట్‌మెంట్స్ తీసుకుని ఎఫ్ఐఆర్ స్వయంగా రాసి కేస్ రిజిష్టర్ చేసింది నాగకుమారి. మరో గంటలో వాళ్ళను కోర్టు ముందు హాజరు పరచవలసి వుంది.

నిజానికి ఆ పని చిన్న పోలీస్ అధికారులకు అప్పగించవచ్చు. కానీ నాగకుమారికి తన డిపార్ట్‌మెంట్‌లోని అధికారుల మీద ఏమాత్రం నమ్మకంలేదు. అందుకే ఆమె స్వయంగా పోలీస్‌స్టేషన్ ముందు పహరా తిరుగుతోంది.

తను ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా సిద్ధేంద్రయోగి ఏదో ఒక

మాయోపాయాన్ని పన్నుతాడని ఆమెకు తెలుసు. అందుకే ఆమె అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకుంది.

కాలం చాలా బరువుగా కదులుతోంది. నాగకుమారికి చాలా టెన్షన్‌గా ఉంది.

అంతలో శరభయ్య సైకిల్‌మీద అక్కడకొచ్చాడు. అంతకు ముందు రెండురోజుల నుంచి శరభయ్య ఆమెకి కనిపించలేదు. డ్యూటీకి కూడా రాలేదు.

శరభయ్య సైకిల్ స్టాండువేసి నాగకుమారికి సెల్యూట్ చేశాడు.

"ఏమైపోయావు శరభయ్యా? శలవుకూడా పెట్టకుండా రెండు రోజులనుండి గైర్ హాజరైపోయావు"

నాగకుమారి అడిగింది.

"క్షమించాలి మేడమ్! నా భార్యకు హఠాత్తుగా ఫ్లూ జ్వరం వచ్చింది. నా కూతుళ్ళు అందరూ కాలేజీలకు వెళ్ళాలి. దాంతో నేను ఇంట్లో ఉండిపోవలసి వచ్చింది"

నెమ్మదిగా చెప్పాడు శరభయ్య.

"సరేలే...లోపలకు వెళ్ళి సెల్స్‌ముందు కాపలా వుండు. మరో పదినిముషాల్లో మనం కోర్టుకు బయలుదేరాలి"

చెప్పింది నాగకుమారి.

శరభయ్య ఆమెకు మరోసారి సెల్యూట్‌చేసి పోలీస్‌స్టేషన్ లోపలకు వెళ్ళిపోయాడు.

నాగకుమారి మళ్ళీ స్టేషన్ చుట్టూ తిరుగుతూ కాపలా కాయ సాగింది.

పదినిమిషాలు గడిచిపోయాయి. పోలీస్ వేన్ వచ్చి స్టేషన్ ముందు ఆగింది. కాపలా తిరుగుతున్న నాగకుమారి స్టేషన్ ముందుకొచ్చి మెట్లు ఎక్కబోతోంది.

అంతే! ఆ మరుక్షణం స్టేషన్ లోపల రెండుసార్లు రివాల్వర్ పేలిన శబ్దం, అటువెంటనే రెండు ఆర్తనాదాలు వినిపించాయి. ఆ మరు



క్షణం శరభయ్య స్టేషన్ లోపలనుంచి బయటకు పరుగెత్తుకు రావటం క్షణాల్లో జరిగిపోయింది.

నాగకుమారి శరవేగంతో లోపలకు అడుగు పెట్టింది.

"మేడమ్...మేడమ్...శరభయ్య కేంటీన్ యజమానిని, సిద్ధేంద్ర యోగి శిష్యుడిని కాల్చి చంపి ఎఫ్ఐఆర్ రిజిష్టర్ తీసుకొని పారిపోతున్నాడు" లోపలనుంచి ఒక కానిస్టేబుల్ బిగ్గరగా అరిచాడు.

అది విన్న నాగకుమారి కొయ్యబారిపోయి నిలబడిపోయింది. ఆమె ఎంతో కష్టపడి బంధించిన యిద్దరు సాక్షులు అప్పటికే మరణించారు.

* * * *

కోర్టులో కేసు గెలిచిన ఆనందంతో నిశాంత, ప్రశాంత ఇద్దరూ యింటికి చేరుకున్నారు. ఇప్పటికి దేశవ్యాప్తంగా అన్ని పత్రికల్లోనూ ఆ కేసు గురించిన పూర్తి వివరాలు అచ్చయ్యాయి. కొన్ని ఇంటర్‌నేషనల్ జర్నల్స్ అయితే ప్రత్యేక సంచికలు వెలువరించాయి.

ముందుగా విదేశీ పత్రికలు చేసి చూపిస్తేతప్ప బుర్ర పనిచేయని భారతీయ పత్రికలు తమ దేశంలోని స్త్రీల సమస్యకు విదేశీ పత్రికలు స్పందించినంత పెద్దస్థాయిలో తాము స్పందించలేకపోయినందుకు ముందు కొద్దిగా సిగ్గుపడి తరువాత వెంటనే వాటిని అనుకరిస్తూ నిశాంత, ప్రశాంత కేసు గురించి ప్రత్యేక అనుబంధాలు వెలువరించాయి.

శతాబ్దాల అణచివేతలోంచి నిద్రలేస్తున్న భారతీయ మహిళ, భారతీయ మహిళ అబలకాదు ఆదిశక్తి, ఆలోచనలనే ఆయుధాలుగా ధరించి ముందుకొస్తున్న భారత స్త్రీ, పురుష దురహంకార వ్యవస్థను స్మశానానికి తరలిస్తున్న భారతీయ స్త్రీలు, యుగయుగాల వేదనకు, శతాబ్దాల పీడనకు చరమవాక్యం పలుకుతున్న భారతనారీమణులు...అంటూ రకరకాల శీర్షికలతో పత్రికలు ప్రత్యేక సంచికలను వెలువరించాయి.

ఆ ప్రత్యేక అనుబంధాల్లో నిశాంత కోర్టులో బహిర్గతం చేసిన స్త్రీల ఇంటర్‌వ్యూలు పెద్దఎత్తున వివరంగా ముద్రించారు. భర్తల మీద తిరుగుబాటు చేసిన స్త్రీలు కొందరు కోర్టుకువస్తే చాలామంది పత్రికాఫీసు

లకు నేరుగా తమ స్వహస్తాలతో తాము అనుభవిస్తున్న బాధలను రాసి యిచ్చారు.

జస్టిస్ సుభద్రాదేవి తీర్పు యిచ్చేనాటికే నిశాంత కేసు ఒక పెద్ద ఉద్యమ రూపం దాల్చింది. అదిచూసి పురుష దురంహంకార వ్యవస్థ ఖంగుతిని చూస్తుండిపోయింది. శతాబ్దాల చరిత్రలో అది కనీ వినీ ఎరగని పరిణామం. అదొక షాక్ ట్రీట్‌మెంట్!

వాస్తవానికి నిశాంత ప్రారంభించిన సంగ్రామం అంతటి తీవ్ర రూపం దాలుస్తుందని ఎవరూ ఊహించలేదు.

ముఖ్యంగా సిద్ధేంద్రయోగి అసలు ఊహించలేదు. అతడి అను చరులు, అతడితో ప్రగాఢ సంబంధాలున్న మంత్రులు, ప్రభుత్వ అధికారులు కూడా ఊహించలేదు.

వీళ్ళందరూ కళ్ళుతెరిచి పూర్తిగా గమనించేలోగానే నిశాంత సంగ్రామం విశ్వరూపం దాల్చింది ఇదంతా గమనిస్తూ అప్పటివరకూ మౌనంగా ఉండిపోయిన ముఖ్యమంత్రి ఆరోజు ఉదయం జస్టిస్ సుభద్రా దేవి తీర్పును గురించి తెలుసుకుని వెంటనే స్త్రీల కేసులను విచారించి, స్త్రీలను పీడిస్తున్నవాళ్ళను తీవ్రంగా శిక్షించడం కోసం ఒక ప్రత్యేకమైన న్యాయ సహాయక కమిటీని ఏర్పాటు చేశాడు.

సరిగ్గా అదేరోజు ఎస్. పి. నాగకుమారి పట్టుకున్న ఇద్దరు మను షులను శరభయ్య చంపి పారిపోవటం వింతనిపించినా స్త్రీజాతి వినాశ నానికి ఒక పెద్ద ముఠాఏదో ఖచ్చితంగా పనిచేస్తోందని ప్రజలు గుర్తిం చారు. సిద్ధేంద్రయోగిమీద మొట్టమొదటిసారిగా ప్రజల హృదయాల్లో కొన్ని అనుమాన బీజాలు మొలకెత్తాయి.

అదే సమయంలో మరో పరిణామం కూడా సంభవించింది. ఆ రోజు వరకు సిద్ధేంద్రయోగి ఆశ్రమానికి వెళుతూ అతడి దురుపదేశాలకు తలవొగ్గి శరీరాలను ముక్కూ మొహం తెలియని మగవాళ్ళకు అప్పగిం చిన స్త్రీలందరూ హఠాత్తుగా కళ్ళు తెరిచారు.

తాను ప్రేమించిన పురుషుడు లేదా తనను ప్రేమించిన పురుషుడు తనను అనుభవిస్తే ఏ స్త్రీకయినా వేదన వుండదు కానీ ముక్కూ మొహం



తెలియని పురుషులు ఎందరో తన శరీరంతో ఆడుకుంటే అంతకన్నా ఘోరమైన వేదన మరేముంటుంది. సిద్ధేంద్రయోగి చేసిన మోసం ఏమిటో వాళ్ళకు అప్పుడు అర్థంకాసాగింది.

ఇంత జరిగినా సిద్ధేంద్రయోగి ఒక్క క్షణం కూడా భయపడలేదు. పైగా మరింతగా రెచ్చిపోయి తన అనుచరులతో ఒక రహస్య సమావే శాన్ని ఏర్పాటు చేశాడు.

* * * *

కోర్టునుంచి ఇంటికొచ్చిన తరువాత కొద్దిసేపు కూడా ఇంట్లో వుండలేదు ప్రశాంత. ఏవో మందులు తెచ్చుకుంటానంటూ బయటకు వెళ్ళి పోయింది. నిశాంత ఆమెవైపు వింతగా చూస్తుండిపోయింది.

ఏదో జరిగింది... కానీ జరిగిందేమిటో తనకు చెప్పకుండా దాస్తుంది నిశాంత.

ప్రశాంత ఎందుకలా చేస్తోంది!? తనసుంచి ఏదో దాచాలని ఎందు కనుకుంటుంది!? ఎంత ఆలోచించినా నిశాంత కేమాత్రం బోధపడలేదు. ఆమె ఆలోచనలు అదే విషయంమీద ఇంకా ముందుకెళ్ళి వుండేదే కాని అంతలో ఆమెకు ఆ రోజు జయకాంత్ చెప్పిన విషయం గుర్తుకొచ్చి ఆమె మనసంతా చీకటి మయమయిపోయింది.

అయితే ఆ రోజువరకు ఆమె ఆ విషయం గురించి తల్లిని అడగ లేదు అప్పుడుకూడా అడగాలా? వద్దా? అని చాలాసేపు ఆలోచిస్తూ కూర్చుండిపోయింది.

రాత్రి ఎనిమిది గంటలు కావొస్తుండగా ఆమె ఒక నిశ్చయానికి వచ్చినదానిలా లేచి తల్లి కోసం భోజనం తీసుకుని తల్లి గది కిటికీ వద్దకు నడిచింది

"అమ్మా!"

నిశాంత నెమ్మదిగా పిల్చింది. వేదనాభారంవల్లనేమో ఆమె స్వరం జీరబోయింది.

"చెప్పు తల్లీ!"

గదిలోపల నుంచి తల్లి స్వరం నెమ్మదిగా వినిపించింది

"నీ ఆశీస్సుల బలంతో నేను కేసు గెలిచానమ్మా! సంచలనం సృష్టించాను. ప్రపంచంలోని ప్రజలందరి దృష్టిని స్త్రీల వేదనల దిశగా మార్చాను."

నిశాంత స్వరం మళ్ళీ జీరబోయింది.

"విజయం సాధించిన తరువాత కూడా నీ స్వరంలో ఇంకా ఆ విషాదపు జీర ఎందుకు తల్లీ?" గంభీరంగా అడిగిందామె.

"నేనొక విషయం అడుగుతాను. నిజం చెబుతావా అమ్మా? ఆ విషయం నా గుండెల్లో ఉప్పొంగుతున్న విషాదంతో ముడిపడిపోయి వుంది."

"అడుగు తల్లీ!"

"అమ్మా!"

"సందేహించకుండా అడుగుతల్లీ!"

"అమ్మా! నేను సిద్ధేంద్రయోగి కుమార్తెనా? నువ్వు ఆ సిద్ధేంద్ర యోగికి భార్యవా అమ్మా?"

నిశాంత ప్రశ్నవిన్న తరువాత చాలాసేపు మౌనంగా వుండి పోయింది ఆమె తల్లి.

గదిలోపల ఆమె వెక్కివెక్కి ఏడుస్తోందని నిశాంత గమనించింది తల్లి దుఃఖం చూసి ఆమె మనసు బాధతో మూల్గింది.

తను గదిలోపలకు వెళ్ళి తన తల్లిని ఓదార్చే అవకాశంలేదు. తల్లి ఎవరినీ గదిలోనికి రానివ్వదు. తాను గదిలోంచి బయటకు రాదు.

నిశాంత నిస్సహాయంగా నిలుచుండిపోయింది. ఆమెకు ఏంచేయాలో పాలుపోలేదు. కాళ్ళూ చేతులూ కట్టేసి ఎవరో తనని అగ్నిగుండంలో మధ్యకు విసిరేసినట్లుగా వుందామె పరిస్థితి.

"అమ్మా...అమ్మా... నేనీ ప్రశ్నవేసి నీ మనసు నొప్పించి వుంటే నన్ను క్షమించమ్మా... నేను నా జన్మకు సంబంధించిన ఒక నిజాన్ని తెలుసుకుందామని అడిగానే తప్ప నిన్ను బాధించాలని కాదు.

ఇరవై అయిదు సంవత్సరాలుగా ఈ పాపిష్టి లోకం ముఖం చూడకుండా నిన్ను నువ్వే ఒక అంధకార బంధురమయిన గదిలో బంధించు



కున్న అపూర్వమయిన స్త్రీ మూర్తివి నువ్వు. మానవ ఇతిహాసంలోనే ఇది కనీవినీ ఎరుగని సంఘటన. ఒకవేళ నువ్వు నిజంగానే తప్పులు చేసివుంటే నీకు నువ్వే విధించుకున్న ఇరవై అయిదు సంవత్సరాల శిక్షతో నువ్వు పరమ పవిత్రురాలివైపోయివుంటావు. నిన్ను సృష్టించిన బ్రహ్మ సైతం నిన్ను చూసి ఆశ్చర్యపోతాడమ్మా. నీ పట్టుదల, నీ దీక్ష, నీ ఆత్మబలం అన్నీ నాకు వారసత్వంగా లభించాయి. కానీ...కానీ నేను సిద్ధేంద్రయోగి కుమార్తెనా?" కంపిస్తున్న స్వరంతో అడిగింది నిశాంత.

"ఎస్ పి నాగకుమారికూడా ఇదే ప్రశ్న అడిగింది తల్లీ."

వెంటనే అంది సూర్యప్రభ. అప్పటికామె దుఃఖంలోంచి కొద్దిగా తేరుకుంది.

"ఎ.స్పి నాగకుమారా?"

"అవును. నువ్వులేని సమయంలో ఆమె ఒకరోజు ఇక్కడ కొచ్చింది సిద్ధేంద్రయోగి ఫోటోలన్నీ నాకు చూపించింది."

"మరి నాకెందుకు చెప్పలేదమ్మా?"

"దేనికయినా తగిన సమయం రావాలి తల్లీ."

"కానీ...కానీ...నేను సిద్ధేంద్రయోగి కుమార్తెనని తెలుసుకుని ఆమె ఏమనుకుందో?"

"ఏమీ అనుకోలేదు తల్లీ! ఎందుకంటే నువ్వు సిద్ధేంద్రయోగి కుమార్తెవు కావు."

"నేను సిద్ధేంద్రయోగి కుమార్తెనుకానా? మరి ఆ పెళ్ళి ఫోటో?"

"అదంతా ఒక పెద్ద మోసం తల్లీ! నేను ప్రఖ్యాత నాట్యతారగా పేరు ప్రఖ్యాతులతో వెలిగిపోతున్నప్పుడు వాడొక సాంస్కృతిక సంస్థను నడుపుతుండేవాడు. అప్పట్లో వాడి పేరు మంగపతి వాడి దుష్టచింతన తెలియక నేను వాడి సంస్థ తరఫున అనేక నాట్యప్రదర్శనలిచ్చాను.

అలా కొంతకాలం గడిచిన తర్వాత ఒకరోజు అతడువచ్చి నన్ను ప్రేమిస్తున్నానని ఇద్దరం పెళ్ళి చేసుకుందామని చెప్పాడు.

అప్పటికే నేను అమర్‌ను ప్రేమించాను. అమర్ అద్భుతమయిన రచయిత, కవి. ఆ విషయం నేను వాడికిచెప్పి నా మీద అలాంటి ఆశలు

పెట్టుకోవద్దని చెప్పాను. త్వరలో నేనూ అమర్ పెళ్ళిచేసుకోబోతున్నామని చెప్పాను.

ఆ రోజుకు వాడు మౌనంగా వెళ్ళిపోయాడు. నేనూ ఆ విషయం మర్చిపోయాను. కానీ ఒకరోజు వాడు నాట్య ప్రదర్శనమీద బయటకు తీసుకెళ్ళి బలవంతంగా నా మెడలో పూలదండవేసి తను పెళ్ళికొడుకులా తయారై బలవంతంగా ఫోటోలు తీయించి, ఆ ఫోటోలు చూపించి వాడితో నా పెళ్ళి జరిగిపోయిందని ప్రచారం చేశాడు.

అయితే సరిగ్గా అదేరోజు వాడొక కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వాడికి తగలకూడనిచోట దెబ్బ తగిలిందని వాడిక సంసార జీవితానికి పనికిరాడని డాక్టర్లు చెప్పారని నాకు తెలిసింది. పీడ విరగడై పోయిందని అనుకున్నాను.

జరిగిందంతా తెలుసుకున్న అమర్ పెళ్ళి ఏర్పాటు చేశాడు. మా పెళ్ళి జరిగిపోయింది. యాక్సిడెంట్ తరువాత మంగపతి జాడ ఎవరికీ తెలియదు.

ఒక సంవత్సరం ఆనందంగా గడిచిపోయింది. నువ్వు పుట్టావు. నీకు రెండు నెలలు వయసుండగా ఒకరోజు అర్థరాత్రి మంగపతి కొందరు మనుషులను వెంటబెట్టుకుని మా ఇంటికొచ్చాడు.

మా అమ్మను, నీ నాన్నగారిని దారుణంగా కత్తితో పొడిచి చంపాడు.

మన దుస్థితికి మూలకారకుడు వాడే. ఆ దుర్మార్గుడి కారణంగా పండంటి నా కాపురం మంట గలిసిపోయింది.

తాను జన్మలో ఏ స్త్రీని అనుభవించలేనన్న దుగ్ధతో మంగపతి భయంకరమయిన శాడిస్టుగా మారిపోయాడు. ఆ శాడిజమే వాడిని స్త్రీ ద్వేషిగా మార్చింది. వాడే కాలక్రమంలో తన పేరును సిద్ధేంద్రయోగిగా మార్చుకుని స్త్రీజాతి వినాశనానికి కుట్రలు పన్నుతున్నాడు.

ఆ రోజు వాడు బలవంతంగా తీయించిన పెళ్ళి ఫోటో నువ్వు చూశావు. అదే నాగకుమారి చూసింది. నాగకుమారి వచ్చి చెప్పేవరకూ మంగపతే సిద్ధేంద్రయోగి అని నాకు తెలియదు.



ఏనాటికయినా వాడిమీద పగ తీర్చుకోవటం కోసమే నేను బతికి వున్నాను. నిన్ను బతికించుకున్నాను.

తల్లీ! నువ్వే నా ఆయుధానివి నువ్వే నా ఆశయ దీపానివి. వెళ్ళు తల్లీ వెళ్ళు. నీ ప్రాణాలు ధారపోసయినా ఆ సిద్ధేంద్రయోగిని ఉరికంబం ఎక్కించు తోటి స్త్రీలను రక్షించు"

ఆవేశపూరితమయిన స్వరంతో చెప్పింది సూర్యప్రభ.

"అమ్మా! నీకు జరిగిన అన్యాయానికి నేను ప్రతీకారం తీర్చుకుంటాను కానీ అన్నీ చెప్పిన నువ్వు ఇంకా ఒక విషయాన్ని దాచావు. పాతిక సంవత్సరాలనుంచి నిన్ను నువ్వు ఈ చీకటి గదిలో ఎందుకు బంధించుకున్నావమ్మా?"

నిశాంత వేదనతో రగిలిపోతూ అడిగింది. "నీ కన్నకూతురినైన నన్ను చూడకుండా నువ్వు నాకు కనిపించకుండా ఎందుకలా అంధకారంలో మగ్గిపోతున్నావమ్మా? నిన్ను చూడాలని నేను ఎంతగా పరితపించిపోతున్నానో నీకెలా చెప్పను? నిన్ను చూడాలని ఎంతగా తహతహలాడిపోతుందో నా హృదయం నీకెలా చెప్పను? ఎలా వివరించను. అమ్మా... ఒక్కసారి...ఒక్కసారి నిన్ను చూడనీ అమ్మా! ఒక్కక్షణం వొడిలో నన్ను హాయిగా సేదతీరనీ అమ్మా! చూడు నేను ఎంతగా అలిసిపోయానో చూడు నేను ఎలా కంపించిపోతున్నానో? చూడు నేను ఎలా తపించిపోతున్నానో?"

ఆర్తిగా పలికింది నిశాంత.

"వద్దు...వద్దు తల్లీ...వద్దు"

ఆందోళనగా అంది సూర్యప్రభ.

"ఎందుకమ్మా అంత నిర్దయ? నిన్ను చూసే అర్హత నాకు లేదా?"

"అది కాదు తల్లీ! నువ్వు నన్ను చూడలేవు. చూడకూడదు. చూస్తే చూస్తే అప్పుడు నువ్వేమైపోతావో...వద్దు తల్లీ..."

"లేదమ్మా...ఏమైనాకానీ...ప్రళయం రానీ. నేను ఇవ్వాళ నిన్ను

చూడవలసిందే. ఇవ్వాళ కూడా నాకు మాతృదర్శనం లభించకపోతే నేను ఆత్మాహుతి చేసుకుంటాను"

"అమ్మా! నిశాంతా! నీకెలా చెప్పాలి? ఎలా చెప్పాలమ్మా నీకు"

"అమ్మా! నువ్వేమీ చెప్పొద్దు. నేను నిన్ను చూడాలి నీ సేవలు చేయాలి. నన్ను లోపలకు రానీ లేదా– నన్ను ఆత్మాహుతిచేసుకోనీ!"

హఠాత్పరిణామానికి సూర్యప్రభ పూర్తిగా దుఃఖంలో మునిగిపోయింది. ఆమె చాలాసేపు రోదిస్తూ ఉండిపోయింది. గది బయట నిశాంత తన సమాధానం కోసం చూస్తోందని ఆమెకు తెలుసు. తనివితీరా ఏడ్చిన తరువాత ఆమె నెమ్మదిగా లేచింది.

"సరే! తలుపు తెరుస్తాను. రామ్మా నిశాంతాలోపలకు.కానీకానీ..."

"ఇంకేమీ చెప్పొద్దమ్మా! తలుపు తెరవమ్మా"

సూర్యప్రభ అపై ఇంకేమీ మాట్లాడలేదు.

ఆమె తలుపువైపు అడుగులు వేస్తున్న శబ్దం వినిపించింది

నిశాంత గుండెలు ఉద్వేగంతో కొట్టుకుంటున్నాయి. పాతికసంవత్సరాల నిరీక్షణ ఆ రోజుతో తీరిపోబోతుంది.

సరిగ్గా అప్పుడే సూర్యప్రభ గది తలుపులు తెరుచుకుంటున్నాయి. ఆ క్షణం కోసమే ఎదురుచూస్తున్న నిశాంత శరవేగంతో గదిలోకి ప్రవేశించి చీకట్లో తడుపుకుంటూ గోడమీద వున్న స్విచ్ నొక్కింది

పాతిక సంవత్సరాల సుదీర్ఘ అంధకారం తర్వాత మొట్టమొదటి సారి ఆ గదిలో దేదీప్యమానమయిన వెలుగు ప్రసరించింది. ఆ గదిలోని చీకటి మొత్తం రెప్పపాటులో మటుమాయమైపోయింది.

నిశాంత పరితపిస్తున్న నయనాలతో ముందుకు చూసింది. అంతే ఆ మరుక్షణం ఆమె నోటివెంట వెలువడిన ఆర్తనాదంతో ఆ గది కంపించిపోయింది. అటువెంటనే ఆ గది అంధకారంతో నిండిపోయింది.

* * * *

సిద్ధేంద్రయోగి ఆశ్రమంలోనికి రాగానే ప్రశాంతను జీవేందర్ అంతకుముందు అమెను అనుభవించిన గదిలోనికి లాక్కుని వెళ్ళాడు.

అక్కడి రహస్యాన్ని తెలుసుకోవాలని ముందే నిర్ణయించుకోవటం



వల్ల ప్రశాంత మౌనంగా అతడివెంట నడిచింది. ఆమెజీవితం సర్వనాశనమైపోయిందని ఆమెకు తెలుసు అందుకే ఆమె డెస్పరేట్‌గా తయారైంది.

గదిలోకి రాగానే బలవంతంగా ఆమెచేత ఒక డ్రింక్ తాగించాడు జీవేందర్.

ఆ మరుక్షణంనుంచే ఆమెకు మత్తు ఆవరించసాగింది.

ప్రశాంత ఒక డాక్టర్ ఏం జరుగుతుందో ఆమెకు తెలుస్తోంది. ఆమె ఆశ్రమంలోనికి వచ్చేముందు తనమీద మత్తుమందులు పని చేయకుండా ఇంజక్షన్ తీసుకుని వచ్చింది కానీ ఆశ్చర్యం ఏమిటంటే జీవేందర్ ఇచ్చిన మత్తుమందు ముందు ఆమె తీసుకున్న ఇంజక్షన్ ఎందుకూ పనికి రాదు.

అలా అని ప్రశాంత స్పృహ తప్పలేదు. కానీ ఆమె ఆలోచనలు స్తంభించిపోయాయి ఆమె చూస్తోంది, వింటుంది. కానీ ఆమె మస్తిష్కం అమె అధీనంలో లేదు. అప్పటికే జీవేందర్ ఆమెను పూర్తిగా నగ్నంగా మార్చివేశాడు. అద్భుతమైన అమె శరీర లావణ్యాన్ని రాక్షసంగా నలిపి వేస్తున్నాడు. ఇష్టంవచ్చినట్లు ఆమెను అనుభవిస్తున్నాడు.

ప్రశాంత శరీరం నల్లగా కందిపోయింది అయినా అమెకు స్పృహ తప్పలేదు.

విచ్చలవిడిగా ఆమె శరీరంతో చాలాసేపు ఆడుకుని లేచి కూర్చున్నాడు జీవేందర్ తరువాత అమె చెవి దగ్గర నోరు పెట్టాడ.

"ఇక నువ్వు పూర్తిగా మా మతాలో చేరిపోయినట్టే."

మరబొమ్మలా తలూపింది ప్రశాంత

"భగవాన్ సిద్ధేంద్రయోగి నిన్ను చాలా మెచ్చుకుంటున్నారు. కాబట్టి నువ్వు మేము చెప్పినట్లు నడుచుకుంటే నిన్ను అందలం ఎక్కిస్తాం!"

మరబొమ్మలా మరోసారి తలూపింది ప్రశాంత.

"భగవాన్ అమావాస్యలోగా నిశాంతనూ, ఎస్.పి నాగకుమారిని సఫా చేస్తున్నారు. అందుకు నువ్వు సహకరించాలి" చెప్పాడు జీవేందర్

అతడా మాటలు చెబుతున్నప్పుడు అ గది కిటికీ దగ్గర నిలబడి అంతా విన్న కళ్యాణి అదిరిపడింది.

అంతకుముందు సిద్ధేంద్రయోగి రహస్య సమావేశం జరిపాడని ఆమెకు తెలుసు. అయితే ఆ రహస్య సమావేశం తీసికున్న నిర్ణయాలేవో ఆమెకు తెలియవు.

జీవేందర్ మాటలు విన్న తరువాత సిద్ధేంద్రయోగి నిర్ణయం ఆమెకు తెలిసింది. ఆమె అక్కడే పొంచివుండి జీవేందర్ వెళ్ళిపోగానే ఆ గదిలోకి ప్రవేశించింది.

ఎంతగానో నమ్మిన శరభయ్య నమ్మకద్రోహం చేయటంతో ఎస్పి నాగకుమారి ఖంగు తినేసింది.

అయినా ఆమె నిరాశపడకుండా ఆ రోజల్లా జంటనగరాల్లోని అడపిల్లల కాలేజీలు, స్కూల్స్‌లోని కేంటీన్‌లన్నీ పిచ్చిపట్టినట్లుగా గాలించింది. కానీ ఆమెకు ఉపయోగపడే ఆధారం ఏదీ లభించలేదు.

చివరకు అలసి సొలసిపోయి రాత్రి పదకొండు గంటలకు ఇంటికి చేరుకునేసరికి ఇల్లంతా చీకటిగా వుంది

"పైన ఎక్కడో ట్రాన్స్‌ఫార్మర్‌మీద ఫ్యూజు పోయిందట. కాసేపట్లో కరెంటు వస్తుందట" అని చెప్పాడు గేటు దగ్గరవున్న జవాన్.

నాగకుమారి జీపులోంచి టార్చ్‌లైట్ తీసుకుని మేడ మెట్లెక్కి తన బెడ్‌రూము లోనికి ప్రవేశించబోయింది

సరిగ్గా అప్పుడే ఒక బలిష్ఠమయిన వ్యక్తి అమె మీదకు లంఘించి ఆమె చేతిలోని టార్చ్‌లైట్ లాక్కుని ఆమెను గదిలోనికి నెట్టి బయట నుంచి గడియ పెట్టేశాడు అదంతా రెప్పపాటులో జరిగిపోయింది

సరిగ్గా అప్పుడే "నీ కోసం మృత్యువు కాచుకుని వుంది" అంటూ ఒక భయంకరమయిన స్వరం వినిపించింది నాగకుమారి చీకట్లో అలాగే కొయ్యబారిపోయి నిలుచుండిపోయింది.

అంధకారంలో ఒక్క నిముషం నాగకుమారి తొట్రుపడింది. కానీ వెంటనే ఆమె తేరుకుంది.

ఆ మరుక్షణం ఆమె ఎలర్ట్ అయిపోయింది.



ఆమె కళ్ళు చిట్లించుకుని చీకట్లోకి చూసింది. ఒక్క నిమిషం ఏమీ కనిపించలేదు. కానీ తరువాత అమె కళ్ళు చీకట్లోకి చూడటానికి అలవాటుపడ్డాయి.

తన బెడ్‌రూమ్‌లో ఎవరో వున్నారు.

అలాంటి అపదలు ముంచుకురావటం ఆమెకు కొత్తకాదు ముఖ్యంగా సిద్ధేంద్రయోగితో సంఘర్షణ మొదలయినప్పటినుంచి అమె ప్రతిక్షణం ఏదో ఒక ఆపదను ఊహిస్తూనే గడుపుతోంది.

ముఖ్యంగా ఆరోజు సిద్ధేంద్రయోగిని కారులో పాములమధ్య బంధించినప్పటినుంచీ ఆమె మరింత ఎలర్ట్‌గా వుంటోంది ఏ నిముషంలోనయినా అతను దానికి ప్రతీకారం తీర్చుకుంటాడని ఆమెకు తెలుసు.

నాగకుమారి చీకట్లో కదలకుండా శిలావిగ్రహంలా నిలుచుని చూసింది.

అప్పటికి రెండు నిముషాలు గడిచాయి. ఎవరూ ఆమెమీద ఎటాక్ చేయలేదు ఆమె ఆశ్చర్యపోయింది బెడ్‌రూములో ఎవరూ లేరు.

అయితే మరి తనకోసం మృత్యువు ఎదురు చూస్తోందని అన్నది ఎవరు?

ఆలోచిస్తూ అమె బెడ్‌వైపు చూసింది. బెడ్‌మీద ఏదో కదులుతోంది. అమె చూస్తుండగా అది లేచి నిటారుగా నిలుచుని ఆ గది గోడలు కంపించిపోయేలా బుసకొట్టింది.

'పాము...నాగుపాము...నల్లత్రాచు'...నాగకుమారి శరీరం ఒకే ఒక్కక్షణం జలదరించింది.

సరిగ్గా అప్పుడే బెడ్‌మీద మరో పక్కనుంచి మరో పాము లేచి తోకమీద నుంచుని బుసకొట్టింది.

నాగకుమారి చూస్తుండగానే ఆమెకు అతి సమీపంలో మరో రెండు పాములు బుసకొడుతున్నాయి ఆ గదిలో మొత్తం ఎన్ని నాగుపాములు ఉన్నాయో తెలుసుకోవటం కూడా చాలా కష్టం.

నాగకుమారి కదిలితే చాలు పాములు ఆమెను చుట్టుముడతాయని ఆమెకు తెలుసు.

అందుకే ఆమె అక్కడ పాములున్నాయని తెలుసుకున్న మరుక్షణమే తీసుకున్న మొదటి జాగ్రత్త తనను తాను శిలాప్రతిమలా మార్చుకోవటం.

నిజానికి ఈ సృష్టిలో అత్యంత విషపూరితమైన జీవి మనిషి ఒక్కడే.

పాములు విషప్పురుగులే కానీ వాటి జోలికి వెళ్ళనంతవరకు అవి ఎవరినీ ఏమీ చేయవు. తమ ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందని సూచన అందిన సమయంలో మాత్రమే అవి పడగ విప్పి దాడి చేస్తాయి. ఆ ఆందోళనతోనే కాటు వేస్తాయి. ఆ సంగతి నాగకుమారికి స్పష్టంగా తెలుసు.

అందుకే ఆమె ముందు కదలకుండా నిలుచుంది. ఆమె కాళ్ళకు ఫుల్ షూస్ ఉన్నాయి. అవి కూడా ప్రత్యేకంగా నాడాలు బిగించి వున్న షూస్ నాగకుమారి ప్రత్యేకంగా చేయించుకుంది వాటిని.

ఒక పాము ఆమె షూ పక్కనుంచే పాకుకుంటూ వెనుక భాగానికి వెళ్ళింది. నాగకుమారి భయపడలేదు. ఒక్క అంగుళం కూడా కదలలేదు.

సరిగ్గా అదే సమయంలో "హో...హో...హో..." అని వికటాట్టహాసం వినిపించింది.

నాగకుమారి శరీరాన్ని ఏమాత్రం కదల్చకుండా కళ్ళు మాత్రమే తిప్పి చుట్టూ పరికించి చూసింది.

ఎవరూ లేరు. అంటే...అది టేప్‌రికార్డర్ అని ఆమెకు వెంటనే అర్థమైంది. ఆ రోజు తను చేసిన ట్రిక్కే తిరిగి తనమీద ప్రయోగించాడు సిద్ధేంద్రయోగి.

"ఇప్పుడెలా ఉంది నాగకుమారీ...నీ తల తిరుగుడు, వ్రిరపీగుడు అణిగిందా...! ముచ్చెమటలు పోస్తున్నాయా? నాలుక తడారిపోతోందా! గుండెలు వేగంగా కొట్టుకుని కొట్టుకుని చివరకు పగిలిపోవటానికి సిద్ధంగా ఉన్నాయా? నువ్వు అఫ్టరాల్ ఒక ఆడ దెయ్యానివి...అబలవి...హో...హో...హో..."



మళ్ళీ మరో భయానక వికటాట్టహాసం టేప్‌రికార్డర్‌లోంచి సిద్ధేంద్రయోగి స్వరం భయంకరంగా వినిపిస్తోంది. ఆ నవ్వుకు పాములు బెదిరిపోయి గదిలో చుట్టూ తిరుగుతున్నాయి.

"ఆరోజు నన్ను కాకులో విషంతీసిన పాములమధ్య బంధించి ఆటపట్టించావు కానీ ఈరోజు నిన్ను నేను ఇప్పుడే అడవినుంచి పట్టుకొచ్చిన భయంకరమైన నల్లత్రాచులమధ్య బంధించాను. వాటికి నిలువెల్లా విషమే. ఒక్కసారి ఒక్క చిన్నకాటు చాలు నిన్ను యమలోకానికి పంపడానికి.

ఇప్పుడు నీ మృత్యువు నీ తలమీద విలయనృత్యం చేస్తోంది. నీ చావు నువ్వే చావు. ఒకవేళ ఇందులోంచి నువ్వు తప్పించుకుంటే నీకోసం మరో చావు సిద్ధంగా వుంది. ఈ క్షణంనుంచి నిన్ను శవంగా మార్చేవరకు నీ చావు నిన్ను అనేక రూపాల్లో వెంటాడుతూనే ఉంటుంది ఖబడ్దార్..."

టేప్‌రికార్డర్ ఆగిపోయింది. అది తన బెడ్‌రూంలో మూలన ఉన్న రైటింగ్ టేబుల్‌మీద అమర్చి ఉందని ఆమె గమనించింది.

అనుకోకుండా అతడి వికటాట్టహాసం వల్ల అసంకల్పితంగా ఒక మేలు జరిగింది. అంతకుముందు క్షణంవరకు ఆమె చుట్టూ ఉన్న పాములు బెదిరిపోయి గదిలో మరో మూలకు చేరుకున్నాయి.

మంచమ్మీద ఉన్న రెండు పాములూ ఒకదానికొక్కటి చుట్టుకొనిపోయాయి. నాగకుమారి దగ్గర రివాల్వర్ ఉంది. ఆమె తల్చుకుంటే వాటిని కాల్చిపారేయగలదు కానీ అన్యాయంగా వాటిని చంపటం ఆమెకు ఇష్టం లేదు.

సిద్ధేంద్రయోగి ఆరోజు కాకలో పాములమధ్య చిక్కుకుని భయంతో పిచ్చికేకలు వేశాడు. అలాగే తాను కూడా భయపడుతుందని అతడు ఊహించాడు. కానీ నాగకుమారి ఎంతటి సాహసవంతురాలో, ఎంతటి గుండె దిటవుగల మనిషో అతడికి తెలియదు. వంద పాములేకాదు, వంద పులులమధ్య చిక్కుకున్నా ఆమె చెక్కుచెదరని ధైర్యంతో నిలబడగలదు. వివేకంతో ఆలోచించగలదు.

తన చుట్టూ ఉన్న పాములను చంపకుండా తను ఆ గదిలోంచి బయటపడాలి! ఎలా?

నాగకుమారి నిశితంగా ఆలోచిస్తోంది. సిద్ధేంద్రయోగి పంపిన మనిషి గది బయట గడియపెట్టి తాళం కూడా వేసి వెళ్ళిపోయాడు.

ఒక్క నిమిషం నాగకుమారి ఆలోచనలు శరవేగంగా పరుగులు తీశాయి.

మరుక్షణం ఆమె తన శరీరం ఏమాత్రం కదలకుండా తన నడుము కున్న బెల్టును తీసి కన్నుతెరిచి మూసేలోగా బెల్టును మంచంమీద ఉన్న పాముల మీదకు విసిరింది.

అప్పటివరకు ఒకదానికొకటి చుట్టుకుని పోయి ఉన్న పాములు కంగారుపడి మంచంమీదనుంచి స్ప్రరున కిందకు పాకాయి. అవి ఆమెవైపే శరవేగంగా పాక్కుంటూ వస్తున్నాయి.

నాగకుమారి ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా బెడ్‌మీదకు జంప్ చేసింది.

ధబ్బున శబ్దంతో ఆమె బెడ్‌మీద నిలదొక్కుకుంది. అయితే ఆ శబ్దానికి గదిలో పాములన్నీ మళ్ళీ అలర్ట్ అయిపోయి పడగలు విప్పి బుసలు కొట్టసాగాయి.

కొన్ని పాములు ఏకంగా మంచంవైపు రాసాగాయి. నాగకుమారి ఒక్కక్షణం కూడా వృథా చేయకుండా బెడ్‌మీద బెడ్‌షీట్స్ ఒక్కొక్కటీ తీసి మంచంవైపు రాబోతున్న పాములమీదకు విసిరింది బెడ్‌షీట్ కింద పాములు బందీ అయిపోయాయి. అలాగే బెడ్‌మీద ఉన్న బ్లాంకెట్ కూడా గది మూలన ఉన్న పాముల మీదకు విసిరింది.

అటు వెంటనే ఆమె తలుపు దగ్గరకు జంప్‌చేసి రివాల్వర్ అందుకుంది తలుపుగడి బయటనుంచి వేసిఉన్నా దాని బోల్ట్స్ లోపలనుంచే బిగించి ఉన్నాయి ఆ ఒక్కోబోల్టుకు గురిపెట్టి వరుసగా నాలుగుసార్లు రివాల్వర్ పేల్చింది. బయటనుండి గడి ఊడిపోయింది. అదంతా కొన్ని క్షణాల్లో చేసి తలుపులు తెరుచుకుని బయటకొచ్చేసింది. సరిగ్గా అప్పుడే బుల్లెట్స్ పేలిన శబ్దాలు విని గేటు దగ్గర ఉన్న జవాన్ పరుగెత్తుకు వచ్చాడు.

నాగకుమారి బెడ్‌రూము తలుపు బాగా దగ్గరకు లాగి పాముల



దుప్పట్ల కిందనుంచి తప్పించుకున్నా గదిదాటి బయటకు రాకుండా ఏర్పాటు చేసి జవాన్ను పాములు పట్టేవాడిని తీసుకు రావడంకోసం పంపింది. అతడు తిరిగి రావటానికి గంటపట్టింది అప్పటివరకు నాగకుమారి తలుపు ముందే కాపలాగా నిలుచుంది.

పాములను పట్టేవాడు అరగంటలో గదిలో ఉన్న పది పాములను పట్టుకున్నాడు.

సాధారణమైన మనిషి ఎవరూ ఆ పాముల మధ్యనుంచి తప్పించుకోలేరు. నాగకుమారి తప్పించుకోవటమే కాక వాటిని చంపకుండా తనసుపిలిపించి పట్టివ్వడం చూసి పాములవాడు విస్తుపోయాడు. అంతకు ముందు సిద్ధేంద్రయోగిని భయపెట్టడం కోసం నాగకుమారి అతడి దగ్గరనుంచే పాములను తీసుకుంది.

"అమ్మగారూ! మీరు కాళీమాతవంటివారు. శివపరమేశ్వరివంటివారు" అని వంగి వంగి నమస్కరిస్తూ పాములవాడు వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోగానే జవాన్ బెడ్‌రూమ్ మొత్తం తిరిగి సర్దసాగాడు. నాగకుమారి మాత్రం అదేం పట్టించుకోకుండా తిన్నగా ఫోన్‌దగ్గరకు నడిచి సిద్ధేంద్రయోగి నెంబర్ డైల్ చేసింది. నెంబర్ వెంటనే దొరికి అతడు లైన్లోకి వచ్చాడు

"ఒరేయ్...దొంగ సన్యాసీ..."

నాగకుమారి ఆగ్రహంతో అరిచింది. సిద్ధేంద్రయోగి ఉలిక్కిపడ్డాడు. అతడు వెంటనే నాగకుమారి స్వరాన్ని గుర్తుపట్టాడు.

"నువ్వు ఇంకా బతికే వున్నావంటే నిజంగా దెయ్యానివే గుడ్... గుడ్...నీకు అంతకన్నా భయంకరమయిన చావు రాసిపెట్టి వుంటే ఎవరేం చేస్తారు...హా...హా...హా..."

"యూ బాస్టర్డ్...రోగ్...డెవిల్... నువ్వు చంపుతావా? నువ్వు నా కోసం పంపిన విషపు పాములను పట్టి వాటి కోరలు పీకించడానికి పంపినదాన్ని నేను. నిన్ను...నిన్ను నేనే పట్టుకుంటాను... నీ కోరలు

పీకిస్తాను. నీ విషం కక్కించి నిన్ను ఉరికంబం ఎక్కిస్తానరా... బాస్టర్డ్."

"అలా అని నువ్వు పగటికలలు కంటూ వుండు. ఈలోగా నేను నిన్ను ఎలా చంపుతానో చూడు. ఇంతవరకూ నా దారికి అడ్డువచ్చిన వాళ్ళెవరూ ప్రాణాలతో మిగలలేదు నువ్వుకూడా శవంగా మారే ఘడియ సమీపించింది."

సిద్ధేంద్రయోగి పళ్ళు నూరుతూ అన్నాడు.

"నా పేరు నాగకుమారి...నేను నాగదేవతని. నీలాంటి చిన్న చిన్న విషప్పురుగులు నన్నేం చేయిలేవు నీకు తెలుసా!నీలాంటి బాస్టర్డ్స్‌ని కాటేసి చంపటం కోసమే నేను పుట్టాను. అందుకే నా పేరు నాగకుమారి అని పెట్టారు మా వాళ్ళు. నేను నిన్ను చంపటం కోసమే పుట్టిన కాల నాగునిరా...దొంగసన్యాసి వెధవా...రోగ్..."

"అలా నన్ను తిట్టుకుంటూ కూర్చోవటంలోనే పుణ్యకాలమంతా గడిచిపోతోంది. నన్ను సాక్ష్యాధారాలతో పట్టుకుంటానని ఛాలెంజ్ చేశావు. అందుకు నువ్వు పెట్టిన గడువు మరో రెండు రోజులతో ముగిసి పోతుంది. ఎల్లుండే అమావాస్య. నన్ను పట్టుకోవటం నీతరం కాదు. ఈ లోగా నేను నిన్ను మట్టుపెట్టడం ఖాయం."

అంటూ చటుక్కున ఫోన్ పెట్టేశాడు సిద్ధేంద్రయోగి. తనుకూడా ఫోన్ క్రెడిల్ చేసి చాలాసేపు ఆలోచిస్తూ వుండిపోయింది నాగకుమారి.

తను పెట్టిన గడువు మరో రెండురోజులే ఉంది. ఎల్లుండే అమావాస్య ఈలోగా తను సిద్ధేంద్రయోగిని బంధించే సాక్ష్యాధారాలు సంపాదించాలి.

మొత్తం అధికార యంత్రాంగం, రాజకీయ బలం సమస్తం అతడివైపే వుంది. కేవలం తను మాత్రమే ఒంటరిగా పోరాడుతోంది. ఒంటరి పోరాటం...!!!

* * * *

ఎంతో సేపటికి స్పృహలోకొచ్చింది ప్రశాంత అప్పటివరకు ఆమె పక్కనే కూర్చుంది కళ్యాణి.



ప్రశాంత కళ్ళు తెరిచి చూసింది. ఎదురుగా కళ్యాణి. ఆమెను చూడగానే బాధతో ప్రశాంత కనురెప్పలు కిందకు వాలిపోయాయి.

"నేను...నేను మత్తుమందు పనిచేయకుండా ఇంజక్షన్ తీసుకుని వచ్చాను. అయినా అది పనిచేయలేదు. వాడు...వాడు నన్ను..."

"అవును చెల్లీ! వాడు నిన్ను మళ్ళీ రాక్షసంగా మానభంగం చేశాడు. నిన్నేకాదు చెల్లీ ఎందరో అమాయకమయిన ఆడపిల్లలను వాడు చెరిచాడు. రాక్షసంగా చెరిచాడు. వందలమంది అథం శుభం తెలియని ఆడపిల్లలు వాడి చేతుల్లో బలైపోయారు. ఇక్కడ వీళ్ళు ఉపయోగించేది అతిశక్తివంతమయిన మత్తుమందు దానికి విరుగుడులేదు, ప్రత్యేకంగా కని పెడితే తప్ప, ఈ విషపూరితమయిన మత్తుమందునించి కాపాడే మందు ప్రస్తుతానికి లేదు ఈ మత్తుమందుతో రకరకాల మార్గాల ద్వారా ఆడపిల్లను చెరుస్తున్నారు. వాళ్ళ శరీరాల్లోని రక్తాన్ని విషంగా మార్చి చంపుతున్నారు ఈ రాక్షసులు. నాగకుమారి ఎంతగా పోరాడినా సాక్ష్యాధారాలు సంపాదించలేకపోయింది. ఇప్పుడు నాగకుమారి, మీ స్నేహితురాలు నిశాంతను చంపటానికి వ్యూహాన్ని రచించారు వీళ్ళు."

చెప్పింది కళ్యాణి.

"నో...అలా జరగటానికి వీల్లేదు." దిగ్గున లేచి కూర్చుంది ప్రశాంత కానీ వెంటనే తల తిరిగినట్టయి వెంటనే ఆమె ధబ్బున కిందపడి పోయింది. కళ్యాణి కంగారుగా వచ్చి ఆమెను లేపి కూర్చోబెట్టింది.

"నేను చాలా బలహీనపడిపోయానక్కా... బలహీనమైపోయాను. నా రక్తం ఇప్పటికే సగానికి పైగా విషంగా మారినట్టుంది. నా రక్తం పూర్తిగా విషంగా మారకముందే వీళ్ళ ఆటకట్టించాలి అక్కా... నన్ను ఆశీర్వదించు"

ప్రశాంత కళ్యాణి ఒడిలోనికి చూరిపోతూ అంది. కళ్యాణి ఆవేదనతో ఆమె తలనిమిరింది.

"నీ గెలుపు, సమస్త స్త్రీ జాతికీ గెలుపు అవుతుంది చెల్లీ... నువ్వు గెలుస్తావు."

కళ్యాణి మనసారా ఆశీర్వదించింది.

*   *   *   *

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు.

తన ఒంటెద్దు బండితో... పెద్ద చెత్తకుప్ప దగ్గరకు చేరుకున్నాడు యాదగిరి.

యాదగిరి మునిసిపాలిటీలో పనిచేస్తున్నాడు. కాలనీల్లో చెత్తకుండీల్లో ఉండే చెత్తముత్తం మోసుకొచ్చి నగరం బయట ఉన్న పెద్ద చెత్తకుప్ప దగ్గర చేర్చడం అతడి డ్యూటీ. తెల్లవారకముందునుంచే అతడి డ్యూటీ ప్రారంభమవుతుంది.

యాదగిరి ఆరోజు కూడా తను తెచ్చిన చెత్త ముత్తం కిందకు పారబోయడం కోసం బండిని ఆపబోయాడు

సరిగ్గా అప్పుడే ఎవరిదో మూల్గు వినిపించింది

యాదగిరి ఉలిక్కిపడ్డాడు.

దెయ్యాలూ, భూతాలమీద అతడికి నమ్మకం లేదు. అందుకే అతడు మూల్గు వినిపించినవైపు దృష్టిని సారించాడు.

మళ్ళీ మూల్గు వినిపించింది. అది చెత్తకుప్ప వెనకనుంచి వస్తుందని అతడు గుర్తుపట్టాడు. వెంటనే అతడు చెత్తకుప్ప వెనక్కి చేరుకుని అక్కడ కనిపించిన దృశ్యం చూసి కొయ్యబారిపోయి నిల్చుండిపోయాడు.

ఒక మనిషి పూర్తిగా రక్తంలో తడిసిపోయి అక్కడ చెత్తలో కూరుకుపోయి ఉన్నాడు. అయితే అతడి ప్రాణం ఇంకా పోలేదు. అతడి శరీరమ్మీద రక్తం పూర్తిగా గడ్డకట్టుకుపోయింది. అతడి ముఖం, అతడి కళ్ళు పూర్తిగా రక్తంతో నిండిపోయి ఉన్నాయి.

యాదగిరి వెంటనే ఆ మనిషి దగ్గరకు పరుగెత్తి అతడిని చెత్తలోంచి నెమ్మదిగా బయటకు లాగాడు.

"బాబూ! ఎవరుబాబూ నువ్వు?" ఆ వ్యక్తి నెమ్మదిగా అడిగాడు.

"నేను మునిసిపాలిటీ బండివాడిని" చెప్పాడు యాదగిరి.



"దేవుడిలా వచ్చావు బాబూ!"

"అసలు మీరెవరు? ఎవరు మిమ్మల్ని ఇలా కొట్టిపడేశారు!" యాదగిరి ఆందోళనగా అడిగాడు.

"నేను చచ్చిపోయాననుకుని ఇక్కడపడేసి వెళ్ళిపోయారు. నేను నీలాంటి దేవుడికోసమే ఎదురుచూస్తూ ప్రాణాలను నిలబెట్టుకున్నాను. నాకో పెద్ద సాయం చేయగలవా బాబూ? అది చాలా అవసరం. ఎందరి ప్రాణాలో ఆపదలో ఉన్నాయి నన్ను వెంటనే ఎస్.పి నాగకుమారి ఇంటి దగ్గరకు చేర్చగలవా బాబూ?"

మూల్గుతూనే అడిగాడు ఆ వ్యక్తి.

"అలాగే చేరుస్తాను."

"అయితే నన్ను నీ బండిలోకి మొయ్యి! నన్ను ఇలా తీసుకెళ్ళవద్దు. నామీద మళ్ళీ చెత్త పొయ్యి నేను బండిలో వున్నట్లు ఎవరికీ తెలియకూడదు పొరపాటున వాళ్ళు చూస్తే నిన్నూ, నన్నూ కూడా చంపేస్తారు అప్పుడు అప్పుడు ఎందరో ప్రమాదంలో చిక్కుకుంటారు" ఆ వ్యక్తి చెప్పాడు.

యాదగిరి మున్సిపాలిటీ బండివాడే అయినా, చెత్తను మోసేవాడే అయినా చెత్తమనిషి కాదు చదువురాకపోయినా అతడిలో కొండంత సహృదయత ఉంది.

అతడు వెంటనే ఆ వ్యక్తిని తన బండిలోనికి మోసి అతడిమీద తేలిగ్గావుండే కాగితాలు, గడ్డికప్పి బండిని ముందుకు దూకించాడు.

గంటసేపటికి బండి నాగకుమారి ఇంటి దగ్గరకు చేరుకుంది.

యాదగిరి చెంగున కిందకు దూకి బండి నాగకుమారి బంగ్లా గేటులోంచి లోనికి పోనివ్వబోయాడు. అప్పటివరకు అక్కడ కాపలా వున్న జవాను ముఖం కడుక్కోవడం కోసం గేటుకు కొద్దిదూరంలో ఉన్న పంపుదగ్గరకు వెళ్ళాడు. అతడు బండి శబ్దానికి వెనుదిరిగి చూశాడు. అప్పటికే బండి నాగకుమారి జీపు ఆగివున్న పోర్టికో దగ్గరకు వచ్చేసింది.

"ఒరేయ్...పొద్దున్నే నీకేమైనా పిచ్చెక్కిందా?"

అరుచుకుంటూ బండి దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు జవాన్.

జవాన్ అరుపు బెడ్‌రూమ్‌లో కూర్చుని కాఫీ తాగుతూ పేపర్ చదువుకుంటున్న నాగకుమారికి వినిపించింది.

ఆమె వెంటనే కిందకు పరుగెత్తుకు వచ్చింది. సిద్ధేంద్రయోగి మళ్ళీ ఏదైనా కుట్ర పన్నబోతున్నాడేమోనని ఆమె రివాల్వర్‌తో సహా కిందకు వచ్చింది.

కింద మున్సిపాలిటీ చెత్తబండి ఆగివుండటం చూసి ఆమె విస్తుపోయింది.

ఇంచుమించు జవాను, నాగకుమారి యిద్దరూ ఒకేసారి బండి దగ్గరకు వచ్చారు.

యాదగిరి ఎస్ పి. నాగకుమారిని చూడగానే నమస్కరించి జరిగింది చెప్పాడు.

బండిలో చెత్తకింద మనిషి ఉన్నాడని తెలియగానే ఆమె అదిరిపోయింది.

ఆలోగానే యాదగిరి చకచకా చెత్త తొలగించి మనిషిని భుజమ్మీద వేసుకుని కిందకు దించి నేలమీద పడుకోబెట్టాడు.

"ఇదిగో అమ్మగారూ! తనను మీ ఇంటికి తీసుకెళ్ళమని బతిమాలితే తీసుకొచ్చాను" యాదగిరి చెప్పాడు.

ఆ వ్యక్తి మూల్గుతున్నాడు.

గుర్తుపట్టడానికి వీల్లేకుండా అతడి ముఖం మొత్తం రక్తంతో నిండిపోయి వుంది.

"ఎవరు బాబూ నువ్వు?"

అమె అతడి పక్కనే కూర్చుంటూ అడిగింది.

"మేడమ్... నేను... మేడమ్... నన్ను గుర్తుపట్టలేదా... శరభయ్యను..."

ఆ వ్యక్తినుండి ఆ మాట వచ్చిన వెంటనే నాగకుమారి పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడింది.



"శరభయ్యవా...శరభయ్యవా?..." ఆమె ఆందోళనగా అడిగింది.

"అవును మేడమ్...నేను మీకు చాలా చెప్పవలసి వుంది. ముందు ఇది తీసుకోండి" అంటూ శరభయ్య చెయ్యి ముందుకు చాచాడు.

అప్పుడు చూసింది నాగకుమారి శరభయ్య గుప్పిట గట్టిగా బిగుసుకుపోయి ఉంది. అమె నెమ్మదిగా గుప్పిట విప్పింది. అందులో ఫిలిమ్ కేసెట్ వుంది. దానిమీద కోమలి కోడ్ నెంబర్ రాసి వుంది.

"శరభయ్యా...ముందు హాస్పిటల్‌కు వెళదాం పద...యేయ్ జవాన్ జీపు సిద్ధం చెయ్యి" నాగకుమారి ఫిలిమ్ కేసెట్ అందుకుంటూ లేచి నిలుచుంది.

"మేడమ్—మేడమ్ వద్దు...వద్దు...నేను ఎక్కువసేపు జీవించను. కేవలం మీకు ఆ కేసెట్ అందించి జరిగింది చెప్పడం కోసమే నా ప్రాణాలు నిలబెట్టుకున్నాను మరో అరగంటకన్నా ఎక్కువ బతకను. దయచేసి మీరు నాకు దగ్గరగా కూర్చోండి ప్లీజ్..."

ఆమె అతడి పక్కనే కూర్చుంది.

శరభయ్య ఒకసారి బలంగా ఊపిరి పీల్చుకున్నాడు. తరువాత నెమ్మదిగా చెప్పనారంభించాడు.

"ప్రతి మనిషీ జీవితమనే డైరీలో ఒక కథ రాయాలనుకుని మరొకటి రాసి ముగింపు చేస్తాడు. చివరికి ఎప్పుడో తను చేయవలసిన పనిని చేసిన పనితో పోల్చుకుని బాధపడతాడు"

అంతటి బాధాకరమయిన పరిస్థితుల్లోకూడా శరభయ్య నోటివెంట ముందు ఒక కొటేషన్ రావటం చూసి ఎస్.పి. నాగకుమారి ఒక క్షణం విస్తుపోయింది.

"శరభయ్యా ఇప్పుడు కొటేషన్‌లు ఎందుకు? ముందు యేం జరిగిందో చెప్పు? నిన్నీస్థితికి తీసుకుని వచ్చింది ఎవరో చెప్పు?"

అనునయంగా అడిగింది నాగకుమారి.

ఆమె నోటివెంట ఆ ప్రశ్న వినగానే శరభయ్య పెదవులమీద విరక్తితో కూడుకున్న ఒక నవ్వు వెలిసింది.

ఆ నవ్వులో వేల జీవితాల బాధ, ఆవేదన ఒక్కసారిగా ఉప్పొంగాయి.

"ఎవరు నన్నిలా చేశారు? ఇది చాలా పెద్ద ప్రశ్న...కాని దానికి సమాధానం కేవలం ఒకే ఒక్క మాట. అది 'పేదరికం'!

పేదరికం సమస్త నేరాలకూ తల్లి వంటిదమ్మా. మన ఆదాయాలు పాదరక్షల వంటివి. అవి చిన్నవైతే మన పాదాలను కరుస్తాయి. మరీ పెద్దవైతే తప్పటడుగులు వేయిస్తాయి"

"శరభయ్యా! ఇలాంటి సమయంలో కూడా ఇలా ఎన్ని కొటేషన్‌లు చెబుతావు?"

శరభయ్య మాటలను మధ్యలోనే ఆపుతూ అంది నాగకుమారి.

"చెప్పనివ్వండమ్మా! చెప్పనివ్వండి! నా ఆఖరి మాటలను ఆఖరి వరకూ చెప్పనివ్వండి నా జీవితమేకాదు నాలాంటి అతి తక్కువ ఆదాయం ఉన్న మనుషుల జీవితాలన్నీ భయానక అగ్ని పంజరాలే! నా జీవితమనే అగ్నిపంజరంలో నేను ప్రతిక్షణం సజీవంగా దగ్ధమవుతూ జీవించాను. దారిద్ర్యమనే అనంత అంధకార విషాద వీధిలో ఆశల చేతులు చాపుకుని, ఆకాంక్ష పాదాలతో అవిశ్రాంతంగా ప్రయాణించాను. నేనూ, నా దారిద్ర్యం తప్ప మరెవరూ లేని సువిశాల జీవన రణరంగంలో నేను నిరాయుధుడినై ఉండికూడా సశస్త్రమయి వున్న దారిద్ర్యంతో ప్రతిక్షణం పోరాడాను

యుద్ధరంగంలో ఒక్కసారి మరణిస్తే వీరమరణాన్ని పొందాడంటారు. కానీ జీవన రణరంగంలో రోజుకు లక్షసార్లు మరణించే నాలాంటి వాళ్ళను ఏమంటారమ్మా? ఏమంటారు?

ఈ వ్యవస్థలో సామాన్యుడి జీవితం ఒక దృతరాష్ట్ర కౌగిలి. నేను ఒక సామాన్యమయిన హెడ్ కానిస్టేబుల్‌ని. నాకు నలుగురు ఆడపిల్లలు నాకొచ్చే జీతం వాళ్ళకు కడుపునిండా మంచి భోజనం పెట్టటానికి కూడా సరిపోదు. అయినా ఎలాగో సర్దుకున్నాం. ఒకటిన్నర గదుల ఇంట్లో ఇరవై ఏళ్ళ సంసార నౌకను ఎలాగో నడిపాను. నా పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు.



కేవలం పిల్లలను పెంచి పెద్దచేయటం ఒక్కటే అయితే తండ్రులకు పెద్ద బాధ వుండదు కానీ నాకు నలుగురూ ఆడపిల్లలే! వాళ్ళను పెంచి పెద్దచేసి పెళ్ళిచేసి పంపాలి.

పెళ్ళి...!!! పెళ్ళి అంటే ఏమిటి? ఈ దుర్భర, దుష్ట, నిర్దయాత్మకమయిన వ్యవస్థలో పెళ్ళి అంటే అర్థం ఒక పైశాచిక యాగం. ఈ ఆధునిక సమాజంలో పెళ్ళి అనే యజ్ఞం చేయాలంటే తల్లిదండ్రులు తమ శరీరాలనే సమిధలుగా మార్చి యజ్ఞగుండాన్ని వెలిగించాలి. తమ సమస్త రక్తాన్ని పిండి ఆ హోమగుండంలో పోయాలి. నేనూ అదేపని చేయాలనుకున్నాను. చేయటానికి ప్రతిక్షణం సిద్ధపడ్డాను! అయినా నేను యజ్ఞం చేయలేకపోయాను. నా సామర్థ్యం చాలలేదు. నలుగురు ఆడపిల్లలు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. ఒక్కోరోజు వాళ్ళ వయసు పెరుగుతుంటే నేను భయంతో కంపించిపోయాను. ప్రతిరోజూ నా గుండెలు బీటలువారుతుండేవి

ఎంతోమందిని సంప్రదించాను బంధువులను, బంధువులు కాని వారిని అందరినీ అర్థించాను. కాళ్ళు పట్టుకున్నాను. ప్రార్థించాను. కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవడానికి ఒక్కరు కనీసం ఒక్కరుకూడా ముందుకు రాలేదు.

నా కుమార్తెలంటే నాకెంతో ఇష్టం, నాకు ప్రాణం. వాళ్ళ జీవితాలు నా దారిద్ర్యం కారణంగా మోడు వారిపోతుంటే పొగిలిపొగిలి ఏడ్చాను. అలాంటి ఒకానొక దయనీయమయిన సందర్భంలో సిద్ధేంద్రయోగి మనిషి ఒకడు నా దగ్గరకు వచ్చి డిపార్టుమెంట్ రహస్యాలు చెబితే పెద్ద ఎత్తున డబ్బు ముట్టచెబుతా నన్నాడు. ఒక్కో రహస్యానికి కనీసం పదివేలు వస్తుందన్నాడు. నా కుమార్తెల భవిష్యత్తుకోసం నేను అందుకు అంగీకరించాను.

అందరికీ కొటేషన్లు చెబుతూ, అందరితోనూ స్నేహంగా ఉంటూ అతి ముఖ్యమయిన సమాచారాలన్నీ తెలుసుకుని సిద్ధేంద్రయోగికి తెలియజేస్తుండేవాడిని.

డిపార్టుమెంటు రహస్యాలు వాళ్ళకు చేరేవేసే అనేక సందర్భాల్లో నేను పెద్దగా బాధపడలేదు. కానీ కోమలి...!!! నేను కోమలిని ఎప్పుడు చూసినా ఆమెలో నా కుమార్తెలే కనిపించేవారు. ఆ విధంగా కోమలిమీద నేను అంతులేని వాత్సల్యాన్ని నాకు తెలియకుండానే పెంచుకున్నాను.

ఆ రోజు కోమలి మారువేషంలో సిద్ధేంద్రయోగి ఆశ్రమంలోనికి ప్రవేశిస్తున్నానని నాకు చెప్పింది. అయితే వాళ్ళు కోమలిని అంత దారుణంగా చంపుతారని ఊహించని నేను ఆ సమాచారాన్ని వాళ్ళకు తెలియజేశాను. అప్పటికి సిద్ధేంద్రయోగి అంతటి దుర్మార్గుడని నాకు తెలియదు. వాడు వాడు...ఆ నరరూప రాక్షసుడు...ఆ రక్తపిశాచి కోమలిని చంపాడు. నా కుమార్తెల భవిష్యత్తు కోసం నా కుమార్తెలాంటి కోమలిని నేనే వాడికి అప్పగించాను. నా కారణంగానే కోమలి బలైపోయింది. ఆ బాధను నేను తట్టుకోలేకపోయాను. నా దారిద్ర్యం నాచేత ఎంత పెద్ద పొరపాటు చేయించిందో నాకు ఆ రోజు అర్థమైంది. నా హృదయం పగిలి ముక్కలైపోయింది. అప్పుడు...అప్పుడు..."

అంతవరకు చెప్పి ఉప్పొంగుతుని వస్తున్న దుఃఖవేగానికి తట్టుకోలేక ఆగిపోయాడు శరభయ్య.

అతడి నోటి వెంట వెలువడుతున్న ఒక్కొక్క మాట ఒక్కొక్క వేదనా కీలా వుంది. జీవితం ఎంతటి విషాద వేదమో నాగకుమారి తెలుసుకుంది.

అంతకు ముందు శరభయ్య పట్ల ఆమె హృదయంలో పేరుకున్న అసహ్యం అప్పటికే సగం కరిగిపోయింది. శరభయ్య నమ్మకద్రోహి అనుకుంది నాగకుమారి. కానీ అతడు చెబుతున్నది వింటుంటే ఆమె హృదయం క్షణక్షణానికీ బరువెక్కుతోంది.

రెండు నిముషాలు మాత్రమే విశ్రాంతి తీసుకుని శరభయ్య మళ్ళీ చెప్పనారంభించాడు.

"ఆ రోజు నేను ఎలా అయినా ఆ సిద్ధేంద్రయోగిని హత్య చేద్దామని వెళ్ళాను. సరిగ్గా అదేరోజు మీరు హోటల్ యజమానిని, సిద్ధేంద్రయోగి మనిషిని బంధించి కస్టడిలో పెట్టారు. పోలీస్‌స్టేషన్ ముందు మీరు



స్వయంగా పహరా తిరుగుతున్నారు. వాళ్ళిద్దర్నీ మీరు కోర్టు ముందు హాజరు పరిస్తే సిద్ధేంద్రయోగి చేస్తున్న నేరాలన్నీ బయటపడిపోతాయి. అందుకని ఆ దుర్మార్గుడు మొత్తం పోలీస్‌స్టేషన్ చుట్టూ బాంబులు పేర్చి, మిమ్మల్ని, ఆ ఇద్దరు మనుషులను పేల్చేద్దామని ప్లాన్ చేశాడు.

వాడి భయానక కుతంత్రం విని నేను కంపించిపోయాను. వాణ్ని చంపాలని వెళ్ళిన నేను ఆ ప్రయత్నాన్ని వాయిదా వేసుకుని ఎలా అయినా మిమ్మల్ని కాపాడాలని నిర్ణయించుకున్నాను. కోమలిని నేనే బలి చేశాను. యిక మీరు కూడా బలయిపోతే నా పాపానికి నిష్కృతి ఉండదు.

అందుకే నేను వెళ్ళి మిమ్మల్ని, మీరు బంధించిన ఇద్దరు మనుషులనూ కాల్చి చంపుతానని చెప్పాను. బాంబులతో పేల్చడం కన్నా ఇదే తేలికైన పద్ధతి గనుక అతడు వెంటనే అంగీకరించాడు.

అప్పుడు నేను వచ్చి ఆ ఇద్దరు మనుషులను మాత్రమే కాల్చి చంపి తిరిగి అతడి ఆశ్రమానికి చేరుకున్నాను."

శరభయ్య గుండెలు ఎగిసెగిసి పడుతున్నాయి. తను ఎక్కువసేపు జీవించనని అతడికి తెలుసు. చనిపోయేలోగా మొత్తం చెప్పాలనే ప్రయత్నంలో అతడి ఉద్వేగం అధికమైపోయి అతడు నిముషాల్లో అలసిపోతున్నాడు. అతడి బ్లడ్‌ప్రెషర్ విపరీతంగా పెరిగిపోసాగింది.

ఎలాంటి పరిస్థితుల్లో శరభయ్య ఆ రోజు పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడో తెలుసుకున్న తర్వాత నాగకుమారి హృదయం స్తంభించిపోయింది. ఆ రోజు తను శరభయ్యను ఎంతగానో అసహ్యించుకుంది. ద్వేషించింది. కానీ అప్పుడు ఆ హృదయం పూర్తిగా నిర్మలంగా మారిపోవడమే కాక శరభయ్య పట్ల కృతజ్ఞతా భావంతో నిండిపోయింది.

ఆరోజు శరభయ్య ఆ నిర్ణయం తీసుకుని ఉండకపోతే తను ప్రాణాలతో ఉండేది కాదు. తనకు ప్రాణదానం చేశాడు శరభయ్య.

నాగకుమారి ఆలోచనలు ఆ విధంగా ఉండగా అంతలో శరభయ్య మళ్ళీ తేరుకుని చెప్పనారంభించాడు.

"అప్పుడు నేను వెళ్ళిన సమయానికి సిద్ధేంద్రయోగి లేడు. నేను

ఎలా అయినా అతడి ఆశ్రమాన్ని సమూలంగా నాశనం చేద్దామని ఆలోచించాను. ఆ ప్రయత్నంలో భాగంగా వాడు పోలీస్‌స్టేషన్ను పేల్చడానికి తెప్పించిన కొన్ని టైంబాంబులు తీసుకుని ఆశ్రమం వెనక్కు చేరుకుని ఒక చెట్టు పొదలో టైమ్‌బాంబు పెట్టబోతుండగా అక్కడ ఫిలిమ్ కేసెట్ దొరికింది. దానిమీద కోమలి కోడ్ వుంది. అది చూడగానే నాకు అంతులేని ఆనందం కలిగింది చనిపోయేముందు కోమలి అతడు చేస్తున్న దుష్కార్యకలాపాలన్నీ ఆ కేసెట్‌లో బంధించి ఉంటుందని నేను ఊహించాను అలాంటి ఆధారాలకోసమే మీరు ఎన్నో ఏళ్ళుగా వెదుకుతున్నారు. ఈ కేసెట్ మీకు చేరవేయగలిగితే నా పాపాలన్నీ ప్రక్షాళనం కాకున్నా కొంత భారం తగ్గుతుందనుకున్నాను.

ఆ కేసెట్ తీసుకుని ముందుగా మీ దగ్గరకు వద్దామనుకున్నాను. కానీ దురదృష్టం నన్ను వెంటాడుతోంది. నేను టైమ్‌బాంబులు పెడుతున్న సంగతి అతడు స్వయంగా చూశాడు. అంతే మరుక్షణం నన్ను వాళ్ళు చావచితకబాది చనిపోయాననుకుని ఊరి బయట మున్సిపాలిటీ చెత్తకుప్ప వెనుక పారేసి పోయారు.

వాళ్ళు నన్ను కొడుతున్న అన్ని దెబ్బలనూ సహించానే తప్ప ఈ కేసెట్ మాత్రం వాళ్ళ కంట పడనివ్వలేదు. మిమ్మల్ని కలుసుకోవడం కోసమే నా ప్రాణాలు నిలబెట్టుకున్నాను. ఆఖరి దశలో అదృష్టం నన్ను కరుణించింది. ఈ బండివాడు నా దగ్గరకు వచ్చాడు"

అంతవరకు చెప్పి హఠాత్తుగా ఆగిపోయాడు శరభయ్య. నాగకుమారి ఆందోళనగా అతడివైపు చూసింది.

ఆధారాలు ఉన్న కేసెట్ దొరికిన ఆనందం ఒకవైపు, మరోవైపు మరణశయ్య మీద వున్న శరభయ్య త్యాగం మరోవైపు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఆ కేసెట్లో ఎలాంటి ఫోటోలున్నాయో వెంటనే చూడాలని ఆమె హృదయం ఆరాటపడుతోంది. అయినా ఆమె తాత్కాలికంగా దాన్ని మర్చిపోయి శరభయ్యను తీసుకుని హాస్పటల్‌కు పరుగెత్తింది.

* * * *



సాయంత్రం ఏడుగంటలు కావొస్తోంది. పవర్‌కట్ వల్ల ఆ వీధిలో ఎక్కడా కరెంటే లేదు నిశాంత, జయకాంత్ ఇద్దరూ నిశాంత ఇంటి మేడమీద కూర్చుని వున్నారు.

శరభయ్య తిరిగి వచ్చిన సంగతి వాళ్ళిద్దరికీ తెలియదు. వాళ్ళిద్దరూ ప్రశాంత కోసం ఎదురు చూస్తూ కూర్చుని వున్నారు.

కొద్దిరోజులుగా ప్రశాంత ప్రవర్తన చిత్రంగా మారిపోవడం, మరోవైపు హఠాత్తుగా తల్లి గతాన్ని గురించి తెలియడంతో నిశాంత చాలా డిప్రెషన్‌కు లోనైంది.

మనిషిని నిరాశలోంచి బయట పడవేసే మందు ప్రేమ ఒక్కటేనని జయకాంత్‌కు తెలుసు.

నిశాంత, ప్రశాంత ఇద్దరూ స్వలింగ సంపర్కానికి అలవాటుపడిన యువతులై ఉంటారని, ఆ రుగ్మతలోంచి వాళ్ళిద్దరినీ బయట పడవేద్దామని వచ్చిన జయకాంత్ చాలా త్వరగానే తన అంచనా తప్పు అని తెలుసుకున్నాడు. అంతేకాక నిశాంత చేపట్టిన ఉద్యమం స్త్రీల సమస్యలను ప్రపంచ వ్యాప్తంగా ఆమె తెలియచేసిన తీరు చూసి జయకాంత్ ఆమె ఆరాధకుడిగా మారిపోయాడు.

ఎలా అయినా నిశాంతను పొందాలని జయకాంత్ ఒక నిశ్చయానికొచ్చి అప్పటికే చాలా కాలమైంది

నిశాంత అసలు తన ప్రేమను అంగీకరిస్తుందా? ఆమె అంగీకరించకపోతే? పురుషాధిక్య వ్యవస్థమీద అసహ్యంతో తనను కూడా పురుషాహంకార వ్యవస్థలో ఒకానొక సభ్యుడిగా భావిస్తూ ఆమె తన ప్రేమను నిర్దాక్షిణ్యంగా తిరస్కరిస్తే అప్పుడెలా? అసలప్పుడు తను ఆ పరిస్థితిని తట్టుకోగలడా? జీవించి ఉండగలడా?

ఆలోచనల్లోంచి తేరుకుంటూ జయకాంత్ నిశాంత ముఖంలోనికి సూటిగా చూశాడు.

ఆమె చూపులు ఎక్కడో ఆకాశంలో ఉన్నాయి. చుట్టూ ఆవరించి ఉన్న అంధకారంలో ఆమె ముఖం చంద్రబింబంలా ప్రకాశిస్తుంది.

"నిశాంతా...!"

ఇద్దరిమధ్యా ఆవరించుకుని వున్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ పిలిచాడు జయకాంత్. అతడి పిలుపులోని మార్దవానికి ఉలిక్కిపడింది నిశాంత.

ఆమె తలతిప్పి జయకాంత్‌వైపు చూసింది.

రెండు నిముషాల నిశ్శబ్దం! జయకాంత్ ఆమె కళ్ళల్లోకి మంత్రముగ్ధుడిలా చూస్తుండిపోయాడు అదొక వర్ణనాతీతమయిన అనుభూతి.

ప్రియురాలి నయనాలకు మించిన వెన్నెల సముద్రాలు మరెక్కడ ఉంటాయి. ఆమె ఊ అంటే అక్కడే అప్పుడే ఆమె మెడలో తాళికట్టి ఆమెను బిగి కౌగిట్లో బిగించి పులకించి పోవటానికి సిద్ధంగా వున్నాడు జయకాంత్.

నూటికి నూరుపాళ్ళా అతడిది నిష్కల్మషమయిన ప్రేమ. స్త్రీ ఔన్నత్యానికి నీరాజనాలర్పిస్తూ ఆమె హృదయంలో స్థానం లభిస్తే చాలు ననుకునే అద్వితీయమయిన ప్రేమ.

జయకాంత్ కళ్ళలో పొంగి పొర్లుతున్న దివ్య ప్రేమానుభూతిని చూసి నిశాంత చలించిపోయింది. పురుషాహంకార వ్యవస్థలో అలాంటి ఉత్తమ పురుషుడికోసమే నిశాంత ఎంతగానో అన్వేషించింది. కానీ అతడు చాలా ఆలస్యంగా ఆమెకు తటస్థపడ్డాడు.

బహుశా సంగ్రామం తీవ్రస్థాయిలో సాగించి వుండటం వల్లనేమో ఆమె విపరీతంగా అలసిపోయింది. ఒకింత అతడి ఒడిలో పడుకుని హాయిగా ఊపిరి పీల్చుకోవాలని ఆమెకు మొట్టమొదటిసారిగా అనిపించింది.

కానీ మాట్లాడలేకపోయింది. మళ్ళీ నిశ్శబ్దం.

"నిశాంతా...!"

మరోసారి పిలిచాడు జయకాంత్.

"ఊఁ..."

"ఈ సువిశాలమయిన నీలాల నింగి నీడలో ఒక మాట అడగనా?"



జయకాంత్ లలిత, లలితంగా అడిగాడు.

నిశాంత ఒక్క క్షణం జయకాంత్‌వైపు తేరిపార చూసింది.

"మీరు ఏం అడగబోతున్నారో నాకు తెలుసు."

"మరి తెలిస్తే ఇంకా ఆలస్యం ఎందుకు? నా హృదయం ఎలా పరితపిస్తుందో చూడండి. ఇప్పటికయినా మీ సమాధానంచెప్పండి ప్లీజ్!"

ప్రార్థిస్తూ అడిగాడు జయకాంత్.

ఒక్క నిముషం మౌనం తర్వాత ఏదో చెప్పాలని పెదవులు విప్పింది నిశాంత.

సరిగ్గా అప్పుడే ఒక నల్లటి ఆకారం చటుక్కున జయకాంత్ వెనక్కు వచ్చి నిలుచుంది. నిశాంత హెచ్చరించబోయేలోగానే ఆ ఆగంతకుడు ఏదో వస్తువుతో జయకాంత్ తలమీద మోదడం జయకాంత్ స్పృహ తప్పి పడిపోవటం జరిగిపోయింది.

అదిచూసి నిశాంతకెవ్వునఅరవబోయింది కానీ ఆమెకు అవకాశం ఇవ్వకుండా ఆగంతకుడు ఆమె నోటిని గట్టిగా అదిమి పట్టుకుని మత్తుమందుతో ఆమెనుకూడా స్పృహ తప్పించాడు. తర్వాత ఆమెను అలాగే భుజంమీద వేసుకుని నెమ్మదిగా కిందకు దిగి వచ్చాడు. అతడు మరెవరో కాదు జీవేందర్.

గాంధీ జనరల్ హాస్పిటల్లో ఇంటెన్సివ్ కేర్‌లో శరభయ్యను అడ్మిట్ చేయించింది యస్పీ నాగకుమారి.

ఆమె నేరుగా ఇంటెన్సివ్‌కేర్ ఛీఫ్‌ను కలుసుకుని ఒక అతి ప్రధానమయిన కేస్‌లో శరభయ్య అత్యంత కీలకమయిన సాక్షి అని చెప్పి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకునేలా అభ్యర్థించింది.

ఇంటెన్సివ్ కేర్ ఛీఫ్ నేతృత్వంలో దాదాపు అరడజనుమంది డాక్టర్లు శరభయ్యను ప్రతిక్షణం కంటికి రెప్పలా కాపాడారు. అయినా అతను బతుకుతాడన్న నమ్మకం ఏ ఒక్కరికీ లేదు నాగకుమారి ఆ రోజు సాయంత్రంవరకు అక్కడే ఆసుపత్రిలోనే వుండిపోయింది. శరభయ్యను ఎలా అయినా కాపాడమని కోటి దేవుళ్ళను ప్రార్థించింది.

సాయంత్రం ఎనిమిదిగంటలు కావొస్తుండగా ఆమె ప్రార్థన ఫలించి, డాక్టర్ల కృషి ఫలించి శరభయ్య స్పృహలోకొచ్చాడు శరభయ్యకు ప్రాణగండం తప్పిందని డాక్టర్లు అప్పుడు సాధికారంగా ప్రకటించారు.

నాగకుమారి హాయిగా ఊపిరి పీల్చుకుని ఇద్దరు కానిస్టేబుల్స్‌ను శరభయ్య దగ్గర ఉంచి కోమలి తీసిన కేసెట్ ప్రింట్లు వేయించడం కోసం కలర్ లేబ్‌కు చేరుకుంది.

ఎమర్జన్సీ పద్ధతిలోకూడా ప్రింట్లు రావడానికి గంట పట్టింది.

కోమలి తీసిన ఫోటోలుచూసి కొయ్యబారిపోయింది నాగకుమారి

"మైగాడ్...మైగాడ్...మైగాడ్..." ఒక్కొక్క ప్రింటు చూస్తూ ఆమె నోటివెంట ఆ పదం కనీసం వందసార్లు వెలువడింది.

సిద్ధేంద్రయోగి చేస్తున్న దురాగతాలన్నీ ఆ ఫోటోల్లో స్పష్టంగా వున్నాయి. అతడు దిగుమతి చేసుకుంటున్న మత్తుపదార్థాలు స్త్రీల జీవితాలతో అతడు ఆడుతున్న కిరాతమయిన ఆట మరీ భయంకరంగా వుంది.

సిద్ధేంద్రయోగి దురాగతాలన్నీ ఒక ఎత్తయితే అతడితో చేరిపోయి చేతులు కలిపిన మంత్రులు, పోలీస్ అధికారులు, సంఘంలో పెద్దమనుషులుగా చెలామణి అవుతున్న ఇతరులు నగ్నంగా విశృంఖలంగా సెక్స్ అనుభవిస్తున్న ఫోటోలు చూసి నాగకుమారి మస్తిష్కం మొద్దుబారిపోయింది.

సాక్షాత్తుగా హోమ్ మినిస్టర్, పోలీస్ కమీషనర్ సిద్ధేంద్రయోగి ఆశ్రమంలో అభం, శుభం తెలియని స్త్రీలకు మత్తుమందులిచ్చి వాళ్ళను విచ్చలవిడిగా అనుభవిస్తున్నారు.

ఎంత దారుణం!

ఎంత ఘోరం!!

ఎంత అమానుషం!!!



సిద్ధేంద్రయోగిని, అతడితో చేరిపోయిన వాళ్ళందరినీ చట్టానికి అప్పగించడానికి ఆ ఫోటోలు చాలు.

తన ఛాలెంజ్ నెరవేర్చుకోవటానికి ఇంక ఒక్కరోజు మాత్రమే గనువుంది నిజానికి ఆ రోజు శరభయ్య ఆ కేసెట్ తెచ్చి ఇవ్వకపోతే తను దారుణంగా ఓడిపోయివుండేది.

తను ఓడిపోవటం అంటే ధర్మం ఓడిపోవటం తను ప్రతిక్షణం ధర్మపోరాటం చేసింది. అంతకు ముందురోజువరకూ అధర్మమే గెలిచింది. కానీ...కానీ...ముందుగా ఎన్నిసార్లు అధర్మం గెలిచినా చివరికి ధర్మమే గెలిచితీరుతుంది. అది చారిత్రక వాస్తవం. ఆ నిజం మరోసారి రుజువు కాబోతుంది.

నాగకుమారి ఫోటోలన్నీ తీసుకుని, ఫోటోల సంగతి బయటికి పొక్కకుండా లేబ్‌వాడికి తగిన హెచ్చరికలు చేసి తన కార్యాలయానికి చేరుకుంది.

అప్పటికి టైమ్ రాత్రి పదిగంటలు కావస్తోంది. ఆమె తన ఛాంబర్‌లోకి అడుగుపెట్టేసరికి అప్పటికే అక్కడ జయకాంత్ కూర్చుని ఆమెకోసం ఎదురు చూస్తున్నాడు.

అతడి తలకు కట్టుకట్టి వుంది. అతడి ముఖం తెల్లగా పాలిపోయి వుంది. అతడి కళ్ళు ఆందోళనతో కూడుకున్న ఆగ్రహంతో ఎర్రగా మండుతన్నాయి.

"ఏమిటి? యేం జరిగింది జయకాంత్?" కంగారుగా అడిగింది నాగకుమారి.

౩౨)

"నిశాంతను సిద్దేంద్రయోగి మనుషులు కిడ్నాప్ చేశారు" అతను నెమ్మదిగా అన్నాడు.

"వ్వా...ట్?"

"అవును...నేనుండగా ఆమెను కిడ్నాప్ చేశారు ఆ దుర్మార్గులు. సిద్దేంద్రయోగి నాశనానికి అంతిమ ఘడియలు సమీపించాయి. వాడు నిర్మించుకున్న పాప కూపం, కిరాతక ప్రపంచం అంతమయ్యే సమయం వచ్చింది."

"వాణ్ణి, వాడి ఆశ్రమాన్ని, వాడి అనుచరులను భస్మీపటలం చేసేయాలి. అందుకు నా ప్రాణాలు బలైపోయినా ఫర్వాలేదు. ఈ సంగతి మీకు చెప్పి మీ అనుమతి తీసుకుని వాడిమీద సమర శంఖం పూరించటం కోసం వచ్చాను. వెంటనే నాకు అనుమతివ్వండి"

ఆవేశంతో ఊగిపోతూ చెప్పాడు జయకాంత్. అంతా విని అతడి దగ్గరకొచ్చి అనునయంగా అతడి తల నిమిరింది నాగకుమారి.

"నువ్వు చెప్పింది నిజం జయకాంత్. ఆ బాస్టర్డ్ సిద్దేంద్రయోగి అంతిమ ఘడియలు సమీపించాయి. అతడికేకాదు. అతడితోపాటు చాలా మందికి అంతిమ ఘడియలు సమీపించాయి ఇదిగో అందుకు సాక్ష్యాలు చూడు"

అంటూ ఆమె తన చేతిలోవున్న ఫోటోల కవరు జయకాంత్‌కు అందించింది ఆ ఫోటోలు చూసి షాక్ అయిపోయాడు జయకాంత్.

"వాణ్ని అరెస్టు చేయటానికి యింకా ఏమిటి ఆలస్యం" ఆత్రంగా అడిగాడు జయకాంత్.



"జయకాంత్! అంతిమ విజయం మనకే లభించక తప్పదు. ఇలాంటి సమయంలో మనం ఆవేశపడకూడదు. సిద్దేంద్రయోగి, వాడితో చేరిపోయిన మంత్రులు, అధికారులు అందరూ ఒక్కొక్కడు ఒక్కో మహా క్రిమినల్.

వీళ్ళందరినీ పట్టి చట్టానికి అప్పగించటానికి మనం చాలారకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ ప్రొసెస్‌తో మనం చిన్న పొరపాటు చేసినా ఇందులో ఒక్కడు మన చేతుల్లోంచి జారిపోయినా మనకు విజయం లభించకపోగా మనం ప్రాణాలు కోల్పోవలసి వస్తుంది.

వాడు స్త్రీజాతిని సర్వనాశనం చేయటం కోసం ఉద్యమం చేపడితే నేనూ, నిశాంత, ప్రశాంత, నువ్వూ స్త్రీ జాతిని ఉద్ధరించటానికి ఉద్యమం చేపట్టాం.

నిశాంత చేపట్టిన ఉద్యమం, స్త్రీల బాధల గాథలను ఆమె కోర్టులో ప్రవేశపెట్టిన తీరు చూసి యావత్ భారతదేశం ఆశ్చర్యంలో మునిగిపోయింది ప్రపంచ పత్రికలు కూడా నిశాంత కేసుకు అంతులేని ప్రాధాన్యతనిచ్చాయి. అదిచూసి సిద్దేంద్రయోగి కంగారు పడ్డాడు.

అతడు నన్ను, నిశాంతను, ప్రశాంతను హతమార్చటానికి రంగం సిద్ధంచేశాడు. ప్రశాంతను ముందుగానే కిడ్నాప్‌చేసి ఆమెను డ్రగ్స్‌కు బానిసగా మార్చాడు. తరువాత నిశాంతను కిడ్నాప్‌చేశాడు. ఇక ఇప్పుడు నావంతు. అసలీపాటికి నన్నుకూడా కిడ్నాప్ చేసేవాడే. కానీ అమావాస్యలోగా వాడిని సాక్ష్యాధారాలతో సహా బంధిస్తానని నేను ఛాలెంజ్ చేశాను గదా. రేపే అమావాస్య. వాడు రేపటివరకు ఆగుతాడు. అమావాస్య అయిన తెల్లారి నేను నా ఛాలెంజ్ ప్రకారం నా ఉద్యోగానికి రిజైన్ చేస్తాను. అప్పుడు వాడు నామీద పగ తీర్చుకుంటాడు.

నేను వాడికి వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం కూడా సంపాదించ లేనని వాడి ప్రగాఢ విశ్వాసం.

రాజకీయ నాయకుల అండ, మంత్రుల అధికారాలన్నీ అతడి చేతుల్లో ఉన్నాయని అహంకారం.

నిజానికి శరభయ్య ఈ ఫోటోలు తీసుకురాకపోతే నేను నిజం గానే సాక్ష్యాలు సంపాదించగలిగి వుండేదాన్ని కాదేమో?

కొందరు ఆఖరిశ్వాస తీసుకునే సమయంలో సైతం దేశానికి మేలు చేసి పోతారు. అలాంటి వాళ్ళలో కోమలి ముందు వరుసలో వుంటుంది. కోమలి ఆరోజు తీసిన ఫోటోలు ఈరోజు ధర్మదేవతకు ఆయుధాలుగా మారబోతున్నాయి. కోమలి తాను మరణించి ఈ ఫోటోల ద్వారా తిరిగి ధర్మదేవతగా అవతరించింది"

అని చెబుతూ హఠాత్తుగా ఆగిపోయింది నాగకుమారి. కోమలి జ్ఞాపకం రాగానే ఆమె కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. ఆమె హృదయం విషాదంతో బరువెక్కింది

అయిదు నిముషాలు ఆమె యేమీ మాట్లాడలేకపోయింది. తరువాత ఆమె నెమ్మదిగా తేరుకుని మళ్ళీ చెప్పనారంభించింది.

"మా ఉద్యమానికి ఊపిరి కోమలి. మా ఉద్యమానికి విజయ పతాకం కోమలి. మా ఉద్యమానికి మూలాధారం కోమలి. అయితే ఈ ఉద్యమాన్ని నిశాంత కూడా సమర్థవంతంగా నడిపి కథానాయకిగా మారింది"

"నిశాంత, ప్రశాంత ఈ ఉద్యమం ప్రారంభించటానికి అసలు మూలం ఏమిటి? ఈ ఉద్యమం ఎలా ప్రారంభమయింది? ముందు



వాళ్ళను చూసి నేను లెస్బియన్స్ అనుకున్నాను" జయకాంత్ యింకా యేదో చెప్పబోతుండగా నాగకుమారి మధ్యలోనే అందుకుంది.

"నిశాంత, ప్రశాంత ఇద్దరు స్నేహితురాళ్ళు. ఇద్దరు ఒకరు డాక్టరు; మరొకరు లాయరు. వాళ్ళిద్దరూ మామూలు ఆడపిల్లల్లాగే పెళ్ళిళ్ళు చేసుకుందామనుకున్నారు. కానీ సాధ్యపడలేదు. వరకట్నం అనే రాక్షసి పెద్ద ఇనుపగోడగా మారింది.

నిశాంత లాయరు. తెలివైనది. ఆమె ప్రాక్టీస్ చేసి డబ్బు సంపాదించగలదు. అదేవిధంగా ప్రశాంత డాక్టర్. ఆమెకూడా డబ్బు సంపాదించగలదు. అయినా వాళ్ళను పెళ్ళి చేసుకోవటానికి ప్రతిఒక్కరూ కట్నం అడిగారు. కట్నం ఇవ్వమంటే పెళ్ళి చూపుల్లో వాళ్ళను అవమానంగా ఈసడించారు.

ఈ సమాజంలో లాయర్, డాక్టర్‌గా వున్న తమ పరిస్థితే యిలా వుంటే సాధారణమయిన ఆడపిల్లల సంగతేమిటి?

ఇదిగో ఆ ప్రశ్నే నిశాంతను, ప్రశాంతను కాల్చి దగ్ధంచేసింది. చైతన్యవంతులైన వాళ్ళిద్దరినీ నిద్రాహారాలకు దూరం చేసింది. ఎలా అయినా ఈ పరిస్థితులమీద సమరం సాగించి ఈ దుర్భర దానవ సమాజంలో స్త్రీలు పడుతున్న బాధలను బహిరంగంగా చాటాలన్న సంకల్పం కలిగింది.

సరిగ్గా అదే సమయంలో సిద్దేంద్రయోగి స్త్రీ జాతికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించాడు

ఒక కేసు గురించి కోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంలో అనుకోకుండా నిశాంతతో పరిచయం ఏర్పడింది.

మా ఆలోచనలు ఒకేరకమయినవి కానటంవల్ల మేము వెంటనే ఆప్తులుగా మారిపోయాం. ఒక సరికొత్త పద్ధతిలో సంచలనాత్మకమయిన సంవిధానంలో సంగ్రామం ప్రారంభించాలని నిర్ణయించుకొని అందులో భాగంగా పురుషాహంకార వ్యవస్థను సవాలు చేస్తూ నిశాంత, ప్రశాంత యిద్దరూ వివాహం చేసుకున్నారు. మేము ఊహించిన రీతిగానే వాళ్ళిద్దరి వివాహం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ తరువాత జరిగిందేమిటో అందరికీ తెలుసు" వివరించింది నాగకుమారి.

"కానీ...కానీ...నిశాంత ప్రాణం యిప్పుడు ఆపదలో వుంది" ఆందోళనగా అన్నాడు జయకాంత్.

"జయకాంత్ నువ్వు నిశాంతను మనసారా ప్రేమిస్తున్నావని నాకు తెలుసు. నిశాంతకు నీలాంటి భర్త లభించటం నిజంగా అదృష్టం. కానీ ఇప్పుడు సిద్ధేంద్రయోగి మీద ఒక పథకం ప్రకారం దాడి చేయాలి"

"ఏమిటా పథకం?"

మళ్ళీ ఆత్రంగా అడిగాడు జయకాంత్. అతడికి ఆ క్షణమే సిద్ధేంద్రయోగిమీద దాడిచేసి నిశాంతను దక్కించుకోవాలని వుంది.

"చెబుతాను. ఈ ఫోటోలు రేపు మార్నింగ్ ఫ్లయిట్‌కు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, అన్ని రాష్ట్రాల గవర్నర్‌లకు, ముఖ్యమంత్రులకు ఒక్కొక్కరికి ఒక్కో సెట్టు పంపాలి. ఆ తరువాత ఇక్కడ మన ముఖ్యమంత్రికి, గవర్నరుకు ఇవ్వాలి. ముందుగానే మనం ఈ ఫోటోలతో ముఖ్యమంత్రి వద్దకు వెళితే తన మంత్రివర్గ సభ్యులు, సాక్షాత్తూ హోం మంత్రి క్రిమినల్ అవటంవల్ల ఆయన పదవికి ముప్పు వాటిల్లుతుందని ఆయన దీన్ని తొక్కిపట్టాలని ప్రయత్నం చేయవచ్చు.



అందుకని ముందు దేశవ్యాప్తంగా అందరికీ ఫోటోలు పంపి తరువాత ముఖ్యమంత్రికి ఇచ్చి నేరుగా ఆయన దగ్గరనుంచే అరెస్ట్ వారెంట్ తీసుకోవాలి.

సరిగ్గా రేపు రాత్రి ఇక్కడ, దేశవ్యాప్తంగా వున్న పత్రికలకు ఫోటోలు ఇచ్చి అప్పుడే సిద్ధేంద్రయోగిని ఇతర మంత్రులను స్పాట్ అరెస్ట్ చేయించాలి.

ముందుగా ఈ ఫోటోలు పంపాలి. అందుకోసం మనం రేపు సాయంత్రం వరకు ఆగాలి. ఈలోగా సిద్ధేంద్రయోగి నిశాంతను ఏమీ చేయడు. ఎందుకంటే అతడి దృష్టి మొత్తం రేపు ముందుగా నన్ను ఓడించటంమీద కేంద్రీకృతమయి వుంటుంది. ఇక ఇప్పుడు మనం అతడి గురించి సమగ్రంగా రిపోర్టు తయారుచేద్దాం"

అంటూ నాగకుమారి తన టేబుల్‌మీద వున్న చిన్న సైజు టైపు మిషన్ను తన ముందుకు లాక్కుంది.

* * * *

సిద్ధేంద్రయోగి ఆశ్రమంలోని ఆ గదిలో జీరో వాల్ట్స్ బల్బు మాత్రమే వెలుగుతోంది. ఆ గదిలో వున్న పెద్దసైజు ఫోమ్ బెడ్‌మీద నగ్నంగా నిస్త్రాణగా పడివుంది ప్రశాంత.

ఆమెకు మత్తుమందు ఇచ్చి మరోసారి తన ఇష్టం వచ్చినట్టు అనుభవించి వెళ్ళాడు జీవేందర్. ఉయ్యాల్లో వున్న పసిపాపను ఒక విషసర్పం వచ్చి పదేపదే కాటేస్తే ఏంచేస్తుంది? సరిగ్గా ప్రశాంత పరిస్థితికూడా అలాగే వుంది. తనమీద జరుగుతున్న అఘాయిత్యాన్ని గురించి ఆమెకు స్పష్టంగా తెలుసు. కానీ ఏం చేస్తుంది? తను స్పృహలో లేని స్థితిలో ఆ రాక్షసుడు

తన శరీరంతో ఆడుకుని పోతుంటే ఏం చేస్తుంది? ఏం చేయగలుగు తుంది?

చాలా సేపటి తరువాత ఆమె స్పృహలోనికి వచ్చింది సరిగ్గా అప్పుడే కళ్యాణి లోనికి వచ్చింది.

ఆమెను చూడగానే ప్రశాంత ఆమెను కౌగలించుకుని బావురుమంది. కళ్యాణికి కూడా దుఃఖం ఆగలేదు. అయితే అక్కడ మనసారా, తనివి తీరా రోదించే అవకాశం కూడా లేదు. ఎవరైనా చూస్తే మొదటికే మోసం వస్తుంది అందుకని కళ్యాణి వెంటనే దుఃఖంలోంచి తేరుకుని ప్రశాంతను కూడా ఓదార్చింది.

"ఆ దుర్మార్గుడు నిశాంతను కూడా కిడ్నాప్ చేసుకొచ్చాడక్కా. నేను అప్పుడు అతడి కారులోనే వున్నాను అయితే నేను స్పృహలో లేను. వాడు...వాడు...నన్ను పాడుచేసినట్టే నిశాంతను కూడా పాడు చేస్తాడేమో అక్కా... యిప్పుడెలా?" వెక్కిళ్ళు పడుతూ అంది ప్రశాంత.

"లేదు...లేదు...అలా జరగదు" వెంటనే చెప్పింది కళ్యాణి.

"ఎందుకని?"

"ఎందుకంటే వాడు రేపు నిశాంతను శిలువ వేయటంకోసం తెప్పించాడు. ఆ దుర్మార్గుడు సిద్ధేంద్రయోగి ప్రతి అమావాస్యకూ ఒక కన్నె పిల్లను శిలువ ఎక్కిస్తాడు. శిలువ ఎక్కించే అమ్మాయిని వీళ్ళు పాడు చేయరు"

"శిలువ...! అంటే నిశాంత ఇంకా ఒక్కరోజుకన్నా ఎక్కువగా జీవించదా? నిశాంతను కాపాడే మార్గమే లేదా?"

ప్రశాంత నిస్పృహగా చూస్తూ అడిగింది.



"ఎందుకు లేదు. వుంది. ఆ మార్గం పేరు ఎస్ పి నాగకుమారి. ఆమె ఛాలెంజ్ నెరవేర్చుకోవటం కోసం రేపు తప్పకుండా వస్తుంది. ఆమె ఇక్కడకు వచ్చేవరకు మనం ఇలాగే మౌనంగా వుందాం. ఆమె రాక కోసం ఎదురు చూద్దాం. ఆమె రాగానే ఈ ఆశ్రమాన్ని గురించి ఆమెకు పూర్తిగా చెబుదాం. అంతా చూపిద్దాం. ఈ ఆశయం కోసమే మనం జీవిద్దాం"

ధైర్యం చెబుతూ అంది కళ్యాణి.

"నిశాంత ఎక్కడ వుంది?" అడిగింది ప్రశాంత.

"అవతల మరో గదిలో బంధించి వుంచారు రేపు రాత్రికి ఆమెను బయటకు తీసుకొస్తారు. అప్పటివరకు ఆమెను చూడటం ఎవరికీ సాధ్య పడదు."

"నాగకుమారిగారు నిజంగా వస్తారంటావా అక్కా?"

"వస్తారు తప్పకుండా వస్తారు!"

ధృఢస్వరంతో పలికింది కళ్యాణి.

* * * *

ఆ రాత్రంతా నాగకుమారి నిద్రపోలేదు జయకాంత్ నిద్రపో లేదు.

వాళ్ళిద్దరూ ప్రతిక్షణం సూర్యోదయం కోసం ఎదురు చూశారు.

తెల్లవారిన మరుక్షణమే జయకాంత్ సిద్ధేంద్రయోగి మీద రిపోర్టు, ఫోటోల సెట్స్ తీసుకుని ఎయిర్‌పోర్టుకు పరుగెత్తాడు.

ఎయిర్ పార్శిల్ ద్వారా పంపగలిగినవి పంపగా మిగిలినవి స్పీడ్ పోస్టు ద్వారా పంపాడు.

ఆ కార్యక్రమమంతా ముగిసేసరికి మధ్యాహ్నం రెండు గంట

లైంది. ఆ తరువాత నాగకుమారి, జయకాంత్ ఇద్దరూ ముందుగా రాజ్ భవన్‌కు వెళ్ళి గవర్నరును కలుసుకుని రిపోర్టు, ఫోటోలు అందించారు.

ఆ తరువాత అన్ని పత్రికా కార్యాలయాలకు వెళ్ళి చీఫ్ ఎడిటర్స్‌ను కలుసుకుని ఫోటోలు, రిపోర్టు ఇచ్చి మాట్లాడారు

సిద్ధేంద్రయోగి అరెస్టు అయ్యేంతవరకు ఆ ఫోటోలు అచ్చుకు ఇవ్వవద్దని రిక్వెస్టు చేసి అక్కడనుంచి నేరుగా ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు

ముఖ్యమంత్రి అప్పుడే సెక్రెటేరియట్‌లో మంత్రివర్గ సమావేశాన్ని ముగించుకుని ఇంటికొచ్చాడు.

నాగకుమారి తను ఎందుకు వచ్చిందో ముందుగా చెప్పకుండా ఫోటోలున్న కవరు ముఖ్యమంత్రికి అప్పగించింది.

ఆ ఫోటోలు చూస్తూనే ముఖ్యమంత్రి కొయ్యబారిపోయాడు. ఆయన మొత్తం తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అంతగా షాక్ కాలేదు.

ఆయన ఒక్కో ఫోటో చూస్తూ వుండే నాగకుమారి ఆయనకి సిద్ధేంద్రయోగి చేస్తున్న దురాగతాలన్నీ పూసగుచ్చినట్టు వివరించింది.

అతడితో చేతులు కలిపిన మంత్రులు, పోలీస్ అధికారులందరి గురించి చెప్పింది. అంతా విని ముఖ్యమంత్రి ఆవేదనతో, ఆగ్రహంతో ఊగిపోయాడు.

"ఇదంతా బయటకొస్తే నా మంత్రివర్గం మొత్తం కుప్పకూలి పోతుంది. ఇంత ఘోరం జరుగుతున్నా నేను తెలుసుకోలేకపోయానని, నేను అసమర్థుడనని అందరూ నిందిస్తారు. నా పదవికి కూడా ముప్పు రావొచ్చు. అయినా నేను అన్నిటికీ సిద్ధంగా వున్నాను"



అంటూనే ఫోన్‌లోనే గవర్నర్‌తో చాలాసేపు ఈ సమస్య గురించి చర్చించారు.

సిద్ధేంద్రయోగితో చేతులు కలిపిన మంత్రులు, అధికారులు ఎక్కడ వుంటే అక్కడ చాలా నిశ్శబ్దంగా స్పాట్ అరెస్ట్ చేసేలా ఆయన ఆదేశాలు జారీ చేశారు.

అరెస్ట్ వారెంట్లు నిజాయితీతో అమలుపర్చటం కోసం నాగకుమారి సలహా మేరకు నిప్పులాంటి పోలీస్ అధికారులను ఎన్నుకున్నారు.

మంత్రులను, అధికారులను అరెస్టు చేయటానికి గంట ముందుగా వాళ్ళ టెలిఫోన్లన్నీ యుద్ధ ప్రాతిపదికమీద డిస్‌కనెక్టు చేయించారు.

సరిగ్గా రాత్రి తొమ్మిది గంటలయ్యేసరికి ఒక్క సిద్ధేంద్రయోగి తప్ప అతడికి సహాయపడిన వారందరూ గుట్టుచప్పుడు కాకుండా చట్టం వలలో చిక్కుకున్నారు.

సిద్ధేంద్రయోగి ఒక్కడే మిగిలాడు. అతణ్ని అరెస్టు చేయాలంటే ముందుగా అతడి ఆశ్రమాన్ని చుట్టుముట్టాలి. అందుకోసం కనీసం అయిదు వందలమంది సాయుధులైన పోలీసులు కావాలి. అందుకోసం కూడా ముఖ్యమంత్రి వెంటనే ఏర్పాట్లు చేశాడు

అప్పటికే దేశవ్యాప్తంగా గవర్నర్ల నుంచీ ముఖ్యమంత్రులనుంచి టెలిఫోన్‌లు రాసాగాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఇద్దరూ స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడారు. సిద్ధేంద్రయోగిని వెంటనే అరెస్టు చేయించమని ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రిని కోరారు.

అరెస్ట్ వారెంట్, సెర్చ్ వారెంట్లు తీసుకుని అయిదువందలమంది పోలీసు బలగాన్ని వెంట పెట్టుకుని నాగకుమారి బయలుదేరింది.

* * * *

ప్రశాంత నాగకుమారి కోసం ఎదురు చూసీ, చూసీ పూర్తిగా డిప్రెషన్‌కు లోనయింది.

అవతల నిశాంతను స్నానం చేయించి శిలువ వేసే ఏర్పాట్లు సిద్ధేంద్రయోగి స్వయంగా చేస్తున్నాడు.

ఒక్కో క్షణం గడుస్తున్న కొద్దీ ప్రశాంత హృదయం దుఃఖ భారంతో చితికిపోతోంది.

అంతలో గదిలో ఏదో శబ్దమయింది. అంతవరకు నీరసంగా కళ్ళు మూసుకుని ఒక పక్కకు ఒత్తిగిలి పడుకుని వున్న ప్రశాంత చటుక్కున కళ్ళు తెరిచి చూసింది.

జీవేందర్ ఒక అమ్మాయిని కాళ్ళూ చేతులూ కట్టి ఆమె మాట్లాడకుండా నోటికి ప్లాస్టర్‌వేసి ఆ గదిలోకి తీసుకొచ్చాడు.

అతడు అక్కడేవున్న ప్రశాంతను ఏమాత్రం పట్టించుకోలేదు. గదిలోనికి రాగానే ఆ అమ్మాయి కట్లు విప్పి, నోటిమీద వున్న ప్లాస్టర్ తొలగించాడు.

ఆ యువతి వయసు పద్దెనిమిది సంవత్సరాలుంటుంది. ఆమె ముఖం పున్నమి చంద్రుడిలా వుంది. అద్భుత సౌందర్యరాసి.

ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది వద్దు వద్దు అని గింజుకుంటోంది.

అయినా జీవేందర్ ఆమె వేదనను ఏ మాత్రం లెక్కచేయకుండా ఆమె శరీరం మీద వున్న దుస్తులన్నీ బలవంతంగా లాగివేశాడు.

జూదగృహంలో ద్రౌపదిలా ఆ యువతి హృదయ విదారకంగా ఏడుస్తూ అతడికి అందకుండా పరుగెత్తాలని చూసింది.



కానీ సాధ్యపడలేదు. జీవేందర్ ఆమెను కిందపడేసి బలవంతంగా ఆమె జబ్బలోనికి మత్తుమందు ఇంజక్షన్ ఎక్కించాడు.

ఇంజక్షన్ ఇవ్వగానే అప్పటివరకు అరుస్తున్న ఆ యువతి నిశ్శబ్దంగా నేలకు జారిపోయింది జీవేందర్ వెంటనే ఆ యువతి శరీరంతో ఆడుకో నారంభించాడు.

అప్పటివరకు అచేతనంగా ఆ దృశ్యాన్ని చూస్తుండిపోయిన ప్రశాంత బెడ్‌మీదనుంచి ఒక్క ఉదుటున లేచి నిలుచుని జీవేందర్ మీదకు లంఘించింది.

"యూ బాస్టర్డు...ఆ అమ్మాయిని వదులు..." జీవేందర్ జుట్టు పట్టుకుని లాగుతూ అరిచింది ప్రశాంత. జీవేందర్ ఆ యువతిని వదలలేదు. ప్రశాంత ఉన్మాదిలా అతడిని పట్టుకుని కొట్టనారంభించింది.

అయిదు నిముషాల తరువాత జీవేందర్ హఠాత్తుగా లేచి నిలబడి జేబులోంచి కత్తి తీసి నిర్దాక్షిణ్యంగా ప్రశాంత కడుపులో దించాడు. కత్తి అలాగే పట్టుకుని ప్రశాంత నేలమీద కుప్పకూలిపోయింది.

జీవేందర్ వెంటనే ఏమీ జరగనట్టు తిరిగి ఆ యువతిని ఆక్రమించుకునే ప్రయత్నంలో మునిగిపోయాడు

ప్రశాంత చనిపోయి వుంటుందని అతడు భావించాడు; ఆ భావంతో అతడు తన వెనుక ఏం జరుగుతుందో గమనించలేదు.

కిందపడిన తరువాత ప్రశాంత నెమ్మదిగా లేచి నిలుచుంది. ఆమె అప్పటికే రక్తపు మడుగులో నిలబడి వుంది. అయినా ఏదో పిచ్చి ధైర్యం ఆమె ప్రాణాలను నిలబెట్టింది.

ఆమె తన పొట్టలో దిగబడిన కత్తిని సర్రున బయటకులాగింది. వెంటనే ఆమె కనకదుర్గలా, అపరకాళికలా మారిపోయింది.

ఆ మరుక్షణం "ఒరేయ్" అనిఅరుస్తూ ఆమె జీవేందర్ మీదకులంఘించి అతడిని ఆ యువతి మీదనుంచి పక్కకులాగి అతడి గుండెలమీద కూర్చుంది. ఆదిశక్తిలా వున్న ఆమెను చూసి జీవేందర్ కంపించి పోయాడు.

"ఎందరు అశుభం శుభం తెలియని ఆడపిల్లల జీవితాలను సర్వ నాశనం చేశావో? ఇన్నాళ్ళకు నీ పాపం పండిందిరా! నీలాంటి రాక్షసుడు ఇంక ఒక్కక్షణం కూడా జీవించి వుండకూడదు."

అంటూనే ప్రశాంత కత్తితో జీవేందర్ పొట్టను నిలువునా చీల్చింది. తరువాత అతడి గుండెను చీల్చింది తరువాత అతడి తలను నరికింది.

ఒక చేత్తో జీవేందర్ తలను, ఒక చేత్తో గుండెకాయను పట్టుకుని కలకత్తా కాళికలా ప్రశాంత ఆ గదిలోంచి బయట కొచ్చింది.

సరిగ్గా అప్పుడే నిశాంత కోసం అటుగా వస్తున్న సిద్ధేంద్రయోగి అతడి శిష్యులు ఆ దృశ్యం చూసి గజ గజ వణికిపోయారు.

అందరికన్నా ముందు సిద్ధేంద్రయోగి తేరుకుని రివాల్వర్‌తో ప్రశాంతను నేలకూల్చివేశాడు. ఆమె ప్రాణాలు వెంటనే పోయాయి. ఆ దృశ్యం చూస్తూనే కళ్యాణి స్పృహతప్పి పడిపోయింది.

ప్రశాంత జీవేందర్‌ను వధించిన తీరుచూసి సిద్ధేంద్రయోగి రాక్షసుడిలా మారిపోయాడు.

ఆగ్రహాన్ని నిశాంతమీద ప్రదర్శిస్తూ ఆమెను ఈడ్చుకుంటూ మరణమందిరంలోనికి తీసుకెళ్ళాడు.

అప్పటికే ఆమె కోసం అక్కడ శిలువ సిద్ధంగా వుంది.



శిలువ వేస్తున్నప్పుడు నిశాంత ప్రతిఘటించకుండా వుండటంకోసం ఆమెకు మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు సిద్ధేంద్రయోగి.

ఆ మరుక్షణం అతడి క్షుద్రపూజ ప్రారంభమయింది.

* * * *

ఎన్నో సంవత్సరాలనుంచి ఎదురు చూస్తున్న రోజు ఆ రోజుకు గాని రాలేదు.

ఎస్పీ నాగకుమారి, జయకాంత్ ఇద్దరూ పోలీస్ బలంతో సహా సిద్ధేంద్ర యోగి ఆశ్రమాన్ని చుట్టుముట్టారు.

అతడి శిష్యులను దొరికిన వాళ్ళను దొరికినట్టే నిముషాల్లో అరెస్టు చేశారు.

అందరూ దొరికారు. కానీ మరణ మందిరంలో వున్న సిద్ధేంద్ర యోగి వాళ్ళకు కనిపించలేదు.

సరిగ్గా అప్పుడు స్పృహలోనికొచ్చింది కళ్యాణి.

నాగకుమారిని చూస్తూనే ఆమె జరిగింది చెప్పింది. వెంటనే నాగకుమారి, జయకాంత్, కళ్యాణి మరణ మందిరంలోనికి ప్రవేశించారు.

ఆ హాల్లో శిలువలమీద వేలాడుతున్న అస్తిపంజరాలు చూసి నాగకుమారి, జయకాంత్ కొయ్యబారిపోయారు.

అయితే హాలు మధ్యలో కూర్చుని సిద్ధేంద్రయోగిని చూడగానే అన్నీ మర్చిపోయి నాగకుమారి అతడి దగ్గరకు పరుగెత్తింది.

సరిగ్గా అప్పుడే అతడు నిశాంతను శిలువమీద పడుకోబెట్టి ఆమె గుండెల్లో మేకు దించబోతున్నాడు.

నాగకుమారి ఆ దృశ్యం చూడగానే ఒక్కంగలో అతనివద్దకు లంఘించి అతడి జుట్టు పట్టుకుని పక్కకు విసిరికొట్టింది.

హటాత్పరిణామానికి అదిరిపడుతూ తలఎత్తి చూశాడు సిద్ధేంద్ర యోగి అతడు లేచి ప్రతిఘటించే ప్రయత్నం చేసేవాడేనేమోకానీ అప్పటికే జయకాంత్ అతడిమీదకు దూకి అతడిని పెడరెక్కలు విరిచిపట్టుకున్నాడు.

"సిద్ధేంద్రయోగీ నీ క్రూయల్ గేమ్ ముగిసిపోయింది."

అంటూనే అతడి చేతులకు బేడీలు తగిలించింది నాగకుమారి.

జయకాంత్ నిశాంత దగ్గరకు పరుగెత్తాడు. ఆమె స్పృహలో లేదు. కానీ క్షేమంగానే వుంది.

* * * *

కోర్టుహాలు జనంతో కిక్కిరిసిపోయి వుంది అంతకు ముందురోజే సిద్ధేంద్రయోగి చేస్తున్న దురాగతాల ఫోటోలు అన్ని పత్రికల్లోనూ ముద్రింపబడి కనీవినీ ఎరుగని సంచలనం సృష్టించాయి. ఆలోచించగల ప్రతిఒక్కరినీ దుఃఖసాగరంలో ముంచివేశాయి.

ఆ మరునాడు సిద్ధేంద్రయోగిని, అతడితో చేతులు కలిపిన పోలీస్ అధికారులను, మంత్రులను, ఇతర ప్రముఖులను కోర్టుముందు హాజరు పరిచింది నాగకుమారి.

ఆ కేసులు విచారించటానికి ఏమీ మిగలలేదు. కారణం అందరి నేరాలకు తగిన సాక్ష్యాలు అప్పటికే కోర్టులో సిద్ధంగా వున్నాయి. కేవలం వాళ్ళకు శిక్షలను మాత్రమే ప్రకటించవలసి వుంది.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్వయంగా ఆ కేసును విచారించాడు. ఆయన కోర్టు సమయంకన్నా అయిదు నిముషాలు ముందుగానే ధర్మాసనాన్ని అధిష్టించాడు.

ఆయన తన ఎదురుగా వున్న ఫైలును అందుకుని దాన్ని తెరవ



చూడబోయాడు. సరిగ్గా అప్పుడే కోర్టులో కలకలం చెలరేగింది. ప్రధాన న్యాయమూర్తి తల ఎత్తిచూశాడు.

తలమీదనుంచి నల్లటి ముసుగు కప్పుకున్న ఒక స్త్రీ వచ్చి ఆయన ముందు నిలుచుంది.

"మిలార్డ్...మీరు... ఈ సిద్ధేంద్రయోగికి శిక్ష వేసేముందు వీడు చేసిన మరో భయానకమయిన పాపాన్ని కూడా మీకు తెలియజేయవలసి వుంది. నేను ఇలాంటి రోజు కోసమే ఇరవై అయిదు సంవత్సరాలుగా నన్ను నేను ఒక చీకటి గదిలో బంధించుకున్నాను. నా కుమార్తెసైతం నా ముఖాన్ని చూపించలేదు."

"ఇంతకీ ఎవరమ్మా మీరు?"

ప్రధాన న్యాయమూర్తి ఆమెను మధ్యలోనే ఆపుతూ అడిగాడు.

"నా పేరు సూర్యప్రభ...ఒకనాటి అందాల నాట్యతారని. వీడు వీడు ఈ సిద్ధేంద్రయోగి నా మీద పగబట్టి నా కుటుంబాన్ని సర్వనాశనం చేశాడు. నన్ను ఇలా మార్చాడు."

అంటూనే ఆమె తలమీదనుంచి ముసుగు తొలగించి తన కథంతా వివరించింది.

ఆ మరుక్షణం కోర్టు హాల్లో పెద్ద ఎత్తున హాహాకారాలు చెలరేగాయి.

సూర్యప్రభ ముఖం ముఖంలా లేదు. పెద్ద మాంసం ముద్దలా వుంది. సిద్ధేంద్రయోగి ఆమె తనకు దక్కలేదన్న ద్వేషంతో ఆమె ముఖంమ్మీద యాసిడ్ పోశాడు.

కోర్టులో ఆ సమయంలో ఒక మూలన నిలుచునివున్న నిశాంత తల్లి రూపాన్ని చూసి రోదించసాగింది. ఆమె నిశాంత తల్లి అని తెలియగానే జనం హృదయాల్లో సిద్ధేంద్రయోగి మీద మరింత ద్వేషం పెరిగిపోయింది.

ప్రధాన న్యాయమూర్తి సైతం ఆమె వికృతరూపాన్ని చూసి విషాదంలో మునిగిపోయాడు.

"ఈ న్యాయస్థానం మీకు తప్పకుండా న్యాయం చేస్తుంది. దోషికి తగిన శిక్ష వేస్తుంది."

ప్రధాన న్యాయమూర్తి గంభీర స్వరంతో పలికాడు. ఆ తరువాత ఆయన ఇంకా ఏదో అనబోయాడు.

కానీ అంతలో సూర్యప్రభ మెరుపులా కదిలింది. ఆమె తుఫాను వేగంతో బోనులో నిలబడివున్న సిద్ధేంద్రయోగి ముందుకు వెళ్ళి అప్పటి వరకు తన దుస్తుల్లో భద్రంగా దాచుకుని తెచ్చిన యాసిడ్ అతడి ముఖం మీదకు చిమ్మింది. అదంతా కొన్ని క్షణాల్లో జరిగిపోయింది.

కెవ్వున అరిచాడు అతను. అతడి ముఖం ఉడికిపోయి మాంసపు ముద్దగా మారిపోయింది.

పోలీసులు పరుగున వచ్చి సూర్యప్రభను పట్టుకోబోయారు. కానీ అప్పటికే ఆలస్యం జరిగిపోయింది. సూర్యప్రభ తన పగ తీరిన వెంటనే సైనైడ్‌పిల్ తీసుకుని చనిపోయింది.

సిద్ధేంద్రయోగి చనిపోలేదు. అతను పిచ్చిగా కేకలు పెడుతూ రోదిస్తున్నాడు.

"సృష్టికి మూలం స్త్రీ!
మగవాడికి జన్మను ప్రసాదించేది స్త్రీ!

స్త్రీయే లేకపోతే మగవాడి జీవితానికి అర్థం, పరమార్థం రెండూ వుండవు. అలాంటి స్త్రీల జీవితాలతో ఆడుకుంటూ, సమస్త స్త్రీ జాతినే నాశనం చేయాలని కుట్ర పన్నిన ఈ సిద్ధేంద్రయోగికి భారతీయ శిక్షా స్మృతి ప్రకారం ఉరిశిక్షను విధిస్తున్నాను.

అలాగే అతడితో చేతులు కలిపిన మంత్రులకు, పోలీస్ అధికారులకు, ఇతర ప్రముఖులందరికీ, సిద్ధేంద్రయోగి శిష్యులకు యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తున్నాను" అంటూ ప్రకటించాడు ప్రధాన న్యాయమూర్తి.



ఆ రోజు నగరంలోని స్త్రీ లందరూ సముద్రంలా కోర్టు దగ్గరకు తరలివచ్చారు. పురుషాహంకార వ్యవస్థను కూకటి వ్రేళ్ళతో సహా పెకలించడానికి తరలి వచ్చిన వజ్రాయుధాల్లా ధగధగ మెరిసిపోయారు ఆ రోజు స్త్రీలు.

నిశాంత, నాగకుమారి సాధించిన విజయం సమస్త స్త్రీ జాతికి విజయం. కోమలి, ప్రశాంత చేసిన త్యాగం అపూర్వం, అద్భుతం, అనితర సాధ్యం.

స్త్రీ జాతికి సంపూర్ణ న్యాయం

జరిగేవరకు ఆగదు

నిశాంత సంగ్రామం.

—జై హింద్—